'గ్రామం ప్రగతిపథంలో ఉంటే ఎవ్వరూ ముఠా కక్షల జోలికి వెళ్లరు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16 వెల: ₹ 6.50

సంపుటి: 18
సంచిక: 316

శుక్రవారం 6-2-2026

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

బెంగళూరుకే పట్టం

15 లో

మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) టి20 టోర్నీలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) జట్టు రెండోసారి టైటిల్ గెలిచింది. వడోదరలో గురువారం జరిగిన ఫైనల్లో ఆర్‌సీబీ ఆరు వికెట్ల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌పై విజయం సాధించింది. ఢిల్లీ జట్టు వరుసగా నాలుగో ఏడాది ఫైనల్లో ఓడిపోవడం గమనార్హం. విజేత ఆర్‌సీబీ జట్టుకు రూ.6 కోట్లు.. రన్నరప్ ఢిల్లీ జట్టుకు రూ.3 కోట్ల ప్రైజ్‌మనీ లభించింది.

ప్రతి పిటిషన్‌పై మళ్లీ మినీ ట్రయల్ నిర్వహించలేం



10 లో

- వైఎస్ వివేకా కేసులో సునీత పిటిషన్‌పై 'సుప్రీం' కీలక ఆదేశాలు
- ఇలాంటి విజ్ఞప్తులను అనుమతి ఇస్తూపోతే ఈ కేసు అంతు లేకుండా ముందుకు వెళుతుంది
- ఇలాగే సాగదీస్తే దర్యాప్తు పూర్తి కావడానికి మరో మూడు నాలుగేళ్లు పడుతుంది
- ఇది న్యాయ ప్రక్రియకు విఘాతం కలిగించడమే
- ట్రయల్ కోర్టు ఆదేశాల మేరకే సీబీఐ దర్యాప్తు చేయాలి
- కేసు దర్యాప్తు వేగంగా పూర్తి చేయండి
- ఎవరిని విచారించాలన్న దానిపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేం

పోతిరెడ్డిపాడు సభలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి. చిత్రంలో వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నేతలు

'లిఫ్ట్' తాకట్టుపై

'సీమ' కన్నెర్ర

ఆపిన పనులు రెండు నెలల్లో మళ్లీ మొదలు పెట్టాలి

లేదంటే ఉద్యమం మహోగ్ర రూపం దాలుస్తుంది

చంద్రబాబు ప్రభుత్వానికి వైఎస్సార్‌సీపీ 'చలో పోతిరెడ్డిపాడు' సభ అల్టిమేటం

- రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని ప్రభుత్వం పూర్తి చేయాల్సిందేనని తీర్మానం
- ప్రతి ఇంట్లో చర్చ జరిగేలా గ్రేటర్ రాయలసీమలో నిరసన సభలు నిర్వహిస్తామని వెల్లడి
- తెలంగాణ సీఎంతో కుమ్మక్కై బాబు 'సీమ'కు ద్రోహం చేశారని నేతల మండిపాటు
- వైఎస్సార్ కృషి వల్లే పోతిరెడ్డిపాడు సామర్థ్యం 44 వేల క్యూసెక్కులకు పెంపు
- 'సీమ'కు మరింత మేలు జరిగేలా వైఎస్ జగన్ హయాంలో 'లిఫ్ట్'కు శ్రీకారం
- జగన్‌కు పేరొస్తుందని కుట్ర పూరితంగా పనులు ఆపించిన చంద్రబాబు

సాక్షి, ప్రతినిధి, కర్నూలు: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తెలంగాణకు తాకట్టు పెట్టారని వైఎస్సార్‌సీపీ నేతలు నిప్పులు చెరిగారు. ఆయన ఏలుబడిలో అప్పుడు, ఇప్పుడు ప్రకాశం, నెల్లూరు సహా రాయలసీమకు అన్యాయం చేశారని మండిపడ్డారు. రాయలసీమ లిఫ్ట్ పనులను చంద్రబాబుతో మాట్లాడి ఆపించానని స్వయంగా తెలంగాణ సీఎం చెప్పడమే ఇందుకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగిపోయిన లిఫ్ట్ పనులను రెండు నెలల్లో తిరిగి ప్రారంభించాలని, లేదంటే ఉద్యమం మహోగ్ర రూపం దాలుస్తుందని స్పష్టం చేశారు. ఇది ప్రారంభం మాత్రమేనని, రానున్న రోజుల్లో ఈ ఉద్యమం మరింత తీవ్రతరమవుతుందని హెచ్చరించారు. రాయలసీమలో పుట్టి.. పుట్టిన గడ్డకే ద్రోహం చేయడం చంద్రబాబుకే చెల్లిందని ధ్వజమెత్తారు. లిఫ్ట్‌ను వెనువెంటనే పూర్తి చేయాల్సిందిపోయి.. ప్రాజెక్టు దండగంటూ తన టీడీపీ నేతలతో దుష్ప్రచారం చేయించడం దుర్మార్గమని దుయ్యబట్టారు. చేసిన తప్పులను సరిదిద్దుకోకపోతే ప్రజలు తరిమికొడతారని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని పూర్తి చేయాల్సిందేనని తీర్మానం చేశారు. చంద్రబాబు, రేవంత్‌రెడ్డి చీకటి ఒప్పందంలో భాగంగా నిలిచిపోయిన 'రాయలసీమ లిఫ్ట్' పనులు పూర్తి చేయాలనే డిమాండ్‌తో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పోతిరెడ్డిపాడులో గురువారం 'చలో పోతిరెడ్డిపాడు' పేరుతో పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి అధ్యక్షత బహిరంగ సభ నిర్వహించింది. ఆగిపోయిన లిఫ్ట్ పనులను పార్టీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నేతలు పరిశీలించిన అనంతరం దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం సభ ప్రారంభమైంది. సీమ లిఫ్ట్ ప్రాజెక్టు ఆవశ్యకత, చంద్రబాబు ప్రభుత్వం చేసిన ద్రోహం..

మిగతా 2వ పేజీలో ▶

సీబీఐ క్లీన్‌చిట్‌పై 'ఏకసభ్య' డ్రామా!

లడ్డూ ప్రసాదంలో జంతు కొవ్వు కలవలేదని ఎన్‌డీఆర్‌ఐ, ఎన్‌డీడీబీ ల్యాబ్‌లు, సీబీఐ సిట్ చార్జిషీట్‌లో స్పష్టంగా తేల్చినా ఇంకా కుట్రలా?: మాజీ మంత్రి పేర్ని నాని



- సీబీఐ రిపోర్టులో వైఎస్సార్‌సీపీ నేతలు ఏ ఒక్కరి పేర్లూ లేక పోయినా కొత్తగా కమిషన్ నియమించి వారి పేర్లు చేర్చే కుట్రలు
- శ్రీవారికి చేసిన మహాపచారం మనసులో దహించేయడం వల్లే ప్రెస్‌మీట్‌లో అస్మదీయుల ప్రశ్నలను కూడా చంద్రబాబు భరించలేకపోతున్నారు
- సీబీఐ నివేదికతో అడ్డంగా దొరికిపోయిన బాబు
- చంద్రబాబు హయాంలో రూ.291కే కిలో నెయ్యి కొనుగోలు.. హర్ష్ డెయిరీకి అనుమతి ఇచ్చింది మీ ప్రభుత్వమే బాబూ
- ఆ నాలుగు ట్యాంకర్లు కాళహస్తిలోని ఓ పెట్రోల్ బంకులో ఉంచారు.. సరుకు మార్చకుండా తిరిగి వైష్ణవీ డెయిరీ పేరుతో కొండపైకి పంపారు.. లడ్డూల్లో కలిపేశారు..
- ఇప్పుడు చెప్పండి ఎవరు పాపాత్ములో?
- ఎవరు మట్టికొట్టుకుపోవాలి..? ఎవరు సర్వనాశనం అవుతారో చెప్ప బాబూ?
- ఆలయాలను కూలగొట్టిన చరిత్ర చంద్రబాబుదే
- రోజుకో మతం పేరుతో పవన్ డ్రామాలు
- వీటిని ప్రశ్నించాలని స్వామీజీలను కోరుతున్నాం

3 లో

సుప్రీంకోర్టు కంటే మీ రాజకీయ కమిటీ గొప్పదా?

3 లో

■ 'సీబీఐ సిట్ దర్యాప్తులో జంతువుల కొవ్వు కలిసిందని నిర్ధారణ కాలేదు గనుక మరో కమిటీ వేసి నిర్ధారిస్తారా? ఆ కమిటీ కూడా నిర్ధారించకపోతే ఇంకో కమిటీ వేస్తారా? తిరుమల లడ్డూలో గొడ్డు కొవ్వు, పంది కొవ్వు కలిసిందని మీరన్న మాటను నిరూపించే వరకూ నిద్రపోరా?' అని చంద్రబాబు ప్రభుత్వంపై ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ విరుచుకుపడ్డారు.



రాష్ట్రపతిని కించపర్చారు

రాజ్యసభలో ప్రతిపక్షంపై ప్రధాని నరేంద్ర మోదీ ఆగ్రహం

■ కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. తనపై ఎంత విద్వేషం గుమ్మరించినా తనను సమాధి చేయడం ఆ పార్టీ తరం కాదని తేల్చిచెప్పారు. గురువారం రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యావాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు ప్రధాని మోదీ సమాధానమిచ్చారు. రాష్ట్రపతి పదవిలో ఉన్న పేద గిరిజన మహిళను ఆ పార్టీ కించపర్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కేంద్ర మంత్రి రవనీత్‌సింగ్ బిట్టూను ద్రోహి అని నిందించడంపై మోదీ ఆగ్రహం వ్యక్తంచేశారు. 'ప్రేమ దుకాణం' అంటూ కబుర్లు చెప్పే కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు మోదీ.. తేరీ ఖబర్ ఖుదేగీ (మోదీ.. నీ సమాధి తవ్వుతాం) అంటూ నినాదాలు చేస్తోందని ధ్వజమెత్తారు.

6లో

జనాదరణకు బెంబేలెత్తి..

జగన్ పర్యటనపై ఆంక్షల కత్తి

14లో

మరింత పెద్ద & వెడల్పు అలాయ్ వీల్స్

ప్రీమియం క్రోమ్ యాక్సెంట్స్

మరింత పొడవైన ఫ్లష్ సీట్ 785mm

బెస్ట్-ఇన్ క్లాస్ మైలేజ్##

సెగ్మెంట్ లో మొదటి సారి ఆటో క్యాన్సిల్ వింకర్స్##

ఎక్స్ఛేంజ్ ఆఫర్ ₹2 500*
గవర్నమెంట్/ కార్పొరేట్ ఆఫర్స్ ₹3 200*
ఎక్స్-షోరూం ధర ₹78 141*
INDIA'S FIRST 5 YEAR WARRANTY *Conditions apply
Hero GoodLife 24 క్యారట్ గోల్డ్ కాయిన్ గెలిచే అవకాశం మరియు ఎన్నో గ్యారంటీ బెనిఫిట్స్ పొందండి#

Hero MotoCorp Ltd. Regd. Office: The Grand Plaza, Plot No.2, Nelson Mandela Road, Vasant Kunj Phase - II, New Delhi - 110070, India. I CIN: L35911DL1984PLC017354 I For further information, contact your nearest Hero MotoCorp authorised outlet or visit us on www.HeroMotoCorp.com. Accessories and features shown may not be a part of standard fitment. Always wear a helmet while riding a two-wheeler. World's largest Two-wheeler manufacturer with the highest Two-wheeler unit sales by a single corporate entity globally, for the past 25 years. Data Source: SIAM Certificate. ##As per internal benchmarking of 125cc scooters in India under standard conditions. Actual mileage may vary based on road and riding conditions. #Benefits include Gold Coin/Silver Coin/ OTT Membership. Limited period offer. *Ex-showroom prices are applicable in Andhra Pradesh. *T&C apply.

TOLL FREE 1800 266 0018

Authorised Dealers: Guntur: Associated Hero, 9289922516, Annapurna Motors, 9289233814, Narasaraopet: Lotus Motor World, 9289233907, Associate Dealer: Tenali: 07949293344, Bapatla: 7273836666, Ponnur: 07949294496, Sattenapalli: 07949294498, Cherukupalli: 07949293345, Also Available At: Vinukonda: 07949294509, Mangalagiri: 07949294513, Piduguralla: 9885988625, Repalle: 9515320031, Dachepalli: 9666406417, Santhamaguluru: 9573115012, Karempudi: 9440103681, Phirangipuram: 9705070555, Krosur: 8985621002, Thullur: 9666245777, Epuru: 9133834060.

RS/Hero/02/26

చలో పోతిరెడ్డిపాడు సభకు భారీగా తరలి వచ్చిన రైతులు

‘లిఫ్ట్’ తాకట్టుపై ‘సీమ’ కన్నెర్ర

▶ మొదటి పేజీ తరువాయి

‘సీమ’లోని కూటమి నేతల నిర్లిప్తత, ప్రభుత్వంపై భవిష్యత్తులో ఉద్యమించే తీరుపై పార్టీ నేతలు ప్రసంగించారు. ఉమ్మడి కర్నూలు, అనంతపురం, వైఎస్సార్ కడప, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుంచి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లాల అధ్యక్షులు, సమన్వయకర్తలు, భారీ సంఖ్యలో రైతులు తరలివచ్చారు. ప్రభుత్వం స్పందించి రెండు నెలల్లో పనులకు పూనుకోకపోతే రైతులతో కలిసి కడపలో భారీ ఎత్తున మహా సభ నిర్వహిస్తామని స్పష్టం చేశారు. రాయలసీమ లిఫ్ట్ ప్రాధాన్యతపై ఆరు జిల్లాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను చైతన్యం చేస్తామని హెచ్చరించారు.

రాయలసీమలో పారే ప్రతి నీటి బొట్టుపై వైఎస్సార్ పేరు

40 ఏళ్ల కిందట వైఎస్సార్ చేసిన పాదయాత్ర, నిరాహార దీక్షతోనే పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుకు బీజం పడింది. ఆ రోజు వైఎస్సార్‌తో పాటు నడిచిన కాటసాని, చవ్వా రాజశేఖర్‌రెడ్డి ఈ రోజు ఈ వేదికపై కూడా ఉన్నారు. రాయలసీమ, నెల్లూరుకు వెళ్లే ప్రతీ నీటి చుక్కపై వైఎస్సార్ పేరు ఉంది. ఇది చరిత్ర, ఎవ్వరూ మార్చలేరు. రాయలసీమ లిఫ్ట్ పనులు 80 శాతం పూర్తి చేశాం. తక్కిన 20 శాతం పూర్తి చేస్తే కనీసం మంచి పని చేసిన పేరైనా చంద్రబాబుకు ఉండేది. అది కూడా లేకుండా ప్రాజెక్టును ఆపి ద్రోహం చేశారు. రేవంత్‌రెడ్డి మాటలతో వాస్తవాలు వెలుగు చూశాయి. రేవంత్‌రెడ్డి తన మాటలపై కావాలంటే నిజ నిర్ధారణ కమిటీకి సిద్ధమని ప్రకటించాడు. ఈ వ్యాఖ్యలపై చంద్రబాబు సమాధానం చెప్పలేదు. పైగా ప్రాజెక్టు దండగని టీడీపీ నేతలతో ప్రచారం చేయిస్తున్నాడు. చంద్రబాబు ఓటుకు కోట్లు కేసుకు భయపడి రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారు. ఆయన సీఎంగా ఉన్నప్పుడు పక్క రాష్ట్రాలు యథేచ్ఛగా అక్రమ ప్రాజెక్టులు నిర్మించి మనకు దక్కాల్సిన నీటిని తోడేస్తున్నాయి. నీళ్లు, రైతు, వ్యవసాయం బాగుంటే రాష్ట్రమంతా బాగుంటుంది. ఈ ఆలోచన వైఎస్‌కు ఉంది కాబట్టే పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని 44 వేల క్యూసెక్కులకు పెంచారు. పులిచింతల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ చేపట్టారు. 2014–19లో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఆ పనులు పూర్తి చేయలేదు. 2019లో జగన్ అధికారంలోకి వచ్చాక ఆర్‌అండ్‌ఆర్ పూర్తి చేసి ప్రాజెక్టును వాడకంలోకి తెచ్చారు. రాయలసీమ లిఫ్ట్‌తో జగన్ చేసిన మేలు ప్రతీ ఇంటికీ తెలియాలి. పూర్తయ్యే దశలోని ప్రాజెక్టును చంద్రబాబు ఆపి మహా పాపం చేశారు. మూల్యం చెల్లించుకోక తప్పదు

– సజ్జల రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో–ఆర్డినేటర్

రియల్ ఎస్టేట్ వ్యాపారం తప్ప బాబుకు ఏమీ పట్టదు

కరోనా సంక్షోభాన్ని లెక్క చేయకుండా రాయలసీమ లిఫ్ట్ పనులు చివరి దశకు తీసుకొచ్చిన ఘనత వైఎస్ జగన్‌దే. రెండేళ్లలోనే 80 శాతం పనులు పూర్తి చేశారు. చంద్రబాబు ఈ ప్రాజెక్టును పక్కన పెట్టారు. రాయలసీమ లిఫ్ట్ నిలిచిపోతే కేసీ కెనాల్, హంద్రీ–నీవా, గాలేరు–నగరి, ఎస్సార్బీసీకి నీళ్లుండవు. అనంతపురం రైతులకు మేలు చేయాలని హంద్రీ–నీవా కాలువను 3,800 నుంచి 6,500 క్యూసెక్కులకు జగన్ పెంచారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక పనులు నిలిపేశారు. అంతేకాదు జగన్ రూ.2 వేల కోట్లతో కాంక్రీట్ లైనింగ్ పనులు చేశారు. చంద్రబాబు ప్రాతినిథ్యం వహించే కుప్పానికి నీరిచ్చిన ఘనత కూడా జగన్‌దే. గాలేరు–నగరి ద్వారా చిత్తూరు, వైఎస్సార్ కడప జిల్లాలకు నీళ్లిచ్చే పనులను 50 శాతం పూర్తి చేస్తే కూటమి ప్రభుత్వం వచ్చాక దాన్ని కూడా పక్కన పెట్టేసింది. ‘సీమ’లోని ఏ ప్రాజెక్టు కూడా పూర్తి కానీయకుండా చంద్రబాబు అమరావతి జపం చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేస్తున్నాడు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం పాట్లు పడుతున్నారు. చంద్రబాబు సీఎం అయ్యాక పోలవరం ఎత్తు తగ్గించేస్తున్నాడు.

– పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రీజినల్ కో–ఆర్డినేటర్

ఏకతాటిపై పోరాడుదాం

1986లో లేపాక్షి నుంచి పోతిరెడ్డిపాడు వరకు వైఎస్సార్‌తో కలిసి నేను పాదయాత్ర చేశాను. వైఎస్ కృషితోనే పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని ఎన్టీఆర్ 4 వేల నుంచి 11 వేల క్యూసెక్కులకు పెంచారు. దీన్ని 44 వేల క్యూసెక్కులకు వైఎస్సార్ పెంచారు. అలాగే హంద్రీ–నీవా, గాలేరు–నగరి లాంటి ఎన్నో ప్రాజెక్టులను పూర్తి చేసి భగీరథుడిగా నిలిచారు. జగన్ 80 శాతం పూర్తి చేసిన రాయలసీమ లిఫ్ట్‌ను చంద్రబాబు నిలిపేశారు. రాయలసీమ బిడ్డల భవిష్యత్తు కోసం ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి అంతా ఏకతాటిపైకి వచ్చి చంద్రబాబు సర్కారుపై పోరాడాలి.

– కాటసాని రాంభూపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు

చంద్రబాబు మోసాలను ప్రతి ఒక్కరికీ వివరించాలి

అతి పవిత్రమైన తిరుమల లడ్డూ విషయంలోనే భక్తుల మనోభావాలతో ఆడుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులకు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌పై ప్రజలను మాయ చేయడం చిన్న విషయం. కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే చంద్రబాబు.. జగన్‌కు మంచి పేరొస్తుందని రాయలసీమ ప్రాజెక్టును ఆపేశాడు. ఆంధ్రాకు సీఎంగా ఉండి, చంద్రబాబు రాయలసీమకు ద్రోహం చేశాడని రుజువైనా ఇంకా ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నాడు. చంద్రబాబుకు రాయలసీమ మీద ఏమాత్రం ప్రేమ లేదని 40 ఏళ్లుగా ఆయన్ను చూసిన వారికి ఎవరికైనా తెలిసిపోతుంది. ఇలాంటి చంద్రబాబు మెడలు వంచి ఆపేసిన ప్రాజెక్టు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించేలా ఒత్తిడి తీసుకొద్దాం. చంద్రబాబు మోసాలను గ్రేటర్ రాయలసీమ పరిధిలో ప్రతి పౌరుడికీ తెలిసేలా వివరిద్దాం.

– బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, మాజీ మంత్రి

బాబుకు వ్యవసాయం అంటే చిన్నచూపు

రాయలసీమకు చంద్రబాబు చేసిన మోసం బహిర్గతం అయ్యాక ప్రజలకు సమాధానం చెప్పుకోవాల్సిన టీడీపీ నాయకులు ఈ ప్రాజెక్టు దండగ అన్నట్లు తప్పుడు ప్రచారం ప్రారంభించారు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా పని చేస్తున్న చంద్రబాబు.. ఇతర సీఎంలు ప్రారంభించిన ప్రాజెక్టులకు శిలాఫలకాలు వేయడం, పూర్తయిన వాటికి రిబ్బన్ కటింగ్‌లు చేసుకోవడం తప్పించి, ఆయన ప్రారంభించి పూర్తి చేసిన ప్రాజెక్టు ఒక్కటీ లేదు. అంటే చంద్రబాబుకు సాగు నీటి రంగమన్నా, రైతులన్నా, వ్యవసాయమన్నా చిన్నచూపు. అన్ని ప్రాజెక్టులకు నీరివ్వాలన్నా నందికొట్కూరు నుంచే పోవాలి. శ్రీశైలం ప్రాజెక్టు కోసం ఈ ప్రాంత రైతులు త్యాగాలు చేసి భూములు కోల్పోయారు. సర్వస్వం కోల్పోయి వలసలు పోతున్న రైతులను ఈ ప్రభుత్వం ఆదుకోవడం లేదు. ఉద్యోగాలిస్తామన్న హామీ ఇప్పటికీ నెరవేర్చలేదు.

– బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, పార్టీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్

రాజకీయాలకు అతీతంగా ఉద్యమిద్దాం

వైఎస్సార్ సీఎం అయిన వెంటనే రాయలసీమ రైతుల కష్టాలను తీర్చేసి దేవుడయ్యాడు. గాలేరు–నగరి, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, హంద్రీ–నీవా సుజల స్రవంతి వంటి ప్రాజెక్టులతో రాయలసీమ సాగు, తాగునీటి అవసరాలను తీర్చారు. తర్వాత సీఎంగా వచ్చిన చంద్రబాబు పట్టించుకోకుండా వదిలేసినా వైఎస్ జగన్ సీఎం అయ్యాక రాయలసీమ రైతులను గుండెల్లో పెట్టుకుని చూసుకున్నారు. అనుమతులు లేకుండా పక్క రాష్ట్రాలు ప్రాజెక్టులు కట్టుకుంటూ మనకు దక్కాల్సిన నీటిని వాడుకుంటే బాబుకు ఇంకా జ్ఞానోదయం కలగడడం లేదు. బాబు చేసిన మోసాన్ని ప్రజలందరికీ వివరించాలి. సీమ ప్రజలంతా రాజకీయాలకు అతీతంగా ఈ ప్రాజెక్టు కోసం ఉద్యమించాలి.

– ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే

రాయలసీమకు చంద్రబాబు ద్రోహం

రాయలసీమలో కరువులు ఆగిపోయాయంటే ఆ ఘనత వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కుతుంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని వైఎస్సార్ 44 వేల క్యూసెక్కులకు పెంచితే వైఎస్ జగన్ సీఎం అయ్యాక మరింతగా దృష్టి పెట్టారు. ఈ క్రమంలో రాయలసీమ లిఫ్ట్ పనులు ప్రారంభించి రూ.900 కోట్లకు పైగా ఖర్చు చేసి 80 శాతం పూర్తి చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక 18 నెలల్లో తట్ట మట్టి కూడా తీయలేదు. రేవంత్ రెడ్డి ప్రయోజనాల కోసం ఆయనతో కుమ్మక్కై రాయలసీమ ప్రజలకు చంద్రబాబు ద్రోహం చేశాడని అర్థమైపోయింది.

– అనంత వెంకట్రామిరెడ్డి, అనంతపురం మాజీ ఎమ్మెల్యే

తల నరికినా మా మొండెం ఉద్యమిస్తుంది

‘సీమ’ అంటే చంద్రబాబుకు ఎప్పుడూ ఇష్టం లేదు. అందుకే రాయలసీమ లిఫ్ట్ పనులను ఆపి ద్రోహం చేశాడు. కర్నూలుకు రావల్సిన హైకోర్టును, నేషనల్ లా యూనివర్సిటీని అమరావతికి తీసుకెళ్లారు. ‘అనంత’కు మంజూరైన ఎయిమ్స్‌ను మంగళగిరికి తరలించారు. ఆఖరుకు కడపలో ఉన్న కో–ఆపరేటివ్ బ్యాంకును కూడా తరలించుకుపోయాడు. ఆనాడు వైఎస్సార్ సీఎంగా ఉండగా పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచుతుంటే ప్రకాశం బ్యారేజీ మీద దేవినేని ఉమాతో ధర్నాలు చేయించి అడ్డుకునే ప్రయత్నం చేసిన రాయలసీమ ద్రోహి చంద్రబాబు. ఇక్కడి రైతులు, ప్రజల భవిష్యత్తును చంద్రబాబు తన స్వార్థ ప్రయోజనాల కోసం కాలరాస్తున్నాడు. రాయలసీమ లిఫ్ట్ ఉద్యమానికి ఇప్పుడు మళ్లీ బీజం పడింది. ఉద్యమం మొదలయ్యాక తల తెగ నరికినా మా మొండెం ఉద్యమిస్తుందే కానీ ఉద్యమం మాత్రం ఆగదు.

– సాకె శైలజానాథ్, మాజీ మంత్రి

ఎన్‌జీటీకి ఫిర్యాదు చేసి ప్రాజెక్టును చంద్రబాబు ఆపించాడు

నాలుగోసారి ముఖ్యమంత్రిగా పనిచేస్తున్న చంద్రబాబు రాయలసీమ ప్రాంతంలో పుట్టి, ఇక్కడ నుంచే గెలిచి ముఖ్యమంత్రి అవుతున్నా ఈ ప్రాంత రైతుల ప్రయోజనాలను పట్టించుకోవడం లేదు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాకే వృథాగా పోతున్న నీటిని రాయలసీమ లిఫ్ట్ ద్వారా రోజుకు 3 టీఎంసీలు తరలించాలని ఆలోచన చేస్తే ఎన్‌జీటీకి ఫిర్యాదు చేసి చంద్రబాబు ఆపించారు. అయినా నిర్మాణం ఆపకుండా 80 శాతం పూర్తి చేసిన గొప్ప నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఇప్పటికైనా రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయకపోతే తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజల్లో తిరగలేరు.

– దారా సుధీర్, నందికొట్కూరు పార్టీ ఇన్‌చార్జి

ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తెస్తాం

సభకు అనుమతి ఇవ్వకుండా ప్రభుత్వం కుట్రలు చేసింది. ఎంత నిర్బంధిస్తే అంతగా తిరగబడతాం. ఎంత అణచివేస్తే అంత పైకి లేస్తాం. రాయలసీమ నీటి అవసరాలు తీర్చడానికి తీసుకొచ్చిన లిఫ్టును రేవంత్ రెడ్డితో కుమ్మక్కై చంద్రబాబు ఆపేశాడు. రాయలసీమ ప్రజలకు ద్రోహం చేశాడు. కూటమి నాయకుల వికృత రాజకీయ క్రీడను గ్రామ గ్రామానికి తీసుకెళ్తాం. నందికొట్కూరులో మొదలు పెట్టింది ప్రారంభ సభ మాత్రమే. రాబోయే రోజుల్లో ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తెస్తాం.

– భూమన కరుణాకర్‌రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు

ఈ ప్రాజెక్టును తిరిగి మొదలు పెట్టేదాకా ఉద్యమిస్తాం

రాష్ట్ర సాగు నీటి రంగం గురించి చర్చించాల్సి వస్తే వైఎస్సార్‌కు ముందు.. వైఎస్సార్ తర్వాత అని చెప్పుకోవాలి. నెల్లూరు జిల్లాలో కండలేరు, సోమశిల ప్రాజెక్టులను పూర్తి సామర్థ్యం మేరకు నీరు నిలిపిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుంది. రాయలసీమ లిఫ్ట్ పూర్తయితే నెల్లూరు జిల్లాకు మరింత మేలు చేకూరుతుంది. తాను కోరిన మీదటే చంద్రబాబు రాయలసీమ లిఫ్టును ఆపేశాడని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పాడు. ఈ ప్రాజెక్టును తిరిగి మొదలు పెట్టేదాకా ఉద్యమిస్తాం. ఎన్నికలు ఎప్పుడొచ్చినా సరే జగన్ సీఎం కావడం ఖాయం.

– కాకాణి గోవర్ధన్‌రెడ్డి, నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు

ఓటుకు కోట్లు కేసుకు భయపడే..

రేవంత్ రెడ్డితో కుమ్మక్కై చంద్రబాబు రాయలసీమ ప్రాంత రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నాడు. తెలంగాణలో అనుమతులు లేకుండానే ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి, మనకు హక్కుగా దక్కాల్సిన నీటిని అక్రమంగా తరలించుకుపోతున్నా సీఎంగా ఉన్న చంద్రబాబు చోద్యం చూస్తున్నాడు. ఓటుకు కోట్లు కేసులో అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబు నాడు కేసీఆర్‌కు, నేడు రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా తలూపుతున్నాడు. రాయలసీమ ప్రాజెక్టును తిరిగి ప్రారంభింపజేసేలా కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. రాయలసీమ ప్రాజెక్టు కోసం రాయలసీమ పౌరుషం చూపించాలి.

– ఎస్వీ మోహన్‌రెడ్డి, కర్నూలు జిల్లా పార్టీ అధ్యక్షుడు

గోదావరి–బనకచర్ల పేరుతో కాలయాపన

శ్రీశైలం డ్యాంకు ఎక్కువ శాతం భూములు కోల్పోయింది సీమ ప్రాంతమే. కృష్ణా జలాలపై అత్యధిక క్యాచ్‌మెంట్ ఏరియా రాయలసీమలోనే ఉంది. చంద్రబాబు ఏనాడూ రాయలసీమ ప్రాజెక్టుల గురించి ఆలోచించలేదు. వైఎస్సార్ మరణం తర్వాత వైఎస్ జగన్ సీఎం అయ్యే వరకు ఎవరూ ఈ ప్రాంతం గురించి ఆలోచించలేదు. గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు పేరుతో ప్రజలను చంద్రబాబు తప్పుదోవ పట్టిస్తున్నాడు. కృష్ణా, తుంగభద్ర నదులపై నిర్మించాల్సిన పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా గోదావరి–బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించడం మూర్ఖత్వం. అభివృద్ధి అంటే అమరావతి మాత్రమే కాదని చంద్రబాబు గుర్తుంచుకోవాలి.

– తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, రాప్తాడు

లిఫ్ట్‌తోనే రాయలసీమ రైతుల భవిష్యత్తు

ఈ ప్రాంతానికి సంజీవని లాంటి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం రాజకీయాలకు అతీతంగా రాయలసీమ వాసులంతా ఒక్కటై ఉద్యమించాలి. రాయలసీమను ఎడారిగా మార్చే చంద్రబాబు కుట్రలను దీటుగా ఎదుర్కోవాలి. మళ్లీ కరువు కాటకాలతో రాయలసీమ ప్రజలు వలసలు వెళ్లకుండా నిరోధించాలంటే రాయలసీమ ప్రాజెక్టు పూర్తి కావాలి. భవిష్యత్తు తరాలు బాగుండాలంటే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి కావాలనే డిమాండ్‌తో త్వరలో కడపలో రెండో మహాసభ నిర్వహిస్తాం.

– రవీంద్రనాథ్‌రెడ్డి, కడప జిల్లా పార్టీ అధ్యక్షుడు

వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎంని చేసుకుందాం

రాష్ట్రంలో సాగు నీటి రంగానికి మేలు చేసిన ఘనత నాడు వైఎస్ రాజశేఖరరెడ్డిదైతే, ఇప్పుడు ఆ ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుంది. మళ్లీ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయితేనే రాయలసీమ లిఫ్ట్ పూర్తవుతుంది. ఈ లిఫ్ట్‌తో ఉమ్మడి ప్రకాశం, నెలూర్లు, రాయలసీమ జిల్లాలు సస్యశ్యామలం అవుతాయి. ఈ ఉద్యమంలో ఎంత వరకైనా ముందుకు నడుస్తాం. ప్రాజెక్టు పూర్తి చేస్తాం.

– బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ప్రకాశం జిల్లా పార్టీ అధ్యక్షుడు

బాబు కుట్రలను అంతం చేద్దాం

రాయలసీమ దేశంలోనే అత్యంత కరువు ప్రాంతం. నీళ్లు లేక వ్యవసాయం చేయలేక ఏడాదిలో రెండు నెలలు మినహా 10 నెలలు వలసపోయి బతికే పరిస్థితి. పిల్లలు, వృద్ధులు మాత్రమే ఇళ్ల వద్ద ఉంటారు. అలాంటి ప్రాంతానికి నీళ్లిచ్చేందుకు మా నాయకుడు సిద్ధమైతే దాన్ని అడ్డుకున్న ద్రోహి చంద్రబాబు. రాయలసీమకు చంద్రబాబు కంటే ద్రోహం చేసేవారు బహుశా ఎవ్వరూ ఉండరు. చంద్రబాబు కుట్రలను అంతం చేసి రాయలసీమ లిఫ్ట్‌ని పూర్తి చేస్తాం.

– గోరంట్ల మాధవ్, మాజీ ఎంపీ

పోలీసుల ఆంక్షలు విధించినప్పటికీ కాలువలు, పొలం గట్లు దాటుకుంటూ మరీ చలో పోతిరెడ్డిపాడు సభకు వెళ్తున్న స్థానికులు, రైతులు

బైక్‌పై వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి

ఇలాంటప్పుడే...



మన వాళ్లు నిఘా విభాగం మీద తీవ్ర వ్యతిరేకతతో ఉన్నార్సార్!

‘చలో పోతిరెడ్డిపాడు’ గ్రాండ్ సక్సెస్

పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన నెల్లూరు, ప్రకాశం, సీమ జిల్లాల నేతలు, కార్యకర్తలు, రైతులు

- సభ నిర్వహణకు అడ్డంకులు సృష్టించిన చంద్రబాబు ప్రభుత్వం
- చివరి క్షణం వరకు అనుమతులు ఇవ్వకుండా అడ్డుపడిన వైనం
- హైకోర్టుకు వెళ్లి అనుమతి తెచ్చిన వైఎస్సార్‌సీపీ
- భారీగా తరలివచ్చిన అన్నదాతలు
- ప్రాజెక్టు ఆవశ్యకతను గుర్తించిన ‘గ్రేటర్ రాయలసీమ’ నేతలు, ప్రజలు

సాక్షి ప్రతినిధి కర్నూలు: చంద్రబాబు ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినప్పటికీ వైఎస్సార్‌సీపీ చేపట్టిన ‘చలో పోతిరెడ్డిపాడు’ కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయ్యింది. గురువారం ఉదయం సభ.. బుధవారం మధ్యాహ్నం వరకు పోలీసులు అనుమతి ఇవ్వకుండా ప్రభుత్వ పెద్దలు అడ్డుపడ్డారు.. అనుమతి నిరాకరించి సభ జరగకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వ కుట్ర పసిగట్టిన వైఎస్సార్‌సీపీ హైకోర్టును ఆశ్రయించింది. పార్టీ నేత కాటసాని రాంభూపాల్‌రెడ్డితో పిటిషన్ వేయించింది. దీంతో సభకు కొన్ని గంటల ముందు అనుమతి లభించింది. ఈ క్రమంలో గోపాల్‌రెడ్డి పొలంలో సభ నిర్వహించుకునేందుకు ఆత్మకూరు డీఎస్పీ అనుమతిచ్చారు. దీంతో బుధవారం మధ్యాహ్నం తర్వాత నేతలు అక్కడికి చేరుకున్నారు. కాటసాని రాంభూపాల్‌రెడ్డి, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, ధారా సుధీర్ తదితరులు రాత్రంతా పనులు చేయించి తెల్లవారేసరికి వేదికను సిద్ధం చేశారు. నేతలంతా చేయి చేయి కలిపి సభను గ్రాండ్ సక్సెస్ చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాయలసీమ లిఫ్ట్‌ను పూర్తి చేయిస్తామని శపథం చేశారు. అయినా చంద్రబాబు చలించకపోతే జగన్ అధికారంలోకి రాగానే తక్కిన పనులు పూర్తి చేస్తామని ప్రతినబూనారు. సభకు వచ్చిన వారే కాదు ‘గ్రేటర్ రాయలసీమ’ పరిధిలోని ప్రతి ఇంట్లో సభను లైవ్‌లో వీక్షించారు. గురువారం గ్రేటర్ రాయలసీమ పరిధిలో ఏ పల్లెలో, ఎక్కడ నలుగురు గుమికూడినా రాయలసీమ లిఫ్ట్‌పైనే చర్చ జరిగింది. ఇంత తక్కువ వ్యవధిలో ‘సీమ’ జిల్లాలతో పాటు నెల్లూరు, ప్రకాశం నేతలు, కార్యకర్తలు, రైతులు సభకు వేలాదిగా తరలి రావడం గమనార్హం. ఉమ్మడి కర్నూలు, అనంతపురం, వైఎస్సార్ కడప, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుంచి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లాల అధ్యక్షులు, సమన్వయకర్తలు తరలివచ్చారు. పార్టీ రాష్ట్ర కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. సీమకు చంద్రబాబు చేసిన ద్రోహాన్ని నేతలు వివరిస్తున్నప్పుడు రైతుల నుంచి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది.

స్వచ్ఛందంగా తరలి వచ్చిన రైతులు

‘చలో పోతిరెడ్డిపాడు’ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వైఎస్సార్‌సీపీ నేతలతో పాటు రైతులు సైతం సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చారు. జనాలను తరలించేందుకు ఎవరూ కూడా ఒక బస్సు, లారీ ఏర్పాటు చేయలేదు. నందికొట్కూరు, పాణ్యం, ఆత్మకూరుతో పాటు నంద్యాల జిల్లాలోని నియోజకవర్గాలు, కడప, అనంతపురం, నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుంచి ఎవరికి వారు సొంత ఖర్చులతో తరలి రావడం విశేషం. గురువారం ఉదయం 10 గంటలకే రైతులు చేరుకున్నారు. నేషనల్ హైవే నుంచి పోతిరెడ్డిపాడు వరకు ట్రాఫిక్ జాం అయితే రైతులు పొలాల గట్ల వెంట నడుస్తూ వచ్చారు. మధ్యాహ్నం 2 గంటల వరకూ సభ పూర్తయ్యే వరకూ ఓపిగ్గా నేతల ప్రసంగాలను ఆలకించారు. కుర్చీలు లేకపోతే వేదిక చుట్టూ వేల సంఖ్యలో నిల్చొని ఆద్యంతం నేతల ప్రసంగాలు విన్నారు. దీన్నిబట్టి ప్రభుత్వం ఎంతగా అణిచి వేయాలని చూసినా, రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టు తమకు ఎంత విలువైందో చాటి చెప్పారు. ప్రాజెక్టు కోసం ఎందాకైనా ఉద్యమించాలనే కసి, పట్టుదల స్పష్టంగా కన్పించింది. సభ నిర్వాహకులను సజ్జల, పెద్దిరెడ్డి తదితర నేతలు అభినందించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, ఎమ్మెల్సీలు ఇసాక్ బాషా, రమేష్ బాబు, రామసుబ్బారెడ్డి, కల్పలతా రెడ్డి, కర్నూలు పార్లమెంటు పరిశీలకులు గంగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, బ్రిజేంద్రా రెడ్డి, కాటసాని రామిరెడ్డి, కంగాటి శ్రీదేవి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, దుద్దేకుంట శ్రీధర్ రెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, అంజద్ బాషా, రఘురామి రెడ్డి, అన్నా రాంబాబు, శ్రీకాంత్ రెడ్డి, విశ్వేశ్వర రెడ్డి, మాజీ ఎంపీలు పోచా బ్రహ్మానంద రెడ్డి, తలారి రంగయ్య, కర్నూలు మేయర్ బీవై రామయ్య, కోడుమూరు ఇన్‌చార్జి ఆదిమూలపు సతీష్, కర్నూలు నగర అధ్యక్షుడు అహ్మద్ అలీఖాన్, తదితరులు పాల్గొన్నారు.

సీబీఐ క్లీన్‌చిట్‌పై 'ఏకసభ్య' డ్రామా!

జంతుకొవ్వుపై చంద్రబాబు దుష్ప్రచారానికి తెర పడటంతో మరో కుట్ర: పేర్ని నాని

- సీబీఐ రిపోర్టులో వైఎస్సార్‌సీపీ నేతలు ఏ ఒక్కరి పేర్లూ లేకపోయినా కొత్తగా కమిషన్ నియమించి వారి పేర్లు చేర్చే కుట్రలు
- శ్రీవారికి చేసిన మహాపచారం మనసులో దహించేయడం వల్లే ప్రెస్‌మీట్‌లో అస్మదీయుల ప్రశ్నలను కూడా బాబు భరించలేకపోతున్నారు

సాక్షి, అమరావతి: తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యిలో జంతు కొవ్వు కలిసిందన్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ దుష్ప్రచారానికి సీబీఐ సిట్ రిపోర్టుతో చెక్ పడటం.. కథ అడ్డం తిరగడంతో ఇప్పుడు ఏకసభ్య విచారణ కమిషన్ అంటున్నారని మాజీ మంత్రి, కృష్ణా జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పేర్ని వెంకట్రామయ్య (నాని) మండిపడ్డారు. ప్రభుత్వాన్ని తదుపరి చర్యలు తీసుకోమని సీబీఐ సిట్ చెప్పలేదని.. దోషులపై చర్యలు తీసుకోవాలని మాత్రమే చెప్పిందని గుర్తు చేశారు. మరి సిట్ రిపోర్టులో వైఎస్ జగన్ గానీ ఇతర వైఎస్సార్‌సీపీ నేతల పేర్లు ఎక్కడైనా ఉన్నాయా? అని పేర్ని నాని సూటిగా ప్రశ్నించారు. ఏమీ లేకపోయినా రాజకీయ కుట్రలతో వైఎస్సార్ సీపీపై మూకుమ్మడిగా విష ప్రచారానికి దిగారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు.

'సుప్రీం' జోక్యంతో సాగని బాబు ఆటలు..

లడ్డూ ప్రసాదం నెయ్యిలో జంతువుల కొవ్వులు కలిశాయని దారుణమైన అబద్ధాలు చెప్పిన చంద్రబాబు.. తన ప్రభుత్వం ఆధ్వర్యంలో సిట్‌ను నియమించి వాటినే రిపోర్టులో ఇచ్చేద్దామని భావించారు. సుప్రీం కోర్టు పర్యవేక్షణలో సీబీఐ సిట్ ఏర్పాటు కావడంతో ఆయన ఆటలు సాగలేదు. సుప్రీంకోర్టు నియమించిన సీబీఐ సిట్ దర్యాప్తులో అన్నీ తేలిపోవడంతో.. చంద్రబాబు తనను తదుపరి చర్యలు తీసుకోమని చెప్పిందంటున్నారు. కానీ సీబీఐ సిట్ చెప్పింది.. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోమనే. ఆ దోషుల్లో మీరు ఇంతగా విషం చిమ్ముతున్న జగన్ పేరు ఉందా? సిట్ రిపోర్టులో జగన్ కానీ, అప్పటి దేవదాయ శాఖమంత్రి వెలంపల్లి శ్రీనివాస్ పేరు కానీ, ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, టీటీడీ ఈవో, జేఈవో.. ఎవరి పేర్లు ఉన్నాయో చెప్పండి. అప్పట్లో చంద్రబాబు ప్రభుత్వం సిఫార్సు చేసిన అధికారులే ఇందులో ఉన్నారు. ఈ పాపం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ఆపాదించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

నెయ్యి కిలో రూ.291కే మీరు కొనలేదా?

శ్రీవారి ప్రసాదంలో కెమికల్స్ కలిశాయని, మార్కెట్ కన్నా తక్కువ రేటు రూ.319కే ఎలా ఆవు నెయ్యి కొన్నారని అడుగుతున్నారు. తక్కువ రేటుకు నెయ్యి కొన్నారు కాబట్టి కల్తీ జరిగిందని ఆరోపణలు చేస్తున్నారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వంలో టీటీడీలో ఇద్దరు అధికారులు హర్ష్ ఫ్రెష్ అనే డెయిరీని 2019 ఫిబ్రవరిలో ఆమోదిస్తే... ఆ తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం మీద నిందలు వేస్తున్నారు. నాడు ఫిబ్రవరి తర్వాత ఉన్న ప్రభుత్వం మాదే అయితే మే నెలలో ఈసీతో పోట్లాడి మీరు క్యాబినెట్ మీటింగ్ ఎలా పెట్టారు? ఎలా కీలక నిర్ణయాలు తీసుకున్నారు? పోలింగ్ తర్వాత కూడా మీ ప్రభుత్వం యాక్టివ్‌గానే పని చేసింది. 2019లో జగన్ సీఎం కాకముందే మీ ఆపద్ధర్మ ప్రభుత్వంలోనే ఈ హర్ష్ ఫ్రెష్ డెయిరీని తీసుకొచ్చారు. ఆ తర్వాత అదే భోలే బాబా డెయిరీగా పేరు మార్చుకుంది. అప్పట్లో వీళ్ల 82 వేల కేజీలు ట్యాంకర్లలో, 12,300 కేజీలు డబ్బాల్లో కొన్నారు. మీరు కిలో నెయ్యి రూ.291కి ఎలా కొన్నారు? మా హయాంలో రూ.319, రూ.329కి కొనుగోలు చేస్తే తప్పు అంటున్నారు. ఛాలెంజ్ చేస్తున్నా.. టెండర్ల వివరాలు తేదీలతో సహా బయటపెట్టండి. ఎవరు దొంగో ఎవరు దొరో తేలుతుంది.

రోజుకో మతం పేరుతో పవన్ డ్రామా..

పవన్ కళ్యాణ్ ఉచ్చం నీచాలు మరిచి విషం చిమ్మే వ్యక్తి! క్రిస్టియన్ అంటారు.. బాప్టిజం తీసుకున్నా అంటారు. నన్ను, చంద్రబాబును తిడుతుంటే మీరు కాచుకోరా? అని పవన్ కళ్యాణ్ ఆయన అన్నయ్యను తిట్టారని జనసేన నేతలే చెబుతున్నారు. దేవుడంటే భయం లేని వారు ఇవాళ మాట్లాడుతున్నారు. అదే అన్నయ్య.. గతంలో దేవుడే లేడని అంటాడు! దేవుడిని విమర్శించను.. లేని వారి గురించి ఎలా మాట్లాడతా? అంటాడు. తమ్ముడు కోటింగ్ ఇచ్చాక బయటికి వచ్చి.. నేను సనాతన హిందువును! వైఎస్ జగన్ క్రిస్టియన్ అంటూ దిగజారి మాట్లాడుతున్నాడు. రామతీర్థంలో రాముడి విగ్రహం ధ్వంసం చేసిన వాళ్లెవరో పవన్‌కు తెలియదా? ఆ ఘటన తర్వాత నెల రోజుల్లో కొత్తగా విగ్రహం చేయించి హైందవ సంప్రదాయాల ప్రకారం గత ప్రభుత్వం పునఃప్రతిష్ఠించిన విషయం తెలియదా? అంతర్వేది రథాన్ని కాల్చారంటూ మాట్లాడుతున్న పవన్ కళ్యాణ్.. మీ ప్రభుత్వంలో తాడేపల్లిగూడెం పక్కన పెంటపాడులో రథాన్ని తగలబెడితే చర్యలు తీసుకున్నారా? అంతర్వేదిలో దగ్ధమైన రథాన్ని మేం మళ్లీ ఉత్సవాల కల్లా కొత్తది చేయించి పెట్టాం. మరి మీరు పెంటపాడులో రథం తిరిగి చేయించారా?

> The said adulterated ghee supplied by M/s Bhole Baba Oroganic Dairy Milk Private Limited (A-7), Bhagwanpurto TTD through M/s Sri Vyshnavi Dairy Specialities Private Limited (A-6) and M/s A R Dairy Food Private Limited (A-1) were utilized for preparation of sacred Prasadams of Lord Shri Venkateswara Swamy. Further, the adulterated ghee in rejected 4 tankers of M/s A R Dairy Food Private Limited (A-1) were resupplied to TTD in the supply orders of M/s Sri Vyshnavi Dairy Specialities Private Limited (A-6) and TTD accepted the same. The said deliberate and malicious acts on the part of accused persons caused deep hurt to the religious sentiments of crores of devotees of Lord Shri Venkateswara Swamy.

టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భోలేబాబా డెయిరీ నుంచి వచ్చిన నాలుగు ట్యాంకర్ల నెయ్యి కల్తీ అయిందని వెనక్కి పంపితే వాటిని ఏఆర్ డెయిరీ ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో మళ్లీ పంపితే వాటిని టీటీడీ అంగీకరించి లడ్డూ ప్రసాదం తయారీలో వినియోగించారని చార్జిషీట్‌లో సీబీఐ పేర్కొన్న భాగం

గుళ్లు ధ్వంసం చేసిన చరిత్ర బాబుదే

2015–16లో విజయవాడలో కృష్ణా పుష్కరాల పేరుతో పలు ఆలయాలను ధ్వంసం చేసిన చంద్రబాబు... 250 గుళ్లు జగన్ ధ్వంసం చేశారని అనటానికి సిగ్గుందా? మతం పేరుతో విషం చిమ్ముతున్న మీ ప్రభుత్వంలో జరిగిన ఘటనలే కదా అవి. ఉత్సవమూర్తులే కాదు.. గర్భగుడిలో ఉన్న మూర్తులను కూడా మీ ప్రభుత్వంలో ధ్వంసం చేశారు. ధ్వంసం చేసిన గుళ్లలో కనీసం సంప్రోక్షణ చేశారా? అపచారం చేశామని చెంపలు వాయించుకున్నారా? ఎక్కడైనా మెట్లు కడిగారా? మీరు కూలదోసిన ప్రతీ ఆలయాన్ని జగన్ తిరిగి నిర్మించారు. దేవుడి మీద పగ పెట్టుకున్నారని అంటున్న పవన్.. ఆ దేవుడిని అడ్డు పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నందుకు ఏమైపోతారో ఆలోచించుకోవాలి. అయోధ్యకు జంతు కొవ్వు, పందికొవ్వుతో లక్ష లడ్డూలు పంపించారని పవన్ ఈ రోజుకూ మాట్లాడుతున్నారు. ఇంతకన్నా నీచమైన రాజకీయం ఉంటుందా? నాటి టీటీడీ బోర్డు సభ్యులు సౌరభ్ బోరా, మైహోం రామేశ్వరరావు అయోధ్యకు శ్రీవారి ప్రసాదం లక్ష లడ్డూలు పంపిద్దామని, అందుకు కావాల్సిన శ్రేష్టమైన 2 వేల కిలోల నెయ్యిని వారే సేకరించి తెచ్చుకున్నారు. ఈ నిర్ణయానికీ, మా ప్రభుత్వానికీ సంబంధం లేదు. అది టీటీడీ బోర్డు నిర్ణయమే. కానీ పవన్ కళ్యాణ్ కొవ్వుతో చేసిన లడ్డూలు పంపించారని ఇవాళ్టికీ అన్యాయంగా మాట్లాడుతున్నారు. జగన్ హిందూ ధర్మాన్ని గౌరవించలేదంటున్న పవన్.. తోలు బూట్లు వేసుకుని దేవుడికి పూజలు చేస్తూ హారతిస్తున్న మీ మిత్రుడు చంద్రబాబును ఏమంటారు? తండ్రి చనిపోయినా తలనీలాలు ఇవ్వని పవన్ కళ్యాణ్ హిందూ ధర్మాన్ని గౌరవిస్తున్నట్లా? చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మాట్లాడిన మాటలు రాజకీయాల్లో పతనానికి పరాకాష్ట.

తిరుమలను దివ్యక్షేత్రంగా ప్రకటించింది వైఎస్సారే

ఏడు కొండలను నాడు వైఎస్సార్ రెండు కొండలు అన్నారంటూ చంద్రబాబు, పవన్ దుష్ప్రచారం చేస్తున్నారు. తిరుమల ఏడు కొండలను దివ్యక్షేత్రం అని పిలవాలని, ఆ కొండల మీద అన్యమత ప్రచారం నిషిద్ధమని 2007 జూన్ 2న వైఎస్సార్ జీవో ఇచ్చింది నిజం కాదా? ఇప్పుడు సర్వనాశనం అయిపోయేది, మట్టికొట్టుకుపోయేది ఎవరో పవన్ కళ్యాణ్ చెప్పాలి. తమ ఇంట్లో నుంచి చూస్తుంటే ఏడు కొండలు కనిపిస్తాయని, భక్తి పారవశ్యం చెందుతున్నట్లు చంద్రబాబు చెబుతున్న మాటలు.. వందకోళ్లను తినేసే తోడేలు సాయంత్రం ప్రవచనాలు చెబుతున్నట్లుంది! మీ మాటలు నమ్మటం లేదని పవన్ కళ్యాణ్‌తో చెప్పిస్తున్నట్లున్నారు. జనం ఆయన మాటలు కూడా నమ్మడం ఎప్పుడో మానేశారు.

ఇప్పుడు చెప్పండి.. ఎవరు పాపాత్ములు?

శ్రీవేంకటేశ్వరస్వామివారికి తలపెట్టిన అపచారం తన మనసులో దహించేయడం వల్లే ప్రెస్‌మీట్‌లో అస్మదీయులు అడుగుతున్న ప్రశ్నలను కూడా చంద్రబాబు భరించలేకపోతున్నారు. టీటీడీని ప్రక్షాళన చేయమని మీరు బాధ్యతలు అప్పగించిన ఈవో శ్యామలరావు ఇప్పుడు అక్కడ ఎందుకు లేరు? చంద్రబాబు అధికారంలోకి వచ్చాక నియమించిన ఈవో శ్యామలరావు... నాలుగు ట్యాంకర్ల నెయ్యి కల్తీ జరిగిందని వెనక్కి పంపేశామని, వాటి శాంపిల్స్ ఎన్డీడీబీ ల్యాబ్‌కు పంపితే వనస్పతి ట్రేసెస్ ఉన్నాయని తేలిందని చెప్పారు. ఇందులో జంతువుల కొవ్వు కలిసిందని ఆయన ఎక్కడా చెప్పలేదు. కేవలం వనస్పతి కలిసిందని మాత్రమే చెప్పారు. జంతుకొవ్వు కలిసిన నాలుగు ట్యాంకర్ల నెయ్యిని వెనక్కి పంపామని లోకేశ్, చంద్రబాబు చెప్పారు. ఆవునెయ్యి కాకుండా జంతువుల కొవ్వు, నాసిరకం సరుకులతో జగన్ లడ్డూలు చేయించారని, తాము మాత్రం నాలుగు లారీలను వెనక్కి పంపామని చెప్పుకున్నారు. ఏఆర్ డెయిరీ నుంచి తెప్పించి వెనక్కి పంపిన నాలుగు లారీలు వైష్ణవీ డెయిరీకు వెళ్లాయని సిట్ రిపోర్టులో పేర్కొంది. ఈ విషయం భోలేబాబా వాళ్లే విచారణలో చెప్పారు. నెల రోజుల పాటు ఈ నాలుగు ట్యాంకర్లు కాళహస్తిలోని ఓ పెట్రోల్ బంకులో నిల్వ ఉంచి చివరికి సీలు కూడా తీయకుండా, సరుకు మార్చకుండా తిరిగి వైష్ణవీ డెయిరీ పేరుతో కొండపైకి పంపారు. లడ్డూల్లో కలిపేశారు. ఇప్పుడు చెప్పండి.. ఎవరు పాపాత్ములు? ఎవరు మట్టికొట్టుకుపోవాలి? ఎవరు సర్వనాశనం అవుతారు?

జంతు కొవ్వు ప్రచారం మీ నలుగురిదే

వైఎస్ జగన్ క్రిస్టియన్ అని... శ్రీవేంకటేశ్వరస్వామికి హిందూ భక్తులను తగ్గించేయడానికే ఇదంతా చేశారని నిర్లజ్జగా పిచ్చిమాటలు చెబుతున్న మీకు.. కల్తీ నెయ్యి నాలుగు ట్యాంకర్లు వాడి లడ్డూలు తయారు చేసినా నీచం అనిపించదు! జంతువుల కొవ్వు లేదని ఎవరు చెప్పారని గద్దిస్తున్న చంద్రబాబు... అది ఉందని ఎవరు చెప్పారో బయటపెట్టాలి. చంద్రబాబు, పవన్, లోకేశ్, పురందేశ్వరి మినహా నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందని ఎవరూ చెప్పలేదు. 80 ఏళ్ల వయసులో ఏం మూటగట్టుకు పోదామని ఈ డ్రామాలు చంద్రబాబూ? పవన్ కళ్యాణ్ ఒక్కో దశలో ఒకలా.. క్రిస్టియన్, ముస్లిం, సిక్కు, హిందువు అని మాట్లాడుతుంటారు. పీఏ అప్పన్నకు రూ.4.65 కోట్లు వచ్చాయని చంద్రబాబు ఆరోపించారు. మరి మీ పీఏ శ్రీనివాస్‌కు రూ.2 వేల కోట్లు వచ్చాయని 'ఈడీ' చెప్పిన విషయాన్ని మర్చిపోతున్నారు. అది బహిర్గతం కాగానే ఆయన విదేశాలకు పారిపోయాడు. మీరు తిరిగి ముఖ్యమంత్రి కాగానే అమెరికా నుంచి తిరిగి ఇక్కడ వాలిపోయాడు. వైఎస్ జగన్‌ను రాజకీయంగా దెబ్బతీసి తానూ, తన కుమారుడు కలకాలం అధికారంలో ఉండాలని చంద్రబాబు కోరుకుంటున్నారు. సీబీఐ సిట్ చార్జ్‌షీట్‌లో ఎక్కడా వైఎస్ జగన్, వైవీ సుబ్బారెడ్డి పేర్లు చెప్పకపోయినా పవన్ కళ్యాణ్ వితండవాదం చేస్తున్నారు. రేపు కొత్త కమిషన్ (వన్‌మెన్ కమిషన్) వేసి జగన్‌ను, వైవీ సుబ్బారెడ్డిని చేర్చే దుర్బుద్ధితో ఉన్నారని దీన్ని బట్టి అర్థం అవుతోంది. దొంగే.. దొంగా దొంగా అన్నట్లుగా వీళ్ల మాటలున్నాయి. మతం పేరుతో జగన్‌ను నాశనం చేయాలని ఇలాంటి విషపూరిత మాటలు మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఈ అపచారాలను ప్రశ్నించాలని, కట్టడి చేయాలని స్వామీజీలను ప్రవచనకారులను, హైందవ ధర్మ పరిరక్షకులను కోరుతున్నాం.

సమాధానం చెప్పలేక బాబు అసహనం

- జంతు కొవ్వు కలిసిందని తాను చేసిన ఆరోపణలపై అనుకూల మీడియా అడిగిన ప్రశ్నలపై తీవ్ర ఆగ్రహం
- సీబీఐ ఇచ్చిన నివేదికపై ఏకసభ్య కమిషన్

సాక్షి, అమరావతి: తిరుమల లడ్డూ వ్యవహారం గురించి మాట్లాడేందుకు జనసేన, బీజేపీతో కలసి సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించిన సీఎం చంద్రబాబు విలేకరుల ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక తీవ్ర అసహనం ప్రదర్శించారు. సీబీఐ ఆధ్వర్యంలోని సిట్ కోర్టులో దాఖలు చేసిన చార్జిషీట్‌లో జంతువుల కొవ్వు కలవలేదని స్పష్టం చేయడంపై తన అనుకూల మీడియా అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పకుండా చంద్రబాబు ఎదురుదాడికి దిగారు. ఉండవల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులతో సీఎం గురువారం సమావేశం నిర్వహించి లడ్డూ వ్యవహారంపై చర్చించారు. అనంతరం వారందరితో పాటు ఐదుగురు మంత్రులతో కలసి మీడియాతో మాట్లాడారు. సిట్ చార్జిషీట్‌లో జంతువుల కొవ్వు లేదని ఉంది కదా? అన్న విలేకరుల ప్రశ్నకు ఒక్కసారిగా ఆయనలో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. 'లేదని ఎక్కడుంది..? నీకేమైనా కల వచ్చిందా..? నువ్వు నమ్ముకున్న దేవుడు చెప్పాడా..? వాట్ ఆర్ యూ టాకింగ్..? మర్యాదగా చెబితే వినాలి..' అంటూ చిందులు తొక్కారు. ఆ ప్రశ్న అడిగింది ఎల్లో మీడియా రిపోర్టర్రే కావడంతో కొంత తమాయించుకున్నా, ఆగ్రహాన్ని మాత్రం దాచుకోలేకపోయారు. సిట్ వేసిన చార్జిషీట్ ఇంకా నంబర్ అవలేదని, ఒక నివేదికను తమకు పంపి చర్యలు తీసుకోవాలని కోరిందని తెలిపారు. దానిపై ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేస్తున్నామని, అవసరమైతే కోర్టుకు అదనపు వివరాలు ఇస్తామని చెప్పారు. అన్ని డాక్యుమెంట్లు ఆ కమిషన్ ముందు పెడతామన్నారు. సిట్ నివేదికలో రసాయనాలు, పామాయిల్‌తో నెయ్యి తయారైనట్లు ఉందన్నారు. సీబీఐ నివేదికలో ఎక్కడా కల్తీ లేదని చెప్పలేదన్నారు. గత ఐదేళ్లలో లడ్డూ ప్రసాదం తినాలంటేనే భక్తులు భయపడ్డారన్నారు. దోషులను కఠినంగా శిక్షించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని అన్నారు. 2022లో వచ్చిన నివేదికను ఎందుకు తొక్కి పెట్టారని చంద్రబాబు ప్రశ్నించారు. టీటీడీ బోర్డు ఛైర్మన్‌కు, పర్చేజ్ కమిటీకి తెలిసే ఈ నిర్ణయాలు జరిగాయని, ఇప్పుడు వాళ్లే ఎదురు దాడి చేస్తున్నారన్నారు. శ్రీవేంకటేశ్వర స్వామి పవిత్రతను దెబ్బ తీయడానికి కావాలని కల్తీ చేశారని ఆరోపించారు. ఎన్‌డీడీబీ నివేదికలోని అంశాన్నే తాను ప్రస్తావించానని చెప్పారు. హిందూ మతంలో విడాకులు ఇవ్వడం సరికాదని ఈ సందర్భంగా చంద్రబాబు వ్యాఖ్యలు చేశారు. ఎన్‌డీడీబీ నివేదికను చంద్రబాబు తమకు చదివి వినిపించారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పారు. జంతు కొవ్వు కలిసిందని చెప్పడం చాలా సున్నిత అంశమన్నారు. ఫిష్ ఆయిల్, పంది కొవ్వు ఉండే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఏ నివేదికలోనూ క్లీన్‌చిట్ ఇవ్వలేదనేది వాస్తవమన్నారు. టీటీడీ సహా అనేక పెద్ద ప్రాజెక్టుల్లో అక్రమాలకు గత ప్రభుత్వం తెర తీసిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆరోపణలు చేశారు.

సుప్రీంకోర్టు కంటే మీ రాజకీయ కమిటీ గొప్పదా?

- చంద్రబాబు ప్రభుత్వంపై ప్రశ్నలతో విరుచుకుపడ్డ ప్రొఫెసర్ నాగేశ్వర్
- తిరుమల లడ్డూ ప్రసాదంలో గొడ్డు, పంది కొవ్వు కలవలేదని తేల్చిన సీబీఐ సిట్
- కేంద్ర సిట్ మీద నమ్మకం లేకపోతే సీబీఐ చెత్త సంస్థ అని చెప్పేయండి
- జంతువుల కొవ్వు కలిసిందన్న మీ మాటను ఎలాగైనా సమర్థించుకోవాలనుకోవడం అన్యాయం
- మీరనుకున్నది చేసే వరకూ నిద్రపోరా?

సాక్షి, అమరావతి: ''సీబీఐ సిట్ దర్యాప్తులో జంతువుల కొవ్వు కలిసిందని నిర్ధారణ కాలేదు గనుక మరో కమిటీ వేసి నిర్ధారిస్తారా? ఆ కమిటీ కూడా నిర్ధారించకపోతే ఇంకో కమిటీ వేసి నిర్ధారిస్తారా? తిరుమల లడ్డూలో గొడ్డు కొవ్వు, పంది కొవ్వు కలిసిందని మీరన్న మాటను నిరూపించే వరకూ నిద్రపోరా? ఏంటిది అసలు? మీ తీరు అన్యాయం'' అని చంద్రబాబు ప్రభుత్వంపై ప్రముఖ సామాజిక విశ్లేషకుడు ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ ప్రశ్నలతో విరుచుకుపడ్డారు. ఈ మేరకు సామాజిక మాధ్యమాల్లో ఆయన మాట్లాడిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఆ వీడియోల్లో ఆయన ఏమన్నారంటే.. 'తిరుమలకు వచ్చే భక్తులను ఒకసారి అడగండి. మీరు చేస్తున్న రాజకీయ ప్రచారాన్ని భక్తులు అసలు పట్టించుకోవడం లేదు. పయ్యావుల కేశవ్ చెప్పారు కదా.. సుప్రీంకోర్టు జోక్యంతో సీబీఐ సిట్ వేసిందని. అయినా కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సీబీఐ మీద మీకు నమ్మకం లేదా? సుప్రీంకోర్టు మీద నమ్మకం లేదా? మీరు వేసే రాజకీయ విచారణ కమిటీ లడ్డూ ప్రసాదంలో బాధ్యులను విచారించడమేమిటి? అంటే సిట్ విచారించిన వారిని మీరు మళ్లీ విచారించడమేమిటి? కోర్టు అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకోదా? సీబీఐ మీద నమ్మకం లేక కమిటీ వేస్తున్నారంటే, సీబీఐ చెత్త సంస్థ అని చెబుతున్నట్టే కదా.. అలాగే చెప్పేయండి. దేశ అత్యున్నత న్యాయస్థానం జోక్యంతో కేంద్ర ప్రభుత్వానికి చెందిన సీబీఐ ప్రతినిధులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పోలీసులతో కూడిన సిట్ కన్నా మీ విచారణ కమిటీ ముఖ్యమైనదా? కోర్టులో సమర్పించిన చార్జ్‌షీట్ కన్నా, మీ విచారణ కమిటీ ఇచ్చే నివేదిక గొప్పదా? సమాంతర పరిశోధన, సమాంతర ట్రయల్ నడపాలనుకుంటున్నారా? సుప్రీంకోర్టు మీద నమ్మకం లేదు.. సీబీఐ మీద నమ్మకం లేదు.. నేషనల్ డెయిరీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ మీద నమ్మకం లేదు.. మీ పోలీసుల మీద నమ్మకం లేదు. అంటే మీ లక్ష్యం ఎలాగైనా సరే తిరుమల లడ్డూను అపవిత్రం చేయడమేనా? ఎందుకు ఇలా చేస్తున్నారంటే రాజకీయంగా ప్రత్యర్థులను ఎటాక్ చేయాలి. ముఖ్యమంత్రి అన్న స్టేట్‌మెంట్‌ని సమర్థించుకోవాలి కాబట్టి. అంతే కదా.. సీబీఐ మీద నమ్మకం లేకపోతే ముందే చెప్పాలి కదా.. మామూలుగా సిట్‌పై నమ్మకం లేదని ప్రతిపక్షాలు చెబుతుంటాయి. ఇక్కడ ఆ మాట అధికార పక్షం చెబుతోంది' అని ప్రభుత్వాన్ని ఏకిపడేశారు.

పవిత్ర తిరుమల లడ్డూపై రాజకీయాలొద్దు

- యథేచ్ఛగా సాగుతున్న గోవధ, అక్రమరవాణాపై చర్యలు అవసరం
- విశ్వహిందూ పరిషత్ ఏపీ కార్యదర్శి తనికెళ్ల సత్యరవికుమార్

సాక్షి, అమరావతి: తిరుమల శ్రీవారి భక్తుల విశ్వాసాలు, మనోభావాలు దెబ్బతినేలా లడ్డూ వ్యవహారంలో రాజకీయాలు చేయొద్దని ప్రముఖ హిందూ ప్రచార సంస్థ విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) రాష్ట్రంలోని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేసింది. 'తిరుమల లడ్డూ విషయంలో సిట్ నివేదిక – వీహెచ్‌పీ ప్రతిస్పందన' పేరిట వీహెచ్‌పీ ఆంధ్రప్రదేశ్ విభాగం కార్యదర్శి తనికెళ్ల సత్యరవికుమార్ గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. 'తిరుమల లడ్డూ పవిత్రత విషయం రాష్ట్రంలో ఒక రాజకీయ అంశంగా మారుతున్నదని విచారం వ్యక్తం చేశారు. దీని వల్ల ధార్మిక, భక్తుల విశ్వాసాలకు భంగం వాటిల్లుతోందని పేర్కొన్నారు. రాజకీయ నాయకులు తిరుమల లడ్డూ అంశాన్ని వివాదాస్పదం చేయొద్దని విజ్ఞప్తి చేశారు. అన్ని పార్టీలూ సంయమనం పాటించాలని కోరారు. గతంలో కూడా కోర్టు భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా ఎవరూ ఎటువంటి వ్యాఖ్యలు చేయొద్దని స్పష్టం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. అలాగే రాష్ట్రంలో గోవధ, అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోందని, వీటిని అరికట్టడానికి కఠిన చర్యలు అవసరమని సత్యరవికుమార్ పేర్కొన్నారు.

11న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

సాక్షి, అమరావతి: బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవనున్న తొలి రోజు ఈ నెల 11న రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో మధ్యాహ్నం 2.30 గంటలకు సీఎం అధ్యక్షతన ఈ భేటీ జరగనుంది.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

SBI
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సెంట్రల్ రిక్రూట్‌మెంట్ & ప్రమోషన్ డిపార్ట్‌మెంట్
కార్పొరేట్ సెంటర్, ముంబయి
ఫోన్: 022-22820427; ఇమెయిల్ : crpd@sbi.co.in

సర్కిల్ బేస్డ్ ఆఫీసర్ నియామకం

ఖాళీల సంఖ్య : 2273
(బ్యాక్ లాగ్ ఖాళీలతో సహా)

https://sbi.bank.in/web/careers/current-openings
CRPD/CBO/2025-26/18

- ఆన్ లైన్ లో దరఖాస్తు చేయుటకు మరియు ఫీజు చెల్లించుటకు తేదీ : 29.01.2026 నుండి 18.02.2026 వరకు.

"CONTACT US" —> "Post Your Query" https://sbi.bank.in/web/careers/current-openings

స్థలం: ముంబై
తేదీ: 30.01.2026
మహానిర్వహణాధికారి (ఆర్‌పి & పీఎం)

అల్లా నిజముగా నీతిపరులు,
మంచి పనులను చేయునట్టి వారి పక్షముననే ఉండును.
– ఇస్లాం ధర్మం

సాక్షి
శుక్రవారం, 6 ఫిబ్రవరి 2026

మణిపూర్ చక్కబడేనా!

రెండున్నరేళ్లపాటు కనీవినీ ఎరుగని హింసతో అట్టుడికి, నిరుడు ఫిబ్రవరిలో రాష్ట్రపతి పాలనలో కొచ్చిన మణిపూర్‌లో ఎట్టకేలకు బుధవారం ముమ్నామ్ ఖేమ్‌చంద్ సింగ్ ఆధ్వర్యంలో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. కుకీ, నాగా తెగలకు చెందిన ఇద్దరు ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర రాజకీయాలను శాసించే మెయితీ తెగకు చెందినవారే అయినా ఖేమ్‌చంద్‌కు మధ్యేవాదిగా ముద్ర ఉంది. మణిపూర్ సమాజంలో తీవ్రస్థాయి విద్వేషాలు ప్రబలిన వర్తమానంలో ఆగ్రహావేశాలు అంత త్వరగా సమసిపోవు. అందుకే కుకీ–జో తెగలకు చెందిన పదిమంది ఎమ్మెల్యేల్లో ఎవరూ 'మెయితీ ప్రభుత్వం'లో చేరొద్దంటూ ఆ తెగలకు చెందిన సంస్థలు హెచ్చరించాయి. దాన్ని బేఖాతరు చేసి, ఢిల్లీలోని మణిపూర్ భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ వేదికగా ప్రమాణం చేసిన మహిళా ఎమ్మెల్యే నెమ్చా కిప్‌జెన్‌పై నిప్పులు చెరిగారు. రాజధాని ఇంఫాల్‌లో ఆమె ప్రమాణం చేయలేకపోవటానికి రెండు కారణాలున్నాయి. మెయితీల ఆధిక్యత గల ఇంఫాల్ మణిపూర్ లోయలో ఉంది. వారినుంచి సమస్య ఎదురయ్యే అవకాశం ఉండటంతోపాటు, కుకీలు కూడా దాడిచేసే ప్రమాదం ఉంటుంది. సమస్య ఎంత జటిలంగా మారిందో దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు.

ప్రభుత్వ వ్యవహార శైలి మెరుగ్గావుంటే, ఇలాంటి సమస్యలు త్వరలోనే సర్దుకుంటాయి. అయితే సమాజంలో సామరస్యతకు ముందు సొంతింటిని చక్కదిద్దుకోవటానికి బీజేపీ కృషి చేయాల్సి ఉంది. అధిష్ఠానం మాటవినే సంస్కృతికి భిన్నంగా అప్పటి ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ఇష్టారాజ్యం సాగించారు. పరిస్థితి క్షీణిస్తోందని ఢిల్లీ పెద్దలు హెచ్చరిస్తున్నా ధోరణి మార్చుకోలేదు. రాజీనామా చేయమని ఆదేశిస్తే శిరసావహించినట్టు కనబడి, పెద్ద డ్రామా సృష్టించి జనం అడ్డుకున్నారని ఆగిపోయారు. ఎట్టకేలకు నిరుడు ఫిబ్రవరి 9న ఆయనతో రాజీనామా చేయించి, రాష్ట్రపతి పాలన విధించాల్సి వచ్చింది. అప్పటికే ఆయన తప్పు మీద తప్పు చేస్తూ వచ్చారు. ఏకపక్షంగా వ్యవహరించి కుకీల్లో అసంతృప్తి రెచ్చగొట్టారు. వారితో కుదిరిన త్రైపాక్షిక ఒప్పందం నుంచి తప్పుకొని ఆగ్రహావేశాలను పెంచారు. వారిని గంజాయి పండించేవారిగా, మాదకద్రవ్య పంపిణీదార్లుగా, అక్రమ వలసదారులకు ఆశ్రయమిచ్చేవారిగా చిత్రించారు. మణిపూర్‌లో హింస చెలరేగే నాటికే అక్కడ ఇరుపక్షాల్లోనూ ప్రభుత్వంపై అవిశ్వాసం ఏర్పడింది. 2023 మే నుంచి హత్యలు, లూటీలు, గృహదహనాలు, ప్రార్థనా స్థలాలకు నిప్పెట్టడ యథేచ్ఛగా కొనసాగాయి. 260 మంది హత్యకు గురయ్యారని, 1,000 మంది గాయపడ్డారని, 32 మంది అదృశ్యమయ్యారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. 60,000 మందికి పునరావాస శిబిరాలే శాశ్వత చిరునామాలయ్యాయి.

అంతా సవ్యంగా ఉన్నందువల్లే ఇప్పుడు ప్రభుత్వం ఏర్పడిందని అనుకోనవసరం లేదు. రాష్ట్రపతి పాలన ఏడాదికి మించి పొడిగిస్తే పార్లమెంటులో రాజ్యాంగ సవరణ అవసరమవుతుంది. అందుకే ప్రభుత్వ ఏర్పాటు తప్పలేదు. ఇప్పటికీ మెయితీలు, కుకీ–జోలు ఒకరి ప్రాంతంలోకి మరొకరు పోయే పరిస్థితి లేదు. తమ ప్రాంతాలకు స్వయంపాలన హక్కు ఇచ్చేందుకు అంగీకరించి, అందుకు నిర్దిష్ట కాల పరిమితిని లిఖిత పూర్వకంగా ప్రకటిస్తేనే ప్రస్తుతానికి ప్రభుత్వంలో పాలుపంచుకునేందుకు సిద్ధపడతామని కుకీ–జో తెగలు ఇప్పటికే తెలిపాయి. ఆ విషయంలో ఏమీ తేల్చి చెప్పలేదన్న ఆగ్రహంతోనే కొత్త సర్కారులో ఎవరూ భాగస్వామ్యం తీసుకోవద్దని వారు పిలుపునిచ్చారు.

ఆ విషయంలో తదుపరి నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వానికే కేంద్రం విడిచిపెట్టదల్చుకున్నదని తాజా పరిణామాలు చెబుతున్నాయి. ఆ నిర్ణయం సంగతలా ఉంచి ముందు సంయమనం పాటించటం, అందరినీ కలుపుకొని వెళ్లటం వంటివి అవసరమని ఖేమ్‌చంద్ తెలుసుకోవాలి. ఎన్నికైన ప్రభుత్వం వస్తే కనీసం సమస్యలు చెప్పుకునే వీలుంటుందని జనం అనుకుంటారు. అలాగని ఇప్పుడున్న పరిస్థితుల్లో తక్షణ పరిష్కారాలపై పెద్ద ఆశలేమీ ఉండవు. ఆ దిశగా ప్రభుత్వం ఆలోచిస్తున్నదన్న విశ్వాసమైతే కలగాలి. ఆ విశ్వాసాన్ని ఖేమ్‌చంద్ ప్రభుత్వం పొందగలిగితే కొంతమేర విజయం సాధించినట్టే!

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు మాఘ మాసం, **తిథి:** బ.పంచమి రా.2.45 వరకు, తదుపరి షష్ఠి, **నక్షత్రం:** హస్త రా.2.04 వరకు, తదుపరి చిత్త, **వర్జ్యం:** ఉ.9.41 నుండి 11.24 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.8.51 నుండి 9.34 వరకు, తదుపరి ప.12.35 నుండి 1.20 వరకు, **అమృత ఘడియలు:** రా.7.46 నుండి 9.28 వరకు.

సూర్యోదయం : 6.35
సూర్యాస్తమయం : 5.53
రాహుకాలం : ఉ.10.30 నుండి 12.00 వరకు
యమగండం : ప.3.00 నుండి 4.30 వరకు

సోషల్ టాక్

రాస్తే కాదు...

నేర్చుకోవటం మాత్రమే విద్యార్థుల పని కాదు. తమ తర్వాతి తరం వారు నేర్చుకోవటానికి తాము ఏదైనా కనిపెట్టి వెళ్లాలి. మీ ఆలోచనను కేవలం కాగితం మీద రాసి ఊరుకోకండి. మానవ జీవితాలను సరళం చేయగల ఆ సాధనాన్ని మీరే నిర్మించి ఇవ్వండి.

– గురుప్రీత్ సింగ్ లెహల్, ప్రొఫెసర్

ఒక్క 'ఎస్'

నేను ఏమీ లేకుండా భారత దేశానికి వచ్చాను. తెలిసిన వాళ్లు లేరు. తెలిసిన భాష లేదు. కేవలం ఒక కలతో అడుగుపెట్టాను. అలాంటిది, నేనే సాధించగలిగితే ఎవరైనా సాధించగలరు. నన్ను వెయ్యిసార్లు 'నో' అని తిరస్కరించారు. కానీ ఒక్క 'ఎస్'తో నా జీవితం మలుపు తిరిగింది.

– నోరా ఫతేహీ, కెనడా డ్యాన్సర్ – నటి

సాధు జీవితం

ఒక అథ్లెట్‌లా జీవితాన్ని గడపటం అంటే, సాధువులా జీవితాన్ని గడపటమే! ముఖ్యంగా నిద్ర, ఆహారం, కోలుకోవటం, విశ్రాంతి విషయంలో! సినిమా రంగంలో ఉండి కూడా, నేను అథ్లెట్ జీవితాన్ని అనుసరిస్తున్నది అందులోని క్రమశిక్షణ కోసమే!!

– అంగద్ బేడీ, హిందీ నటుడు

రేపటి బలం

ఇతరుల అభిప్రాయాల ధ్వనుల్ని మీ అంతర్గత స్వరాన్ని ముంచెత్తనివ్వకండి. మీ విలువ ఇతరుల కన్నా మీకే బాగా తెలుసు. ఈ రోజు మీకు సమస్య ఎదురవటం పట్ల కృతజ్ఞతగా ఉండండి. ఎందుకంటే, అది రేపు మీకు అవసరమైన బలాన్ని చేకూరుస్తుంది.

– పూజా బెనర్జీ, బెంగాలీ నటి

సరైన దిశ

సమర్థత అంటే వేగం మాత్రమే కాదు, స్థిరత్వం కూడా! ప్రశాంతంగా ఉండండి. సంక్లిష్ట పరిస్థితులను చక్కదిద్దటానికి పరుగు కంటే కూడా ఎక్కువగా కావలసింది కచ్చితత్వం. ఆలస్యం అయినా, సరైన దిశలోనే అడుగు వేయండి.

– తుహిన్ కాంత పాండే, 'సెబీ' ఛైర్మన్

ఆగని వేగం

ఏఐ, లేదా సాఫ్ట్‌వేర్ రంగంలో పని చేసేవారికి ప్రపంచం చాలా వేగంగా మారిపోతున్నట్లు అనిపిస్తుంది. అయితే ఆ వేగం ప్రపంచానిది కాదు. వారిది! నిజంగా ఇది మంచి విషయం. ఎందుకంటే ప్రపంచంలో ఇప్పుడు పరుగులు పెట్టనివారే లేరు.

– ఫ్రాంకోయిస్ చోలెట్, కంప్యూటర్ సైంటిస్ట్

దారీ తెన్నూ లేని జెన్–జీ తుపాను

విశ్లేషణ

టంకశాల అశోక్

బంగ్లాదేశ్‌లో ఈ నెల 12న, నేపాల్‌లో వచ్చే నెల 5న పార్లమెంటు ఎన్నికలు జరగనుండగా, అక్కడ తిరుగుబాట్లు చేసి ప్రభుత్వాలను కూలదోసిన జెన్–జీ ఉద్యమాలు దారీ తెన్నూ లేకుండా పోయాయి. ఆ రెండు తిరుగుబాట్లు చేసిన యువతరానికి అందుకు తగిన కారణాలైతే ఉన్నాయి. కొన్ని లక్ష్యాలనూ ప్రకటించారు. కానీ, రోజులు గడిచేకొద్దీ తమ సిద్ధాంతాలు ఏమిటో తెలియక, తగిన రాజకీయ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోలేక, నాయకులను ఎంపిక చేసుకోలేక అన్ని విధాలా అయోమయాలకు గురయ్యారు. చివరకు ఎన్నికలు ప్రకటించే వేళకు అనేక గ్రూపులుగా మారి ఎవరి దారి వారిదయింది. వారిపై ఎన్నో ఆశలు పెట్టుకున్న సమాజాలు ఈ సరికే నిరాశకు గురైన స్థితిలో, ఎన్నికల ఫలితాలు, ఆ తర్వాతి పరిపాలనలు ఏ విధంగా ఉండేదీ అర్థంకాని పరిస్థితి కనిపిస్తున్నది.

◆ గత రెండేళ్ళలో బంగ్లాదేశ్, నేపాల్‌లోనే కాదు. మరొక డజను దేశాలలోనూ జెన్–జీ తిరుగుబాట్లు జరిగాయి. ఒకటి రెండు చోట్ల కొన్ని రాయితీలు సాధించినా ప్రత్యామ్నాయాలన్నవి ఎక్కడా ఏర్పడలేదు. ప్రతిచోటా వెనుకటి పార్టీల రాజ్యమే కొనసాగుతున్నది.

స్పష్టత లేని బంగ్లా యువత

బంగ్లాదేశ్ విద్యార్థి–యువజనుల తిరుగుబాటు 2024 జూన్‌లో మొదలైంది. అప్పటి ప్రధాని షేక్ హసీనా సాగించిన అణచివేతను తట్టుకుని మరింత తీవ్రంగా మారింది. రెండు నెలల పాటు జరిగిన ఉద్యమాన్ని పరిష్కరించలేక షేక్ హసీనా రాజీనామా చేసి భారత దేశానికి పారిపోయి వచ్చారు. ఆ దరిమిలా, నోబెల్ బహుమతి గ్రహీత ముహమ్మద్ యూనుస్ ప్రధాన సలహాదారుగా తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. ఆయన పార్లమెంట్‌ను రద్దు చేసి కొత్త ఎన్నికలు ప్రకటించారు.

అప్పటి నుంచి నెలలు గడుస్తున్నా, తిరుగుబాటుతరం ఏమి చేయగలదీ స్పష్టత రాలేదు. వారిలో పలు గ్రూపులు తయారు కాగా, కనీసం కొందరు ముఖ్యులతో కలిపి ఒక నాయకత్వాన్ని ఎంపిక చేసుకోలేక పోయారు. చివరకు కొద్దిమంది కలిసి 'నేషనల్ సిటిజన్ పార్టీ' పేరిట ఒక పార్టీని రిజిస్టర్ చేశారు. కానీ అందులో ఐక్యత లేక పోయింది. అంతకన్నా ముఖ్యంగా, తమ సిద్ధాంతం ఫలానా అని నిర్ణయించుకుని దేశానికి తెలియజెప్పలేక పోయారు.

నమ్మకం కోల్పోయిన తిరుగుబాటు

తిరుగుబాటులో వారికి మద్దతుగా నిలిచిన ప్రజలు కోరుకున్నది నిర్దిష్టమైన నాయకత్వం, సిద్ధాంతాలు గల ఒక ప్రత్యామ్నాయ పార్టీని! విద్యార్థులు, యువకులు దేనికి నిరసనగా, ఏ లక్ష్యాలతో తిరుగుబాటు జరిపారో వాటి నుంచి, పాత పార్టీలకు భిన్నమైన ఒక కొత్త పార్టీని!! కానీ, తిరుగుబాటు రోజుల నుంచి సుమారు సంవత్సర కాలం గడిచినా ఇవేవీ జరగలేదు.

షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ ఇక రంగంలో ఉండదని తేలిపోగా, మిగిలిన రెండు ప్రధానమైనవి ఖలీదా జియా మరణం తర్వాత ఆమె కుమారుడు తారిఖ్ రహమాన్ నాయకత్వాన గల 'బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ', 'జమాతే ఇస్లామీ పార్టీ'లు. విద్యార్థుల తీరు వల్ల వారి పార్టీ పట్ల ప్రజలకు విశ్వాసం సన్నగిల్లగా, ఇటీవల నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో బీఎన్‌పీ, జమాతే అగ్రస్థానంలో నిలిచాయి. విద్యార్థుల పార్టీ ఎక్కడో వెనుకబడి పోయింది. దానితో ఆందోళన చెందిన ఆ పార్టీ నాయకత్వం జమాతేతో పొత్తు కలవగా, ఒక మతతత్వ పార్టీతో ఐక్య సంఘటనను నిరసిస్తూ పలువురు విద్యార్థి నాయకులు బయటకు పోయారు. బయటి సమాజంలోనూ తీవ్రమైన విమర్శలు వచ్చాయి.

ఈ నేపథ్యంలో జరగనున్న ఎన్నికలలో విద్యార్థుల పార్టీ నుంచి గెలిచేది ఎందరనే ప్రశ్న ఎట్లున్నా, వారి ఉద్యమం ఈ రోజున ఎక్కడ మిగిలింది, తమ లక్ష్యాలను ఏ మేరకు సాధించనున్నది, తమపై ఆశలు పెట్టుకుని బలపరచిన ప్రజలకు ఏమి చెప్పగలదన్నది మౌలికమైన ప్రశ్న. అందులో విఫలమైన పక్షంలో, ఇకభవిష్యత్తులోనూ అవే పాత పార్టీలు అధికారానికి రాగల అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నందున, ఆ నాయకత్వాలు తామేదో మారామని బయటకు చెప్తున్నా అటువంటి ఆశలు ఎవరికీ లేని స్థితిలో, ఉద్యమ ప్రభావాలు శూన్యంగా మిగలనున్నాయంటే పొరపాటు ఉండబోదు. మునుముందు మరొక మారు తిరుగుబాటు తలెత్తితే ప్రజలు విశ్వసించటం తేలిక కాబోదు.

చీలిన నేపాల్ గ్రూపులు

నేపాల్‌ను గమనించినా పరిస్థితి ఇంచుమించు ఇదే విధంగా ఉంది. అక్కడి జెన్–జీ ఉద్యమం నిరుడు సెప్టెంబర్‌లో ఒకే మారు అగ్నిపర్వతం వలె పేలి కేవలం రెండు రోజులలో ప్రభుత్వాన్ని కూలదోసి, పార్లమెంటును రద్దు చేయించింది. వారి నిరసనలు కూడా బంగ్లాదేశ్‌లో వలె అవినీతి, నిరుద్యోగం, అసమానతలు, బంధుప్రీతి, ఆర్థిక సమస్యలు, అసమర్థ పాలనకు సంబంధించినవే. అక్కడి ప్రజలు వారిని పూర్తిగా బలపరచి, వారి నాయకత్వాన ప్రత్యామ్నాయ రాజకీయ, పరిపాలనా వ్యవస్థలు ఏర్పడగలవని ఆశించారు. తిరుగుబాటు ఆకస్మికం అయినందున దేశమంతటా ఎక్కడికక్కడ కలిపి మొత్తం సుమారు 60 జెన్–జీ గ్రూపులు ఉనికిలోకి రాగా, వాటిలో కనీసం కొన్ని ముఖ్యమైనవి ఒక్కటై ప్రత్యామ్నాయాన్ని సృష్టించగలవనుకున్నారు.

కానీ, నెలలు గడిచిపోతున్నా అది జరగకపోగా అనేక గ్రూపులు తమ గత కాలపు సిద్ధాంతాలు, వ్యక్తిగత అనుబంధాలను బట్టి, లేదా టికెట్లు ఆశించి ప్రధానమైన అయిదు పాత పార్టీలతో చేరాయి. రెండు మూడు గ్రూపులు సొంత పార్టీలు ఏర్పాటు చేశాయి గానీ అవి బలహీనంగా మిగిలిపోయాయి. ఉద్యమకారులకు, ప్రజలకు కూడా తగినంత అభిమానం ఉన్నట్లు భావించే మాజీ ఉపప్రధాని రవి లమిఛానే, ఖాట్మండు మాజీ మేయర్ బాలేన్ షా, జాతీయ విద్యుత్ సంస్థ మాజీ ఎం.డి. ఘీషింగ్ కలిసి ఏర్పాటు చేసిన పార్టీ కొన్ని ఆశలు రేకెత్తించింది గానీ, మొదలైన వారం రోజులకే చీలిపోయింది.

విచిత్రం ఏమిటంటే, ఇంతటి తిరుగుబాటు జరిగి, దాని నుంచి తాము పాఠాలు నేర్చుకున్నామని నేపాలీ కాంగ్రెస్, మాజీ ప్రధానులు ఓలీ పార్టీ, ప్రచండ పార్టీ, బాబూరాం భట్టరాయ్ పార్టీ, మాజీ ఉపప్రధాని లమిఛానే పార్టీలు ప్రకటించినా, ఆ పాఠాలు ఏమిటో, భవిష్యత్తు లక్ష్యాలు ఏమిటో వివరిస్తూ మేనిఫెస్టోలను ఏ ఒక్కరూ ప్రకటించకుండానే ఎన్నికల ప్రచారాలు మొదలు పెట్టారు. ఇదంతా గమనిస్తున్న ప్రజలు హతాశులై మిగిలారు.

గత రెండేళ్ళలో బంగ్లాదేశ్, నేపాల్‌లోనే కాదు. మరొక డజను దేశాలలోనూ జెన్–జీ తిరుగుబాట్లు జరిగాయి. ఒకటి రెండు చోట్ల కొన్ని రాయితీలు సాధించినా ప్రత్యామ్నాయాలన్నవి ఎక్కడా ఏర్పడలేదు. ప్రతిచోటా వెనుకటి పార్టీల రాజ్యమే కొనసాగుతున్నది. ఇందులో ఆశ్చర్యం లేదు. ఉద్యమాలు తగినంత కాలం సాగి, తమవైన సిద్ధాంతాలు, నాయకత్వాలతో ఒక రూపానికి వచ్చి, ప్రజలను మెప్పిస్తే తప్ప, ప్రత్యామ్నాయాలు సిద్ధించవు.

వ్యాసకర్త సీనియర్ సంపాదకుడు

లడ్డూపై అబద్ధాల ప్రచారం రాజకీయ కుట్రే!

అభిప్రాయం

డా॥ పూనూరు గౌతమ్ రెడ్డి

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరగకుండానే జరిగిందని ప్రచారం చేయడం పెద్ద నేరం. రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో ఉండి చంద్రబాబు నాయుడు లడ్డూలో కల్తీ జరిగిందని చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఆయన్ను దోషిగా నిలబెడుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన స్వామివారి ప్రసాదాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం రోడ్డుకు ఈడ్చడం ఒక రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తికి ఏమాత్రం తగనిది. సీబీఐ నేతృత్వంలోని స్వతంత్ర సిట్ దర్యాప్తులో ఈ విషయాలన్నీ నేడు స్పష్టమయ్యాయి. అయినా వైఎస్సార్ సీపీని టార్గెట్ చేసేందుకు మళ్లీ దర్యాప్తు కమిటీని నియమిస్తామంటున్నారు. సీబీఐ తమకు అనుకూలంగా నివేదిక ఇవ్వనందుకే ఈ కమిటీని నియమిస్తున్నారా?

రాజకీయ లబ్ధి కోసం భక్తుల భావోద్వేగాలతో ఆడుకున్న చంద్రబాబు, ఇప్పటికైనా తన తప్పు తెలుసుకుని ప్రజలకు క్షమాపణ చెబుతారని ఆశించినవారికి నిరాశే మిగిలింది. తన తప్పు బయటపడకుండా ఉండేందుకు అనుకూల మీడియాతో కలిసి ప్రజలను తప్పుదోవ పట్టించే కొత్త పంథాను ఆయన అనుసరిస్తున్నారు. ఎన్నికల సమయంలో 'నేను మారిన మనిషిని, నన్ను నమ్మండి' అని చెప్పి అధికారం దక్కించుకున్నాక, తన సహజ స్వరూపాన్ని మరోసారి బయటపెట్టుకున్నారు. సీబీఐ ఛార్జ్‌షీట్‌లో జంతు కొవ్వు కలవలేదని తేలినా, పదే పదే అబద్ధాలు చెప్పి మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నాలు సాగుతున్నాయి. కలియుగ దైవమైన వేంకటేశ్వర స్వామి గురించి మాట్లాడేటప్పుడు ఓపిక, సహనం ఉండాలి. ఎటువంటి విచారణ లేకుండా, కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు కాకుండా ముఖ్యమంత్రే స్వయంగా కల్తీ జరిగిందని ప్రకటించడం వెనుక ఉన్న ప్రాతిపదిక ఏమిటో అర్థం కావడం లేదు. ఈ అంశంపై సుప్రీంకోర్టు సైతం ఘాటుగా స్పందించింది. సీఎం స్థాయిలో ఉండి ఇలాంటి అపోహలు సృష్టించడం తగదని మందలించింది.

భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి అనుబంధ సంస్థలైన హరియాణాలోని 'నేషనల్ డైరీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్', గుజరాత్‌లోని 'నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు' పరిశోధనల ప్రకారం లడ్డూ నెయ్యిలో జంతు కొవ్వు కలవలేదని నిర్ధారణ అయింది. సీబీఐ ఛార్జ్‌షీట్‌లో కూడా జంతు కొవ్వు ప్రస్తావనే లేదు. ఇలాంటప్పుడు ప్రజల్లో తప్పుడు ప్రచారం చేసినందుకు చంద్రబాబే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది. హిందువుల మనోభావాలను తాకట్టు పెట్టి చేసిన ఈ రాజకీయ క్రీడ అత్యంత దురదృష్టకరం. పశ్చాత్తాపానికి మించిన ప్రాయశ్చిత్తం లేదు, ఇప్పటికైనా బాబు తన తప్పును ఒప్పుకుని హుందాగా వ్యవహరించడం అవసరం.

దేవుని పేరుతో రాజకీయం చేసే బీజేపీ నాయకత్వం ఈ విషయంలో అనుసరిస్తున్న మౌనం విస్మయకరంగా ఉంది. ఒక మహిళా నేత తమ పార్టీకి కష్టం వచ్చినప్పుడు మౌనంగా ఉండి, పొత్తులో ఉన్న తెలుగుదేశం పార్టీకి చిన్న ఇబ్బంది కలిగినా వెంటనే స్పందిస్తున్నారు. గతంలో కేంద్రం తెచ్చిన రైతు చట్టాలపై సుప్రీంకోర్టు వ్యతిరేక వ్యాఖ్యలు చేసినప్పుడు నోరు మెదపని ఆమె, ఇప్పుడు కోర్టు చేసిన వ్యాఖ్యలపై వింతగా స్పందిస్తున్నారు. తన బంధువు దోషిగా తేలుతారని తెలిసి ఇటువంటి విమర్శలు చేస్తున్నారా? మరొక నాయకుడు ఆలయ మెట్లు కడుగుతూ, సనాతన ధర్మం గురించి ఉపన్యాసాలు ఇస్తున్నారు. తన రాజకీయ భాగస్వామిని రక్షించేందుకు చేస్తున్న ఈ ప్రయత్నాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. జరిగిన తప్పునకు బాధ్యత వహిస్తూ భక్తులకు జవాబు చెప్పాల్సిన బాధ్యత ఇప్పుడు ప్రభుత్వంపై ఉంది.

వ్యాసకర్త వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు

దాక్షిణాత్య ఐక్యత కోసం...

విశాల భారత సమాజంలో భౌగోళిక వాస్తవాల వల్ల భాషా బహుళత్వం సహజ లక్షణమైంది. అయితే, ఇటీవలి కాలంలో ఈ వైవిధ్యం పట్ల అసహనం పెరుగుతోంది. రాజకీయ అధికారం ద్వారా తమ ఆధిపత్యాన్ని బలవంతంగా రుద్దాలనే ధోరణి ప్రబలుతోంది. ఆ యా భాషలను నియంత్రించడం ద్వారా తమ భావజాల వ్యాప్తికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

రాజ్యాంగ సభ చర్చల్లోనే అంబేడ్కర్ ఈ ప్రమాదాన్ని గుర్తించారు. ఒక భాషను ఇతరులపై రుద్దడం ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీస్తుందనీ, ఆ యా ప్రాంతాల ప్రజలను పరాయీకరణకు గురిచేస్తుందనీ హెచ్చరించారు. త్రిభాషా సూత్రం... పైకి బాగున్నా, అది హిందీయేతర రాష్ట్రాలపై భారంగా మారిందని భాషా సాహిత్య అధ్యయనకారులు భావిస్తున్నారు. హిందీ మాట్లాడే ప్రాంతాల్లో ఇతర భారతీయ భాషల బోధన లేక పోవడం వల్ల, ఇది అంతిమంగా హిందీ భాషా బానిసత్వానికి దారితీస్తోంది. ఈ నేపథ్యంలోనే తమిళనాడులో ప్రారంభమైన ద్రావిడ భాషా సాహిత్య ఉద్యమం దక్షిణాది రాష్ట్రాలన్నింటికీ విస్తరించింది.

తెలుగు సాహిత్య చరిత్రను పరిశీలిస్తే, 11–12 శతాబ్దాల నాటి నన్నెచోడుడు సంస్కృతం నుంచి విముక్తి పొంది 'దేశి కవిత'ను ప్రోత్సహించిన విషయాన్ని గుర్తుచేశాడు. కన్నడ ప్రాంతం నుంచి వచ్చిన చాళుక్య రాజులు తెలుగును పాలన, కావ్య భాషగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించారు. నన్నెచోడుడు తన కావ్యాల్లో కన్నడ, తమిళ పదాలను స్వేచ్ఛగా వాడాడు. కోస్తా మూలాలున్న తెలంగాణ కవి పంపడు కన్నడంలో తొలి కావ్యం రాయడం... కన్నడ వీరశైవ సంస్కృతినీ, తమిళ వైష్ణవ భక్తి సంప్రదాయాన్నీ తెలుగు సమాజం హృదయపూర్వకంగా ఆహ్వానించడం మన భాషా బంధానికి నిదర్శనం.

ఆధునిక కాలంలో మద్రాస్ ప్రెసిడెన్సీ వల్ల తెలుగు, తమిళ ప్రాంతాల మధ్య సంభాషణ పెరిగింది. ఇండో–ఆర్యన్ సంస్కృతి విధింపును తమిళనాడులో పెరియార్, తెలుగు రాష్ట్రాల్లో త్రిపురనేని రామస్వామి చౌదరి వంటి వారు వ్యతిరేకించారు. ఉత్తర దేశ సామ్రాజ్యవాద విస్తరణ వల్ల భాషా సాంస్కృతిక స్వయంప్రతిపత్తిని కోల్పోతున్న ప్రాంతాలన్నీ ఏకం కావాలి.

ప్రస్తుతం దక్షిణాదిలో 'ద్రావిడ భావన' పునరుజ్జీవం పొందుతోంది. సాహిత్యం, సినిమాలు, ఇతర కళారూపాల్లో ఈ భావైక్యత ప్రతిబింబిస్తోంది. ద్రావిడ భాషా సమాజాల ఐక్యకార్యాచరణ ప్రస్తుతం అనివార్యమైంది. ఈ దిశగా చర్చించేందుకు 'ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక' తన 8వ మహాసభల సందర్భంగా ఫిబ్రవరి 7, 8 తేదీల్లో కర్నూలులో 'ద్రావిడ సమాజ సాహిత్యాలు: సారూప్యత – ఐక్యత – పోరాటం' పేరిట సదస్సు నిర్వహిస్తోంది.

– కాత్యాయనీ విద్మహే, కె.ఎన్. మల్లీశ్వరి

(ఫిబ్రవరి 7, 8 తేదీల్లో కర్నూలులో 'ప్రరవే' సదస్సు)

పెద్దన్నదే పెద్దచేయి

డేటా పాయింట్

ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి పూర్తిస్థాయిలో తప్పుకొంటున్నట్టు అమెరికా వెల్లడించింది. ఆ సంస్థకు ఇప్పటివరకూ ఏటా అత్యధిక మొత్తంలో సహాయం చేస్తున్నది అమెరికాయే!

దేశాల వారీగా 2022-23లో చేసిన సాయం (మిలియన్ డాలర్లలో)

అమెరికా	1,284
జర్మనీ	856
బిల్, మెలిందా గేట్స్ ఫౌండేషన్	830
జీఏవీఐ (ద వ్యాక్సిన్ అలయన్స్)	481
యూరోపియన్ కమిషన్	468
యూకే	396
కెనడా	204

ఆధారం: ప్రపంచ ఆరోగ్య సంస్థ

లక్ష్య దీక్ష

జ్యోతిర్మయం

ఒక పని ఏదైనా అనుకుని పూర్తి చేయాలంటే ముందు ఆ పని ఎలా ప్రారంభించాలి, ఎలా నిర్వహించాలి అనేది ప్రణాళిక వేసుకోవాలి. కార్యశూరుడు ఎలా ఉండాలో శ్రీవిహారి తన 'శ్రీపద చిత్ర రామాయణం' కిష్కింధ కాండలో సీతాన్వేషణ సన్నివేశంలో ఇలా చెబుతున్నారు.

'కార్య ప్రణాళి గావలె నేమన్న, / చిత్త శుద్ధి యొక్కటి, చిత్తు నొకటి
కార్య సాధన కేమి కావలెనన్న, సం / ధిత్స యొక్కటి, లక్ష్య దీక్ష యొక్కటి
కార్య సాఫల్యము గనవలె నన్నచో/ పట్టు యొక్కటి, వరి వస్య యొక్కటి
కార్య శూరుని కేమి కావలెనన్నచో / నుత్సాహ మొకటి, సద్యోగ మొకటి'

కార్య ప్రణాళిక వేసుకునే వారికి చిత్తశుద్ధి కావాలి. చేసే పని పైనే మనసు ఉండాలి. కార్య ప్రణాళిక వేసుకున్నాక, కార్య సాధనకు ప్రయత్నం మొదలు పెట్టాలి. కార్య సాధనకు 'సంధిత్స' అంటే తప్పకుండా సాధించాలనే కోరిక, ఉద్దేశం ఉండాలి. లక్ష్యదీక్ష ఉండాలి. కార్యసాఫల్యం చూడాలంటే పట్టుదల, 'వరివస్య' అంటే చేసే పనిలో భక్తి, శ్రద్ధలు ఉండాలి. కార్యశూరునికి ఉత్సాహం ఉండాలి. 'సద్యోగం' ఉండాలి. అంటే తాత్సారం చేయకుండా వెంటనే కార్యసాధనకు పూనుకోవడం అని భావం. అంతేకాదు, కార్యసాధనలో తన వారి, ఆత్మీయుల ప్రేరణ, తోడ్పాటు ఉంటే... మరింత దృఢంగా, మనోబలంతో పని చేయగలుగుతారు.

ఇది రామాయణం పరంగా చెప్పినప్పటికీ నేటి మానవులు తమకు అన్వయించుకోవలసిన ఆణిముత్యం లాంటి పద్యం. ఉత్తములు, మధ్యములు, అధములు అని మూడు విధాలుగా ఉండే మానవులలో ఉత్తమ మానవులు మాత్రమే కార్యసాధనలో ఈ పద్యంలో చెప్పిన లక్షణాలు కలిగి లక్ష్యదీక్షలో ఎదురయ్యే అవరోధాలకు వెనుకంజ వేయరు. అనుకున్నది సాధిస్తారు. వీరు మిగతా వారికి ప్రేరకులు, స్ఫూర్తి దాతలు అవుతారు.

– డా॥ చెంగల్వ రామలక్ష్మి

క్లుప్తంగా...

లైంగిక వేధింపుల వల్లే విద్యార్థిని ఆత్మహత్య

నర్సింగ్ కళాశాల చైర్మన్‌పై విద్యార్థిని తల్లిదండ్రుల ఫిర్యాదు

తిరుపతి క్రైమ్: కళాశాల చైర్మన్ లైంగికంగా వేధించడం వల్లే తమ కుమార్తె ఆత్మహత్యకు పాల్పడినట్లు నర్సింగ్ విద్యార్థిని భీష్మాంజలి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారని తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనివాసులు తెలిపారు. తిరుపతి నగరంలోని బాలాజీ నర్సింగ్ హోమ్‌లోని హాస్టల్‌లో బుధవారం విద్యార్థిని భీష్మాంజలి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆమె తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. విద్యార్థిని రాసిన సూసైడ్ నోట్ కూడా దొరికినట్లు తెలిందన్నారు. విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడే ముందు ఒక వీడియో కాల్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. కాగా, గురువారం భీష్మాంజలి మృతదేహానికి పోస్టుమార్టం పూర్తిచేసి బంధువులకు అప్పగించారు.

తక్కువ ఎత్తులో విమానం చక్కర్లు

తడ: ఓ బుల్లి విమానం తిరుపతి జిల్లా తడ మండలం మీదుగా చెట్లు, భవంతులు తగిలేంత ఎత్తులో గురువారం చక్కర్లు కొట్టింది. చెన్నై వైపు నుంచి వచ్చిన ఈ విమానం శ్రీసిటీ, మాంబట్టు సెజ్‌తోపాటు పులికాట్ సరస్సు మీదుగా ప్రయాణించింది. ఈ సమయంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంతో పాటు పలుచోట్ల ఎత్తయిన చెట్లకు తగిలేలా విమానం వెళ్లడంతో కొందరు ఆందోళనకు గురయ్యారు. ఇటీవల ఫ్లెమింగో ఫెస్టివల్‌లో సందర్శకుల కోసం ఏర్పాటు చేసిన హెలికాప్టర్ కూడా ఇంత తక్కువ ఎత్తులో ఎగరలేదు. అయితే ఈ విమానం తడ మీదుగా చక్కర్లు కొట్టడానికి కారణం మాత్రం తెలియరాలేదు.

ఘనంగా 'విజ్ఞాన్ మహోత్సవ్'

బెలూన్లు ఎగురవేస్తున్న విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ లావు రత్తయ్య, తదితరులు

చేబ్రోలు (గుంటూరు): గుంటూరు జిల్లా వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న 'విజ్ఞాన్ మహోత్సవ్–2కే26' గురువారం ఘనంగా ప్రారంభమైంది. ప్లేబ్యాక్ సింగర్, లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమీ వ్యవస్థాపకుడు కొమండూరి రామాచారి ముఖ్య అతిథిగా విచ్చేశారు. వేడుకల ప్రారంభ సూచికగా విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ లావు రత్తయ్య, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, ఇన్‌చార్జి వైస్ చాన్స్‌లర్ కేవీ కృష్ణకిషోర్, రిజిస్ట్రార్ పీఎంవీ రావు, అడ్వైజర్, మాజీ డీజీపీ మాలకొండయ్య, ప్రిన్సిపాల్ ఫణీంద్రకుమార్ బెలూన్లు ఎగురవేశారు. అనంతరం క్రీడా జ్యోతి ప్రజ్వలనం చేశారు. విద్యాసంస్థల చైర్మన్ లావు రత్తయ్య మాట్లాడుతూ,, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, వారిని భావి భారత నాయకులుగా తీర్చిదిద్దడమే విజ్ఞాన్ మహోత్సవ్ ప్రధాన ఉద్దేశమన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు చదువుతో పాటు 'లైఫ్ స్కిల్స్' (జీవన నైపుణ్యాలు) నేర్పించాలనే ఉద్దేశంతో యూత్ ఫెస్టివల్‌ను పరిచయం చేస్తున్నట్టు తెలిపారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

ఇంటికి తాళం వేసి.. కరెంటు ఫ్యూజు లాగేసి..

- ఒంగోలులో టీడీపీ నేతల దురాగతం
- దౌర్జన్యంగా ఇంటిని ఖాళీ చేయించిన మాజీ సర్పంచ్

విలేకరులతో మాట్లాడుతున్న బాధితులు శివకుమార్, సురేఖ దంపతులు

ఒంగోలు టౌన్: ఇంటికి తాళం వేసి.. కరెంటు ఫ్యూజు లాగేసి ఇంటి యజమానిని బయటకు వెళ్లగొట్టిన ఘటన ఒంగోలు నగరంలో కలకలం సృష్టించింది. టీడీపీ నాయకులు ఈ దురాగతానికి ఒడిగట్టినట్టు బాధితులు ఆరోపిస్తున్నారు. బాధితుల కథనం ప్రకారం.. నగరానికి చెందిన సొప్ప శివకుమార్, సురేఖ దంపతులు టీడీపీకి చెందిన కార్పొరేటర్ వద్ద 3 సెంట్ల స్థలం కొనుగోలు చేశారు. శివకుమార్ కేటరింగ్ పనులు చేస్తుండగా.. సురేఖ మెడికల్ కాలేజీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తోంది. దంపతులిద్దరూ అప్పులు చేసి గృహం నిర్మించుకుని గృహ ప్రవేశం చేశారు. కాగా.. ఆ స్థలం ఖాళీ చేయాలని టీడీపీకి చెందిన ఒక మాజీ సర్పంచ్ గురువారం 30 మందిని వెంటబెట్టుకుని వెళ్లి శివకుమార్‌పై దాడికి ప్రయత్నించారు. అనారోగ్యంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న శివకుమార్‌ను బలవంతంగా బయటకు లాగి భయభ్రాంతులకు గురిచేశారు. అనంతరం ఆ ఇంటికి తాళం వేసి కరెంటు ఫ్యూజును తొలగించారు. లబోదిబోమంటూ బాధితులు టూ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

చంద్రబాబు సర్కారుకు 'వక్ఫ్' దెబ్బ

వక్ఫ్ భూములు అన్యాక్రాంతం చేసేందుకు టీడీపీ కూటమి ఎత్తుగడ

- రాష్ట్ర వక్ఫ్ బోర్డు సమావేశానికి సభ్యులంతా గైర్హాజరు
- వక్ఫ్ బోర్డు చైర్మన్ తీరుపై సభ్యుల్లో తీవ్ర అసంతృప్తి
- అజెండా కాపీ ముందురోజు అర్ధరాత్రి ఇవ్వడంపై ఆగ్రహం

సాక్షి, అమరావతి: రూ.వందల కోట్ల విలువైన వక్ఫ్ ఆస్తుల అన్యాక్రాంతం కోసం ప్రయత్నిస్తున్న చంద్రబాబు ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. గురువారం జరగాల్సిన రాష్ట్ర వక్ఫ్ బోర్డు సమావేశానికి సభ్యులంతా గైర్హాజరవడంతో సమావేశం వాయిదా వేయాల్సి వచ్చింది. చినకాకాని, మల్లాయపాలెంలోని వక్ఫ్ భూముల అన్యాక్రాంతాన్ని నిరసిస్తూ సభ్యులు తీసుకున్న నిర్ణయం మేరకు సమావేశానికి గైర్హాజరు కావడం వక్ఫ్ బోర్డు చరిత్రలోనే సంచలనంగా మారింది. వక్ఫ్ ఆస్తులను ఏపీఐఐసీకి బదలాయించి.. ఆపై ఇండస్ట్రియల్ ఎస్టేట్ పేరుతో అయిన వారికి ఫలహారంగా పంచేందుకు చంద్రబాబు ప్రభుత్వం ఎత్తుగడ వేసింది. గురువారం ఉదయం వక్ఫ్ బోర్డు సమావేశం నిర్వహిస్తున్నట్టు బుధవారం అర్ధరాత్రి వాట్సాప్ ద్వారా సమాచారం (అజెండా) ఇవ్వడంతో సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు మెప్పు కోసం వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ అనుసరిస్తున్న నియంతృత్వ పోకడలపై మండిపడ్డారు. వారంతా మూకుమ్మడిగా గైర్హాజరవడంతో చేసేది లేక సమావేశాన్ని వాయిదా వేసినట్టు చైర్మన్ అజీజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ రాష్ట్ర వక్ఫ్ బోర్డు 13వ సమావేశానికి కొంతమంది సభ్యులు అత్యవసర పరిస్థితుల కారణంగా హాజరు కాలేకపోయారని, అందరూ ఉన్నప్పుడే సమావేశం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పీపీపీ అంటూ కొత్త పల్లవి

వక్ఫ్ భూములను అన్యాక్రాంతం చేసేందుకు వేసిన భూసేకరణ పాచిక పారకపోవడంతో ఇప్పుడు పీపీపీ పద్ధతి, దీర్ఘకాలిక లీజు అంటూ చంద్రబాబు ప్రభుత్వం కొత్త పల్లవి అందుకుంది. వాస్తవానికి వక్ఫ్ బోర్డు చట్టం ప్రకారం వక్ఫ్ ఆస్తులకు సంబంధించిన టైటిల్‌ను వేరొక సంస్థకు, ప్రభుత్వ శాఖకు బదలాయించకూడదు. అయినా మల్లాయపాలెం, చినకాకాని వక్ఫ్ భూములపై ప్రభుత్వం దొంగాట ఆడుతోందని ముస్లిం నేతలు మండిపడుతున్నారు. గతేడాది గుంటూరు జిల్లా పెద్ద మసీదుకు చెందిన ప్రత్తిపాడు మండలం మల్లాయపాలెంలోని 226 ఎకరాల వక్ఫ్ భూమిని ఏపీఐఐసీకి భూ సేకరణ ద్వారా నోటిఫికేషన్ ఇచ్చి సేకరించేందుకు చేసిన ప్రయత్నాలపై ముస్లిం నేతలు, వైఎస్సార్‌సీపీ నిరసన కార్యక్రమాలతో వక్ఫ్ బోర్డు వెనకడుగు వేసింది. దీంతో భూ సేకరణ ద్వారా ఆ భూముల్ని ఇవ్వడం లేదని.. పీపీపీ లేదా లీజు పద్ధతిలో ఇస్తామంటూ వక్ఫ్ బోర్డు సమావేశ అజెండాలో పేర్కొన్నారు. గతంలో సభ్యుల గైర్హాజరుతో రెండు పర్యాయాలు సమావేశాలు వాయిదా పడ్డాయి. చివరకు వక్ఫ్ బోర్డు చైర్మన్ అజీజ్ సొంత ప్రాంతమైన నెల్లూరులో నిర్వహించిన మూడవ సమావేశంలో గుంటూరు మసీదుకు చెందిన వక్ఫ్ ఆస్తుల అన్యాక్రాంతానికి తాము వ్యతిరేకమని, పీపీపీ పద్ధతి, దీర్ఘకాలిక లీజుకు సైతం సభ్యులు అంగీకరించకపోడంతో బోర్డు నిర్ణయం తీసుకోలేకపోయింది. తాజాగా గుంటూరు అంజుమన్–ఇ–ఇస్లామియా సంస్థకు చెందిన చినకాకానిలోని 71.57 ఎకరాల భూమిని భూ సేకరణ ద్వారా ఏపీఐఐసీకి ఇచ్చేందుకు నిర్ణయించారు. ముస్లిం పెద్దల ఆగ్రహంతో వెనక్కి తగ్గిన ప్రభుత్వం మళ్లీ పీపీపీ, దీర్ఘకాలిక లీజు పల్లవిని అందుకుంది. చివరకు మల్లాయపాలెం, చినకాకాని భూములను పీపీపీ, దీర్ఘకాలిక లీజుకు ఇచ్చేలా తీర్మానం చేసేందుకు వక్ఫ్ బోర్డు సమావేశ అజెండా చేర్చారు. దీనికి కూడా సభ్యులు దీటైన బదులివ్వడం చర్చనీయాంశంగా మారింది. వక్ఫ్ ఆస్తుల అన్యాక్రాంతాన్ని వ్యతిరేకిస్తూ వక్ఫ్ బోర్డు సమావేశానికి గైర్హాజరైనట్టు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ, వక్ఫ్ బోర్డు సభ్యుడు ఎండీ రుహుల్లా ప్రకటించారు. మల్లాయపాలెం, చినకాకానిలోని వక్ఫ్ భూములను ఏపీఐఐసీకి అప్పగించేలా సమావేశ అజెండాలో పేర్కొనడాన్ని నిరసిస్తూ సమావేశానికి సభ్యులు హాజరు కాలేదన్నారు.

వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతం చేయడం దుర్మార్గం

- చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ మైనార్టీ నేతలు మండిపాటు
- వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో వక్ఫ్ ఆస్తులు కాపాడతామని పదేపదే చెబుతున్న సీఎం చంద్రబాబు వాటిని అన్యాక్రాంతం చేసే ప్రయత్నాలు చేయడం దుర్మార్గమని, అందుకు వక్ఫ్ బోర్డు చైర్మన్ అజీజ్ సహకరించడం దారుణమని వైఎస్సార్‌సీపీ మైనార్టీ నేతలు మండిపడ్డారు. వక్ఫ్ ఆస్తులను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ విజయవాడ కాళేశ్వరరావు మార్కెట్‌లోని ఏపీ వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యాలయం వద్ద వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ముస్లిం మైనార్టీల ఆస్తులను, హక్కులను కాపాడతామని ఎన్నికల్లో చంద్రబాబు దొంగ హామీలిచ్చి మోసం చేశారన్నారు. వక్ఫ్ చట్ట సవరణకు కూడా మద్దతు పలికి, చంద్రబాబు ముస్లిం మైనార్టీలను దగా చేశారన్నారు. ఇప్పటికైనా ఈ ఆలోచనను విరమించుకోకపోతే న్యాయస్థానాల్లో పోరాడతామని హెచ్చరించారు. అనంతరం వక్ఫ్‌బోర్డు అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, గుంటూరు నగర వైఎస్సార్‌సీపీ అధ్యక్షురాలు నూరి ఫాతిమా, ఎమ్మెల్సీ, వక్ఫ్‌బోర్డు సభ్యుడు ఎండీ రుహుల్లా, ఏపీ ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అసిఫ్, ఏపీ హజ్ కమిటీ మాజీ చైర్మన్ బీఎస్ గౌస్ లాజమ్ తదితర నేతలు పాల్గొన్నారు.

విజయవాడలోని వక్ఫ్ బోర్డు రాష్ట్ర కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం నేతలు

పీజీ వైద్య విద్యార్థిని అనుమానాస్పద మృతి

- ఆపరేషన్ థియేటర్‌లోనే కుప్పకూలి మృత్యువాత
- విజయవాడ జీజీహెచ్‌లో ఘటన

దీపిక (ఫైల్)

లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన ఓ యువ వైద్యురాలు అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. విధి నిర్వహణలో ఉన్న ఆమె ఆపరేషన్ థియేటర్‌లోనే కుప్పకూలి మరణించారు. అనంతపురానికి చెందిన డాక్టర్ బత్తుల దీపిక(26) అక్కడి ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. ప్రస్తుతం విజయవాడ ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాలలో ఎనస్థీషియా విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఫైనల్ ఇయర్ చదువుతున్నారు. ఆమె బుధవారం ప్రభుత్వాస్పత్రి 'సీ' బ్లాక్‌లోని జనరల్ సర్జరీ ఆపరేషన్ థియేటర్‌లో మరో పీజీ వైద్య విద్యార్థినితో కలిసి నైట్ డ్యూటీలో ఉన్నారు. ఆమె రాత్రి పది గంటలకు సహచర విద్యార్థితో క్యాంటీన్ నుంచి ఆహారం తెప్పించుకుని తిన్నారు. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో డాక్టర్ దీపిక నలతగా ఉందని, వాంతులు అయ్యేట్లు ఉన్నాయని చెప్పడంతో సహచర పీజీ విద్యార్థి ఆమె చేతికి కాన్యులా పెట్టి జోఫర్ ఇంజక్షన్ చేసినట్లు చెబుతున్నారు. అనంతరం డాక్టర్ దీపిక ఆపరేషన్ థియేటర్ చాంబర్‌లోని రూమ్‌లో ఉండగా, మరో విద్యార్థి 1.10 గంటల సమయంలో సర్జరీకి కేసును తీసుకొచ్చేందుకు వెళ్లారు. ఆమె తిరిగి 1.40 గంటలకు ఆపరేషన్ థియేటర్ చాంబర్‌కు వచ్చి చూడగా, డాక్టర్ దీపిక కనిపించలేదు. సర్జరీ చేసే థియేటర్‌కు వెళ్లగా, డాక్టర్ దీపిక ఒక మూలన కుప్పకూలి ఉంది. దీంతో ఇతర సిబ్బందిని పిలిచి పరిశీలించగా, అప్పటికే శ్వాస తీసుకోవడం లేదని గ్రహించి వెంటనే ఆర్ఐసీయూకు తరలించారు. అయితే ఆమె అప్పటికే మరణించింది. కాగా, డాక్టర్ దీపిక తండ్రి బత్తుల కోదండరామిరెడ్డితోపాటు తల్లి భారతి కూడా వైద్యశాఖలో పని చేస్తున్నారు. సోదరి డాక్టర్ మౌనిక హైదరాబాద్‌లో గైనకాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

మృతికి తెలియని కారణం

తొలుత హార్ట్ అరెస్ట్ కారణంగా డాక్టర్ దీపిక మృతిచెంది ఉండవచ్చని సహచరులు, వైద్యులు భావించారు. ఆ తర్వాత ఇంజక్షన్ విషయం బయటకు వచ్చింది. దీంతో ఇంజక్షన్ వికటించి మరణించిందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఐవీ ఇచ్చినప్పుడు హార్ట్ అరెస్ట్ కావడం చాలా అరుదని వైద్యులు చెబుతున్నారు. కాగా, డాక్టర్ దీపిక నోటి వెంట నురగ రావడం, చేతికి కాన్యులా పెట్టి ఉండటం, మరోచోట బ్యాండెడ్ వేసి ఉండటంతో ఆమె ఇంకా వేరే ఇంజక్షన్ ఏమైనా చేసుకున్నారా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఆమెకు ఆత్మహత్య చేసుకునే పరిస్థితులు లేవని కుటుంబ సభ్యులతోపాటు సహచర విద్యార్థులు చెబుతున్నారు. రాత్రి 1.10 గంటల వరకు బాగానే ఉన్న తమ కుమార్తె 30 నిమిషాల్లోనే మరణించడంపై తల్లిదండ్రులు పలు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. డాక్టర్ మౌనిక ఫిర్యాదు మేరకు విజయవాడ మాచవరం పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. గురువారం పోలీసులు మృతురాలి తల్లిదండ్రులు వచ్చి ఆపరేషన్ థియేటర్‌కు సంబంధించిన సీసీ ఫుటేజీలను పరిశీలించారు. బుధవారం రాత్రి వైద్యులు మినహా బయటి వ్యక్తులు ఎవరూ ఆపరేషన్ థియేటర్‌కు వెళ్లలేదని నిర్ధారణకు వచ్చారు. డాక్టర్ దీపిక తన రూమ్ నుంచి థియేటర్‌కు వెళ్తున్న దృశ్యాలు కూడా రికార్డు అయ్యాయి. డాక్టర్ దీపిక మృతికి కచ్చితమైన కారణం తెలియడం లేదని, పోస్టుమార్టం నివేదికలో తేలుతుందని వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలపాటి ఏడుకొండలరావు తెలిపారు.

సాగు నష్టమై.. అప్పులు భారమై.. కౌలు రైతు బలవన్మరణం

శ్రీనివాసులు (ఫైల్)

గుంతకల్లు రూరల్: అప్పుల బాధ తాళలేక అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం పులగుట్టపల్లికి చెందిన కౌలు రైతు గుండే శ్రీనివాసులు (50) చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం.. గుండే శ్రీనివాసులు గ్రామంలోని రైతు బజారు కన్నప్ప వద్ద 5.75 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని.. కొన్నేళ్లుగా వ్యవసాయం చేస్తున్నాడు. తీవ్రమైన వర్షాభావం, వరుస కరువులతో సాగులో భారీ నష్టాలను చవిచూశాడు. రూ.10 లక్షల మేర అప్పులు పేరుకుపోయాయి. దీంతో వీటిని ఎలా తీర్చాలో తెలీక తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. ఈ నేపథ్యంలోనే బుధవారం అర్ధరాత్రి గ్రామశివారులోని చింతచెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం అటుగా వెళ్తున్న రైతులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. రైతు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంతకల్లు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య నాగవేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉంటే శ్రీనివాసులు పెద్ద భార్య రామలక్ష్మి ఐదేళ్ల క్రితం ప్రమాదవశాత్తు మృతిచెందింది. ఆమెకు కొడుకు, కూతురు ఉన్నారు. ఆ తరువాత కొన్నాళ్లకు నాగవేణిని రెండో పెళ్లి చేసుకున్నాడు. ఆమెకు ఒక కుమారుడు ఉన్నాడు.

కళ్లలో కారం కొట్టి.. కత్తితో గొంతు కోసి!

37 ఏళ్ల వివాహితతో 17 ఏళ్ల బాలుడి అక్రమ సంబంధం

ఆమె చెప్పడంతో వివాహిత అత్తపై హత్యాయత్నం

చిత్తూరు అర్బన్: వివాహేతర బంధానికి అడ్డుగా ఉన్న భర్త, అత్తను చంపేయాలని మహిళ చెప్పడంతో వృద్ధురాలిని హత్య చేయబోయాడు ఓ బాలుడు. చిత్తూరు వన్‌టౌన్ సీఐ మహేశ్వర కథనం మేరకు.. చిత్తూరు నగరం, గిరింపేటకు చెందిన ఓ 17 ఏళ్ల బాలుడు స్థానికంగా నివాసం ఉంటున్న 37 ఏళ్ల మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఆమెకు పెళ్లయి, 15 ఏళ్ల వయసున్న ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. బాలుడితో ఉన్న బంధం కారణంగా తరచూ ఇంట్లో గొడవలు అయ్యేవి. ఈ నేపథ్యంలో తమకు అడ్డుగా ఉన్న తన భర్త, అత్తను చంపేయాలని ఆ మహిళ, బాలుడికి అతను చెప్పడంతో బుధవారం రాత్రి ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలి కళ్లల్లో కారం కొట్టి, వెంట తెచ్చుకున్న కత్తితో ఆమె గొంతు కోసి హత్యకు ప్రయత్నించాడు. వృద్ధురాలు కేకలు వేయడంతో స్థానికులు గమనించి, ఆమెను చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు బాలుడిని అదుపులోకి తీసుకున్నారు. బాలుడిని ప్రేరేపించిన మహిళ పరారీలో ఉండటంతో ఆమె కోసం గాలిస్తున్నారు.

మా పార్టీ అధికారంలో ఉంది.. దిక్కున్న చోట చెప్పుకోండి

- ఒంగోలు నార్త్ బైపాస్‌లోని కార్మిక నగర్‌లో నిరుపేదల ఇళ్లను కూల్చేసిన పచ్చమూకలు
- రాత్రివేళ 200 మంది ప్రైవేటు సైన్యం, మూడు జేసీబీలతో వచ్చి విధ్వంసం
- కార్మికనగర్‌లో స్థలాల విలువ పెరగడంతో పచ్చనేతల కన్ను
- కనీసం ఇళ్లలోని వస్తువులు తీసుకునేందుకు కూడా సమయం ఇవ్వకుండా దౌర్జన్యం
- ఉన్నఫళంగా ఇళ్లు కూల్చేయడంతో బాధితుల ఆర్తనాదాలు

ఒంగోలు టౌన్: జిల్లా కేంద్రమైన ఒంగోలు నార్త్ బైపాస్‌లోని హెచ్‌సీజీ క్యాన్సర్ ఆస్పత్రి వెనక ఉన్న కార్మిక నగర్‌ను బుధవారం రాత్రి కొందరు వ్యక్తులు నేలమట్టం చేశారు. సుమారు 200 మంది ప్రైవేటు సైన్యం, మూడు జేసీబీలను తీసుకొచ్చి కాలనీపై విరుచుకు పడ్డారు. బాధితుల కథనం ప్రకారం.. ముక్తినూతలపాడు పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 186లో సుమారు 12 ఎకరాల ఈనాం భూములు ఉన్నాయి. గత 11 ఏళ్లుగా కూలినాలి చేసుకునే కొందరు నిరుపేదలు రేకుల షెడ్లు, గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారు. కాలనీలో విద్యుత్, మంచినీరు వంటి కనీస సౌకర్యాలు లేనప్పటికీ కాలం వెళ్లదీస్తున్నారు. ఇటీవల కార్మికనగర్‌లో భూముల విలువ భారీగా పెరిగింది. ఎకరం రూ.12 కోట్ల చొప్పున పలుకుతుండడంతో అధికార పార్టీకి చెందిన బడా నాయకుల కన్నుపడింది. శరవేగంగా తెరవెనుక తతంగం నడిపించారు. మున్సిపల్, రెవెన్యూ అధికారులు ముందస్తు నోటీసులు కూడా ఇవ్వలేదు. అయినా నిబంధనలకు విరుద్ధంగా రాత్రి 7 గంటల సమయంలో టీడీపీ నేతలు తమ ప్రైవేటు సైన్యంతో కార్మిక నగర్‌లోకి ప్రవేశించారు. అక్కడ 60 ఇళ్లల్లో నివాసం ఉండే నిరుపేదలకు ఏం జరుగుతుందో తెలియలేదు. చీకట్లోనే జేసీబీలతో ఇళ్లను వరుసగా నేలకూల్చారు. అడ్డు వచ్చిన వారిని బెదిరించడంతో పాటు దాడికి దిగారు. ఒక ఇంటిని తగులబెట్టి భయభ్రాంతులకు గురిచేశారు. కేవలం గంటన్నర లోపే కాలనీలో షెడ్లు, గుడిసెలు నేలమట్టయ్యాయి. బాధితుల రోదనలు మిన్నంటినా పట్టించుకునే వారు లేరు. మహిళలు అని కూడా చూడకుండా దురుసుగా ప్రవర్తించారు. కనీసం సామాన్లు సర్దుకునేందుకు సమయం ఇవ్వమంటూ కాళ్లు చేతులు పట్టుకుని బతిమాలినా వినలేదని బాధిత మహిళలు రోదిస్తున్నారు.



కార్మిక నగర్‌లో నేలమట్టమైన ఇళ్లు

అడ్డు వస్తే మనుషులను కూడా కూల్చేస్తాం..

'ఇప్పుడు మా పార్టీ అధికారంలో ఉంది.. ఇప్పుడు కాకపోతే మరోసారి ఈ భూములను తీసుకోలేం.. మీకు దిక్కున్నచోట చెప్పుకోండి' అని బెదిరింపులకు దిగినట్లు చెబుతున్నారు. ఇప్పుడు కేవలం ఇళ్లను మాత్రమే కూల్చేశాం.. రేపు అవసరమైతే మనుషులను కూడా ఇలాగే కూల్చేస్తామని హెచ్చరించినట్లు బాధితులు వాపోయారు. ఇదంతా అధికార తెలుగుదేశం పార్టీ నాయకులే చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ విధ్వంసం జరుగుతున్న సమయంలో ఒక మహిళా ఏఎస్ఐ, ముగ్గురు కానిస్టేబుళ్లు ఉన్నట్లు బాధితులు చెబుతున్నారు. ఈ విషయమై తాలూకా సీఐ విజయకృష్ణను విచారించగా డయల్ 100కు ఫోన్ వస్తే తమ సిబ్బంది వెళ్లారని, ఏదో భూవివాదం జరుగుతుండడంతో తమకు సంబంధం లేదని.. వెనక్కి వచ్చేశారని చెప్పారు. జేసీబీల విషయం తమకు తెలియదని.. బాధితులు ఎవరైనా ఫిర్యాదు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

మేం 'కన్నా' మనుషులం.. జాగ్రత్త!

- టెండర్ వేయడానికి వచ్చిన మహిళపై దౌర్జన్యం
- టెండర్ ఫారాలు లాగేసుకున్న టీడీపీ నేతలు
- నరసరావుపేట ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయం వద్ద ఘటన

టెండర్ వేసిన వారి సమక్షంలో టెండర్ ఫారాలు తెరుస్తున్న ఆర్టీసీ అధికారులు

నరసరావుపేట: 'మేం ఎవరో తెలుసా. టీడీపీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మనుషులం. సత్తెనపల్లి బస్టాండ్‌లోని పనులకు మేమే టెండర్ వేయాలి. మేమే పనులు చేయాలి. మీరెవరూ టెండర్లు వేయడానికి లేదు. జాగ్రత్త' అంటూ టీడీపీకి చెందిన ఓ మహిళ, ఆమెతో వచ్చిన వ్యక్తులు నరసరావుపేట ఆర్టీసీ డిపోలో టెండర్ వేసేందుకు వచ్చిన మరో మహిళపై దౌర్జన్యం చేసిన ఘటన గురువారం చోటుచేసుకుంది. ఆ మహిళ నుంచి టెండర్ ఫారాలు లాక్కోవడమే కాకుండా బెదిరింపులకు పాల్పడ్డారు. వివరాలిలా ఉన్నాయి. పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లి, అమరావతి, పెదకూరపాడు బస్టాండ్లలో స్వీపింగ్, వినుకొండలో మరుగుదొడ్ల నిర్వహణ, మాచర్లలో గ్యారేజ్ స్వీపింగ్, 12 మంది అసిస్టెంట్ మెకానిక్స్, చిలకలూరిపేట బస్టాండ్‌లో ఏసీ బస్ అటెండర్లు, మరుగుదొడ్ల నిర్వాహణ పనులకు ఆర్టీసీ అధికారులు టెండర్లు ఆహ్వానించారు. నరసరావుపేట డిపోలోని ఆర్ఎం కార్యాలయంలో టెండర్లు దాఖలు నిమిత్తం బాక్స్‌లు ఏర్పాటు చేశారు. గురువారం మధ్యాహ్నం 2 గంటల్లోపు సుమారు 120 మంది దరఖాస్తు ఫారాలు తీసుకుని దాఖలు చేశారు. ఈ నేపథ్యంలోనే ఉయ్యూరుకు చెందిన గూడూరు బాలత్రిపుర సుందరి అనే మహిళ చిలకలూరిపేట, సత్తెనపల్లి, వినుకొండ బస్టాండ్లలోని పనులకు టెండర్ ఫారాలు దాఖలు చేసేందుకు వచ్చింది. ఆమెను ఆర్టీసీ డిపోలోని పైఅంతస్తులోని ఆర్ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన టెండర్ బాక్స్‌లు వద్దకు వెళ్లనివ్వకుండా టీడీపీకి చెందిన వ్యక్తులు అడ్డుకుని దౌర్జన్యం చేశారు. తన చేతిలోని ఫారాలను లాక్కున్నారని, దూరంగా తోసేశారని బాధిత మహిళ తెలిపారు. ఏమిటీ దౌర్జన్యమని అడగ్గా.. తాము కన్నా మనుషులమని పోలీసులు చూస్తుండగానే తనపై దౌర్జన్యం చేశారని ఆమె వాపోయింది. సమయం ముగిసిన తర్వాత తన నుంచి లాక్కున్న టెండర్ ఫారాలు, బ్యాగు ఇచ్చారని, బ్యాగులోని రూ.10 వేలు మాయమయ్యాయని పేర్కొంది. ఈ ఘటనపై జిల్లా ఆర్ఎం టి.అజితకుమారిని వివరణ కోరగా.. తాము పారదర్శకంగా టెండర్లు నిర్వహించామని, తమ ఎదుట ఎటువంటి దౌర్జన్యకర ఘటనలు జరగలేదని చెప్పారు. ముందుగానే తాము పోలీసు భద్రత కల్పించామన్నారు. అన్ని పనులకు టెండర్లు ఖరారు చేసినట్టు తెలిపారు.

జాతీయ రహదారిపై జింక మృతి

జాతీయ రహదారిపై జింక మృతదేహం

సింగరాయకొండ: ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలంలో జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని జింక మృతి చెందింది. పోలీసుల కథనం మేరకు..హైవే పెట్రోలింగ్ పోలీసులు బుధవారం రాత్రి మృతి చెందిన జింకను జాతీయ రహదారిపై గుర్తించారు. జింక మృతదేహాన్ని ఎస్ఐ మహేంద్ర ఒంగోలు ఫారెస్టు బీట్ అధికారి శశిభూషణ్‌కు అప్పగించారు. తరువాత దాన్ని మండల కేంద్రంలోని పశువైద్యశాలకు తరలించి పోస్టుమార్టం నిర్వహించి దహనం చేశారు. రాత్రివేళల్లో నీటి కోసం జింకలు అడవుల్లో నుంచి బయటకు వచ్చినప్పుడు ఇలా రోడ్డు ప్రమాదాలకు గురై చనిపోతున్నాయని శశిభూషణ్ చెప్పారు.

Apollo HOSPITALS | AHERF
Apollo College of Nursing
Murukambattu, Chittoor, Andhra Pradesh - 517 127
B.Sc., Nursing Admissions - 2025
బి.ఎస్సీ నర్సింగ్ అడ్మిషన్స్ - 2025
ELIGIBILITY : అర్హత
ఇంటర్మీడియట్, Intermediate సైన్స్
(Physics, Chemistry, Biology)
ఉత్తీర్ణులై ఉండాలి మరియు ఇంగ్లీష్ తప్పనిసరి.
NEET / APNCET అవసరం లేదు.
Contact No: 9440124768, 8962115807
Email ID : principal_nursing@aimsrchittoor.edu.in

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు & భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
NIT No.33/e-pro./TO/2025-26, తేది: 04-02-2026
(R&B) డివిజన్, విజయవాడలో 4 బిల్డింగ్ పనుల కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. పనుల అంచనా విలువ రూ॥ 108.80 లక్షలు. టెండరు స్వీకరణకు చివరి తేది: 10.02.2026 నుండి 24.02.2026న మ॥ 3.30 గం॥ వరకు. తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.eprocurement.gov.in లో చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) డివిజన్, విజయవాడ
DIPR RO No. 18997/CL/ADVT/1/1/2021-22, తేది: 05-02-2026

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Visakhapatnam
Tender Notice No.57/2025-26/SE-II/EE-III/DB/GVMC/Dt: 04.02.2026
01. No.of Works : 10 Nos
02. Value of Work : Rs.675.58 Lakhs
03. Downloading Starting Date : 05-02-2026 @ 11.00 PM.
04. Downloading End Date : 20-02-2026 @ 02.00 PM.
05. Last date for submission of bid : 20-02-2026 @ 03.00 PM.
Further details at http://www.apeprocurement.gov.in
O/o. the Executive Engineer (PW-III) Division
Sd/- COMMISSIONER, GVMC, Visakhapatnam

TRANSMISSION CORPORATION OF ANDHRA PRADESH LIMITED
(A Government of Andhra Pradesh Undertaking & An ISO 27001-2022 Certified Company)
E- PROCUREMENT TENDER NOTICE
APTRANSCO invites bids online for the following work: Spec.No.APT-VJA-e-57/2025-26. Supply of materials, erection, stringing testing and commissioning of i). new 132 KV 3- Phase DC line in place of existing 132 KV Tadepalli Traction 2-Phase DC line from Booms at 132 KV SS Tadepalli to Loc. No.5 and for erection of new 132 KV DC line from Loc No.5 to Booms at newly proposed RTSS near KC Canal Junction, ii). 2Nos. 132kV Line Bays and metering bay with equipment and control room at new RTSS Tadepalli and iii). Required bay equipment and associated items at 132 KV SS APTRANSCO/ Tadepalli in Guntur District. Date & availability of Tender in http://www.apeprocurement.gov.in on 06.02.2026 at 05:00PM. Phone No.9490154722.
RO No. GMCC/APTRANSCO/37/26 Sd/- Chief Engineer, APTRANSCO, Vijayawada Zone

TRANSMISSION CORPORATION OF ANDHRA PRADESH LIMITED
(A Government of Andhra Pradesh Undertaking & An ISO 27001-2022 Certified Company)
E- PROCUREMENT TENDER NOTICE
APTRANSCO invites bids online for the following work : Spec.No.APT-VJA-e-55/2025-26, commissioning of i). new 132 KV 3- Phase DC line in place of existing 132 KV Bapatla Traction 2-Phase DC line from Booms at 132 KV SS Bapatla ii).2Nos. 132kV Line Bays and metering bay with equipment and control room at new RTSS Bapatla and iii). Required bay equipment at 132 KV SS Bapatla on Turnkey Basis under DC works Date & availability of Tender in http://www.apeprocurement.gov.in on 06.02.2026 at 05:00PM. Phone No: 9490154722.
Sd/- CHIEF ENGINEER
RO.No: GMCC/APTRANSCO/35/26 APTRANSCO,VIJAYAWADA ZONE

రాష్ట్రపతిని కించపర్చారు

ఎన్నికల్లో వరుస పరాజయాలను జీర్ణించుకోలేకపోతున్నారు

- పేద బిడ్డ ఉన్నతస్థాయికి చేరుకోవడం సహించలేకపోతున్నారు
- లోక్‌సభలో చర్చకు అడ్డంకులు సృష్టించడం బాధాకరం
- నిరుపేద గిరిజన మహిళను, రాజ్యాంగాన్ని అవమానించారు
- బిట్టూను దూషించడం దారుణం
- నేడు డీల్స్ గురించి గొప్పగా మాట్లాడుకుంటున్నాం
- ప్రజా సంక్షేమం మరిచి సొంత జేబులు నింపుకున్నారు
- నన్ను సమాధి చేయడం మీ తరంకాదు
- రాజ్యసభలో ప్రతిపక్షంపై ప్రధాని నరేంద్ర మోదీ ఆగ్రహం



న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల్లో వరుస పరాజయాలను ఆ పార్టీ జీర్ణించుకోలేకపోతోందని అన్నారు. తనపై ఎంత విద్వేషం గుమ్మరించినా తనను సమాధి చేయడం కాంగ్రెస్ పార్టీ తరం కాదని తేల్చిచెప్పారు. గురువారం రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు ప్రధాని మోదీ సమాధానమిచ్చారు. దాదాపు 100 నిమిషాలపాటు సుదీర్ఘంగా మాట్లాడారు. పలు అంశాలను ప్రస్తావించారు. లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు కాంగ్రెస్ అడ్డంకులు సృష్టించడం పట్ల విచారం వ్యక్తంచేశారు. అత్యున్నత రాష్ట్రపతి పదవిలో ఉన్న పేద గిరిజన మహిళను, రాజ్యాంగబద్ధమైన పదవిని, భారత రాజ్యాంగాన్ని ఆ పార్టీ కించపర్చిందని మండిపడ్డారు. దళితులను, గిరిజనులను, ఈశాన్య రాష్ట్రాల ప్రజలను కూడా కించపర్చిందని ఆక్షేపించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కేంద్ర మంత్రి రవనీత్‌సింగ్ బిట్టూను ద్రోహి అని నిందించడం పట్ల ఆగ్రహం వ్యక్తంచేశారు. పశ్చిమ బెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ చొరబాటుదార్లను నిస్సిగ్గుగా కాపాడుతోందని మండిపడ్డారు. 'ప్రేమ దుకాణం' అంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పే కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు మోదీ.. తేరీ ఖబర్ ఖుదేగీ(మోదీ.. నీ సమాధి తవ్వుతాం) అంటూ నినాదాలు చేస్తోందని ధ్వజమెత్తారు. అది వారి తరం కాదని అన్నారు. పేద కుటుంబంలో జన్మించిన తాను ఉన్నత స్థానానికి చేరుకోవడం, ఈ పదవి ఇంకా కొనసాగుతుండడం చూసి కాంగ్రెస్ తట్టుకోలేకపోతోందని, అందుకే నిత్యం తనను దూషిస్తోందని విమర్శించారు. ప్రధానమంత్రి పదవిని వారి కుటుంబ హక్కుగా భావిస్తున్నారని సోనియా గాంధీ కుటుంబంపై మండిపడ్డారు. ప్రధానమంత్రి ఇంకా ఏం మాట్లాడారంటే...

ప్రతిపక్షాల వల్లే లోక్‌సభకు వెళ్లలేకపోయా..

''దేశంలో కోట్లాది మంది తల్లులు, సోదరీమణులు, పేదల ఆశీస్సులు నాకున్నాయి. వారి సంక్షేమం కోసం నిస్వార్థంగా పనిచేస్తున్నా. ప్రజల అండదండలున్న నన్ను ఏమీ చేయలేరు. కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలను ఒక సమస్యగా పరిగణిస్తోంది. కానీ, మేము ప్రజలను ఒక బలంగా, సవాళ్లకు పరిష్కారంగా భావిస్తున్నాం. బుధవారం లోక్‌సభలో జరిగిన పరిణామాలు నిజంగా బాధాకరం. ప్రతిపక్షాలు అలజడి సృష్టించడం వల్లనే సభకు వెళ్లలేకపోయా. ప్రజాస్వామ్య దేవాలయంలో ఇష్టానుసారంగా ప్రవర్తించారు. సభాపతి స్థానంలో ఉన్న అస్సాం ఎంపీపై, ఆంధ్రప్రదేశ్ దళిత ఎంపీపై పేపర్లు విసిరేశారు. అస్సాం ప్రజలను.. మొత్తం ఈశాన్య రాష్ట్రాల ప్రజలను అవమానించారు. దళితులను అవమానించారు. కాంగ్రెస్ వల్ల అస్సాం గాయకుడు భూపేన్ హజారికా ఎన్నో అవమానాలకు గురయ్యారు.

సదానందన్ మాస్టర్‌ను అవమానించారు

బీజేపీ నేత, కేంద్ర మంత్రి బిట్టూను కాంగ్రెస్ నాయకుడొకరు(రాహుల్ గాంధీ) బుధవారం ద్రోహి అంటూ దూషించారు. ఆ పార్టీకి సిక్కులంటే ద్వేషం. కాంగ్రెస్ నుంచి ఎన్నో గ్రూప్‌లు విడిపోయాయి. ఎంతోమంది ఆ పార్టీ నుంచి వెళ్లిపోయారు. బిట్టూ సిక్కు కాబట్టి ద్రోహి అని నిందించారు. ఇది సిక్కులకు, గురువులకు జరిగిన అవమానం. సిక్కుల పట్ల విద్వేషాన్ని కాంగ్రెస్ మరోసారి బయటపెట్టుకుంది. నిన్న రాజ్యసభలో స్వతంత్ర సభ్యుడు సదానందన్ మాస్టర్ తన కృత్రిమ కాలును ప్రదర్శిస్తే ప్రతిపక్ష ఎంపీలు అభ్యంతరం వ్యక్తంచేశారు. ఇంత కంటే దారుణం ఉంటుందా? ఆయన గొప్ప విలువలున్న వ్యక్తి. రాజకీయ గొడవల వల్ల మూడు దశాబ్దాల క్రితం కాలు పోగొట్టుకున్నారు. ఆయనను అవమానించడం మొత్తం దేశానికి బాధ కలిగించింది. అందుకు విపక్ష ఇండియా కూటమి బాధ్యత వహించాలి.

ఓట్ల కోసం చొరబాటుదార్లను రక్షిస్తున్నారు

''పశ్చిమ బెంగాల్‌లో దయలేని ప్రభుత్వం అధికారం చెలాయిస్తోంది. పతనం కావడంతో కొత్త రికార్డులు సృష్టిస్తోంది. రాష్ట్ర ప్రజల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తోంది. ఓట్ల కోసం చొరబాటుదార్లను కాపాడుతోంది. తృణమూల్ కాంగ్రెస్ నేతలు ఇప్పటికైనా ఆత్మవిమర్శ చేసుకోవాలి. అధికారం కోసం దేశాన్ని నాశనం చేయొద్దు. ఎంతో అభివృద్ధి చెందిన దేశాలు సైతం చొరబాటుదార్లను సహించవు. వారిని బయటకు వెళ్లగొడతాయి. మన దేశంలో మాత్రం చొరబాటుదార్లను రక్షించే పరిస్థితులున్నాయి. అందుకోసం కోర్టులపైనా ఒత్తిడి తెస్తున్నారు. మన యువత హక్కులను లాక్కొని, గిరిజనుల భూములను కబ్జా చేస్తున్నవారిని కాపాడడం ఏమిటి? మన ఆడబిడ్డలు, కుమారుల జీవితాలను ప్రమాదంలోకి నెడుతున్నవారిని రక్షించడం తగదు. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, వామపక్షాలు దశాబ్దాలపాటు అధికారం అనుభవించాయి. అధికారంలో ఉన్నప్పుడు సొంత లాభం చూసుకోవడం తప్ప ప్రజల బాగు కోసం చేసిందేమీ లేదు. నేడు మనం డీల్స్ గురించి గొప్పగా మాట్లాడుకుంటున్నాం. గతంలో డీల్ అంటే బోఫోర్స్ డీల్ మాత్రమే. ప్రజల జీవితాలను మార్చడం వారికి ముఖ్యం కాదు. సొంత జేబులు నింపుకోవడమే ముఖ్యం'' అని మోదీ ధ్వజమెత్తారు.

ఆ ఒప్పందాలతో ప్రపంచంలో గొప్ప విశ్వాసం

''యూరోపియన్ యూనియన్‌తో కుదిరిన చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం తర్వాత అమెరికాతో ఒప్పందానికి వచ్చాం. ఇవి ఫ్యూచర్ రెడీ ఒప్పందాలు. ప్రపంచంలో గొప్ప విశ్వాసం నింపాయి. ప్రపంచ స్థిరత్వానికి ఈ ఒప్పందాలు తోడ్పడుతాయి. గత కొన్నేళ్లలో తొమ్మిది పెద్ద దేశాలతో వాణిజ్య ఒప్పందాలు చేసుకున్నాం. ఇది ఈయూతో కుదిరిన ఒప్పందం 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'. మనం ఇక వెనక్కి చూడాల్సిన అవసరం గానీ, పరుగు ఆపాల్సిన అవసరం గానీ లేదు. 'వికసిత్ భారత్' లక్ష్య సాధన దిశగా వేగంగా దూసుకెళ్తున్నాం. కోవిడ్–19 మహమ్మారి వ్యాప్తి సమయంలో ప్రపంచమంతటా అస్థిర పరిస్థితులు నెలకొన్నాయి. ఆ తర్వాత నూతన ప్రపంచ క్రమం ఏర్పడింది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఇలాంటి పరిస్థితే కనిపించింది. ఇప్పుడు భారత్ పట్ల ప్రపంచదేశాల్లో గొప్ప విశ్వాసం వ్యక్తమవుతోంది. ఎన్నో దేశాలకు మన దేశం విశ్వసనీయ భాగస్వామిగా మారింది. భారతదేశ ఉజ్వల భవిష్యత్తులో పాలుపంచుకోవాలని ఇతర దేశాలు కోరుకుంటున్నాయి. అందుకే మనతో ఒప్పందాలకు ముందుకొస్తున్నాయి. దక్షిణార్ధ గోళ దేశాలకు(గ్లోబల్ సౌత్) నేడు మనమే బలమైన గొంతుకగా మారాం'' అని మోదీ అన్నారు.

నాణ్యమైన వస్తువులు ఉత్పత్తి చేయాలి

''అన్ని రంగాల్లో నూతన స్ఫూర్తి, శక్తితో వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలి. ఇందులో భాగంగా నాణ్యమైన వస్తువుల ఉత్పత్తిపై మనం దృష్టి పెట్టాలి. ఇందుకు ప్రజలు సహకరించాలి. నాణ్యత విషయంలో రాజీపడొద్దు. 'మేడ్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ భారత్' ప్రపంచమంతటా వినిపించాలి. మన నాణ్యమైన ఉత్పత్తులు అన్ని చోట్లకూ వెళ్లాలి. అంతరిక్షం, సైన్స్, టెక్నాలజీ, గ్రీన్ హైడ్రోజన్, ఏఐ, అరుదైన ఖనిజాల రంగాల్లో ముందడుగు వేస్తున్నాం. సంస్కరణల ఎక్స్‌ప్రెస్ పరుగులు తీస్తోంది. గతంలో నష్టాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు సంస్కరణల వల్ల లాభాల్లోకి వస్తున్నాయి. బ్యాంకింగ్ రంగంలోనూ సంస్కరణలు చేపట్టాం. అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ చేసిన నిర్వాకాలకు ఇప్పుడు ఆ పార్టీ సమాధానం చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వాల తప్పులను సరిచేయడానికి మా శక్తిని ఖర్చు పెడుతున్నాం'' అని ప్రధాని మోదీ వివరించారు.

రాజ్యసభ నుంచి విపక్షాలు వాకౌట్

రాజ్యసభలో ప్రధానమంత్రి ప్రసంగం ప్రారంభించడానికి తన స్థానం నుంచి లేవగానే విపక్ష సభ్యులు బిగ్గరగా నినాదాలు చేశారు. విపక్ష నేత మల్లికార్జున ఖర్గేకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని చైర్మన్ సి.పి.రాధాకృష్ణన్‌ను కోరారు. అందుకు ఆయన నిరాకరించారు. దాంతో మోదీ ప్రసంగం ప్రారంభించారు. దాంతో ప్రతిపక్ష ఎంపీలు తమ స్థానాల్లో నిల్చొని నినాదాలతో హోరెత్తించారు. నిరసన వ్యక్తంచేశారు. లోక్‌సభలో రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అవమానాలు సహించబోమని అన్నారు. కూర్చొని నినాదాలు ఇవ్వొచ్చంటూ ఖర్గేకు ప్రధాని మోదీ సూచించారు. కొద్ది సేపటి తర్వాత ప్రతిపక్ష సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. మోదీ ప్రసంగం కొనసాగింది. విపక్ష సభ్యులు బయటకు వచ్చి మకరద్వారం వద్ద నినాదాలు చేశారు. ప్రభుత్వ తీరుపై దుమ్మెత్తి పోశారు.

సభకు రావొద్దని చెప్పా

- ప్రధానిపై విపక్షాలు అవాంఛనీయ చర్యకు పాల్పడే అవకాశం ఉన్నట్లు సమాచారం అందింది
- ఒకవేళ మోదీపై దాడి జరిగితే ప్రజాస్వామ్య సంప్రదాయాలు మంటగలిసేవి
- ప్రతిపక్ష సభ్యులు అనుచితంగా ప్రవర్తించారు
- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం

ఓం బిర్లా

న్యూఢిల్లీ: లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యుల తీరు పట్ల స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం సభలో చోటుచేసుకున్న పరిణామాలను తప్పుపట్టారు. ప్రధానమంత్రి కూర్చొనే స్థానాన్ని విపక్ష మహిళా ఎంపీలు చుట్టుముట్టడం, బిగ్గరగా నినాదాలు చేయడం ఏమిటని మండిపడ్డారు. ఆయన గురువారం మధ్యాహ్నం 3 గంటలకు లోక్‌సభ పునఃప్రారంభమైనప్పుడు భావోద్వేగంతో మాట్లాడారు. కాంగ్రెస్ ఎంపీలు ప్రధానమంత్రి పట్ల అవాంఛనీయ చర్యకు పాల్పడే అవకాశం ఉన్నట్లు తనకు స్పష్టమైన సమాచారం అందిందని, అందుకే సభకు రావొద్దంటూ మోదీకి సూచించానని పేర్కొన్నారు. స్పీకర్‌గా సభ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేసే తీర్మానంపై బుధవారం సాయంత్రం ప్రధాని మోదీ లోక్‌సభలో మాట్లాడాల్సి ఉండగా, సభలో పరిణామాలను దృష్టిలో పెట్టుకొని హాజరు కాలేదు. ఒకవేళ సభకు మోదీ హాజరై, ఆయనపై దాడి గనుక జరిగి ఉంటే భారతదేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలు మంటగలిసేవని ఓం బిర్లా పేర్కొన్నారు. బుధవారం తన కార్యాలయంలో విపక్ష సభ్యులు తనను కలిశారని, ఆ సమయంలో వారి ప్రవర్తన సమంజసంగా లేదని తప్పుపట్టారు. సభలో కూడా అనుచితంగా వ్యవహరించారని, ఇష్టారాజ్యంగా చెలరేగిపోయారని ఆక్షేపించారు. చరిత్రలో ఇలాంటి పరిణామాలు ఎప్పుడూ చూడలేదని అన్నారు. లోక్‌సభ స్పీకర్ స్థానానికి మన రాజ్యాంగం ప్రత్యేక గౌరవాన్ని కల్పించిందని గుర్తుచేశారు. పార్టీల మధ్య రాజకీయ విభేదాలను చట్టసభలోకి తీసుకురావడం సరైంది కాదని హితవు పలికారు. విపక్షాల వ్యవహార శైలిని మాయని మచ్చగా అభివర్ణించారు.

ఇకపై జాగ్రత్తగా ఉండండి

తన విజ్ఞప్తిని మన్నించి, లోక్‌సభకు రానందుకు, తద్వారా సభలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా నివారించినందుకు ప్రధాని మోదీకి ఓం బిర్లా కృతజ్ఞతలు తెలియజేశారు. సభలోకి పోస్టర్లు, బ్యానర్లు, కరపత్రాలు తీసుకొస్తే సభ జరిగే ప్రసక్తే ఉండదని ప్రతిపక్షాలను హెచ్చరించారు. ఇకపై జాగ్రత్తగా ఉండాలని, సభా సంప్రదాయాలను అందరూ పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష ఎంపీలు బిగ్గరగా కేకలు వేయడంతో ఓం బిర్లా సభను మరుసటి రోజుకు వాయిదా వేశారు.

ఓం బిర్లా చెప్పిందంతా పచ్చి అబద్ధం

స్పీకర్ వెనుక మోదీ దాక్కున్నారు ● కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ మండిపాటు

న్యూఢిల్లీ: ప్రధాని మోదీ సభకు రాకుండా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా వెనుక దాక్కున్నారని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకగాంధీ వాద్రా ధ్వజమెత్తారు. మోదీ సభకు వస్తే కాంగ్రెస్ ఎంపీలు దాడి చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం అందిందని, అందుకే రావొద్దని చెప్పానంటూ బిర్లా చేసిన వ్యాఖ్యలను ఖండించారు. బిర్లా చెప్పిందంతా పచ్చి అబద్ధమని మండిపడ్డారు. గురువారం లోక్‌సభ వాయిదా పడిన తర్వాత ప్రియాంక గాంధీ మీడియాతో మాట్లాడారు. సభకు వచ్చి విపక్షాల ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం ప్రధాని మోదీకి ఎంతమాత్రం లేదన్నారు. అందుకే స్పీకర్‌తో అబద్ధాలు చెప్పిస్తున్నారని విమర్శించారు. సభలో మోదీపై దాడి చేయాలన్న ఆలోచన ఎవరికీ లేదని స్పష్టంచేశారు. మోదీపై చేతులెత్తే ప్రసక్తే లేదన్నారు. లేని ఆలోచన ఉన్నట్లు కల్పించవద్దని సూచించారు. బుధవారం లోక్‌సభలో ప్రధానమంత్రి స్థానం వద్ద ముగ్గురు మహిళా ఎంపీలు నిల్చున్నారని, అంతకు మించి ఏమీ జరగలేదని ప్రియాంక గాంధీ తేల్చిచెప్పారు. సభలో ఏదైనా మాట్లాడేందుకు అధికారపక్ష ఎంపీలకు స్పీకర్ అనుమతి ఇస్తున్నారని విమర్శించారు. తమను మాత్రం మాట్లాడనివ్వడం లేదన్నారు. ప్రతిపక్షాలను ఎందుకు మాట్లానివ్వడం లేదో మోదీని, అమిత్ షాను అడగాలని మీడియాకు విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని సైతం అనుమతించడం లేదని ఆమె ఆక్షేపించారు.

ప్రధాని సమాధానం లేకుండానే..
లోక్‌సభలో తీర్మానం ఆమోదం

22 ఏళ్ల తర్వాత అరుదైన పరిణామం

సాక్షి, న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమాధానం ఇవ్వకుండానే రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్‌సభ ఆమోదం తెలిపింది. పార్లమెంట్ చరిత్రలో గత 22 ఏళ్లలో ఇలా జరగడం ఇదే తొలిసారి. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి ప్రధాని మోదీ బుధవారమే సమాధానం ఇస్తారని భావించినప్పటికీ, నినాదాలు, నిరసనల కారణంగా సభ గురువారానికి వాయిదా పడిన విషయం తెల్సిందే. గురువారం ఉదయం 11 గంటలకు తిరిగి ప్రారంభమైన సభ కూడా కొద్దిసేపటికే వాయిదా పడింది. తిరిగి 12 గంటలకు సభ ఆరంభమయ్యాక సైతం ప్రధాని మోదీతో పాటు కేంద్రప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని ఇండియా కూటమి ఎంపీలు నినాదాలు చేయడంతో గందరగోళం నెలకొంది. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశం నిరాకరించారంటూ ప్రతిపక్ష ఎంపీలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 'నరేంద్ర–సరెండర్' అంటూ ప్రధాని మోదీ వ్యతిరేక నినాదాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ వెల్‌లోకి వెళ్లారు. కాశీలో మణికర్ణిక ఘాట్ వ్యవహారంపై బ్యానర్లు ప్రదర్శిస్తూ సమాజ్‌వాదీ పార్టీ సభ్యులు.. టీఎంసీ, ఇతర ఇండియా కూటమి సభ్యులు కూడా వారికి జత కలిశారు. ఈ గందరగోళం మధ్యే జనవరి 28న పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని స్పీకర్ సభలో చదివి వినిపించారు. ఆ తీర్మానాన్ని మూజువాణి ఓటు ద్వారా సభ ఆమోదించింది. తీర్మానానికి ప్రతిపక్షాలు చేసిన సవరణలను స్పీకర్ తిరస్కరించారు.

నడ్డా

దద్దరిల్లిన ఎగువ సభ

- ప్రజాస్వామ్యాన్ని హత్య చేస్తున్నారని విపక్షాల ఆగ్రహం
- లోక్‌సభలో రాహుల్‌కు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని ఖర్గే మండిపాటు
- లోక్‌సభ వ్యవహారాలు రాజ్యసభలో ప్రస్తావించవద్దన్న జేపీ నడ్డా
- గర్వం, అహంకారం ప్రదర్శించవద్దని నడ్డాకు ఖర్గే స్పష్టీకరణ

న్యూఢిల్లీ: విపక్షాల నిరసనలు, నినాదాలతో రాజ్యసభ దద్దరిల్లింది. అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ప్రధానంగా కేంద్ర మంత్రి జేపీ నడ్డా, కాంగ్రెస్ సభ్యుడు మల్లికార్జున ఖర్గే మధ్య మాటల యుద్ధం కొనసాగింది. గురువారం జీరో అవర్‌లో ఖర్గే మాట్లాడారు. మాజీ ఆర్మీ చీఫ్ ఎం.ఎం.నరవణే పుస్తకంలోని అంశాలను ప్రస్తావించడానికి లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి అనుమతి ఇవ్వడం లేదని ఆరోపించారు. దేశ ప్రయోజనాల కోసమే రాహుల్ ఆరాటపడుతున్నారని చెప్పారు. ఆయనకు గొంతు విప్పే అవకాశం ఇవ్వాలన్నారు. నరవణే పుస్తకంలోని ముఖ్యమైన అంశాలను చదివి వినిపించేందుకు ఖర్గే ప్రయత్నించగా రాజ్యసభ చైర్మన్ సి.పి.రాధాకృష్ణన్ అడ్డుకున్నారు. కేంద్ర మంత్రి నడ్డాకు మాట్లాడే అవకాశం ఇచ్చారు. లోక్‌సభ వ్యవహారాలపై రాజ్యసభలో చర్చించడానికి వీల్లేదని, నిబంధనలు ఒప్పుకోవని నడ్డా స్పష్టంచేశారు. సభకు అందరూ సహకరించాలని కోరారు.

దారి తప్పుతున్న రాహుల్‌ను ఆపండి

జీరో అవర్ చర్చను ప్రారంభించాలని చైర్మన్ రాధాకృష్ణన్ సూచించగా, ఇంతలో కాంగ్రెస్ ఎంపీలు నినాదాలు ప్రారంభించారు. నిరసన వ్యక్తంచేశారు. ప్రజాస్వామ్యాన్ని హత్య చేస్తున్నారంటూ ప్రభుత్వంపై మండిపడ్డారు. అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడారు. సభ్యులంతా సభా సంప్రదాయాలు, నిబంధనలకు కట్టుబడి ఉండాలని కోరారు. లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ నిబంధనలను, స్పీకర్ రూలింగ్‌ను పాటించడం లేదని ఆక్షేపించారు. దారి తప్పుతున్న రాహుల్‌ను ఎందుకు ఆపడం లేదని ఖర్గేను ప్రశ్నించారు. ఖర్గే స్పందిస్తూ.. లోక్‌సభలో గత నాలుగు రోజులుగా రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశం దక్కడం లేదని అన్నారు. పార్లమెంట్ అంటే ఉభయ సభలని స్పష్టంచేశారు. కేవలం ఒక్కసభతో పార్లమెంట్ సంపూర్ణం కాదన్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి రెండు సభలు మూలస్తంభాలని వ్యాఖ్యానించారు. కానీ, ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చడానికి ఒక స్తంభాన్ని నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ నోరువిప్పితే భయమెందుకని ప్రభుత్వాన్ని ఖర్గే ప్రశ్నించారు.

కాంగ్రెస్‌లో అమాయక పిల్లలకు స్థానం ఇవ్వొద్దు

ఖర్గే మాట్లాడుతుండగా చైర్మన్ రాధాకృష్ణన్ కలుగజేసుకున్నారు. దిగువ సభ వ్యవహారాలను ఎగువ సభలోకి తీసుకురావొద్దని అన్నారు. ఖర్గే తన వాదన కొనసాగించారు. లోక్‌సభలో ఆమోదం పొందిన బిల్లుకు రాజ్యసభకు వస్తుంటాయని గుర్తుచేశారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిని మాట్లాడనివ్వకపోవడం మన దేశానికి, ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. అనంతరం నడ్డా స్పందించారు. ఎప్పుడైనా ఏ చర్చకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. లోక్‌సభలో ప్రధాని మోదీ మాట్లాడకుండా ప్రతిపక్షాలు అడ్డంకులు సృష్టించాయని ఆరోపించారు. అమాయక పిల్లలకు కాంగ్రెస్‌లో స్థానం కల్పించవద్దని ఖర్గేకు సూచించారు. పరోక్షంగా రాహుల్ తీరును తప్పుపట్టారు. ప్రజాస్వామ్య విలువల ప్రకారం తమ పార్టీ నేతలు నడుచుకుంటున్నారని ఖర్గే తేల్చిచెప్పారు. గర్వం, అహంకారం ప్రదర్శించవద్దని నడ్డాకు స్పష్టంచేశారు. 'అమాయక పిల్లలు' అనే పదం వాడడాన్ని ఖండించారు. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్న బీజేపీ తమకు నీతులు చెబుతోందని మండిపడ్డారు. లోక్‌సభలో రాహుల్‌కు మాట్లాడే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిపై రాధాకృష్ణన్ స్పందించారు. లోక్‌సభ ప్రస్తావన రాజ్యసభలో తేవొద్దంటూ జవహర్‌లాల్ నెహ్రూ చేసిన సూచనను ప్రస్తావించారు. దాంతో విపక్ష సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. ప్రతిపక్ష సభ్యులే నిబంధనలు ఖరారు చేస్తున్నారని, ఇదెక్కడి ప్రజాస్వామ్యం అంటూ జేపీ నడ్డా ప్రశ్నించారు.



ఖర్గే

కొరియన్ సంస్కృతి నుంచి
కోట్ల రుణాల దాకా..

ముగ్గురు అక్కాచెల్లెళ్ల సూసైడ్ కేసులో బయటికొస్తున్న విస్మయకర అంశాలు

- రూ. 2 కోట్ల రుణాల ఊబిలో బాలికల తండ్రి
- వీళ్ల ఫోన్లు అమ్మేసి వచ్చిన నగదుతో కరెంట్ బిల్లు చెల్లింపు
- పిల్లలను పాఠశాల మాన్పించిన తండ్రి

ఘజియాబాద్: ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో స్కూలుకెళ్లే ముగ్గురు అక్కాచెల్లెళ్లు మూకుమ్మడిగా భవనం దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలు విస్తుగొల్పే విషయాలెన్నో వెలుగులోకి వస్తున్నాయి. రెండు కోట్ల రూపాయల అప్పుల ఊబిలో కూరుకుపోయిన తండ్రి చేతిలో చిల్లిగవ్వ లేక సొంత పిల్లల స్మార్ట్‌ఫోన్లను విక్రయించి వచ్చిన నగదుతో విద్యుత్ బిల్లు చెల్లించాడని పొరుగు వాళ్లు చెప్పారు. మూడేళ్లుగా కొరియన్ పాప్ సంస్కృతికి అలవాటు పడి, కొరియా ఆన్‌లైన్ వీడియో గేమ్స్‌కు బానిసలైన నిషిక(16), ప్రాచీ(14), పఖీ(12)లు హఠాత్తుగా ఫోన్‌లు లేక, సోషల్‌మీడియా అకౌంట్లు డిలీట్ అవడంతో తీవ్ర మనోవ్యథతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది.

దెబ్బలు తినేకంటే చావడం నయం..

కొరియన్ పాప్ కల్చర్ అంటే తమకు విపరీతమైన ఇష్టమని బాలికలు తమ తల్లిదండ్రులతో చెప్పగా అందుకే తండ్రి ససేమిరా అంగీకరించలేదు. పైగా వీళ్లను చితకబాదినట్లు బాలికల గది నుంచి స్వాధీనం చేసుకున్న పాకెట్ డైరీలోని అంశాల ద్వారా పోలీసులు కనుగొన్నారు. ''మేం కొరియన్‌లుగా ఉండేందుకే ఇష్టపడుతున్నాం. ఇదే మా నిజమైన జీవితగాథ. మా ఇష్టాయిష్టాలను మీరు ఏమాత్రం అర్థంచేసుకోవట్లేరు. నాన్నా.. మీరు కొట్టే దెబ్బల కన్నా మరణమే మాకు మంచి శిక్ష. అందుకే మేం చనిపోతున్నాం. సారీ నాన్నా''అని డైరీలో రాసి ఉంది. ''మా కొరియన్ గుర్తింపును వదిలేయాలని మీరు ఆదేశిస్తున్నారు. అదెప్పటికీ జరగదు. కొరియన్ అనేదే మా జీవితం. భవిష్యత్తులో ఇక్కడి అబ్బాయిలనే పెళ్లాడాలని చెబుతున్నారు. అదెన్నటికీ జరగదు''అని బాలికలు తెగేసి చెప్పారని తెలుస్తోంది. కోట్ల అప్పుల కారణంగా పిల్లల ఫోన్లను అమ్మేసి కరెంట్ బిల్లు కట్టారని, తండ్రే పిల్లలను బలవంతంగా స్కూల్ మాన్పించాడన్న వార్తలను తండ్రి కొట్టిపారేశారు. ''నా రూ.20–30 లక్షల ఆర్థిక నష్టాలకు వాళ్ల మరణాలకు ఏమాత్రం సంబంధం లేదు. కొరియా, కొరియా సంస్కృతికి బానిసలై వాళ్లు అలా తయారయ్యారు. భారతీయ పేర్లకు బదులు కొరియన్లలా మారు పేర్లతో సోషల్‌మీడియా ఖాతాలు తెరిచారు. ఇది తెల్సి ఇటీవలే వాటిని నేను డిలీట్‌చేశా. కొరియాకు తీసుకెళ్లాలని గొడవ చేశారు. కుదరదని చెప్పా. భారతీయులుగా ఉండం వాళ్లకు అస్సలు ఇష్టంలేదు. భారతీయ పేర్లంటేనే వాళ్లకు కోపమొచ్చేది. అందుకే అలీజా, సిండీ, మారియా అని వాళ్లే కొత్త పేర్లు పెట్టేసుకున్నారు. ఆ పేర్లతోనే పిలుచుకునే వాళ్లు. కనీసం తినమంటే నిరాకరించేవాళ్లు. వాళ్లకు కొరియా అంటే పిచ్చి వ్యామోహం ఉందని నాకు 3 నెలల క్రితమే తెల్సింది. కొరియాకు గనక వెళ్లలేకపోతే చచ్చిపోతామని బెదిరించేవాళ్లు''అని తండ్రి వివరించారు.

అక్రమ బొగ్గు గనిలో పేలుడు

- 18 మంది మృత్యువాత
- మరికొందరు గల్లంతు
- మేఘాలయలో ఘటన

షిల్లాంగ్: మేఘాలయలో ఎలాంటి అనుమతులు లేకుండా తవ్వకాలు జరుపుతున్న బొగ్గు గనిలో పేలుడు సంభవించింది. ఘటనలో కనీసం 18 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా మరికొందరి జాడ తెలియాల్సి ఉందని అధికారులు తెలిపారు. తూర్పు జైంతియా హిల్స్ జిల్లా థంగ్‌స్కు ప్రాంతంలో గురువారం ఉదయం ఘటన చోటుచేసుకుందన్నారు. ఘటనాస్థలి నుంచి 18 మృతదేహాలను వెలికి తీశారని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఒక క్షతగాత్రుడిని షిల్లాంగ్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించామని వివరించింది. కాగా, గనిలో చిక్కుకుపోయి ఉంటారని భావిస్తున్న కార్మికుల సంఖ్య కచ్చితంగా తెలియడం లేదని అధికారులు తెలిపారు. అయితే, ఎక్కువ మందే ఉంటారని భావిస్తున్నామన్నారు. ఆ బొగ్గు గనిలో తవ్వకాలకు ఎలాంటి అనుమతులు లేవని స్పష్టం చేశారు.

తూర్పు నాగాలాండ్
అభివృద్ధికి పాటుపడతా

నాగాలాండ్, ఈస్టర్న్ నాగాలాండ్ పీపుల్స్ ఆర్గనైజేషన్‌లతో త్రైపాక్షిక ఒప్పందం వేళ అమిత్ షా ప్రకటన

న్యూఢిల్లీ: శాంతిస్థాపనకు పాటుపడుతూ నాగాలాండ్ రాష్ట్రంలోని ఆరు వెనకబడిన జిల్లాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. టుయెన్‌సంగ్, మోన్, కిఫిరే, లోంగ్‌లెంగ్, నోక్లాక, షమాటార్ జిల్లాల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా నాగాలాండ్ రాష్ట్ర ప్రభుత్వం, ఈస్టర్న్ నాగాలాండ్ పీపుల్స్ ఆర్గనైజేషన్‌లతో గురువారం ఢిల్లీలో త్రైపాక్షిక ఒప్పందం కుదుర్చుకున్న వేళ అమిత్ షా ప్రసంగించారు. త్రైపాక్షిక ఒప్పందంలో భాగంగా 'ఫ్రంటియర్ నాగాలాండ్ టెరిటోరియల్ అథారిటీ(ఎఫ్ఎన్‌టీఏ)ను ఏర్పాటుచేస్తాం. త్రైపాక్షిక ఒప్పందం మేరకు 6 జిల్లాల అభివృద్ధే లక్ష్యంగా 46 అంశాలకు సంబంధించిన నిర్ణయాధికారం కేంద్రం నుంచి ఎఫ్ఎన్‌టీఏకు దఖలుపడుతుంది. ఎఫ్ఎన్‌టీఏ కోసం చిన్న సచివాలయం నిర్మిస్తారు. రాష్ట్ర అదనపు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి లేదా ముఖ్య కార్యదర్శి సారథ్యంలో ఈ మినీ సెక్రటేరియట్ పనిచేస్తుంది. జనాభా ప్రాతిపదికన నాగాలాండ్ ప్రధాన భూభాగానికి తగ్గట్లే తూర్పునాగాలాండ్‌కూ అభివృద్ధి నిధుల్లో కేటాయింపులు జరుగుతాయి. ఆర్థిక స్వావలంభన, మౌలిక వసతుల అభివృద్ధి, ఆర్థిక సాధికారత, వనరుల సద్వినియోగ సాధనకు తీసుకున్న నిర్ణయాత్మక ముందడుగు ఇది''అని అమిత్ షా వ్యాఖ్యానించారు.

నాగాలాండ్ స్థానిక వేషధారణలో అమిత్ షా

ఇప్పటికే అర్హులైన వాళ్లకు అనుమతి లేదు

సివిల్స్ అర్హత నిబంధనలను సవరించిన యూపీఎస్సీ

న్యూఢిల్లీ: కొత్త వారికి అవకాశం కల్పించాలనే సదుద్దేశంతో ఈ ఏడాది సివిల్స్ పరీక్షలో అర్హత నిబంధనలను కఠినతరం చేస్తున్నట్లు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) గురువారం స్పష్టం చేసింది. ఈ మేరకు సవరించిన నిబంధనావళితో సమగ్రమైన నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. 2026 ఏడాదికిగాను సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షను మే 24వ తేదీన నిర్వహించనున్న విషయం విదితమే. అయితే ఇప్పటికే గత ఏడాది సివిల్స్‌లో అన్ని స్థాయిల్లోనూ ఉత్తీర్ణులై ఐఏఎస్, ఐఎఫ్ఎస్ శిక్షణకు ఎంపికైన వాళ్లు ఈ ఏడాది మళ్లీ ప్రవేశ పరీక్ష రాసేందుకు అనర్హులని యూపీఎస్సీ స్పష్టంచేసింది. ''ఇప్పటికే అఖిలభారత సర్వీస్‌లలో సేవచేస్తున్న వాళ్లు కొత్తగా పరీక్ష రాయడానికి అనుమతించబోము. గత పరీక్ష మెయిన్ ఎగ్జామ్ ప్రారంభమయ్యాక, ఫలితాలు రావడానికి ముందే ఐఏఎస్, ఐఎఫ్ఎస్‌లకు ఎంపికైన వాళ్లు కూడా మళ్లీ ప్రిలిమినరీ పరీక్ష రాయడానికి అనుమతించబోము. అయితే ఐపీఎస్‌లకు ఒక మినహాయింపు ఇస్తున్నాం ఇప్పటికే ఐపీఎస్‌లుగా ఎంపికైన లేదా నియామకం పూర్తయిన వాళ్లు తిరిగి 2026 ఏడాదిలో పరీక్ష రాయొచ్చుగానీ 2026లో ఉత్తీర్ణులయ్యాక మళ్లీ అదే ఐపీఎస్ సర్వీస్ ఎంచుకోవడానికి వీల్లేదు''అని యూపీఎస్సీ వివరించింది.

మిర్చి పంటలు పరిశీలన

దాచేపల్లి: ముత్యాలంపాడు, తంగెడ గ్రామాల్లో మిర్చి పంటను ఉద్యానశాఖ అధికారులు గురువారం పరిశీలించారు. నల్ల తామర ఆశిస్తున్నట్టు గుర్తించి నివారణ చర్యలు సూచించారు.

నిమ్మకాయల ధరలు

తెనాలి: తెనాలి మార్కెట్ యార్డులో గురువారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.4000, గరిష్ట ధర రూ.5500, మోడల్ ధర రూ.4800 వరకు పలికింది.

పులిచింతల సమాచారం

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టు నుంచి దిగువకు 2400 క్యూసెక్కులు వదులుతున్నారు. ప్రస్తుత నిల్వ 36.3207 టీఎంసీలు.

న్యూస్‌రీల్

వారాహి దేవస్థానంలో కోటి కుంకుమార్చన

తెనాలి: కొల్లిపర మండల గ్రామం కుంచవరంలో కొలువైన వారాహి దేవస్థానంలో ఈనెల 11–15 తేదీల్లో జరగనున్న అమ్మవారికి కోటి కుంకుమార్చనలో ప్రజలందరూ పాల్గొనాలని పెనుగొండ పీఠాధిపతి ప్రజ్ఞానంద సరస్వతి (బాలస్వామి) సూచించారు. స్థానిక గంగానమ్మపేటలోని శ్రీవిద్యాపీఠంలో గురువారం కోటి కుంకుమార్చన ఆహ్వాన పత్రికను బాల స్వామీజీ ఆవిష్కరించారు. 11వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 15వ తేదీ మధ్యాహ్నం వరకు కుంకుమార్చన జరుగుతుందని తెలిపారు. ఆహ్వానపత్రిక ఆవిష్కరణలో యోగ గురువు ముద్దాభక్తుని రమణయ్య, వీ–ఫర్నిచర్ మాల్ అధినేత వక్కలగడ్డ రామమోహనరావు, తుంగల శ్రీనివాస్, వారాహి అమ్మవారి దేవస్థానం వ్యవస్థాపకులు తన్నీరు శ్రీనివాసబాబు, సంగీత టీచర్ పోతూరి వెంకట ఆదిలక్ష్మి, పెనుగొండ ప్రమీలరాణి, గోపు ప్రభారాణి, కోట లక్ష్మీకుమారి, ముద్దాభక్తుని సామ్రాజ్యం, వరలక్ష్మి, లక్ష్మి, సువర్ధ తదితరులు పాల్గొన్నారు.

450 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం

భట్టిప్రోలు: భట్టిప్రోలు మండలం గొరిగపూడిలోని ఓ ప్రైవేట్ గోడౌన్ పై విజిలెన్స్, పౌర సరఫరాల అధికారులు బుధవారం రాత్రి దాడి చేశారు. అక్రమంగా నిల్వ ఉంచిన 450 బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు రేపల్లె సీఎస్‌డీటీ ఓంకార్ తెలిపారు. వీటిని అక్రమంగా నిల్వ చేసిన నాగ మల్లేశ్వరరావు, శ్రీనివాసరావులపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

7,8 తేదీల్లో జాతీయస్థాయి మూట్ కోర్టు పోటీలు

గుంటూరుఎడ్యుకేషన్: జేకేసీ కళాశాల రోడ్డులోని జాగర్లమూడి చంద్రమౌళి న్యాయ కళాశాలలో (జేసీ లా) ఈ నెల 7, 8వ తేదీల్లో 5వ జాతీయస్థాయి మూట్ కోర్టు పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశాల కార్యదర్శి వేమన కుప్పుస్వామి తెలిపారు. గురువారం జేసీ లా కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ సుధాకర్ బాబుతో కలిసి పోటీలకు సంబంధించిన బ్రోచర్ ఆవిష్కరించారు. జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న మూట్ కోర్టు పోటీలకు దేశవ్యాప్తంగా తొమ్మిది రాష్ట్రాల నుంచి 32 కళాశాలల విద్యార్థులు టీంలుగా పాల్గొంటున్నారని తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.రామకృష్ణప్రసాద్ పోటీలను ప్రారంభించనుండగా, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సత్యనారాయణమూర్తి ముగింపు కార్యక్రమానికి హాజరవుతున్నట్లు చెప్పారు. పోటీలకు పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తారని తెలిపారు.

క్వాంటం వ్యాలీ శంకుస్థాపన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

తాడికొండ: ఈనెల 7వ తేదీన క్వాంటం వ్యాలీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా గురువారం ఉద్దండరాయునిపాలెం వద్ద జరగనున్న కార్యక్రమ ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శనివారం మధ్యాహ్నం 2.30 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఆహ్వానితులు అందరూ మధ్యాహ్నం 1.30 గంటలకు సభాస్థలికిక చేరుకోవాలని, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, పలు అంశాలపై సంబంధిత అధికారులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

కేసులు కట్టండి

జగన్ పర్యటన విజయవంతం కావడంతో పోలీసులకు ఆదేశాలు

- జగన్ వస్తున్నారని హడావుడిగా పోలీస్ 30 యాక్ట్ అమలులోకి
- అప్పటికప్పుడు వైఎస్సార్ సీపీ నేతలకు నోటీసులు ఇచ్చే యత్నం
- అధికార పార్టీ నాయకులు, పోలీసు ఉన్నతాధికారులలో ఆందోళన

పార్టీ శ్రేణులకు, ప్రజలకు అభివాదం చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(ఫైల్)

సాక్షి ప్రతినిధి, గుంటూరు: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గుంటూరు పర్యటనపై కేసులు పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధం అయ్యింది. మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై ఆరేడు గంటలపాటు టీడీపీ గూండాలు దాడులు చేస్తున్నా చోద్యం చూసిన పోలీసులు ఆయనపైనే తప్పుడు కేసులు పెట్టి రాజమండ్రి జైలుకు పంపించిన సంగతి తెలిసిందే. ఈ ఘటన అనంతరం బుధవారం అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించడానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వస్తున్నట్లు షెడ్యూల్ విడుదల కాగానే ఆఘమేఘాలపై సెక్షన్ 30అమలులో ఉందని, ఎటువంటి ర్యాలీలు, సభలు పెట్టడానికి అనుమతి లేదంటూ జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి ఒక ప్రకటన వచ్చింది. మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు వైఎస్సార్‌సీపీ నాయకులకు నోటీసులు ఇచ్చేందుకు పోలీసులు ప్రయత్నాలు చేశారు. ఒకరిద్దరికి నోటీసులు ఇచ్చారు. మిగిలిన వారు తీసుకోలేదు.

- జగన్ పర్యటనను అడ్డుకోవడం కోసం కూడా పోలీసులు శతవిధాలా ప్రయత్నాలు చేశారు. జగన్ కాన్వాయ్ వచ్చే ప్రతి దారిలోనూ బారికేడ్లు పెట్టి కాన్వాయ్ మినహా మిగిలిన వాహనాలను అడ్డుకున్నారు.
- పల్నాడు నుంచి గుంటూరుకు ఎవరు రాకుండా బారికేడ్లు పెట్టి తనిఖీలు చేశారు. కొందరిని జగన్ పర్యటన అయ్యే వరకూ నిర్బంధించారు.
- గుంటూరు నగరంలో కూడా అంబటి రాంబాబు ఇంటికి వెళ్లే అన్ని మార్గాలను ఉదయం నుంచే మూసి వేశారు.
- ఏటుకూరు బైపాస్ నుంచి నగరంలోకి రాకుండా పలుచోట్ల పోలీసు బెటాలియన్లను దింపి జనాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు.
- వీటన్నింటిని తిప్పికొట్టి జనం ప్రభంజనంలా తరలివచ్చేసరికి అధికారపార్టీలో గుబులు మొదలైంది.
- జగన్ పర్యటనపై కేసు లు పెట్టాలనిఅధికార పార్టీ నుంచి ఒత్తిళ్లు వచ్చా యి. గురువారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో పెదకాకాని, నల్లపాడు, నగరంపాలెం, పట్టాభిపురం పోలీసులను కేసులు కట్టాల్సిందిగా ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి.

అంబటి బెయిల్ పిటిషన్‌పై నేడు వాదనలు

గుంటూరు లీగల్: వైఎస్సార్ సీపీ మాజీ మంత్రి, గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు బెయిల్ పిటిషన్ పై శుక్రవారం గుంటూరు స్పెషల్ మొబైల్ కోర్టులో వాదనలు వినిపించనున్నారు. ఈ బెయిల్ పిటిషన్‌పై వెలువడే ఉత్తర్వులపై ఆసక్తికరమైన చర్చ న్యాయ వర్గాల్లో కొనసాగుతుంది. సామాన్య ప్రజానీకంలో కూడా చర్చనీయాంశంగా మారింది.

అసిస్టెంట్ మలేరియా అధికారులుగా పదోన్నతి

గుంటూరు మెడికల్: గుంటూరు ప్రాంతీయ వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు (ఆర్డీ) కార్యాలయం పరిధిలో ఎంపీహెచ్‌ఈఓలుగా పనిచేస్తున్న ఇరువురికి అసిస్టెంట్ మలేరియా అధికారులుగా (ఏఎంఓ) పదోన్నతి లభించింది. గురువారం గుంటూరులోని ఆర్డీ కార్యాలయంలోఉత్తర్వులు అందజేశారు.

- ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం పీహెచ్‌సీలో పనిచేస్తున్న జజ్జారావు విజయభాస్కర్‌కు అసిస్టెంట్ మలేరియా అధికారిగా పదోన్నతి ఇచ్చి ఒంగోలు జిల్లా మలేరియా కార్యాలయానికి బదిలీ చేశారు.
- పల్నాడు జిల్లా నాదెండ్ల పీహెచ్‌సీలో పనిచేస్తున్న మాతంగి భూపతిరావుకు పదోన్నతి ఇచ్చి మాచర్ల డెప్యూటీ డీఎంఓ కార్యాలయానికి బదిలీ చేశారు.

ఆరుగురికి హెడ్‌నర్సులుగా పదోన్నతి...

ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో స్టాఫ్‌నర్సులుగా పనిచేస్తున్న ఆరుగురికి హెడ్‌నర్సులుగా పదోన్నతి ఇచ్చారు. వీరిలో గుంటూరు జీజీహెచ్‌కు నలుగురిని, నెల్లూరుకు ఇరువురిని ప్రమోషన్ ఇచ్చి బదిలీ చేశారు. కౌన్సెలింగ్ ప్రక్రియలో ఆర్డీ డాక్టర్ జి.శోభారాణి, డెప్యూటీ డైరక్టర్ బెజ్జం పాల్‌ప్రభాకర్, ఆఫీస్ సూపరింటెండెంట్లు సత్యం, రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్స్ శ్రీకాంత్, గాబ్రియేల్ పాల్గొన్నారు.

ఏఎంఓలుగా ఉద్యోగోన్నతి పత్రాలు అందజేస్తున్న ఆర్డీ డాక్టర్ శోభారాణి

సాగర్ నీటిమట్టం వివరాలు

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం గురువారం 541.20 అడుగులకు చేరింది. ఇది 190.8366 టీఎంసీలకు సమానం. సాగర్ జలాశయం నుంచి కుడికాలువకు 8,023, ఎడమకాలువకు 6,949, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 27,328, ఎస్ఎల్‌బీసీకి 2,200, వరద కాలువకు 300 క్యూసెక్కులు విడుదలవుతోంది. సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్‌ఫ్లోగా 44,800 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి 44,800 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది.

ఇది కదా.. ప్రజాబలం

వైఎస్ జగన్ పర్యటన విజయవంతంపై వైఎస్సార్‌సీపీ నేతలు

మాట్లాడుతున్న హోం శాఖ మాజీ మంత్రి మేకతోటి సుచరిత, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, సమన్వయకర్తలు

పట్నంబజారు(గుంటూరుఈస్ట్): వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గుంటూరు పర్యటనలో భాగంగా బుధవారం నగరంలోకి ప్రవేశించిన తరువాత 5 కిలోమీటర్లు..7 గంటలపాటు కొనసాగిందంటే ఆయనపై ఎంతటి ప్రజాభిమానం ఉన్నదో తెలుస్తుందని హోం శాఖ మాజీ మంత్రి మేకతోటి సుచరిత అన్నారు. గుంటూరులోని పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. టీడీపీ గూండాలు అంబటి నివాసంపై జరిపిన దమనకాండను మరిచిపోయే ప్రసక్తే లేదన్నారు. మహిళలు, చిన్నారులు ఉన్నారని అని కూడా చూడకుండా, ఆ కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేసే విధంగా భయానక వాతావరణం సృష్టించటం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. అంబటి నివాసం వద్ద అంతటి ఘోరం జరుగుతుంటే.. ఎస్పీ, ఐజీ, డీజీపీలు ఫోన్‌లు కూడా ఎత్తకపోవటం దారుణమన్నారు. వైఎస్ జగన్ గుంటూరుకు వస్తుంటే ఆపేందుకు పోలీసులను ఉపయోగిచారని, అదే అంబటి నివాసం వద్ద ఆ పోలీసులు ఏమయ్యారని ప్రశ్నించారు. ప్రతి దారుణాన్ని డిజిటల్ బుక్‌లో నమోదు చేస్తున్నామని స్పష్టం చేశారు.

- **తెనాలి సమన్వయకర్త అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ** గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ చేసిన వ్యాఖ్యలు తరువాత అంబటి నివాసంపై దాడి జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో తనపై దాడి జరిగితే చేతులు నరుకుతానని వ్యాఖ్యానించిన పెమ్మసాని, మరీ దీనికి ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు.
- **వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షురాలు షేక్ నూరి ఫాతిమా మాట్లాడుతూ** టీడీపీ పాలనలో రాష్ట్రం రావణకాష్టంగా మారిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఇష్టానుసారం వ్యాఖ్యలు చేయటం సరికాదన్నారు.
- **ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ** వైఎస్ జగన్‌కు ఒక పక్క ఘన స్వాగతం పలుకుతూనే.. మరో పక్క చంద్రబాబు ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలపై ప్రజలు మండిపడ్డారన్నారు. అందుకే స్వచ్ఛందంగా కార్యకర్తలు, ప్రజాస్వామ్యాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ జగన్ పర్యటనను దిగ్విజయం చేశారన్నారు. అంబటి కుటుంబానికి అండగా ఉంటామని స్వయంగా వైఎస్ జగన్ భరోసానిచ్చారని, రానున్న రోజుల్లో ఇంతకు ఇంత దీనికి బాధ్యులు న్యాయ, చట్టపరంగా మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.
- **పొన్నూరు సమన్వయకర్త అంబటి మురళీ కృష్ణ మాట్లాడుతూ** అంబటి రాంబాబుపై జరిగిన దాడి కాపు సామాజిక వర్గానికి చెందిన నేతపై జరిగిందనే అంశాన్ని గుర్తించి, దానిని డైవర్ట్ చేసేందుకే మాజీ మంత్రి జోగి రమేష్ నివాసంపై దాడి చేశారన్నారు. విడదల రజనిపై దాడి, అంబటి నివాసం ధ్వంసం, జోగి రమేష్ నివాసంలో పెట్రోల్ బాంబులు వేయటం చూస్తుంటే.. కచ్చితంగా చంద్రబాబు సర్కార్ ఆర్గనైజ్డ్ క్రైమ్ అని ఆరోపించారు. సామాన్యుడి భద్రతకు భరోసానిచ్చే రీతిలో వైఎస్ జగన్ పర్యటన సాగిందన్నారు. క్రమశిక్షణతో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు ఎంతో హుందాగా నడుచుకున్నారని తెలిపారు.

సమావేశంలో వైఎస్సార్ సీపీ సమన్వయకర్తలు దొంతిరెడ్డి వేమారెడ్డి, బలసాని కిరణ్, నేతలు షేక్ గులాంరసూల్, పానుగంటి చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

లాటరీ ద్వారా 31 బార్లు కేటాయింపు

నెహ్రూనగర్: గుంటూరు జిల్లాలో నోటిఫై చేసిన 42 బార్లకుగాను 31 లాటరీ ద్వారా కేటాయించినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ అసుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఎక్సైజ్ శాఖకు సంబంధించిన బార్ల కేటాయింపు జరిగింది. ఇందులో 126 దరఖాస్తులు రాగా, 31 బార్లు కేటాయించినట్లు తెలిపారు. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 26 బార్లకుగాను 22 కేటాయించారు. మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆరు బార్లకుగాను ఆరు కేటాయించారు. తెనాలి మున్సిపాలిటి పరిధిలో తొమ్మిది బార్లకు రెండు మాత్రమే కేటాయించారు. పొన్నూరులో ఒక బారు కేటాయించినట్లు వెల్లడించారు. మిగిలిన బార్‌లకు తిరిగి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయనున్నది. కార్యక్రమంలో డెప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.శ్రీనివాస్, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి అరుణకుమారి, ఏఈఎస్ మారయ్య బాబు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

తలుపులు మూసి...స్లిప్పులు తెరిచి..!

జీఎన్ఎం పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతున్న నర్సింగ్ విద్యార్థినులు

కాపీ చీటీ

ఒకే గదిలో నాలుగు వరుసల్లో పరీక్షలు

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్‌లోని ప్రభుత్వ నర్సింగ్ పాఠశాలలో గురువారం జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ (జీఎన్ఎం) వార్షిక థియరీ పరీక్షలు ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా పలు నర్సింగ్ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు పరీక్షలకు హాజరయ్యారు. నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించే తరగతి గదులు ప్రభుత్వ నర్సింగ్ పాఠశాలలో లేకపోవడంతో నర్సింగ్ విద్యార్థినులకు చూసి రాతకు అవకాశం కల్పించినట్లయింది.

- పరీక్షలు ఇరుకు గదుల్లో నిర్వహించడం, ఒకే గదిలో మూడు వరుసల్లో విద్యార్థులను కురీ్చలు వేసి కూర్చోబెట్టడంతో మాస్ కాపీకి అవకాశం ఏర్పడింది.

తనిఖీ చేస్తున్న డాక్టర్ యశశ్వి రమణ

- విద్యార్థినులు ప్రశ్న పత్రాలు పూరించేందుకు బల్లలు లేకపోవడం, కేవలం టెంట్ హౌస్‌లో అద్దెకు తెచ్చిన ప్లాస్టిక్ కుర్చీల్లో కూర్చుని పరీక్షలు రాసేందుకు ఆపసోపాలు పడాల్సి వచ్చింది.
- పరీక్షలు ఏర్పాట్ల కోసం, విద్యార్థినులు చూసి రాతలు రాసినా పట్టించుకోకుండా వదిలేసేందుకు, ప్రాక్టికల్ పరీక్షల్లో ఎక్కువ మార్కులు వేసేలా ప్రైవేటు పాఠశాలల నుంచి మామూళ్లు వసూలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.
- విద్యార్థినులు చీటీలు పెట్టుకుని పరీక్షలు రాస్తున్నా వాటిని లాగి బయట పడేస్తున్నారు తప్ప, ఎలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం లేదు. చూసిరాత చీటీలు ఎత్తివేసేందుకు కింది స్థాయి ఉద్యోగులను సైతం నియమించారు.
- పరీక్షల ఇన్విజిలేటర్లు సైతం కాంట్రాక్టు ఉద్యోగులను, నర్సింగ్ వృత్తితో సంబంధం లేని వారిని సైతం నియమించడం అనుమానాలకు తావిస్తుంది. పరీక్షల ఇన్విజిలేటర్లు సైతం చూసిరాత కాపీలను తీసివేయడం మినహా ఏమీ చేయకుండా మిన్నకుండిపోతున్నారు.

పరీక్ష గది తలుపులు మూసి ... తాళాలు వేసి

- మాస్ కాపీకి ఊతమిచ్చేలా నర్సింగ్ పరీక్షల నిర్వాహకులు నర్సింగ్ పాఠశాలలోకి ఎవరూ ప్రవేశించకుండా తలుపులకు తాళాలు వేసి నర్సింగ్ విద్యార్థినులతో పరీక్షలు రాయించడం పలు అనుమానాలకు తావునిచ్చింది. స్క్వాడ్ వస్తే తలుపులు తీయకుండా ముందస్తుగా సమాచారం చేరవేసి అనంతరం వారిని లోపలకు అనుమతించేలా సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేశారు.
- నర్సింగ్ విద్యార్థినులు చూసిరాతకు పాల్పడుతున్నారని ఆసుపత్రి సూపరింటెండెంట్ దృష్టికి మీడియా తీసుకెళ్లడంతో సూపరింటెండెంట్ డాక్టర్ యశ్వి రమణ నర్సింగ్ పాఠశాలలో తనిఖీలు చేశారు.
- విద్యార్థినులు మంచిగా పరీక్షలు రాసి ఉన్నత స్థితికి చేరుకోవాలని మాస్ కాపీకి పాల్పడి భవిష్యత్‌ను బలి చేసుకోవద్దని ఆయన హితవు పలికారు.

మిర్చి యార్డు సమాచారం
(గురువారం ధరలు)

వచ్చిన బస్తాలు	98,275
అమ్మకాలు	96,075
నిల్వ	24,666

నాన్ ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	13,500–23,000
నంబరు–5	13,500–23,500
273	14000–21000
341	14,000–26,000

ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	13,500–21,500
నంబరు–5	13,000–21,500
341	14,000–23,000

నాన్ ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	13,000 – 20,500
బాడిగ–355	14,000 – 25000
దేవనూరు డీలక్స్	15,500 – 27,000
ఆర్మూర్	12,500 – 17,500
తాలుకాయలు	8,000 – 12,000

ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	13,000–19,000
బాడిగ – 355	14,000–24,500
తాలు	8,000 – 11,000

–కొరిటెపాడు (గుంటూరు)

అంతర్రాష్ట్ర ల్యాప్‌ట్యాప్‌ల దొంగ అరెస్ట్

- యూనివర్సిటీ హాస్టళ్లే టార్గెట్
- 11 రాష్ట్రాల్లో 61 కేసులు నమోదు
- నిందితుడి నుంచి రూ.12 లక్షల విలువైన 15 ల్యాప్‌ట్యాప్‌లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ మురళీకృష్ణ

నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ మురళీకృష్ణ

స్వాధీనం చేసుకున్న ల్యాప్‌టాప్‌లు

మంగళగిరిటౌన్: దేశంలోని ప్రముఖ యూనివర్సిటీ హాస్టళ్లను టార్గెట్ చేసుకుని విద్యార్థుల ల్యాప్‌ట్యాప్‌లను అపహరించే నిందితుడిని మంగళగిరి రూరల్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి సుమారు రూ.12 లక్షల విలువైన 15 ల్యాప్‌ట్యాప్‌లు స్వాధీనం చేసుకున్నారు. మంగళగిరి నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ గురువారం విలేకరుల సమావేశం నిందితుడి వివరాలు వెల్లడించారు. తమిళనాడు రాష్ట్రం తిరువారూర్ జిల్లా పులివలం గ్రామానికి చెందిన తమిళ్ సెల్వన్ న్యాయవిద్యను అభ్యసించి ల్యాప్‌ట్యాప్‌ల దొంగతనాలకు అలవాటు పడ్డాడు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలంలోని అమృత యూనివర్సిటీ, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ హాస్టళ్లలో డిసెంబర్ 31వ తేదీ 5 ల్యాప్‌ట్యాప్‌లను అపహరించుకుపోయాడు. ఆయా యూనివర్సిటీల అధికారుల ఫిర్యాదు మేరకు మంగళగిరి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. సమగ్ర విచారణ చేపట్టిన రూరల్ పోలీసులు సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడు తమిళ్ సెల్వన్‌ను గురువారం మండల పరిధిలోని డాన్‌బాస్కో ఉన్నత పాఠశాల సమీపంలో అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి కొన్ని ల్యాప్‌ట్యాప్‌లు స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టగా మరికొన్ని ల్యాప్‌ట్యాప్‌లు విజయవాడ సమీపంలో ఉంచినట్లు సెల్వన్ తెలపడంతో వాటిని కూడా స్వాధీనం చేసుకున్నారు. పలు ల్యాప్‌ట్యాప్‌లను విజయవాడలో విక్రయించేందుకు ఈనెల 2వ తేదీ సెల్వన్ విజయవాడ వచ్చాడని, మంగళగిరి పరిసర ప్రాంతంలోని పలు యూనివర్సిటీల్లో కూడా దొంగతనాలు చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. విట్ కాలేజీలో దొంగతనం చేయడానికి వెళుతున్న సెల్వన్‌ను మంగళగిరి రూరల్ పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న విద్యాసంస్థలు, మెడికల్ కాలేజీల్లో దొంగతనాలు చేసిన ల్యాప్‌ట్యాప్‌లను ముంబయి, ఢిల్లీ, చెన్నై వంటి ప్రాంతాల్లో అమ్మేవాడని విచారణలో తేలినట్లు పేర్కొన్నారు. ఓలా, ఓబర్ వంటి యాప్‌ల ద్వారా వాహనాలను బుక్‌చేసుకుని ఆయా యూనివర్సిటీలకు చేరుకునేవాడని, హాస్టల్‌లో స్టూడెంట్‌గా జాయిన్ అయ్యేందుకు వచ్చినట్లు చెప్పి విద్యార్థులు బయటకు వెళ్లిన సమయంలో ల్యాప్‌ట్యాప్‌లను అపహరించుకు వెళ్లేవాడని తెలిపారు.

పగ నుంచి మొదలై... వృత్తిగా ఎంచుకునే వరకు...

మంగళగిరి రూరల్ పోలీసుల విచారణలో పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. తమిళ్ సెల్వన్‌కు మెడికల్‌కాలేజీలో చదువుకునే విద్యార్థిని ఫ్రెండ్‌గా ఉండేదని, తనను తోటి వైద్య విద్యార్థులు మానసికంగా వేధించి ఇబ్బందులకు గురిచేశారని, వారిపై పగ తీర్చుకునేందుకే ల్యాప్‌టాప్ దొంగతనాలు మొదలు పెట్టినట్లు చెప్పాడు. మొదట అదే కళాశాలలో మొదలు పెట్టిన దొంగతనాలు నేడు వృత్తిగా ఎంచుకుని పలు యూనివర్సిటీ హాస్టళ్లలో దొంగిలించాడు. 11 రాష్ట్రాల్లో సెల్వన్‌పై కేసులు నమోదైనట్లు తెలిపారు. సుమారు 61 ల్యాప్‌ట్యాప్‌లు దొంగిలించిన కేసుల్లో నిందితునిగా ఉన్నాడని వెల్లడించారు. సమావేశంలో మంగళగిరి రూరల్ సీఐ ఏవీ బ్రహ్మం, ఎస్ఐలు చిరుమామిళ్ల వెంకట్, రవితేజ, ఎస్ఎస్ఐ రత్నరాజు, సిబ్బంది సాగర్, నాగుల్ మీరా పాల్గొన్నారు.

‘ఓపెన్’ చేసేశారు

- ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూరవిద్య పరీక్షల్లో చూచిరాతలు
- ఆకస్మిక తనిఖీలతో వెలుగులోకి బాగోతం
- విద్యార్థులపై మాల్ ప్రాక్టీస్ కేసులు
- స్క్వాడ్‌కు సెంటర్ల నిర్వాహకుల బెదిరింపులు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ముఖద్వారం

ఏఎన్‌యూ(పెదకాకాని): ఆచార్య నాగార్జున యూనివర్సిటీ(ఏఎన్‌యూ) దూర విద్యాకేంద్రం నిర్వహిస్తున్న పలు పరీక్షలు గాడితప్పాయి. కేంద్రాల నిర్వాహకులు అభ్యర్థుల నుంచి డబ్బులు వసూలు చేసి విచ్చలవిడిగా చూచిరాతలకు ద్వారాలు తెరిచేశారు. మరి కొన్ని కేంద్రాల్లో అభ్యర్థులే మారిపోయారంటే ఎంతలా ఓపెన్ చేశారో స్పష్టమవుతోంది. ఏఎన్‌యూ పరిధిలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న దూరవిద్యాకేంద్రం డిగ్రీ, పీజీ ఇతర కోర్సుల పరీక్షలను స్క్వాడ్ తనిఖీ చేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

ఇదీ విషయం: దూరవిద్య పరీక్షలు నిర్వహిస్తున్న పలు సెంటర్ల నిర్వాహకులు కొందరు అధికారులను మేనేజ్ చేసి పరీక్ష కేంద్రాలను దక్కించుకుంటున్నారు. ఈ పరీక్షలకు హాజరైన అభ్యర్థులు ఏదో ఒక ఉద్యోగమో, వ్యాపారం చేస్తున్న వారు కావడంతో కోర్సు పూర్తికావాలనే ఆలోచనతో సెంటర్ల నిర్వాహకులు అడిగినంత ముట్టచెబుతున్నారు.

సెల్‌ఫోన్స్.. పుస్తకాలు పెట్టి మరీ

గుంటూరు సమీపంలోని గోరంట్ల దూరవిద్య పరీక్షా కేంద్రంలో సెల్‌ఫోన్లు ఎదురు పెట్టుకుని పరీక్షలు రాయడంతో చర్చనీయాంశంగా మారింది. పరీక్షా కేంద్రాలకు వెళ్లిన అభ్యర్థులను మీరు వచ్చింది రెగ్యులర్ పరీక్షలకు కదా.. డిస్టెన్స్ పరీక్షలకు అని నిర్వాహకులను దిగదుడుపుగా విస్తుపోతున్నారు.

తనిఖీలతో వెలుగులోకి చూచిరాత పర్వం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలో గత నెల 31 నుంచి దూర విద్యాకేంద్రం రెండో విడత పరీక్షలు ప్రారంభమయ్యాయి. విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు దూరవిద్య పరీక్షల సమన్వయకర్తకు సంబంధం లేకుండా స్క్వాడ్ బృందాన్ని నియమించారు. ఈ బృందం గత నెల 31న కడప జిల్లా మైదుకూరు సమీపంలోని ఓ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి చూచిరాతకు పాల్పడుతున్న సుమారు పదిమందిని పట్టుకున్నారు. వీరితో పాటు ఒకరికి బదులు మరొకరు పరీక్ష రాస్తున్న వారి కొంతమందిని పట్టుకొని మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు చేశారు.

అనంతపురంలో 60 మందిపై ..

ఈనెల 1వ తేదీన అనంతపురంలోని ఓ పరీక్షా కేంద్రాన్ని స్క్వాడ్ తనిఖీ చేసి చూచి రాతకు పాల్పడుతున్న సుమారు 60 మంది విద్యార్థులపై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు చేశారు. అదే రోజు అనంతపురం పట్టణంలోని మరో కేంద్రాన్ని తనిఖీకి వెళ్లగా పక్క కేంద్రంలో స్క్వాడ్ తనిఖీల సమాచారాన్ని తెలుసుకున్న నిర్వాహకులు విద్యార్థులను ముందుగానే పరీక్ష కేంద్రం నుంచి పంపించి వేసినట్లు తెలిసింది. స్క్వాడ్ పరీక్ష గదుల్లో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. ముందుగానే విద్యార్థులను ఎలా పంపిస్తారని స్క్వాడ్ సభ్యులు పరీక్ష కేంద్రం నిర్వాహకులను ప్రశ్నించగా పెద్ద ఎత్తున వాగ్వాదం జరిగినట్లు సమాచారం.

2న గుంటూరులో..

స్క్వాడ్ ఈనెల రెండో తేదీన గుంటూరు నగరాన్ని ఆనుకుని ఉన్న గోరంట్లలో పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి చూచిరాతకు పాల్పడుతున్న కొంతమంది విద్యార్థుల జవాబు పత్రాలు తీసుకెళ్లినట్లు తెలిసింది. ఆ కేంద్రంలో నియమించిన అబ్జర్వర్ సక్రమంగా విధులు నిర్వహించలేదని గుర్తించారు.

కడియం పరీక్ష కేంద్రం అబ్జర్వర్‌గా అర్హత లేని వ్యక్తి

స్క్వాడ్ మంగళవారం తూర్పు గోదావరి జిల్లా కడియం సమీపంలోని ఓ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి చూచి రాతకు పాల్పడుతున్న కొంతమంది విద్యార్థులను పట్టుకున్నారు. ఆ కేంద్రంలో నియమించిన అబ్జర్వర్ విశ్వవిద్యాలయంలోని ఓ కేంద్రంలో ప్రోగ్రామర్ (నాన్ టీచింగ్ ఉద్యోగి)గా పని చేస్తున్నారు. ఇతను అనర్హుడైనప్పటికీ విశ్వవిద్యాలయంలో అధికార పార్టీ కార్యక్రమాలు చేయడంతో అతి పెద్ద పరీక్షా కేంద్రానికి అబ్జర్వర్‌గా నియమించారని విమర్శలు వినిపిస్తున్నాయి. రాజమండ్రి పరిసరాల్లోని గోకవరం పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేయగా అబ్జర్వర్ విధుల్లో లేకపోవడంతో స్క్వాడ్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.

స్క్వాడ్ విషయం నాకు తెలియదు

దూరవిద్య పరీక్షల తనిఖీకి స్క్వాడ్ నియామకానికి ఫైలు పంపించాను. ఉన్నతాధికారులు ఎవరిని నియమించారో నాకు సమాచారం లేదు. స్క్వాడ్ బృందం ఎక్కడికి వెళ్లారు.. మాస్ కాపీయింగ్‌కు పాల్పడిన వారి వివరాలు నాకు చెప్పాలి. కానీ ఆ వివరాలు నాకు ఇవ్వలేదు. నాకు సమాచారం ఇస్తే ఆ కేంద్ర గుర్తింపు రద్దు చేసే అవకాశం ఉండేది. స్క్వాడ్ తనిఖీల వ్యవహారాన్ని గోప్యంగా ఉంచామని వర్సిటీ ఉన్నతాధికారులు నాతో చెప్పారు.

– రామచంద్రన్,
ఏఎన్‌యూ దూరవిద్య కేంద్రం కోఆర్డినేటర్

పసుపు ధరలు
(గురువారం)

యార్డుకు వచ్చిన బస్తాలు : 234

కొమ్ములు : 143 బస్తాలు

(ధర రూ॥ల్లో)

కనిష్ట :	గరిష్ట :	మోడల్ :
12,400	13,000	12,915

కాయలు : 91 బస్తాలు

కనిష్ట :	గరిష్ట :	మోడల్ :
12,200	13,000	12,915

మొత్తం అమ్మకాలు : 175.50 క్వింటాళ్లు

–దుగ్గిరాల

అంబటి కుటుంబానికి పరామర్శ

అంబటి కుటుంబాన్ని పరామర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

లక్ష్మీపురం (గుంటూరు వెస్ట్): వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబాన్ని వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు, ఏలూరు జిల్లా కన్వీనర్ జయప్రకాష్ (జేపీ), ఉంగుటూరు కన్వీనర్ పప్పుల శ్రీనివాసరావు, నూజివీడు కన్వీనర్ మేకా ప్రతాప్ అప్పారావులు గురువారం పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అంబటి ఇంటిపై, కార్యాలయంపై దాడికి వ్యూహరచన చేసిన టీడీపీ పశ్చిమ ఎమ్మెల్యే మాధవి, ఆమె భర్త రామచంద్రరావులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలా విధ్వంసం సృష్టిస్తే పార్టీ శ్రేణులు భయపడతాయని అనుకోవడం టీడీపీ అవివేకం అన్నారు. అంబటి కుటుంబానికి వైఎస్సార్ సీపీ అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం ధ్వంసమైన కార్యాలయాన్ని పరిశీలించారు. రాంబాబు ఇంటిని కాపు సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు కూడా పరిశీలించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కేఎల్‌యూకు పురస్కారాలు

తాడేపల్లి రూరల్ : వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీకి గ్రీన్ ఉర్జా మరియు ఎనర్జీ ఎఫిషియెన్సీ గోల్డ్ అవార్డులు వచ్చాయని వర్సిటీ వైస్ ప్రెసిడెంట్ కోనేరు లక్ష్మణ్ హవీష్ గురువారం పేర్కొన్నారు. ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్, నూతన మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ, డెలాయిట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 6వ గ్రీన్ ఉర్జా మరియు ఎనర్జీ ఎఫిషియెన్సీ అవార్డ్స్ కార్యక్రమంలో ఢిల్లీలో ఈ నెల 4వ తేదీన ఈ అవార్డులు ప్రదానం చేశారని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు వీటిని స్వీకరించారని తెలిపారు.

క్లుప్తంగా

2 నుంచి డ్రైవింగ్, ట్యాలీలో ఉచిత శిక్షణ

కొరిటెపాడు(గుంటూరు): కారు డ్రైవింగ్, కంప్యూటర్ ట్యాలీ కోర్స్‌ల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.సందీప్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 2వ తేదీ నుంచి కారు డ్రైవింగ్, 9వ తేదీ నుంచి ట్యాలీ కోర్స్‌లో శిక్షణ ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతులు, మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. వివరాలకు 0863 – 2336912, 97006 87696, 81253 97953, 99499 30155, 97034 05066 ఫోన్ నంబర్లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

దళితులపై మారణకాండ ఆపాలి

ధర్నా నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

గుంటూరు వెస్ట్: ఎంఆర్‌పీఎస్ ఉద్యమ నాయకుడు టి.ఎం. రమేషన్ దారుణ హత్యపై ప్రభుత్వం విచారణ చేయకుండా మీనమేషాలు లెక్కిస్తోందని రాష్ట్ర కో–కన్వీనర్ ఏటుకూరి విజయ్ కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బాధితులకు న్యాయం చేయడంలో పారదర్శకంగా వ్యవహరించడం లేదన్నారు. ఈ ఏడాది జనవరిలో కర్నూలు జిల్లా, తుగ్గలి మండలం, బొందిమడుగుల గ్రామానికి చెందిన రమేష్‌ను దారుణంగా కొట్టిచంపారన్నారు. దీనిని దళిత, ప్రజా సంఘాలు ఖండించాయని తెలిపారు. నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. అనంతరం డీఆర్వో షేక్ ఖాజావలికి విజయ్ కుమార్, కారుమూరు బెర్నార్డ్ మాదిగ, ఎస్.ప్రసాదరావు మాదిగ, కె.వీరబాబు మాదిగ వినతిపత్రం అందజేశారు.

బాలిక ఆత్మహత్య

దుగ్గిరాల: బాలిక ఆత్మహత్య కేసులో పోలీసుల తీరుపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. తాజాగా గురువారం విషయం వెలుగులోకి వచ్చింది. గత సోమవారం బడి ఫీజు కట్టలేదని , టీచరు మందలించిందని, బయట నుంచో బెట్టారని పలువురు చెబుతున్నట్లు బంధువులు ఆరోపిస్తున్నారు. సోమవారం పాఠశాల నుండి రేవేంద్రపాడు ఇంటికి వచ్చిన బాలిక ఇంట్లో ఉన్న ఫ్యాన్‌కి ఉరివేసుకుని మృతి చెందింది. తల్లిదండ్రులు అడిగారని మృతదేహానికి పోస్టుమార్టం చేయకుండా పోలీసులు వెనుదిరిగారు. అంత్యక్రియల అనంతరం... స్కూల్ యాజమాన్యం వల్లే చనిపోయిందంటూ తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కేసు రాజీ చేసుకున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు.

యూజీ ఐదో సెమిస్టర్ ఫలితాలు విడుదల

పెదకాకాని: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అండర్ గ్రాడ్యుయేషన్ ఐదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలను గురువారం వర్సిటీ పరీక్షల నిర్వహణ అధికారి ఆలపాటి శివప్రసాదరావు ఒక ప్రకటన ద్వారా విడుదల చేశారు. ఏఎన్‌యూ పరిధిలో గత ఏడాది నవంబరులో జరిగిన అండర్ గ్రాడ్యుయేషన్ రెగ్యులర్ ఐదో సెమిస్టర్ పరీక్షలకు 6,991 మంది హాజరు అయ్యారని తెలిపారు. వారిలో 6,721 మంది ఉత్తీర్ణులు అయ్యారన్నారు. రీవాల్యుయేషన్‌కు ఈ నెల 19వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, యూజీ కోఆర్డినేటర్ కార్యాలయంలో ఈ నెల 20వ తేదీలోగా సమర్పించాలని సూచించారు. సబ్జెక్ట్‌కు ఫీజు రూ.1,640 కాగా, పర్సనల్ వెరిఫికేషన్ ఫీజు కూడా అంతేనని వివరించారు. వివరాలు వర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచామని పేర్కొన్నారు.

అనుమానాస్పద స్థితిలో కార్మికుడు మృతి

మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

తాడికొండ: తుళ్ళూరు మండలం వెంకటపాలెంలో అస్సాంకు చెందిన కార్మికుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. గ్రామంలోని వాజ్‌పేయి విగ్రహం సమీపంలో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వారు వచ్చి పరిశీలించారు. ఆధార్ కార్డు ప్రకారం అతడు అస్సాంకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. జేబులో డ్రైవింగ్ లైసెన్సు కూడా ఉంది. రాజధాని భవన నిర్మాణ కూలీగా లేదా డ్రైవర్‌గా వచ్చి ఉంటాడని భావిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
... విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

అస్సెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్
డి.నెం. 9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎమ్‌వీఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం - 530003.
మొబైల్ : 98312 00669, 96409 33383

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 9(1)తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఇ -వేలం తేది మరియు సమయం : 06-03-2026 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 06-03-2026, మధ్యాహ్నం 3 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-

ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ శ్రీ అనిత కాటన్ కార్పొరేషన్,(అకౌంట్ నెం.0195008700011516, 019500IL00007398, 019500EG00000151) మరియు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ కన్నెబోయిన హరి హర ప్రసాద్, డి.నెం. 19/987 (1), ఒగేరు రోడ్డు, క్లాక్ టవర్ దగ్గర, చిలకలూరిపేట, గుంటూరు–522616. హామీదారులు: శ్రీ జి.భవానీ శంకర్, శ్రీమతి కె.మల్లేశ్వరి, శ్రీ కె.మోహన సాయి. బ్రాంచ్ ఆఫీస్: గుంటూరు–019500. డిమాండ్ నోటీసు తేది.06-06-2022, ఈ అమ్మకం నోటీసు జారీ చేసిన ప్రకారం తేది.06.06.2022 నాటికి బకాయి రూ.3,43,08,582/- (అక్షరాల మూడు కోట్ల నలభై మూడు లక్షల ఎనిమిది వేల అయిదు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు వ్యయాలు (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). లాంఛనాత్మక స్వాధీనతా తేది : 08-08-2022.

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
1. శ్రీ కన్నెబోయిన మోహన్ సాయి, తండ్రి : రవీంద్ర బాబు & శ్రీ కన్నెబోయిన హరి హరప్రసాద్ (తండ్రి : కన్నెబోయిన రామారావు) గారి పేరున గల ఆస్తి: విల్ డాక్యుమెంట్ నెం.39/బికె3/2010, తేది.11.02.2010 ప్రకారం: గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, పాత గుంటూరు, శ్రీ రామయ్య ఫంక్షన్ హాల్ దగ్గర, 2/3 యాదవుల బజార్, కొత్త అసెస్మెంట్ నెం.1021079972, కొత్త డోర్ నెం.62-18-844, పాత అసెస్మెంట్ నెం. 23481, పాత డోర్ నెం.16-15-208, బ్లాక్ నెం.11, కొత్త వార్డు నెం.11, పాత వార్డు నెం.07, టి.ఎస్.నెం.879/2 వద్ద 165.4/9 చ॥గ॥లు లేదా 138.3 చ॥మీ॥ల విస్తీర్ణం గల భూమి మరియు అందు గల నివాస భవనం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : కన్నెబోయిన నాగేశ్వరరావు, కన్నెబోయిన వెంకటేశ్వరరావు గార్ల ఆస్తి – 49.70 అ॥లు, దక్షిణం : చెన్నంశెట్టి వెంకటేశ్వరరావు (బాబు) గారి ఆస్తి – 30.00 అ॥లు, పడమర : మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు – 49.80 అ॥లు, మరియు ఉత్తరం : మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు– 30.00 అ॥లు.,	రూ. 62.60 లక్షలు	రూ. 6.26 లక్షలు
2. శ్రీమతి కన్నెబోయిన మల్లేశ్వరి (భర్త : రామారావు) గారి పేరున గల ఆస్తి: డాక్యుమెంట్ నెం.4494/2013, తేది.26.07.2013 ప్రకారం: గుంటూరు జిల్లా, చిలకలూరిపేట మున్సిపాలిటీ & మండలం, గొబ్బూటివారి వీధి, డోర్ నెం.7-186-2, బ్లాక్ నెం.07, డి.నెం.56/1 వద్ద 96.94 చ॥గ॥లు లేదా 81.04 చ॥మీ॥ల ఏరియా విస్తీర్ణంతో గల భూమి మరియు అందు గల భవనం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : రామబోయిన అంజనేయులు గారి ఆస్తి – 22.00 అ॥లు, దక్షిణం : యలగల రాధాకృష్ణమూర్తి మరియు ఇతరుల ఆస్తి – 39.80 అ॥లు, పడమర : అమ్మకందారుల మిగిలిన ఆస్తి – 22.00 అ॥లు, మరియు ఉత్తరం : 8.00 అ॥ల వెడల్పు రోడ్డు – 39.80 అ॥లు.,	రూ. 14.70 లక్షలు	రూ. 1.47 లక్షలు

నియమ నిబంధనలు:
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
1. ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
2. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి, కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
3. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://BAANKNET.COM ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.06.03.2026న ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు నిర్వహించబడును.
4. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://BAANKNET.COM & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది : 04-02-2026, ప్రదేశం : విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

గుంటూరు రూరల్: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. సీఐ వంశీధర్ తెలిపిన వివరాల ప్రకారం... గుంటూరుకు చెందిన మల్లవరపు జీవారత్నం (58) గత నెల 28వ తేదీన పేరేచర్ల నుంచి టెంట్ హౌస్ సామగ్రిని ఆటోలో తీసుకుని గుంటూరు వైపుగా వెళుతున్నాడు. ఈ క్రమంలో చిన్నపలకలూరు రైల్వే గేటు సమీపంలో ఆటో బోల్తా కొట్టింది. జీవరత్నంకు తీవ్రగాయాలు కాగా... స్థానికులు చికిత్స నిమి త్తం జీజీహెచ్‌కు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతుని కుమారుడు నాగరాజు ఫిర్యాదు మేరకు నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏప్రిల్ 28 నుంచి వీఐటీ ఈఈఈ

తాడికొండ: వెల్లూరు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వీఐటీ) గ్రూప్ సంస్థలలో అండర్ గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశం కోసం వీఐటీ ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష (వీఐటీ ఈఈఈ) 2026ను నిర్వహించనున్నట్లు కళాశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్ష దేశంలో, విదేశాలలో నిర్దేశిత కేంద్రాలలో ఏప్రిల్ 28 నుంచి మే 3 మధ్య నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. దరఖాస్తుకు చివరి తేదీ మార్చి 31గా నిర్ణయించినట్లు తెలిపారు. వీఐటి ఈఈఈ–2026 కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) అని, సమయం 2 గంటల 30 నిమిషాలు ఉంటుందని చెప్పారు. అభ్యర్థులు ఒక్కసారి మాత్రమే పరీక్షకు హాజరు కావడానికి అనుమతి ఇస్తారన్నారు.

బాధిత కుటుంబానికి బీమా మొత్తం అందజేత

చెక్కు అందిస్తున్న డీజీపీ, బ్యాంక్ అధికారులు

మంగళగిరి టౌన్ : ఆంధ్రప్రదేశ్ పోలీస్ జీతాల ప్యాకేజీ కింద రూ. 1.11 కోట్ల బీమా క్లెయిమ్ చెక్కును బ్యాంక్ ఆఫ్ బరోడా అధికారులు గురువారం రాష్ట్ర డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ గుంటూరు బ్రాంచ్ అధికారి సతీష్‌కుమార్ మాట్లాడుతూ పోలీస్ శాఖతో కుదిరిన ఒప్పందం ప్రకారం ఒక్కో ఉద్యోగికి రూ. 1.11 కోట్ల వరకు బీమా రక్షణ కల్పించబడుతుందన్నారు. ఇటీవల ఏపీ ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కీర్తి వెంకటరాజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడని తెలిపారు. ఆయన భార్య నన్నూరమ్మకు ఈ క్లెయిమ్ మొత్తాన్ని చెక్కు రూపంలో అందజేసినట్లు పేర్కొన్నారు. మంగళగిరిలోని డీజీపీ కార్యాలయంలో హరీష్‌కుమార్ గుప్తా చేతుల మీదుగా చెక్కును అధికారికంగా అందజేశామని పేర్కొన్నారు. బ్యాంకు గుంటూరు ప్రాంతీయ కార్యాలయ ఏజీఎం, రీజనల్ హెడ్ కిరణ్‌రెడ్డి, విజయవాడ ప్రాంతీయ కార్యాలయ డీజీఎం, రీజనల్ హెడ్ అనుపమ్ శ్రీవాత్సవ, హైదరాబాద్ డిఫెన్స్ బ్యాంకింగ్ అడ్వయిజర్ బ్రిగేడియర్ సంజయ్ కుమార్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చెట్టును బైకు ఢీకొని యువకుడు మృతి

వేమూరు: వేగంగా వచ్చిన బైక్ చెట్టును ఢీకొన్న ఘటనలో యువకుడు మృతి చెందిన సంఘటన చుండూరు మండలంలోని మూల్పూరు గ్రామ శివారులో బుధవారం రాత్రి జరిగింది. పోలీసులు కథనం మేరకు.. కొల్లూరు గ్రామానికి చెందిన ఆళ్లమూడి వివేక్(20) ఆటో నడుపుతుంటాడు. ఈ నెల 4వ తేదీ ఉదయం ఇంటి నుంచి ఆటో వేసుకొని బయటకు వెళ్లాడు. కొల్లూరు గ్రామానికి చెందిన జంపని రామయ్యకు రాత్రి 9 గంటలకు ఆటో ఇచ్చి రామయ్యకు చెందిన బైక్ వేసుకొని వెళ్లాడు. రాత్రి 11 గంటల వరకు వివేక్ ఇంటికి రాకపోవడం.. ఫోన్ సైతం స్విచ్ఛాఫ్ అవడంతో అనుమానం వచ్చి కుటుంబ సభ్యులు అతన్ని వెతకగా.. మూల్పూరు గ్రామ శివారులో మృతిచెంది ఉండడం గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన చుండూరు సీఐ ఆనందరావు వివేక్ బైక్ చెట్టును వేగంగా ఢీకొట్టడంతోనే మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి తల్లి ఆళ్లమూడి సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

BUILDING CONSTRUCTION

■ చిర్రావూరులోని పాత భవనాన్ని(పర్చిని) తొలగించువారు మరియు రద్దు (టేకు) కలప, ఐరన్ ట్రస్సులు బంగాళపెంకులు మొత్తంగా కానీ విడివిడిగా కానీ కొనుగోలు చేయుటకు ఆసక్తి గల వారు సంప్ర॥ 9533486482, 8886732208

SERVICES

BUSINESS OFFER

■ ITR/ Salary Slip లేకుండా 48 గంటల్లో హోమ్‌లోన్ పొందడం కష్టం కాదు. Home First మీకు సహాయం చేయడానికి, సలహాలకి కాల్ చేయండి. 7406393937.

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071

■ బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును సంప్ర॥ 87907 41166

■ బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం ✆ 83338 33368

WANTED

■ గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజ్ నందు క్లాస్ ఇన్‌ఛార్జిస్, వార్డెన్స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము 12000/- నుండి 14,000/- వరకు ఇవ్వబడును. (నాన్ లోకల్ వారికి ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు ఇంటర్ నుండి డిగ్రీ వరకు, వయస్సు 22సంవత్సరాలు నుండి 40 సంవత్సరములు వరకు ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్ : 9248733320

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజ్ నందు బ్యాచ్ ఇన్‌ఛార్జ్స్, క్యాంపస్ ఇన్‌ఛార్జ్స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము 12,000/- నుండి 21000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు ఇంటర్ నుండి పి.జి వరకు వయస్సు 21 సంవత్సరాలు నుండి 45సంవత్సరాలు ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్ : 92487 13335

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజ్ నందు క్యాంపస్ ఇన్‌ఛార్జ్స్, అసిస్టెంట్ అడ్మిన్ ప్రిన్సిపల్ మరియు అసిస్టెంట్ అకడమిక్ ప్రిన్సిపల్ గా పని చేయుటకు వివాహితులైన పురుషులు కావలెను. జీతము 20000/- నుండి 30000/- వరకు విద్యా అర్హతలు డిగ్రీ నుండి పి.జి వరకు, వయస్సు 25 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. వివరములకు సంప్రదించగలరు. ఫోన నెంబర్ 92487 33324

■ మా సంస్థ నందు పనిచేయుటకు టెలి కాలర్స్, రిసెప్షనిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్ లేడీస్ కావలెను. 10th పాస్/ ఫెయిల్ to PG. ఫోన్: 7386485962, 7330711162

■ గుంటూరు సిటీలోని ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు, హౌస్ వైఫ్స్, 10th పాస్, 50సం॥ వయస్సు వారు కావలెను. 7036781685

■ గుంటూరులో ప్రముఖ హాస్పిటల్ నందు పని చేయుటకు వైద్య పరిజ్ఞానము గల కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఫోన్ : 99083 38379

■ Saripudi Suzuki is hiring for the following positions: Workshop Manager, MIS executives, System Operators, CRM, CRE & Service Advisors. Both experienced & Freshers can apply. Interview Dt: 10-02-2026, Loc: Guntur. 7799960199,149.

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజ్ నందు వార్డెన్స్ మరియు ఇన్‌ఛార్జ్స్ గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము 12000/- నుండి 14000/- వరకు ఇవ్వబడును. (నాన్ లోకల్ వారికి ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు ఇంటర్ నుండి డిగ్రీ వరకు, వయస్సు 22 సంవత్సరాలు నుండి 40 సంవత్సరాలు ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్. 92487 33372

■ రేపల్లె సజ్జావారిపాలెం భారతి పెట్రోల్ బంకులో పనిచేయుటకు యువతి యువకులు కావలెను. పని నేర్పించి వసతి + జీతం ఇవ్వబడును. 92461 64672

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
గుంటూరు
7075167663
7075167541

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి పెదవ ప్రయత్నించుకోవాల్సిందిగా మా పాఠకులను కోరుతున్నాము. ప్రకటనదారు తెలిపే రీతిలో మోసపోకుండా ఏదేని వార్తా పత్రికలు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గుర్తుంచుకోగలరు.

క్లుప్తంగా

యూఎఫ్ఎస్ సర్వే 40 శాతం పూర్తి

ఫిరంగిపురం: మండలంలోని అన్ని గ్రామాల్లో సచివాలయ సిబ్బందితో యూఎఫ్ఎస్ సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పి.శివసుబ్రహ్మణ్యం తెలిపారు. మండల కేంద్రంలోని పలు ప్రాంతాల్లో నిర్వహిస్తున్న సర్వే పని తీరును ఆయన గురువారం పరిశీలించారు. సచివాలయ సిబ్బంది ఇంటింటికి తిరిగి కుటుంబంలోని సభ్యుల వివరాలు నమోదు చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు 40 శాతం సర్వే నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

బోరుపంపునకు మరమ్మతులు కరువు!

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్ పరిధిలోని ఉండవల్లి అమరారెడ్డి నగర్‌లో గల బోరుపంపు మరమ్మతులకు గురయ్యింది. దీంతో పంపు చుట్టూ ముళ్లపొదలు పెరిగాయి. ఆ బోరు పంపును వెంటనే బాగుచేయాలని స్థానికులు కోరుతున్నారు. అమరారెడ్డి నగర్ చుట్టుపక్కల ఎవరు మరణించినా ఆ పంపు వద్దే స్నానాలు ఆచరించి కడవలో నీళ్ల తీసుకువెళతారు. ఈ పంపు చెడిపోవడంతో సుదూర ప్రాంతానికి వెళ్లి కర్మకాండలకు నీళ్ల తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు వాపోయారు. మున్సిపల్ ట్యాప్ వాటర్ రాని సమయంలో కూడా ఈ పంపును అనేక మంది ఉపయోగించేవారని.. వీటిని దృష్టిలో ఉంచుకుని వెంటనే మరమ్మతులు చేయాలని స్థానికులు వేడుకుంటున్నారు.

ఘనంగా చర్చి వార్షికోత్సవం

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని క్రిస్టియన్‌పేట లూథరన్ చర్చి 24వ వార్షికోత్సవాన్ని గురువారం చర్చి పెద్దలు పాస్టర్ ఏసీఎల్ గుంటూరు జిల్లా ప్రెసిడెంట్ బాబూరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు, పొన్నూరు నియోజకవర్గ పరిశీలకులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్ బాబూరావు వైఎస్సార్ సీపీ నాయకులకు ఆశీర్వాదాలు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి మేకా వెంకటరామిరెడ్డి, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు, పట్టణ ఎస్సీసెల్ అధ్యక్షులు చిలుకోటి శ్రీనివాసమధు, మంగళగిరి మండల ఉపాధ్యక్షులు షేక్ గౌస్, 3వ వార్డు అధ్యక్షులు నాని, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి బడుగు కవిత, పట్టణ ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి మండే విజయ్, తాడేపల్లి మండల సోషల్ మీడియా అధ్యక్షులు గుడిసె రాజేష్, నియోజకవర్గ సోషల్ మీడియా మాజీ కో కన్వీనర్ మల్లవరపు చిన్ని తదితరులు పాల్గొన్నారు.

ఆహార అలవాట్ల మార్పుతో ఆరోగ్యం

ఫిరంగిపురం: ఆహార అలవాట్ల మార్పుతో ఆరోగ్యం చేకూరుతుందని ఆరోగ్య సిబ్బంది అన్నారు. మండల కేంద్రంలోని ఇమ్మి కాలేజీ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో గురువారం ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యసిబ్బంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఏకాలంలో వచ్చే పండ్లను ఆ సమయంలో తీసుకోవాలని, ఆహారం తీసుకునే ముందు చేతుల శుభ్రత తప్పనిసరి అని చెప్పారు. అనంతరం విద్యార్థులకు రక్త పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పి.ఇమ్మానియేల్ ప్రకాష్, ప్రిన్సిపల్ జి.సరిత, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సంత్ రవిదాస్ బోధనలు ప్రేరణాత్మకమైనవి

మంగళగిరి టౌన్: సామాజిక సోదర భావం, సమానత్వం, న్యాయం కోసం సంత్ రవిదాస్ జీవితం, బోధనలు ప్రేరణాత్మకమైనవని బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు పేర్కొన్నారు. మంగళగిరి పట్టణ పరిధిలోని పాతబస్టాండ్ వద్ద సంత్ రవిదాస్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. వ్యక్తిగత ఆధ్యాత్మిక స్వేచ్ఛను సాధించడంలో రవిదాస్ ఐక్యతను ప్రోత్సహించారన్నారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు తిరుపతిరావు, పట్టణ అధ్యక్షులు నాగేశ్వరరావు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు దారా అంబేద్కర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పేరేచర్లలో వార్షిక ఫైరింగ్ శిక్షణ

వార్షిక ఫైరింగ్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది

మేడికొండూరు: గుంటూరు జిల్లా పోలీస్ సాయుధ బలగాల యుద్ధసంసిద్ధతను మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా వార్షిక ఫైరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని గురువారం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు, జిల్లా అదనపు ఎస్పీ(ఏఆర్) ఎ.హనుమంతు పర్యవేక్షణలో, మేడికొండూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని పేరేచర్ల ఫైరింగ్ రేంజ్‌లో జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ బలగాల అధికారులకు, సిబ్బందికి నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అదనపు ఎస్పీ స్వయంగా ఫైరింగ్ సాధనలో పాల్గొని అధికారుల లక్ష్య ఛేదన సామర్థ్యాన్ని పరిశీలించారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సంక్లిష్ట పరిస్థితులను ధైర్యం, నైపుణ్యాలతో ఎదుర్కొనడానికి ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి పోలీస్ అధికారి తమకు కేటాయించిన ఆయుధాల పనితీరు, సాంకేతికత, వినియోగ విధానాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

బలగాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి..

ఫైరింగ్ రేంజ్‌లో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు, క్రమశిక్షణ, ఏకాగ్రతతో కూడిన లక్ష్య సాధనపై పోలీస్ సిబ్బందికి ప్రత్యేకంగా దిశానిర్దేశం చేశారు. ప్రతి బుల్లెట్ నిర్దిష్ట లక్ష్యాన్ని ఛేదించినప్పుడే పోలీసు బలగాల వృత్తిపరమైన సామర్థ్యం స్పష్టంగా ప్రతిఫలిస్తుందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో తలెత్తే అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలు, ప్రభుత్వ ఆస్తులను రక్షించేందుకు పోలీస్ బలగాలు ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఆధునిక ఆయుధాలపై పట్టు సాధించడం ద్వారా విధుల నిర్వహణలో ఆత్మవిశ్వాసం మరింత పెరుగుతుందన్నారు. వృత్తిపరమైన నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవడం ద్వారానే పోలీస్ విధులను మరింత సమర్థంగా, శక్తివంతంగా నిర్వహించగలమని.. తద్వారా గుంటూరు జిల్లా పోలీస్ కీర్తిని నిలబెట్టగలమని అభిప్రాయపడ్డారు. శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వ్ డీఎస్పీ సంకురయ్య, ఆర్ఐ శ్రీహరిరెడ్డి, సురేష్, శివరామకృష్ణ, శ్రీనివాసరావు, ఓల్డ్ గుంటూరు సీఐ వెంకట ప్రసాద్, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మిక చట్టాలు అమలుచేయాలని వినతి

తహసీల్దార్ ప్రసాదరావుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఫిరంగిపురం: వీబీజీ రాంజీ పథకాన్ని కేంద్రం రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకాన్ని అమలు చేయాలని కోరుతూ గురువారం తహసీల్దార్ జె.ప్రసాదరావుకు సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఈమని అప్పారావు మాట్లాడుతూ.. రద్దు చేసిన కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని.. దీని ద్వారా కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. నాటి ఉపాధిహామీ పథకాన్ని రద్దుచేసి కొత్తగా వీబీజీ రాంజీ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో సీఐటీయూ మండల కార్యదర్శి షేక్.మస్తాన్‌వలి, మండల కమిటీ సభ్యులు మార్పుల వెంగళరెడ్డి, జి.వెంకటేశ్వరరావు, సీహెచ్.వెంకటేశ్వర్లు, కె.కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలి

తాడేపల్లిలో కార్మికులతో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

తాడేపల్లి రూరల్: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 12వ తేదీన జరిగే కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ పిలుపునిచ్చారు. తాడేపల్లి రూరల్ చిర్రావూరులో గురువారం పారిశుద్ధ్య కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మోడీ నాయకత్వాన కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చారని విమర్శించారు. కార్మికుల మెడకు ఉరితాడుగా ఉన్న లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని కోరారు. కార్యక్రమయంలో తాడేపల్లి మండల మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సంఘం నాయకులు మేకల డేవిడ్, సుధాకర్, చిరంజీవి, సామ్రాజ్యం, మైఖేల్ తదితరులు పాల్గొన్నారు. అలానే తాడేపల్లి పట్టణ పరిధిలోని మున్సిపల్ కార్మికుల మత్సర్ పాయింట్ల వద్ద జరిగిన సమావేశంలో సీఐటీయూ నాయకులు బూరగ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. ఈనెల 12వ తేదీ ఉదయం 9 గంటలకు సాయిబాబా గుడి సెంటర్ నుంచి జరిగే కార్మిక ప్రదర్శనలో మున్సిపల్ కార్మికులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. లేబర్ కోడ్‌లు రద్దు చేయకపోతే రానున్న రోజుల్లో కార్మికులకు కనీస హక్కులు ఉండవని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు శ్రీను, ఈశ్వరమ్మ, రాంబాబు, జాన్వి, ప్రవల్లిక, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

మంగళగిరి టౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చిన ప్రజా వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని సీపీఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు డిమాండ్ చేశారు. మంగళగిరి తహసీల్దార్ కార్యాలయం వద్ద పట్టణ, రూరల్ సీపీఎం కమిటీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ.. ప్రజా వ్యతిరేక చట్టాలు ప్రజలకు నష్టం కల్గించే విధంగా ఉన్నాయని, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పేరుమార్చి, గాంధీ పేరు తీసివేయడం దారుణమని అన్నారు. పాత చట్టాన్ని అమలు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు వీవీ జవహర్‌లాల్, దుర్గారావు, ఎస్ఎస్ చెంగయ్య, జేవీ రాఘవులు, పిల్లలమర్రి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యున్నతిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

డిప్యూటీ కలెక్టర్ చైతన్యను సత్కరిస్తున్న పాఠశాల యాజమాన్యం

తాడేపల్లి రూరల్: విద్యార్థుల అభ్యున్నతిలో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని.. వారి సహకారంతోనే విద్యార్థులు విజయం సాధిస్తారని ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ కలెక్టర్ కావూరి చైతన్య పేర్కొన్నారు. గురువారం తాడేపల్లి రూరల్ కుంచనపల్లిలోని అరవింద హైస్కూల్‌లో వార్షిక క్రీడోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన మార్చ్ ఫాస్ట్, ఫిజికల్ డ్రిల్స్, సామూహిక వ్యాయామాలు, పలు క్రీడా విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ.. ఇదే పాఠశాలలో పూర్వ విద్యార్థి అయిన తాను ముఖ్యఅతిథిగా రావడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసి వారి ప్రతిభను ప్రశంసించారు. అనంతరం చైతన్యను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఇంద్రాణి, పద్మ, అరవింద్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రైతులకు అనుకూలంగా గ్రామసభ నిర్వహించాలి

వడ్డమానులో పర్యటిస్తున్న సీపీఎం బృందం సభ్యులు

తాడికొండ: వడ్డమాను గ్రామంలో ప్రజలు, రైతులు కోరుతున్న విధంగా గ్రామసభ నిర్వహించి సమస్యలు, డిమాండ్‌లను పరిగణనలోకి తీసుకోవాలని సీపీఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ డిమాండ్ చేశారు. గురువారం ఆయన డివిజన్ నాయకులు ఎం.రవి, జొన్నకూటి నవీన్‌ప్రకాష్, పి.బాబురావు, గైరబోయిన నాగేశ్వరరావు, శ్రీనివాసరావులతో కలిసి బృందంగా వడ్డమాను గ్రామంలో పర్యటించారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నేతాజీ మాట్లాడుతూ.. రాజధాని రెండో దశ పూలింగ్‌లో భాగంగా ఇటీవల వడ్డమాను గ్రామంలో భూసమీకరణకు ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిందని అన్నారు. దానికి ముందుగానే గ్రామంలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్‌లు రైతులతో సమావేశం జరపాలని.. పూలింగ్‌కు వెళ్లేముందు గ్రామంలో గ్రామసభ నిర్వహించాలని రైతులు కోరినట్లు తెలిపారు. అలానే డిసెంబర్ 26న మందడం సభలో మృతిచెందిన దొండపాటి రామారావు కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పందెం రాయుళ్ల అరెస్ట్

దుగ్గిరాల: కోడి పందేల స్థావరంపై పోలీసులు దాడి చేసిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. శృంగారపురం, రేవేంద్రపాడు గ్రామాల మధ్య గల పొలాల శివారులో కోడి పందేలు నిర్వహిస్తున్నారు. పోలీసులు దాడి చేసి ఆరుగురు పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. 2 పందెం కోళ్లు, రూ.1,000 నగదు, 10 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నామని ఎస్సై వెంకటరవి తెలిపారు.

కార్మిక సమస్యలు పరిష్కరించాలి

ఫిరంగిపురం: మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తుందని విమర్శించారు. వీటిని వ్యతిరేకిస్తూ ఈనెల 12 నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో అంగన్‌వాడీలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ప్రజలకు అవగాహన కల్పించాలి

దుగ్గిరాల: ఇంటి పన్నుల వసూళ్లను వీలైనంత త్వరగా చేయాలని డిప్యూటీ ఎంపీడీవో కె.జె.నెహ్రూ పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ సిబ్బందికి సూచించారు. గురువారం పెదకొండూరు గ్రామంలో పంచాయతీ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పన్ను వసూళ్ల కార్యచరణ ప్రణాళికాబద్ధంగా జరగాలన్నారు.

వీబీజీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలని వినతి

దుగ్గిరాల: కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం పేరు మార్చి పేదలకు హామీ లేకుండా చేస్తున్నారని సీపీఎం జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు జెట్టి బాలరాజు అన్నారు. గురువారం దుగ్గిరాల మండల తహసీల్దార్ ఐ.సునీతకు వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. ఉపాధిహామీ పథకం పేరు మార్చడం హేయమైన చర్య అన్నారు. ఈ సందర్భంగా ఈనెల 12న జరిగే సమ్మెలో ప్రజలు, వ్యవసాయ కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆంజనేయులు, సీతా మహాలక్ష్మీ, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, ఏడుకొండలు పాల్గొన్నారు.

మంగళగిరి ఏజీపీగా శరత్

మంగళగిరి టౌన్: మంగళగిరి సివిల్ జడ్జి కోర్టు సీనియర్ డివిజన్, సివిల్ జడ్జి జూనియర్ జడ్జి కోర్టులకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్(ఏజీపీ)గా సీనియర్ న్యాయవాది పొట్లూరి శరత్‌చంద్ర ప్రసాద్‌ను నియమిస్తున్నట్లు ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పదవీ కాలం మూడేళ్ల పాటు కొనసాగుతుందని ఆ ఉత్తర్వులో పేర్కొంది. ఈ సందర్భంగా మంగళగిరి బార్ అసోసియేషన్ న్యాయవాదులు శరత్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

మట్టి నమూనా ఫలితాల ద్వారా ఎరువులు వాడాలి



కొల్లిపర: రైతులు మట్టి నమూనా ఫలితాల ద్వారా ఎరువులు వాడాలని.. దీంతో పంట పెట్టుబడులు తగ్గించుకోవచ్చని జిల్లా వ్యవసాయాధికారిణి ఎం.పద్మావతి అన్నారు. గురువారం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో 'నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్' పథకంలో భాగంగా మట్టి నమూనాలను సేకరించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారులు భూసార పరీక్ష కోసం మట్టి నమూనాలను సేకరించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో ఏపీసీఎన్ఎఫ్ డీపీఎం రాజకుమారి, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, వీఏఏ బంగారుబాబు, రైతులు పాల్గొన్నారు.

జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని అమలు చేయాలి

నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న వెంకటరెడ్డి

తాడేపల్లి రూరల్: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన వీబీజీ రాంజీ పథకాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని కొనసాగించాలని సీపీఎం నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ.. వామపక్షాల చొరవతో యూపీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన గ్రామీణ ఉపాధి హామీ పథకం పేదలకు ఎంతో ఉపయోగపడుతోందని అన్నారు. 100 రోజుల పని విధానాన్ని 125 రోజులకు పెంచి, నిధులు తగ్గించారని మండిపడ్డారు. నూతన విధానం వల్ల నిధులను 60 శాతం కేంద్ర ప్రభుత్వం, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈనెల 12న జరిగే సార్వత్రిక సమ్మెలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకుల బూరుగ వెంకటేశ్వర్లు, శ్రీనివాసకుమారి, వేముల దుర్గారావు, బాబూరావు, మేరి, శబరి, యేసయ్య, డీవీ భాస్కర్ రెడ్డి, వెంకన్న, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఎంలో ప్రారంభమైన వార్షిక అథ్లెటిక్ పోటీలు

క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభిస్తున్న వీసీ సతీష్‌కుమార్

యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

మంగళగిరి టౌన్: ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గురువారం నుంచి వార్షిక అథ్లెటిక్ పోటీలు ప్రారంభమయ్యాయి. వర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య సతీష్‌కుమార్ క్రీడల పతాకాన్ని ఎగురవేసి క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు శారీరక దృఢత్వానికి దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. పోటీల ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన ఎన్‌సీసీ కవాతు విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులు ప్రదర్శించిన యోగా, బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలను వర్సిటీ విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. షాట్‌పుట్, జావలిన్ త్రో, పవర్‌లిఫ్టింగ్, రన్నింగ్ పోటీలను నిర్వహించారు. ఏటా జరిగే వర్సిటీ అథ్లెటిక్స్ పోటీల్లో సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొంటారని వర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ విర్‌జీ తెలిపారు. ఈ పోటీలు రెండు రోజుల పాటు కొనసాగుతాయని అన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ప్రేమ్‌కుమార్, డైరెక్టర్లు గురుప్రీత్ సింగ్, అనూపి సింగ్, పంకజ్ బల్వేరియా, రేవతి తదితరులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ

భరత్‌రామ్‌ను అభినందిస్తున్న ప్రియదర్శిని కళాశాల యాజమాన్యం

దుగ్గిరాల: పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఎంబీఏ విద్యార్థి భరత్‌రామ్ బంగారు పతకం సాధించడం ఆనందకరమని చింతలపూడి గ్రామంలోని ప్రియదర్శిని కో ఎడ్యుకేషన్ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ చందు రామారావు అన్నారు. విద్యార్థి భరత్‌రామ్‌ను గురువారం సెక్రటరీ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ ఎన్.లక్ష్మీనారాయణలతో కలిసి ఆయన అభినందించారు. ఈ సందర్భంగా చందు రామారావు మాట్లాడుతూ.. ఇటీవల జేఎన్‌టీయూ కాకినాడలో నిర్వహించిన అంతర్ కళాశాల పవర్ లిఫ్టింగ్ పోటీల్లో భరత్‌రామ్ బంగారు పతకాన్ని సాధించారని తెలిపారు. మే నెలలో జరుగనున్న ఆల్ ఇండియా లెవెల్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనే అర్హత సాధించారని అన్నారు. తమ కళాశాలలో విద్యతో పాటుగా క్రీడలకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టరు సాయిబాబు, గోపికృష్ణ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మణిపాల్‌లో సేవలు బలోపేతం

డాక్టర్ భవానీ

తాడేపల్లి రూరల్: తాడేపల్లిలోని మణిపాల్ హాస్పిటల్‌లో వైద్యసేవలను మరింత బలోపేతం చేసేందుకు క్లినికల్ హెమటాలజీ కన్సల్టెంట్‌గా డాక్టర మండవ భవానీని నియమించినట్లు గురువారం ఆసుపత్రి వర్గాలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ భవానీకి క్లినికల్ అనుభవం ఉండడంతో నియమించినట్లు తెలిపారు. ఖచ్చితమైన నిర్ధారణ, రోగి పరిస్థితికి అనుగుణమైన చికిత్సా ప్రణాళికలు, దీర్ఘకాలిక పర్యవేక్షణ విధానాలను ఆమె ప్రముఖంగా పాటిస్తారని పేర్కొన్నారు. ఈ నియామకంపై హాస్పిటల్ డైరెక్టర్ జె.రామాంజనేయ రెడ్డి మాట్లాడుతూ.. భవానీకి లుకేమియా, లింఫోమా, అనీమియా, రక్తస్రావం, హిమోగ్లోబినోపతీస్ తదితర రక్తవ్యాధుల చికిత్సలో నైపుణ్యం ఉందని తెలిపారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

17వ వార్డులో లబ్ధిదారునికి చెక్కు అందజేస్తున్న నాయకులు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్యఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను టీడీపీ నాయకులు లబ్ధిదారులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 17వ వార్డుకు చెందిన సువర్ణకంటి కావేరికి రూ.20,464లు, 16వ వార్డుకి చెందిన మాడ యశోదకు రూ.24,619లు, 4వ వార్డుకి చెందిన మేకా శివారెడ్డికి రూ.1,20,000లు, 15వ వార్డుకు చెందిన షేక్ ఆషాబీకి రూ.67,579లు, సింకా సాంబశివరావుకు రూ.64,298లు, 6వ వార్డుకు చెందిన వజ్రాల సుబ్బారెడ్డికి రూ.56,850లు, 4వ వార్డుకు చెందిన బడుగోన్నాల శేషారత్నంకు రూ.1,70,089లు, 19వ వార్డుకు చెందిన తెలుగు అన్నామణికి రూ.72,555లు, 18వ వార్డుకు చెందిన కొక్కిలిగడ్డ సాయితేజశ్రీకి రూ.2,40,001ల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను వారి వారి నివాసాలకు వెళ్లి అందజేశామని అన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీశాఖ డైరెక్టర్ జి.నాగేశ్వరరావు, ఏపీ యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ తాడిబోయిన భాస్కర్, మంగళగిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఉయ్యాల శ్రీనివాసరావు, నాయకులు కేళి వెంకటేశ్వరరావు, పోతాబత్తిని శ్రీనివాసరావు, సైకం నీలిమాదేవి, సాయిచంద్, షేక్ ఫకీరు, తాడిబోయిన గోపి, ప్రభావతి, గిరీష్‌కుమార్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

తాడికొండ: ఈ నెల 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుర్రంకొండ సత్యానందం, మండల రైతు సంఘం నాయకులు చింతల భాస్కరావు అన్నారు. లేబర్ కోడ్‌లను రద్దుచేయాలంటూ తాడికొండ పోలీస్‌స్టేషన్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహం ఎదుట గురువారం నిరసన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్రం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలన్నారు. నాయకులు బాణావత్ భద్రయ్య, జోషి, సంకురు రాజు, పులి రమేష్ పాల్గొన్నారు.

క్లుప్తంగా...

సర్క్యులర్ ఎకానమీ యూనిట్లకు 75 శాతం వరకు సబ్సిడీ

సాక్షి, అమరావతి: సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ 2025–30 పాలసీ కింద ఏర్పాటు చేసే ఎంఎస్ఎంఈ యూనిట్లకు పెట్టుబడి విలువలో రాయితీలు గరిష్ఠంగా 75 శాతంగా నిర్ణయించారు. ఈ పాలసీ కింద ఏర్పాటు చేసే తొలి 40 ఎంఎస్ఎంఈ యూనిట్లకు ఫిక్స్‌డ్ క్యాపిటల్ సబ్సిడీ కింద 40 శాతం వరకు ఇవ్వనున్నారు. ఈ మేరకు రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ పాలసీ విధివిధానాలను విడుదల చేశారు. రూ.125 కోట్ల నుంచి రూ.500 కోట్ల పెట్టుబడి పెట్టే పెద్ద యూనిట్లకు గరిష్ఠంగా రూ.150 కోట్ల వరకు, రూ.500 కోట్లు దాటిన భారీ ప్రాజెక్టులకు టైలర్‌మేడ్ రాయితీలు ఇవ్వనున్నారు. ఎంఎస్ఎంఈ యూనిట్లకు విద్యుత్‌ను యూనిట్ రూ.4 చొప్పున, ఇతర సంస్థలకు యూనిట్‌పై రూ.1.50 సబ్సిడీ ఇవ్వనున్నారు.

అల్యూమినియం స్మెల్టర్ ఏర్పాటుపై నాల్కో దృష్టి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో అల్యూమినియం స్మెల్టర్‌ను ఏర్పాటు చేసే అవకాశాలను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నాల్కోపరిశీలిస్తోంది. నాల్కో సీఎండీ బ్రిజేంద్ర ప్రతాప్ సింగ్, డైరెక్టర్ (ఆర్థిక) అక్షయ్ కుమార్ బెహురియాలతో కూడిన అధికారుల బృందం గురువారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను కలిసి రాష్ట్రంలో యూనిట్ ఏర్పాటు అంశంపై చర్చించారు.

ఎదురుకాల్పుల్లో మావోయిస్టు మృతి

చర్ల: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో గురువారం జరిగిన ఎదురుకాల్పుల్లో ఒక మావోయిస్టు మృతి చెందాడు. బీజాపూర్ జిల్లా ఆవుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధి చినగెల్లూరు అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారంతో డీఆర్‌జీ, సీఆర్‌పీఎఫ్ బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ సందర్భంగా జరిగిన ఎదురు కాల్పుల్లో ఆవుపల్లి ఏరియా కమాండర్ ఉద్దమ్‌సింగ్ మరణించాడు.

పునరుత్పాదక ఇంధనంపై నీతిఆయోగ్ బ్లూప్రింట్

ముసాయిదా రాష్ట్ర ప్రభుత్వానికి అందజేత

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించే విధంగా నీతి ఆయోగ్ తయారు చేసిన ఎనర్జీ ట్రాన్సిషన్ బ్లూప్రింట్‌ను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది. నీతిఆయోగ్ సీఈవో బి.వి.ఆర్. సుబ్రహ్మణ్యం గురువారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌ను కలిసి రాష్ట్రానికి సంబంధించిన బ్లూ ప్రింట్ అందజేశారు. వినియోగదారులకు తక్కువ ధరకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. 2035 నాటికి రాష్ట్ర విద్యుత్ రంగాన్ని సుస్థిరత, సమర్థత ఇంధన వినియోగం దిశగా ఈ ప్రణాళిక మార్చనుందని పేర్కొన్నారు.

నాపై కేసు కొట్టేయండి

హైకోర్టులో ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అత్యవసర పిటిషన్

సాక్షి,అమరావతి: లైంగిక వేధింపుల వ్యవహారంలో తనపై పోలీసులు నమోదు చేసిన కేసు కొట్టేయాలని కోరుతూ కూటమికి చెందిన రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యంపై గురువారం లంచ్‌మోషన్ రూపంలో హైకోర్టు విచారణ చేసింది. శ్రీధర్‌పై నమోదు చేసిన కేసులో బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 35(3) కింద నోటీసులిచ్చి వివరణ తీసుకోవాలని పోలీసులకు సూచిస్తూ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.అయితే ఎమ్మెల్యే శ్రీధర్ పిటిషన్‌కు వ్యతిరేకంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నామమాత్రంగా కూడా మాట్లాడకపోవడం గమనార్హం

కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ఊరటనిచ్చిన హైకోర్టు



సాక్షి, అమరావతి: మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డికి హైకోర్టు ఊరటనిచ్చింది. ఆయనపై నమోదు చేసిన కేసుల్లో చట్ట ప్రకారం నడుచుకోవాలని, బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 35 (3)నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని పోలీసులకు సూచించింది. ఈ మేరకు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

విడదల రజిని, ఇతర వైఎస్సార్‌సీపీ నేతలకు ఊరట

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి విడదల రజినితో పాటు మరో 21 మంది వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలకు హైకోర్టులో ఊరట లభించింది. వీరిపై నమోదు చేసిన కేసుల్లో చట్ట ప్రకారం నడుచుకోవాలని పల్నాడు జిల్లా, యడ్లపాడు పోలీసులను ఆదేశించింది. వీరందరికీ బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 35(3) కింద నోటీసులిచ్చి వివరణ తీసుకోవాలని పోలీసులకు తేల్చిచెప్పింది.

గర్భిణులకు ఫెర్రిక్ కార్బాక్సీ మాల్టోజ్

సాక్షి, అమరావతి: రక్తహీనత సమస్యతో బాధపడే గర్భిణులకు ఫెర్రిక్ కార్బాక్సీ మాల్టోజ్ (ఎఫ్‌సీఎం) ఇంజెక్షన్ ఇవ్వనున్నట్టు రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రక్తంలో హిమోగ్లోబిన్ 10 అంతకంటే తక్కువశాతం ఉన్న వారికి మాత్రమే ఇచ్చే ఈ ఇంజెక్షన్‌తో హిమోగ్లోబిన్ పెరుగుతుందన్నారు.

కల్తీ లేదన్నా కట్టుకథలే..

తిరుమల లడ్డూ నెయ్యి వ్యవహారంలో చంద్రబాబువన్నీ అబద్ధాలే.. సీబీఐ సిట్ స్పష్టంచేసినా ఇంకా దుష్ప్రచారం

- టీటీడీ ఛైర్మన్‌గా నేనెలాంటి అక్రమాలకు పాల్పడలేదు
- స్వామివారి ముందు ప్రమాణానికైనా.. సత్యశోధన పరీక్షకైనా సిద్ధం
- అసలు నెయ్యి వ్యవహారంలో నిజానిజాల కోసం 'సుప్రీం'కు వెళ్లిందే నేను
- సీబీఐ నివేదికతో అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబు
- అందుకే మరో కమిటీతో రాజకీయ కుట్రకు శ్రీకారం
- అసత్య ప్రచారం చేస్తున్న వారిపై న్యాయపోరాటం చేస్తా
- వైఎస్సార్‌సీ పార్లమెంటరీ పార్టీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఫైర్
- హామీల నుంచి ప్రజల్ని డైవర్ట్ చేసేందుకే బాబు బరితెగింపు : ఎంపీ మిథున్‌రెడ్డి

ఢిల్లీలో సహచర ఎంపీలతో కలిసి మీడియాతో మాట్లాడుతున్న వైవీ సుబ్బారెడ్డి

సాక్షి, న్యూఢిల్లీ : తిరుమల లడ్డూ నెయ్యిలో ఎలాంటి జంతు కొవ్వులు లేవని సీబీఐ ఆధ్వర్యంలో సిట్ ఛార్జిషీట్ దాఖలు చేసినా చంద్రబాబు ఇంకా దుష్ప్రచారం చేస్తుండడంపై వైఎస్సార్‌సీ పార్లమెంటరీ పార్టీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఈ విష ప్రచారంతో కోట్లాది మంది హిందువుల మనోభావాలను దెబ్బతీశారని ఆక్షేపించారు. సుదీర్ఘ కాలంపాటు రాజకీయాల్లో ఉన్న బాబు బుద్ధి కల్తీ అయ్యిందని, ఆ కల్తీ బుద్ధితోనే వైఎస్సార్‌సీపీపై ఇష్టానుసారం నిందారోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ విషయంలో ఎలాంటి ఆధారాల్లేకుండా ఇష్టానుసారం ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. శ్రీవారి లడ్డూ విషయంలో తానే తప్పు చేయలేదని, ఈ విషయంలో సత్యశోధన పరీక్షకు సైతం సిద్ధంగా ఉన్నానని సుబ్బారెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఎన్‌డీడీబీ నివేదిక సహా సీబీఐ కూడా నెయ్యిలో జంతు కొవ్వులు లేవని స్పష్టంచేసినా విచారణకు మరో కమిటీ ఏర్పాటుచేయడం రాజకీయ కుట్రేనని ఆయన తేల్చిచెప్పారు. పనిగట్టుకుని ప్రజలను తప్పుదోవ పట్టించి, వైఎస్సార్‌సీపీని ప్రజల్లో బద్నాం చేయాలనే లక్ష్యంతోనే చంద్రబాబు, ఆయన కూటమి భాగస్వామ్యులు అసత్య ప్రచారానికి తెరలేపారని ఆరోపించారు. ఢిల్లీలో తన సహచర ఎంపీలు లోక్‌సభ పక్ష నేత, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, మేడా రఘునాథరెడ్డి, పిల్లి సుభాష్‌చంద్రబోస్, గొల్ల బాబూరావు, డాక్టర్ మద్దిల గురుమూర్తి, డాక్టర్ గుమ్మా తనూజారాణిలతో కలిసి గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. వైవీ సుబ్బారెడ్డి ఏమన్నారంటే..

'సుప్రీం' చెప్పినా దుష్ప్రచారం ఆపట్లేదు

వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆవు నెయ్యికి బదులు జంతు కొవ్వును లడ్డూ ప్రసాదంలో కలిపారని చంద్రబాబు ఘోరంగా మాట్లాడారు. మేం కూడా ఎంతో ఆవేదన చెంది సుప్రీంకోర్టును ఆశ్రయించాం. అయితే, రాష్ట్ర ప్రభుత్వం అప్పటికే సిట్ వేసింది. దానిపై నమ్మకంలేక మీ ఆధ్వర్యంలో విచారణ కమిటీని వేయాలని సుప్రీంకోర్టును మేం కోరితే న్యాయస్థానం సీబీఐకి అప్పగించింది. పైగా.. విచారణ పూర్తయ్యే వరకూ ఎవరూ మాట్లాడొద్దని చెప్పింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అలా మాట్లాడటం సరికాదని దేశ అత్యున్నత న్యాయస్థానం చెప్పినా చంద్రబాబు దుష్ప్రచారం చేస్తూనే ఉన్నారు. సీబీఐ సమగ్ర విచారణ తర్వాత జంతు కొవ్వు, ఫిష్ కొవ్వు కానీ కలవలేదని ఫైనల్ ఛార్జిషీట్‌లో తేల్చిచెప్పింది.

ఎన్‌డీడీబీ ఏం చెప్పింది? చంద్రబాబు ఏం చెబుతున్నారు?..

అయితే, నెయ్యిలో జంతు కొవ్వు, ఫిష్ ఆయిల్ ఉందని 2024లో ఎన్‌డీడీబీ రిపోర్టు ఇచ్చినందుకే తాను ఆ వ్యాఖ్యలు చేశానని ఇప్పుడు చంద్రబాబు మాట్లాడుతున్నారు. నిజానికి.. ఎన్‌డీడీబీ రిపోర్టులో ఎస్ వాల్యూస్ ప్రకారం.. ''ఎస్ వాల్యూ ఈక్వేషన్ ఫర్ సస్పెక్టెడ్ అడల్ట్రేషన్ యాజ్ పర్ ఐఎస్‌ఓ–17678'' అని చెప్పింది. దీని అర్థం ఏమిటంటే.. సోయాబీన్, సన్‌ఫ్లవర్, కాటన్‌సీడ్ ఆయిల్, కోకోనట్ ఆయిల్, పామాయిల్ కలిసి ఉండొచ్చని మాత్రమే ''సస్పెక్ట్'' అంటూ అనుమానం వ్యక్తంచేసింది. అయినా, కోట్లాది మంది భక్తుల మనోభవాలు దెబ్బతినేలా చంద్రబాబు అసత్య ప్రచారం చేయడం సిగ్గుచేటు. కల్తీ జరిగిందని నిర్ధారణ కాకుండా ఆయన ఇప్పటికీ అదే ధోరణిలో మాట్లాడటం దుర్మార్గం. అలాగే, కల్తీ జరిగిందంటూ టీడీపీ వాళ్లు హోర్డింగులు, ఫ్లెక్సీలు ఎలా కడతారు? 'సుప్రీం' చెప్పిందేమిటి? వాళ్లు చేసేదేమిటి? మమ్మల్ని తప్పుగా చిత్రీకరిస్తూ ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను తొలగించాల్సిన బాధ్యత పోలీసులపై లేదా?

సీఎస్ఐఆర్‌కు రాసిందే నేను..

2022లో జంతు కొవ్వు కలిసిందని 'సెంట్రల్ ఫుడ్ టెక్నాలజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, కౌన్సిల్ ఆఫ్ సైన్సెస్/ఇండస్ట్రియల్ రీసెర్చ్' (సీఎస్ఐఆర్) రిపోర్టు ఇచ్చిందంటూ కొందరు మంత్రులు అవగాహనారాహిత్యంతో, ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. శ్రీవారి లడ్డూకు వాడే నెయ్యిలో కల్తీ జరుగుతోందని ఫిర్యాదు అందితే.. ఛైర్మన్ హోదాలో ఉన్న నేనే దీనిపై విచారణ చేయాలంటూ ఆ శాంపుల్స్‌ను సీఎస్ఐఆర్‌కు పంపింది. ఆ రిపోర్టును నేను తొక్కిపెడుతున్నాననే ప్రచారం అవాస్తవం. తొక్కిపెట్టేవాడినే అయితే నేనెందుకు రాస్తాను?

సప్లయర్స్ రాకపోవడంవల్లే నిబంధనల సడలింపు..

మరోవైపు.. 2019–24 మధ్య ఉన్న నిబంధనలను సడలించడంవల్లే నెయ్యిలో కల్తీకి కారణమని కూటమి చేస్తున్న ఆరోపణలు అర్థరహితం. మేం అధికారంలోకి వచ్చాక నిబంధనలను సడలించడానికి కారణాలున్నాయి. నెయ్యి సప్లయర్లు అనుకున్నంత మంది రాలేదు. ఎక్కువ మంది టెండర్లలో పాల్గొనేలా 2017లో ఏర్పాటుచేసిన నిపుణుల కమిటీ కొన్ని నిబంధనలను సిఫార్సు చేసింది. ఈ కమిటీ కూడా అప్పటి కూటమి ప్రభుత్వంలో ఏర్పాటుచేసిందే. నిబంధనలను సడలించాలని ఎందుకు సిఫార్సు చేశారని నేను అధికారులను అడిగాను. సప్లయర్లు ఎక్కువగా పాల్గొంటే కాంపిటేటివ్‌గా టెండర్లు కోట్ చేస్తారని చెప్పారు. నిబంధనలను సడలించినా.. నెయ్యి నాణ్యతలో మాత్రం ఎలాంటి రాజీలేదని ఆ నిబంధనల్లో పేర్కొన్నారు. నిబంధనలను సడలించడంవల్లే భోలేబాబా, ప్రీమియర్ డైరీ, తదితర కంపెనీలు వచ్చాయని కూటమి చేస్తున్న ఆరోపణలు, నాపై, బోర్డు సభ్యులపై వాళ్లు మోపుతున్న అభియోగాలన్నీ తప్పు.

చంద్రబాబు బుద్ధే కల్తీ : మిథున్‌రెడ్డి

నెయ్యిలో జంతు కొవ్వు కలిసిందని చంద్రబాబు అబద్ధాలు చెప్పాడు. హిందువుల మనోభావాలను దెబ్బతీశాడు. చంద్రబాబు బుద్ధే కల్తీ. ఇచ్చిన హామీల నుంచి ప్రజల్ని డైవర్ట్ చేసేందుకు, హిందువుల మనోభావాలను రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందేందుకే చంద్రబాబు బరితెగించి మాట్లాడుతున్నాడు. ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా దేవుడిని రాజకీయాల్లోకి లాగి ఆయన ఘోరమైన తప్పిదం చేశాడు. ఈ వ్యవహారంలో వైఎస్సార్‌సీపీ తప్పుచేయలేదని గ్రహించి డైవర్షన్ రాజకీయాలకు తెరలేపారు. అందులో భాగంగానే మాజీమంత్రుల ఇళ్లపై దాడులు చేయించారు. తప్పును సమర్థించుకునేందుకు నెయ్యి కల్తీ జరిగిందనే భ్రమలో ప్రజలను ఉంచేందుకు చంద్రబాబు నానాపాట్లు పడుతున్నాడు. ఆరోపణలు చేయడం, తోక ముడుచుకోవడం ఆయనకు అలవాటే. చంద్రబాబు నీచమైన రాజకీయాలు మానుకోవాలి.

మీరు చేసిన పనికి మాపై నిందలా?

: గురుమూర్తి

మీరు అధికారంలోకి వచ్చాక మీరు రిజెక్ట్ చేసిన ట్యాంకర్లను బ్యాక్ డోర్ ద్వారా ప్రసాదాలకు వాడేశారు. మీ హయాంలో, మీరు చేసిన తప్పును మాపై రుద్దడం, నిందలు వేయడం ఏమిటి? భోలేబాబా, ప్రీమియర్ డెయిరీ సప్లయర్లు టీడీపీ అధికారంలో ఉన్నప్పటి నుంచి సరఫరా చేస్తున్నారు.

బాబుకు బొక్కబోర్లా పడటం అలవాటే

: గొల్ల బాబూరావు

నెయ్యి వ్యవహారంలో చంద్రబాబు చేస్తున్న ఆరోపణల వెనుక కుట్ర దాగి ఉంది. ఈ ఆరోపణలతో వైఎస్సార్‌సీపీని భూస్థాపితం చేయాలని చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారు. కుట్రలు పన్నడం, బొక్కబోర్లా పడటం ఆయనకు అలవాటే. కల్తీ జరిగిందని బద్నాం చేయాలనుకుంటున్న కూటమే త్వరలో భూస్థాపితం కాబోతోంది. సత్యశోధన పరీక్షకు సిద్ధమని వైవీ సుబ్బారెడ్డి విసిరిన సవాల్ ను చంద్రబాబు స్వీకరించాలి.

చిన్నప్పన్న నా పీఏనే కాదు..

భోలేబాబాను తెచ్చిందే మేమని, నా పీఏ చిన్నప్పన్న ద్వారా అవినీతికి పాల్పడ్డట్లు, కమీషన్లు మాట్లాడుకున్నామని కూటమి చేస్తున్న ప్రచారం తప్పు. 2014–18 వరకే చిన్నప్పన్న నా పీఏగా పనిచేశాడు. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ భవన్‌లో లైజనింగ్ అధికారిగా ఉన్నాడు. ఇదే విషయం సిట్‌కు కూడా వివరించాం. నెయ్యి అంశమే కాదు.. టీటీడీకి సంబంధించిన ఏ విషయంలోనూ నేను అవినీతికి పాల్పడలేదు. ఈ విషయంలో నేను దేవుడి వద్ద ప్రమాణం చేస్తా. ఏ సత్యశోధన పరీక్షకు అయినా సిద్ధమే. నాపై అసత్య ప్రచారం చేస్తున్న వారిపై న్యాయపోరాటం చేస్తాను. ప్రభుత్వం ఏ కమిటీ వేసుకున్నా అభ్యంతరంలేదు. కుట్రపూరితంగా వైఎస్ జగన్ పైనా, కరుణాకర్‌రెడ్డి పైనా, నాపైనా అసత్య ప్రచారం చేస్తున్నారు.

ప్రతి పిటిషన్‌పై మళ్లీ మినీ ట్రయల్ నిర్వహించలేం

వైఎస్ వివేకా కేసులో సునీత పిటిషన్‌పై 'సుప్రీం' కీలక ఆదేశాలు

- ఇలాంటి విజ్ఞప్తులను అనుమతిస్తూపోతే ఈ కేసు అంతులేకుండా ముందుకు వెళుతుంది
- ఇలాగే సాగదీస్తే దర్యాప్తు పూర్తి కావడానికి మరో మూడు నాలుగేళ్లు పడుతుంది
- ఇది న్యాయ ప్రక్రియకు విఘాతం కలిగించడమే..
- ట్రయల్ కోర్టు ఆదేశాల మేరకే సీబీఐ దర్యాప్తు చేయాలి..కేసు దర్యాప్తు వేగంగా పూర్తి చేయండి
- ఎవరిని విచారించాలన్న దానిపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేం

సాక్షి, న్యూఢిల్లీ: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తులో సుప్రీంకోర్టు అత్యంత కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో ప్రతి అంశంపై మళ్లీ మళ్లీ 'మినీ ట్రయల్స్' నిర్వహించడం సాధ్యం కాదని, దర్యాప్తును వేగంగా ముగించాలని జస్టిస్ ఎం.ఎం.సుందరేష్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్‌సింగ్‌తో కూడిన ధర్మాసనం సీబీఐని గురువారం ఆదేశించింది. ఏళ్లు గడుస్తున్నా విచారణ కొలిక్కి రాకపోవడంపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. దర్యాప్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతూ ఉంటే అది అంతులేకుండా పోతుందని, న్యాయం జరగడంలో జాప్యం అవుతుందని హెచ్చరించింది.

ఇలాగే సాగదీస్తే మూడు నాలుగేళ్లు పడుతుంది

వివేకా కుమార్తె నర్రెడ్డి సునీత దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం సుప్రీంకోర్టులో సుదీర్ఘ వాదనలు జరిగాయి. సునీత తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపిస్తూ ట్రయల్ కోర్టు కేవలం ఒక నిర్దిష్ట అంశంపైనే దర్యాప్తు చేయాలని సీబీఐని ఆదేశించినట్లు చెప్పారు. పిటిషనర్ వాదనలు విన్న ధర్మాసనం.. కేసు సాగదీతపై ఘాటుగా స్పందించింది. 'ప్రతి పిటిషన్‌పై మేం మినీ ట్రయల్ నిర్వహించలేం. ఇలాంటి విజ్ఞప్తులను అనుమతిస్తూ పోతే ఈ కేసు అంతులేకుండా ముందుకు వెళుతుంది. ఇలాగే విచారణను సాగదీస్తే దర్యాప్తు పూర్తి కావడానికి మరో మూడు నాలుగేళ్లు పడుతుంది. ఇది న్యాయ ప్రక్రియకు విఘాతం కలిగించడమే అవుతుంది' అని జస్టిస్ సుందరేష్ పేర్కొన్నారు. సీబీఐ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ 'ఈ కేసులో ప్రధాన దర్యాప్తు ఇప్పటికే పూర్తయింది. ట్రయల్ కోర్టు ఆదేశాల మేరకు అదనపు విచారణ కొనసాగిస్తున్నాం. కేసును ఒక ముగింపు దిశగా తెచ్చే క్రమంలో అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నాం' అని నివేదించారు. నిందితుల తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. దర్యాప్తు పేరుతో విచారణను సాగదీస్తున్నారని, బెయిల్ మంజూరు చేయాలని కోరారు. దర్యాప్తు కీలక దశలో ఉన్నందున అన్ని కోణాలను పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటామని న్యాయస్థానం పేర్కొంది. పిటిషనర్లు తమ వద్ద ఉన్న అదనపు సమాచారాన్ని సీబీఐకి అందజేయవచ్చని సూచించింది.

ఎలాంటి ప్రత్యేక ఆదేశాలు ఇవ్వబోం...

దర్యాప్తును ఒక నెల కాలపరిమితిలోగా ముగించాలన్న అంశంపై న్యాయస్థానంలో సుదీర్ఘ చర్చ జరిగింది. ట్రయల్ కోర్టు ఆదేశాల మేరకు సీబీఐ తన దర్యాప్తును కొనసాగించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 'ఎవరిని విచారించాలి? ఎవరిని అదుపులోకి తీసుకోవాలి? అనే అంశాలపై మేం ఎలాంటి ప్రత్యేక ఆదేశాలు ఇవ్వబోం. అది పూర్తిగా దర్యాప్తు సంస్థ విచక్షణకు సంబంధించిన విషయం. ట్రయల్ కోర్టు పర్యవేక్షణలో విచారణ వేగంగా జరగడమే ముఖ్యం. దర్యాప్తు అనేది నిరంతర ప్రక్రియ. కొత్త నిజాలు తెలిసినప్పుడు వాటిని విస్మరించలేం. దర్యాప్తు సంస్థపై కాలపరిమితి పేరుతో అనవసరమైన ఒత్తిడి తీసుకురావడం సరైంది కాదు. అధికారులకు పూర్తి స్వేచ్ఛనిస్తేనే వాస్తవాలు బయటకు వస్తాయి' అని అభిప్రాయపడింది. ట్రయల్ కోర్టు ఆదేశాలను ప్రస్తావిస్తూ, సీబీఐ తన విధి నిర్వహణలో స్వతంత్రంగా వ్యవహరించవచ్చని పేర్కొంది. సుమారు 13,16,964 ఫైళ్లతో కూడిన సమాచారాన్ని, హార్డ్ డిస్క్‌లను విశ్లేషించాల్సి ఉందని దర్యాప్తు సంస్థ కోర్టు దృష్టికి తెచ్చింది. ఇంత భారీ స్థాయిలో ఉన్న సమాచారాన్ని క్షుణ్ణంగా పరిశీలించడానికి సమయం పడుతుందని, అందుకే గడువు విషయంలో వెసులుబాటు కల్పించాలని సీబీఐ కోరింది. సునీత దాఖలు చేసిన పిటిషన్‌పై స్పష్టతనిస్తూ, కాలయాపన చేయకుండా కేసును ఓ కొలిక్కి తీసుకురావాలని ఆదేశిస్తూ విచారణను ధర్మాసనం వాయిదా వేసింది.

నిందితులు, పోలీసులు కుమ్మక్కయితే పర్యవసానాలు ఊహాతీతం

- వాసుదేవరెడ్డి, సత్యప్రసాద్‌లను సీఐడీ తన చెప్పు చేతల్లో పెట్టుకుంది
- వారిద్దరినీ మిగిలిన నిందితులకు వ్యతిరేకంగా ప్రయోగిస్తోంది
- మద్యం అక్రమ కేసులో హైకోర్టుకు నివేదించిన సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవే

సాక్షి, అమరావతి: నిందితులు, పోలీసులు కుమ్మక్కయితే పర్యవసానాలు ఊహకు కూడా అందవని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవే తెలిపారు. కొందరు నిందితులు, పోలీసులు కలిసి మిగిలిన నిందితులను లక్ష్యంగా చేసుకుంటే అంతకన్నా దారుణం మరొకటి లేదని ఆయన వివరించారు. మద్యం అక్రమ కేసులో అప్రూవర్లుగా మారుతామని, తమకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ప్రధాన నిందితులు దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, దొడ్డ సత్యప్రసాద్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాలను వ్యతిరేకిస్తూ ఇదే కేసులో నిందితునిగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. చీరాలకు చెందిన సువర్ణ రాజు కూడా ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ రెండు ఇంప్లీడ్ పిటిషన్లపై వాసుదేవరెడ్డి, సత్యప్రసాద్ తీవ్ర అభ్యంతరం తెలిపారు. ముందస్తు బెయిల్ పిటిషన్‌లలో థర్డ్ పార్టీ జోక్యం చేసుకోవడానికి వీల్లేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ ఇంప్లీడ్ పిటిషన్ల విచారణార్హతపై హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప గురువారం విచారణ జరిపారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి భాస్కరరెడ్డి తరపున సిద్ధార్థ దవే వాదనలు వినిపించారు. మద్యం అక్రమ కేసులో నిందితులుగా ఉన్న ప్రభుత్వాధికారులు వాసుదేవరెడ్డి, సత్యప్రసాద్‌లను ప్రభుత్వ సాయంతో తమ చెప్పు చేతుల్లో పెట్టుకున్న సీఐడీ, ఆ ఇద్దరినీ మిగిలిన నిందితులకు వ్యతిరేకంగా ఉపయోగిస్తోందని వివరించారు. మద్యం కేసులో ఈ ఇద్దరు అధికారులు ప్రధాన నిందితులుగా ఉన్నప్పటికీ, సీఐడీ వీరిని ఇప్పటి వరకు అరెస్ట్ చేయలేదని పేర్కొన్నారు. పైపెచ్చు వీరు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై సీఐడీ అభ్యంతరం కూడా చెప్పలేదని వివరించారు. తాము చెప్పినట్లు మిగిలిన నిందితులకు వ్యతిరేకంగా సాక్ష్యం చెబితే మీకు క్షమాభిక్ష ప్రసాదించేందుకు అన్ని రకాలుగా సహకరిస్తామంటూ ఆ ఇద్దరు అధికారులకు సీఐడీ హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ విధంగా నిందితులు, సీఐడీ కుమ్మక్కై పనిచేస్తున్నారని, ఇంతకన్నా అరాచకం ఎక్కడా లేదని సిద్ధార్థ దవే కోర్టుకు నివేదించారు. వారికి ఎట్టిపరిస్థితుల్లోనూ ముందస్తు బెయిల్ ఇవ్వొద్దంటూ వాదించారు. దీనికి న్యాయమూర్తి స్పందిస్తూ, నిందితుల ముందస్తు బెయిల్ పిటిషన్లను వ్యతిరేకిస్తూ సహ నిందితులు ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేసిన ఉదంతాలు గతంలో ఏమైనా ఉన్నాయా? అని ప్రశ్నించారు. ఇలాంటి విషయాల్లో సుప్రీంకోర్టు తీర్పులు ఏవైనా వెలువరించిందా? అని ఆరా తీశారు. అలా ఉదంతాలు గానీ, సుప్రీంకోర్టు తీర్పులు గానీ ఏవీ లేవన్నారు. అనంతరం వాసుదేవరెడ్డి, సత్యప్రసాద్‌ల తరపున సీనియర్ న్యాయవాది కె.పరమేశ్వర్ వాదనలు వినిపిస్తూ, ఇంప్లీడ్ పిటిషన్ వేసే అర్హత సహ నిందితుడు చెవిరెడ్డికి లేదన్నారు. అందరి వాదనలు విన్న న్యాయమూర్తి, రాతపూర్వక వాదనలను స్వీకరించే నిమిత్తం విచారణను ఈ నెల 9కి వాయిదా వేస్తూ ఉత్తర్వులిచ్చారు.

రిమాండ్ ఉత్తర్వులపై హైకోర్టులో అంబటి పిటిషన్

తనపై కేసు కొట్టేయాలని అభ్యర్థన

సాక్షి, అమరావతి: నల్లపాడు పోలీసులు తనపై అన్యాయంగా నమోదు చేసిన అక్రమ కేసులో కింది కోర్టు రిమాండ్ విధించడాన్ని సవాలు చేస్తూ వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ గురువారం ఆయన అత్యవసరంగా లంచ్‌మోషన్ రూపంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప విచారణ జరిపారు. అంబటి తరపున సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. బయట ఉండటం కన్నా జైల్లో ఉండటం మేలంటూ కింది కోర్టు రాంబాబుకు రిమాండ్ విధించిందని తెలిపారు. పోలీసుల తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) మెండ లక్ష్మీనారాయణ వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. పోలీసులకు, ఫిర్యాదుదారు అయిన టీడీపీ నేత పిల్లి మాణిక్యాలరావుకు నోటీసులు జారీ చేశారు. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను ఈ నెల 11కి వాయిదా వేశారు. ఇదే వ్యవహారంలో తమపై పోలీసులు అన్యాయంగా నమోదు చేసిన అక్రమ కేసును కొట్టేయాలని కోరుతూ పిటిషన్లు దాఖలు చేసిన వైఎస్సార్‌సీపీ నేతలు నూరి ఫాతిమా, కళ్లం హరికృష్ణారెడ్డి మరో 20 మందికి హైకోర్టు ఊరటనిచ్చింది. వీరందరికీ బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 35(3) కింద నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది.

నెయ్యి కేసులో చిన్నప్పన్నకు హైకోర్టు బెయిల్

సాక్షి, అమరావతి: తిరుమల లడ్డూకు వాడిన నెయ్యిలో జంతు కొవ్వు కలవలేదని సీబీఐ చార్జిషీట్ దాఖలు చేసినా అధికార కూటమి నేతలు మాత్రం ఇంకా దుష్ప్రచారం మానలేదు. ఈ నేపథ్యంలో గురువారం కీలక పరిణామం చోటు చేసుకుంది. లడ్డూ నెయ్యి కేసులో నిందితునిగా ఉన్న చిన్నఅప్పన్నకు హైకోర్టు పలుషరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప గురువారం తీర్పు వెలువరించారు. లడ్డూ నెయ్యి కేసులో ఏపీ భవన్ అప్పటి ఉద్యోగి చిన్నఅప్పన్న నెయ్యి సరఫరా కంపెనీల నుంచి కమీషన్లు తీసుకున్నాడన్న ఆరోపణల నేపథ్యంలో సీబీఐ ఆయన్ను అరెస్ట్ చేసింది. ప్రస్తుతం అతను నెల్లూరు జిల్లా కేంద్ర కారాగారంలో ఉన్నారు.

12వ పీఆర్సీని వెంటనే నియమించాలి

ఏపీ జేఏసీ అమరావతి మహాసభలో ఉద్యోగ సంఘాల నేతల డిమాండ్

సాక్షి, అమరావతి : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం 12వ పీఆర్సీని వెంటనే నియమించి ఐఆర్ ప్రకటించాలని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం ఏపీ జేఏసీ (ఉద్యోగ సంఘాల) అమరావతి 4వ రాష్ట్ర మహాసభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు. ప్రభుత్వం.. ఉద్యోగులు వేరు కాదని.. పీఆర్సీ, ఐఆర్, డీఏ, సరెండర్ లీవులు, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ బకాయిలు వంటి సమస్యలు ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయని తెలిపారు. మహిళా ఉద్యోగులకు ప్రయోజనం కల్పించేలా చైల్డ్ కేర్ సెలవులకు ఉన్న వయసు పరిమితిని సడలించినట్లు చెప్పారు. ఉద్యోగి రిటైర్ అయ్యేలోగా ఎప్పుడైనా వాడుకునే అవకాశం కల్పించామన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు రూ.30 వేల కోట్లకు చేరుకున్నాయన్నారు.

జేఏసీ చైర్మన్‌గా మరోసారి బొప్పరాజు

సభలో ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్‌గా బొప్పరాజు వెంకటేశ్వర్లు నాలుగోసారి ఎన్నికయ్యారు. సెక్రటరీ జనరల్‌గా పలిశెట్టి దామోదరరావు, అసోసియేట్ చైర్మన్‌గా టీవీ ఫణి పేర్రాజు, కోశాధికారిగా తిమ్మసర్తి నాగేశ్వరరావు, ప్రచార కార్యదర్శిగా శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కిషోర్ కుమార్.. మొత్తం 21 మందితో జేఏసీ నూతన కమిటీని ఎన్నుకున్నారు.

ఢిల్లీలో ఏఐ జాక్టో ఆధ్వర్యంలో ధర్నా

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలి

సాక్షి, అమరావతి: ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ ఉత్తీర్ణత నుంచి మినహాయింపు ఇవ్వాలని, పార్లమెంట్ సమావేశాల్లో ఆ మేరకు చట్ట సవరణ చేయాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మల్లు రఘునాథరెడ్డి, సాయిశ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆలిండియా జాయింట్ యాక్షన్ కమిటీ టీచర్స్ ఆర్గనైజేషన్స్(ఏఐ–జాక్టో) ఆధ్వర్యంలో గురువారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టిన ధర్నాలో వీరు పాల్గొన్నారు. ఇన్ సర్వీస్ టీచర్లు రెండేళ్లలో టెట్ పాస్ కావాలని సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చట్టసవరణ చేయాలని కోరారు. ఐదునెలలుగా దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులు ఆందోళనలు చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతిపాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చూడాలన్నారు. ధర్నాలో ఏఐఎస్టీఎఫ్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు కత్తి నరసింహారెడ్డి, జాతీయ ప్రధానకార్యదర్శి సదానంద గౌడ్, జాతీయ ఆర్థిక కార్యదర్శి జోసెఫ్ సుధీర్‌బాబు, ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

TENTH CLASS ENGLISH MODEL PAPER

ENGLISH (THIRD LANGUAGE)

Time : 3.15 hours Max. Marks : 100

Instructions:

1. The question paper has 37 questions in three sections (A, B and C)
2. Answer all the questions on a separate answer book supplied to you.
3. 15 minutes of time is allotted exclusively for reading the question paper and 3 hours for writing the answers.
4. Answer all the questions of SECTION - B (Grammar and Vocabulary) in the same order at one place in your answer book.

SECTION - A : READING COMPREHENSION

(Questions 1- 5) : ***Read the following passage carefully.***

Then the bus stopped and everyone got off except Valli. "Hey, lady", said the conductor, "aren't you ready to get off? This is as far as your thirty paise takes you" "No", Valli said, "I'm going back on this same bus". She took another thirty paise from her pocket and handed the coins to the conductor. "Why, is something the matter?" "No, nothing is the matter. I just felt like having a bus ride, that's all". "Don't you want to have a look at the sights, now that you're here?" "All by myself" Oh, I'd be much too afraid". Greatly amused by the girl's way of speaking, the conductor said, "But you weren't afraid to come in the bus". "Nothing to be afraid of about that", she answered. "well, then why not go to that stall over there and have something to drink? Nothing to be afraid of about that either". "Oh, no, I couldn't do that" "Well, then let me bring you a cold drink ". "No, I don't have enough money. Just give me my ticket, that's all". "It'll be my treat and not cost you anything". "No, no", she said firmly, "please, no".?

(Madam Rides the Bus)

Now, answer the following questions 5 x 2 = 10M

1. Who didn't get down the bus? Why?

2. How much did it cost for Valli for the onward and return journey?

3. What amused the conductor about Valli?
A) Her way of speaking.
B) Her fear to get down the bus.
C) Her pride and careless talk

4. What did the conductor offer Valli?
A) thirty paise B) a cool drink
C) a return ticket

5. Guess Valli's nature based on the passage?
A) obstinate and careful
B) proud and careless
C) generous and obedient

(Questions 6 - 10): ***Read the following stanza carefully.***

But up jumped custard, snorting like an engine,
Clashed his tail like irons in a dungeon,
With a clatter and a clank and a jangling squirm,
He went at the pirate like a robin at a worm
The pirate gaped at Belinda's dragon,
And gulped some grog from his pocket flagon,
He fired two bullets, but they didn't hit,
And custard gobbled him, every bit.
(The Tale of Custard the Dragon)

Now, answer the following questions. 5 × 1 = 5 M

6. Who was Custard?

7. How did Custard act as he saw the pirate?

8. What is the figure of speech in the poem?
A) Simile B) Hyperbole C) Alliteration

9. What made the pirate courageous?
A) a Talisman B) Chanting
C) Some kind of spirit

10. What happened to the pirate?
A) He was eaten by the dragon
B) He was imprisoned
C) He ran away looking at the dragon

(Questions 11-15): ***Read the following passage carefully.***

AUSABLE did not fit any description of a secret agent Fowler had ever read. Following him down the musty corridor of the gloomy French hotel where Ausable had a room, Fowler felt let down. It was a small room, on the sixth and top floor, and scarcely a setting for a romantic adventure.

Ausable was, for one thing, fat. Very fat. And then there was his accent. Though he spoke French and German passably, he had never altogether lost the American accent he had brought to Paris from Boston twenty years ago..

(The Midnight visitor)

Choose the appropriate answer from the options given: 5×1 = 5M

11. Where was the Ausable's room?
A) seventh floor of a French hotel
B) the sixth and top floor of a French Hotel
C) the fifth and top floor of a French Hotel

12. Why was Fowler disappointed by Ausable when he met him?
A) Because Ausable didn't have the personality of a spy.
B) Because he lived in a small room
C) Because he had never altogether lost the American accent.

13. How did the atmosphere of the French Hotel influence Fowler's mood?
A) The atmosphere added to Fowler's feeling of disappointment.
B) The atmosphere added to Fowler's feeling of happiness.
C) The atmosphere added to Fowler's feeling of sadness.

14. How was the atmosphere of the French Hotel?
A) gloomy, musty and small
B) gloomy and big
C) full of greenery

15. How many years ago did Ausable go to Paris?
A) twenty years ago
B) twenty five years ago
C) twenty three years ago

16. Study the following pie-chart carefully.



Now, answer the following questions. 5 x 1= 5M

i) What does the Pie-chart show?
ii) What is the most famous movie genre in Mrs. Smith's class?
iii) What is the percentage of the genre 'Horror' in Mrs. Smith's class?
a) 8% b) 18% c) 11%
iv) After 'comedy', which genre is favoured in Mrs. Smith's class
a) Action b) Drama c) Science fiction
v) Choose the correct statement based on the table given.
a) Both 'drama' and 'romance' are given equal weightage in the pie-chart.
b) The percentage of 'Foreign' genre is more than the genre 'Horror'.
c) The least favoured genre is 'Comedy'

17. Read the following passage carefully:

A long time ago, there was a poor village struck by frequent droughts. One year, the villagers found an injured bird near the river. The bird had a broken wing, so they took care of it and helped it heal. Grateful, the bird promised to repay their kindness one day. Months passed, and the drought returned worse than before. The village well dried up, and the people were desperate. One morning, the bird returned with a magical seed. It told the villagers to plant the seed near the riverbank and care for it. They patiently watered and nurtured the seed every day. Soon, a miraculous tree grew, bearing fruits that never ran out of water inside. The villagers ate the fruits and drank the water, and their drought struggles ended.

Now arrange the following sentences in meaningful order: 5×1 = 5M

a) There was a village suffering from frequent droughts
b) One day the bird came with a magical seed as a tribute
c) The villagers found an injured bird near the river, and they took care of it.
d) Villagers watered and nurtured the seed, and a fantastic tree grew with fruits.
e) The villagers ate the fruits and drank the water and no more droughts in the village

SECTION — B
GRAMMAR & VOCABULARY

Note: Answer all the questions of Section - B in the same order at one place in your answer book.

18. Combine the following sentences using `which' **5M**
I was sitting on a chair. It collapsed.

19. Change the following sentence into `passive voice' **5M**
They will announce the results tomorrow.

20. Change the following into Reported Speech.
Valli said to the conductor, "Give me a ticket to the town."

Continued on next page..

21. Fill in the blanks with suitable preposition given in brackets. **2 × 1= 2 M**

i) It was a spectacular array .... South African jets. (for / to / of)

ii) She was born .... July. (on / in /at)

22. Edit the following passage. **4 × 1 = 4 M**

And if I were to ask me (a) from what literature we who has (b) been almost exclusively on the thoughts of Greek may draw the corrective which is most want (c) in order to make our inner self more comprehensive, in fact most (d) truly human a life ... again I should point to India.

a).................. b) ....

c) .... d) ....

23. Fill in the blanks with suitable articles. **2 × 1 = 2 M**

1. Kisa Gotami had only _______ son, and he died.
2. You can see from ________ documents.

24. Change the following into Repeated action in the past using 'would/used to' **2 × 1 = 2 M**

1. Every evening, my grandfather told us stories.
2. When I was young, I played cricket.

25. Rewrite the sentences into a single sentence using Noun-modifiers.2 × 1 = 2 M

i) I received a birthday gift from my uncle. It was interesting and exciting.

ii) He has bought a flat recently. It is spacious and comfortable.

26. Give a suitable advice for the situation given below. **2 × 1 = 2 M**

Your friend is becoming fat and lazy. Advise / him / her to do yoga everyday.

27. Read the following paragraph and write the synonyms of the underlined words, choosing the words given in the box. 4 × 1 = 4 M

guides, happiness, ordinary, agony, misery, huge

And she thought to herself, "How selfish am I in my <u>grief</u>! (a)Death is <u>common</u> (b) to all; yet in this valley of desolation there is a path that <u>leads</u> (c) him to immortality who has surrendered all selfishness." The Buddha said, "The life of mortals in this world is troubled and brief and combined with <u>pain</u> (d).

28. Read the following paragraph and write the antonyms of the underlined words. **4 × 1 = 4 M**

He wandered for seven years and <u>finally</u> (a) sat down <u>under</u> (b) a peepal tree, where he <u>vowed</u> (c) to stay until <u>enlightenment</u> (d) came.

29. Fill the blanks with the right form of words given in the brackets. **2 × 1 = 2 M**

Mandela's long struggle was a fight against racial ………… (a) (discriminate, discrimination, discriminated). His life is an ………………..(b) (inspire, inspired, inspiration) to all those who value justice and humanity.

30. Complete the words with correct Prefixes and Suffixes given in the brackets. **2 × 1 = 2 M**

i) I am .... aware of the facts in this document. (un, in)

ii) The night was a sorrow .... (ful, fully) one.

31. Find the wrongly spelt word and write the correct spelling. **2 × 1 = 2 M**

i) scriptures, befitted, royelty, shielded ....

ii) funeral, procession, enlighten, witnesed ....

32. Read the following dictionary entry of the word given below. **2 × 1 = 2 M**

lamentation /lam(j)nteiʃn/ noun: the passionate expression of grief or sorrow SYN; Weeping: 1. Much lamentation followed the death of the old king. 2. a song of lamentation: Opp: enjoyment: plural: 'lamentations'.

Now, answer the following questions using the information above.

i) What is the part of speech of word 'lamentation?

ii) What is the antonym of 'lamentation'?

33. Use the following expressions in sentences of your own. **2 × 1 = 2 M**

i) Phrasal verb : fly along

Ans. ....

ii) Idiomatic expression : quaking in boots

Ans. ....

34. Match the following. **4 × ½ = 2 M**

Part - A		Part - B
i) plunge in	( )	a) not promoted
ii) stay in	( )	b) go to the next grade
iii) move up	( )	c) go straight to the topic
iv) kept back	( )	d) stay indoors

SECTION — C : CREATIVE EXPRESSION

35 A) You have read the story of Kisa Gotami and her bereaved only son at a young age. You also rend how Buddha tried to teach her that death was inevitable. The story made you emotional and filled your heart with grief. You shared the whole story with your father who made you understand the facts of life. 10M Write a possible conversation between you and your father focusing on the details given in the lesson.

(OR)

B) There was a great discomfort and disturbance in the aircraft when Mijbil escaped from the box and moved just under the seats of passengers. The air hostess tried to bring the situation to normalcy in a cool and composed disposition and a charming smile. The narrator felt relieved when the animal resumed to its place. However, for a few moments everything and write a diary-entry of the confusing situation created by Mijbil aircraft.

36. A) Your mother promised to let you bring up a pet dog on your successful completion of your Exams. You brought home a puppy, named it and had the pleasure of feeding it, playing with it and caress. Write a letter to your friend to share how you named it, had delightful moments and its naughty deeds. **10 M**

(OR)

B) You are the school pupil leader of XYZ Public School. For the Mega PTM conduct very soon. You are assigned the duty of ensuring discipline and plant distribution to the students under the programme 'Ek ped Ma Ke naam'. On this occasion, you gathered the students of classes 6 to 10 to inform the necessity to meet the need of above mentioned aspects.

37. A) In the lesson 'A Triumph of surgery' Tricki became ill due to the heavy diet given by Mrs.Phumphry. So the narrator suggested that Tricki must be hospitalized for about a fortnight to be kept under observation. The poor lady almost swooned. She was sure he would pine and die if he did not see her every day. Now, describe the feelings of Mrs. Phumphrey on the above context. **10M**

(OR)

B) Study the following table and write a paragraph based on the information given it

the marks secured by different students of different classes in a reasoning test for 100 marks

S.No	Name	Class	Marks	Gender
1	RAJESH	8	75	MALE
2.	KALPANA	10	87	FEMALE
3.	VENNALA	8	98	FEMALE
4.	SARADA	9	65	FEMALE
6.	ROHAN	10	60	MALE
7.	RAKESH	9	74	MALE
8.	SRIKANTH	10	92	MALE

ANSWERS

1. Valli didn't get down the bus because she wanted to go back on the same bus and she did not have enough money.
2. Sixty paise. **3.** A) Her way of speaking
4. B) a cool drink **5.** A) obstinate and careful
6. Custard was Belinda's pet dragon.
7. He became brave and attacked the pirate fiercely.
8. A) Simile **9.** C) Some kind of spirit.
10. A) He was eaten by the dragon.
11. B) the sixth and top floor of a French Hotel
12. A) Because Ausable didn't have the personality of a spy
13. A) The atmosphere added to Fowler's feeling of disappointment.
14. A) gloomy, musty and small
15. A) twenty years ago
(i) The pie-chart shows the famous movie genres in Mrs. Smith's film class
(ii) Comedy is the most famous movie genre
(iii) c) 11% (iv) a) Action
(v) a) Both 'drama' and 'romance' are given equal weightage in the pie-chart.
17. a c b d e
18. I was sitting on a chair which collapsed
19. The results will be announced tomorrow
20. Valli asked the conductor to give her a ticket to the town.
21. i) of 2 x 1 = 2 M ii) in
22. a) myself b) have c) wantedd) more
23. i) an ii) the
24. i) My grandfather used to tell us stories every evening.
ii) When I was young ,I used to play cricket.
25. i) I received an interesting and exciting birthday gift from my uncle.
ii) He has bought a spacious and comfortable flat recently.
26. You should do yoga every day to stay fit and active
27. a) misery b) ordinary c) guides d) agony
28. a) initially b) over c) promised d) ignorance
29. a) discrimination b) inspiration
30. i) ful ii) un
31. i) royalty ii) witnessed
32. i) Noun ii) enjoyment
33. i) The bird flew along the river
ii) He was quaking in his boots before the exam
Note: Any relevant sentence may be given credit.
34. c d, b, a

C. Bhagya Sekhar Reddy
SA, English
Govt. High School
Chandragiri, Tirupati Dt

Daily Quiz

1. Choose the correct passive form:
They are repairing the bridge.
a) The bridge is repaired by them.
b) The bridge has been repaired by them.
c) The bridge is being repaired by them.
d) The bridge was being repaired them.

2. Identify the correct indirect speech:
Ravi said, "I will finish the work tomorrow."
a) Ravi said that he would finish the work tomorrow.
b) Ravi said that he will finish the work the next day.
c) Ravi said that he would finish the work the next day.
d) Ravi said that he finishes the work the next day.

3. Padma is not only intelligent _ also hardworking.
a) and b) but c) so d) yet

4. Ashok is not aware _ the consequences of his actions, though he was warned _ them earlier.
a) about, for b) of, about
c) to, of d) for, about

5. She is _ European scholar who delivered _ lecture on ancient history.
a) a, a b) an, a
c) a, an d) an, an

సమాధానాలు రాయడానికి ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

● పేరెంటింగ్ చెక్

పిల్లలు ఏం చేస్తున్నారో చూస్తూ ఉండాలి.
ఫోన్లు వారిని ఏ మూలకు నెడుతున్నాయో గమనిస్తూ ఉండాలి.
తల్లిదండ్రులు పిల్లలతో చేసే స్నేహం, సంభాషణ, చర్చ మాత్రమే వారిని మంచి దారిలో పెట్టగలదు.
ఢిల్లీలో ముగ్గురు ఆడపిల్లలు 'కొరియన్ గేమ్స్'లో పడి ప్రాణాలు తీసుకున్నారు.
మన దేశంలో టీనేజ్ పిల్లలు కె-పాప్ కోసం వెర్రెత్తడం చూస్తూనే ఉన్నాం.
ఇవన్నీ ఇళ్లల్లోని ప్రేమ, స్నేహాల కొరత వల్లేమోనని చెక్ చేసుకోవడం అవసరం.
ఇంతకు కొరియన్ లవ్ గేమ్స్ అంటే ఏమిటి?
పిల్లలకు వీటి గురించి ఎలా జాగ్రత్త చెప్పాలి?

ఇంట్లో కొరియన్ భూతాలు

'వాస్తవంలో ఏదీ దొరకకపోతే ఊహలనే వాస్తవం అనుకోవాల్సి ఉంటుంది'

ఇది నిపుణుల మాట.

నిజజీవితంలో తల్లిదండ్రుల ప్రేమ, స్నేహితులు, ఆటలు, హాబీలు, స్కూల్లో క్లాస్‌మేట్లతో అనుబంధం, టీచర్ల నుంచి వాత్సల్యం... వీటిలో ఏవీ లేని పిల్లలు... టీనేజ్‌లో వచ్చిన వారు ఊహల్లో కాకుండా వేటిలో సాంత్వన వెతుక్కుంటారు.

ఇవాళ దేశాన్నే కాదు... ప్రపంచంలోని యువతను కొరియన్ డ్రామాలు, కొరియన్ పాప్ సంగీతం, సినిమాలు, గేమ్స్ ఆకర్షిస్తున్నాయంటే కారణం... అక్కడ ఊహలు చాలా అందంగా ఉంటాయి. అబ్బాయిలు రాకుమారుల్లా ఉంటారు. అమ్మాయిలు రాకుమార్తెలుగా ఉంటారు. వారి మధ్య ప్రేమ అద్భుతంగా ఉంటుంది. అబ్బాయి అమ్మాయిని కాలు కందకుండా చూసుకుంటూ ఉంటాడు. వాళ్ల జీవితం ఎంతో అద్భుతంగా ఉంటుంది... ఈ అద్భుత ప్రపంచం చూసే కొద్దీ టీనేజ్‌లోని అమాయకత్వం, ఆకర్షణ వల్ల యువతీ యువకులు తాము అలాగే ఉన్నట్టూ, తమకూ అలాంటి లోకం కావాలన్నట్టు ఉంటుంది.

మానసిక నిపుణులు ఏమంటున్నారంటే కొరియన్ ప్రపంచాన్ని ఇష్టపడే వారు ఎక్కువగా భ్రమాజనిత ప్రపంచంలో ఉంటున్నారు... వాస్తవిక ప్రపంచంతో సంబంధాలు తెగదెంపులు చేసుకుంటున్నారు అని. దీనికి తార్కాణం తాజాగా ఢిల్లీలో జరిగింది.

తల్లిదండ్రులూ జాగ్రత్త...

1. పిల్లలతో పదే పదే మాట్లాడండి.
2. జరుగుతున్న విషాదాలను మెల్లగా వివరించండి.
3. ఎవరు చెప్తే వింటారో వారితో చెప్పించండి.
4. కౌన్సిలర్ల సాయంతో వారిని మెల్లగా ఫోన్ నుంచి భ్రమాత్మక జగత్తు నుంచి బయట పడేయండి.
5. విపరీతమైన ప్రేమ, స్నేహితులు, ఆటపాటలు, సొంత ఊర్లూ పరిసరాలు ఇవి వారిని వాస్తవిక ప్రపంచంలోకి తెచ్చేలా చేస్తాయి. ఓపికగా పిల్లలను మార్చుకోండి.

ఢిల్లీ విషాదం...

ఢిల్లీలో ముగ్గురు అమ్మాయిలు (ఇద్దరు ఒక తల్లికి, మరొకరు మరో తల్లికి జన్మించారు- తండ్రి ఒకడే) కరోనా సమయం నుంచి కొరియన్ డ్రామాలకు, గేమ్స్‌కు, పాప్‌కు అలవాటు పడ్డారు. సోషల్ మీడియాలో వారి ఐడెంటిటీలు కొరియన్ పేర్లతోనే పెట్టుకున్నారు. వాళ్లలో మధ్య అమ్మాయిని గేమ్స్ లోలానే 'లీడర్'గా ఎంచుకున్నారు. మధ్య అమ్మాయి అన్నం తినకపోతే వారు తినరు. మధ్య అమ్మాయి స్కూలుకు వెళ్లొద్దంటే వాళ్లు వెళ్లరు. తండ్రి, అతని ఇద్దరు భార్యలు కలిసి ఒకే ఫ్లాట్ ఈ పిల్లలతో ఉండగా ఈ ముగ్గురూ ఒక జట్టు, కొడుకు ఒక జట్టుగా మిగిలారు. 'మా సోదరుడంటే మాకు ఇష్టం లేదు' అని ఆ అమ్మాయిలు అనడం మొదలుపెట్టారు. తల్లిదండ్రుల పూర్తి నిర్లక్ష్యం వల్ల ఈ ముగ్గురు ఆడపిల్లలు రెండేళ్లుగా స్కూల్‌లు వెళ్లకుండా పూర్తిగా భ్రమల్లోకి వెళ్లిపోయారు. ఏనాటికైనా కొరియా వెళ్లి అక్కడ జీవించాలని వారి కోరికట. 'మమ్మల్ని కొరియాకు వెళ్లకుండా ఆపగలరా' అని రాసి తాము నివాసం ఉంటున్న తొమ్మిదో అంతస్తు నుంచి దూకి మరణించారు.

కొరియన్ లవ్ గేమ్స్...

కొరియన్ ఆన్‌లైన్ గేమ్స్ కేవలం బయట ఉండి ఆడేవి కావు. ఆటగాళ్లు ఆ గేమ్‌లో భాగం అవుతారు. ఆ ఆటగాళ్లకు కొరియన్ నేమ్స్ ఇవ్వబడతాయి. అలాగే గేమ్‌లోని ఒక వర్చువల్ (కృత్రిమ) యువకుడు లేదా యువతి గేమ్ ఆడే నిజమైన అమ్మాయి లేదా అబ్బాయికి సోల్ మేట్స్ అవుతారు. ఈ సోల్‌మేట్స్ ఈ నిజమైన అమ్మాయిని అబ్బాయిని చాలా పేంపర్ చేస్తారు. వాట్సాప్ మెసేజ్‌ల్లో పలకరిస్తారు. రహస్యంగా కబుర్లు చెబుతారు. వీరి మాయలో పడ్డ టీనేజ్ యువతీ యువకులు ఇక మెల్లగా తల్లిదండ్రులకు, స్నేహితులకు దూరమవుతారు. ఆ తర్వాత ఈ వర్చువల్ యువకుడు లేదా యువతి నిజ యువకుడు యువతికి టాస్కులు ఇవ్వడం మొదలెడతారు. ఫలానా టైమ్‌లో మేల్కోమని, ఫలానా టైమ్‌లో చాట్‌లో రమ్మని, ఫలానా విధంగా డ్రస్సు వేసుకొని ఫోటోలు పెట్టమని... ఇలా నెమ్మదిగా బానిసలుగా మార్చి స్క్రీన్ టైమ్‌ను దారుణంగా పెంచేస్తారు. పిల్లలు ఇలా ఫోన్‌కు అతుక్కుని పోవడం ఎప్పటికైనా తల్లిదండ్రులకు తెలుస్తుంది. వారు మందలించి ఫోన్ లాగగానే ఒక్కసారిగా భ్రమాత్మక ప్రపంచం మాయమై, డ్రగ్స్ అందని అడిక్ట్‌లలాగా చిత్రవిచిత్రంగా ప్రవర్తిస్తారు. ఆత్మహత్యలకు పూనుకుంటారు. ఢిల్లీలో జరిగింది ఇదే. మరో విధంగా చెప్పాలంటే ఈ గేమ్స్‌లోని వర్చువల్ పాత్రలు కూడా ఆత్మహత్యలకు పురిగొల్పవచ్చు.

బ్లూవేల్ తర్వాత...

గతంలో బ్లూవేల్ గేమ్ ఆత్మహత్యలకు పురిగొల్పి ప్రపంచ వ్యాప్తంగా సంచలనం రేపింది. ఆ తర్వాత పరోక్షంగా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ యువతను దివాలా తీయించి ఆత్మహత్యలకు పురిగొల్పుతున్నాయి. ఇప్పుడు కొరియన్ ప్రపంచం వారిని అతలాకుతలం చేస్తోంది. వాస్తవానికి కొరియాలో శారీరక కరెక్షన్స్ ఒక తప్పనిసరి. వారు సన్నగా ఉండటానికి అందంగా కనిపించడానికి అనేక ప్లాస్టిక్ సర్జరీలు చేయించుకుంటారు. అందుకు 'బ్యూటీ లోన్స్' ఇచ్చే బ్యాంకులూ ఉంటాయి. పాప్ సింగర్లను సన్నగా కనిపించడం కోసం స్కూల్ వయసు నుంచే ఎంచుకుని ఆహారం ఇవ్వకుండా మాడుస్తారు. దాంతో యుక్తవయసులోనే చనిపోయిన సింగర్స్ ఉన్నారు. ఇన్ని తెర వెనుక వ్యవహారాలుండగా తెర మీద అందంగా కనిపిస్తూ కొరియన్ అబ్బాయిలు, అమ్మాయిలు భారత దేశ టీనేజ్ పిల్లలను పూర్తి భ్రమాత్మక ప్రపంచంలోకి ఈడుస్తున్నారు.

– ఫ్యామిలీ డెస్క్

ఘనంగా గట్ హెల్త్

గట్ హెల్త్ (జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం) గట్టిదైతే... మహా భాగ్యంలాంటి ఆరోగ్యం మన సొంతం. గతంతో పోల్చితే గట్ హెల్త్‌పై ఆసక్తి మన దేశంలో అంతకంతకూ పెరుగుతోంది...

70% భారతీయులలో 70 శాతం మంది జీర్ణ సమస్యలను ఎదుర్కొంటున్నారు అని చెబుతోంది ఇండియన్ డైటెటిక్ అసోసియేషన్ నివేదిక.

82-45% పురుషులలో 82%వరకు విటమిన్–డి లోపం, మహిళల్లో 45% రక్తహీనత జీర్ణ వ్యవస్థ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తోంది.

6.9 ఇన్‌స్టాగ్రామ్‌లో 6.9 మిలియన్‌ల పోస్ట్‌లతో గట్ హెల్త్ అనేది సోషల్ మీడియాలోనే టాప్ ట్రెండ్‌గా నిలిచింది.

80% పట్టణ విద్యావంతులకు గట్ హెల్త్‌కు సంబంధించిన అవగాహన ఉంది. తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. చిన్న పట్టణాలలో మాత్రం పర్సనలైజ్‌డ్ సప్లిమెంట్లు, డయాగ్నస్టిక్స్, ఫంక్షనల్ టెస్టింగ్ అందుబాటులో ఉండడం అనేది పరిమిత స్థాయిలోనే ఉంది. 80 శాతం మెడికల్ లాబొరేటరీలు పట్టణ ప్రాంతాలలోనే ఉన్నాయి.

పదిమంది భారతీయులలో ఏడుమంది జీర్ణ సమస్యలు ఎదుర్కొంటున్నారు.

సెకండ్ బ్రెయిన్

నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ 'హ్యాక్ యువర్ హెల్త్: ది సీక్రెట్స్ ఆఫ్ యువర్ గట్'లో జర్మన్ వైద్యురాలు గియులియా ఎండర్స్ గట్‌ను 'రెండవ మెదడు'గా అభివర్ణించారు. గట్ హెల్త్ బలహీనంగా ఉంటే అది ఆందోళన, నిరాశకు కారణం అవుతుంది. రోగ నిరోధక వ్యవస్థను బలహీనం చేస్తుంది.



గట్-బ్రెయిన్ కనెక్షన్

గట్–బ్రెయిన్ కనెక్షన్‌ను గట్–బ్రెయిన్ యాక్సిస్ అని కూడా పిలుస్తారు. ఇది మన మెదడులోని న్యూరాన్లు, మన గట్‌లో నివసించే ట్రిలియన్‌ల కొద్దీ బ్యాక్టీరియా మధ్య ఉండే ద్వి మార్గ కమ్యూనికేషన్ వ్యవస్థ (టు–వే కమ్యూనికేషన్ సిస్టమ్)

అప్పుడు తక్కువగా... ఇప్పుడు ఎక్కువగా

పప్పుధాన్యాలు, పండ్లు కూరగాయలు, పాల ఉత్పత్తులు, గింజల నుండి లభించే ఆరోగ్యకరమైన కొవ్వులు భారతీయ ఆహారంలో ప్రధాన భాగమైనప్పటికీ గత కొన్ని సంవత్సరాలుగా భారతీయ జనాభాలో జీర్ణ సమస్యలు పెరిగాయి. పట్టణ జనాభాలో మలబద్ధకం సమస్య పెరిగింది. ఒకప్పుడు ఆరోగ్య చర్చల్లోకి తక్కువగా వినిపించే ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్ (ఐబిఎస్) గురించి ఇప్పుడు ఎక్కువగా మాట్లాడుకుంటున్నారు. ఆహార నాణ్యత క్షీణించడం, ఆహారపు అలవాట్ల మార్పులు, వేగవంతమైన జీవనశైలి దీనికి కారణం.

➡ మన దేశంలో జీర్ణ ఆరోగ్య సమస్యలపై ఆసక్తి అంతకంతకూ పెరుగుతోంది.

● సమ్‌థింగ్ స్పెషల్

ఐఏఎస్ ఆఫీసర్... అంగన్ వాడి స్కూల్

'ఐఏఎస్ ఆఫీసర్‌లు తమ పిల్లలను ఎలాంటి స్కూల్స్‌లో చదివిస్తారు?' అనే ప్రశ్నకు సమాధానం అందరికీ తెలిసిందే. అయితే ఐఏఎస్ ఆఫీసర్, చిత్రకూట్ కలెక్టర్ పుల్కిత్ గార్గ్ 'అందరు ఆఫీసర్‌లు ఒకేలా ఆలోచించరు' అని నిరూపించారు

మధ్యప్రదేశ్‌లోని చిత్రకూట్‌లో తన మూడేళ్ల కుమార్తె సియాను ప్రభుత్వ అంగన్ వాడీ కేంద్రంలో చేర్పించారు.

'ప్రభుత్వ విద్యావ్యవస్థ గతంలో మాదిరిగా లేదు. ఇప్పుడు చాలా మెరుగు పడింది. ఒక ఐఏఎస్ అధికారి తన బిడ్డను ప్రభుత్వ విద్యాసంస్థలలో చదివించగలిగినప్పుడు సామాన్యులెవరూ సంకోచించకూడదు. అంగన్‌వాడీ కేంద్రాలపై ఉన్న అభిప్రాయాలు మారాయని విశ్వసిస్తున్నాను' అన్నారు గార్గ్. ఈ సందర్భంగా బాల్యదశ అభివృద్ధి ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు, ఆరోగ్యం, పోషకాహారం... మొదలైనవి బిడ్డ ఎదుగుతున్న క్రమంలో ఎలా తీర్చిదిద్దుతాయో వివరించారు. 'ప్రభుత్వ విద్యావ్యవస్థపై ఉన్న అపనమ్మకాన్ని వీడండి' అని తల్లిదండ్రులను కోరారు.

పుల్కిత్ గార్గ్‌పై సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాల మాట ఎలా ఉన్నా అత్యధికులు ఆయనను సమర్థించి ప్రశంసించారు.

● బ్యూటిప్స్

టేబుల్ స్పూన్ తేనె, గుడ్డులోని తెల్లసొన కలిపి ముఖానికి ప్యాక్‌లా వేయాలి. పది నిమిషాల తర్వాత శుభ్రపరుచుకోవాలి. జిడ్డును తొలగించి, ముఖాన్ని కాంతివంతంగా మారుస్తుంది ఈ ప్యాక్.

టీ స్పూన్ పెరుగు, అర టీ స్పూన్ ఆరెంజ్ జ్యూస్ కలిపి ముఖానికి రాయాలి. వేళ్లతో కొద్దిగా మసాజ్ చేసి, ఐదు నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత శుభ్రపరుచుకోవాలి. ఇలా చేయడం వల్ల మలినాలు తొలగి, చర్మం కాంతివంతం అవుతుంది.



● అసామాన్యులు

ఎనభై తొమ్మిది... అయితే ఏంటీ!

ఎనభై తొమ్మిది సంవత్సరాల వయసులో ఎలా ఉంటారు? విశ్రాంతికే అధిక ప్రాధాన్యత ఇస్తారు. దాదాపుగా ఇంటికే పరిమితం అవుతారు. ఎనభై తొమ్మిది సంవత్సరాల కమలాబెన్ మెహతా బామ్మ మాత్రం అలా కాదు. ఇప్పటికీ కష్టపడుతూనే ఉంది. ముంబైలోని రద్దీగా ఉండే స్థానిక రైళ్లలో చేతితో తయారుచేసిన పూసల బ్రేస్‌లెట్‌లను అమ్ముతుంటుంది.

'ఈ వయసులో ఈ కష్టం ఏమిటి బామ్మ!' అని ఎవరైనా అడిగితే... ఆమె సమాధానం చెప్పకుండానే గలగలా నవ్వుతుంది. ఆ నవ్వులోనే ఎన్నో జవాబులు వెదుక్కోవచ్చు.

'కష్టానికి వయసుతో పని ఏమిటి!'; 'ఎంత కష్టపడితే అంత చురుగ్గా ఉంటాను!'... ఇలాంటి జవాబులు ఎన్ని అయినా ఉండవచ్చు.

తాజా విషయానికి వస్తే... ఇన్‌స్టాగ్రామ్ యూజర్ తుషిత్ షా, కమలా బెన్‌ను పలకరించింది.

'ముంబైలోని లోకల్ రైలులో బ్రేస్‌లెట్‌లు అమ్ముతున్న ఎనభై తొమ్మిదేళ్ల బామ్మను కలిశాను' అంటూ ఆమె గురించి పోస్ట్ పెట్టింది.

'ఎందుకు ఇలా?' అని అడిగితే...

'నా కుటుంబ సభ్యులు నన్ను వారితో పాటు ఇంట్లో ఉండడానికి అనుమతించారు. వారికి భారంగా ఉండడం ఇష్టం లేదు. అందుకే నా వంతుగా ఎంతో కొంత ఖర్చులకు ఇవ్వడానికి ఇవి అమ్ముతున్నాను' అని చెప్పింది.

'ఆమె కళ్లు మాట్లాడుతాయి'... 'కోపమొస్తే అతడు మాటల్ని అదుపులో పెట్టుకోలేడు'... 'ఆ తల్లి ఉత్తరం చదివితే కంట నీరు తిరుగుతుంది'- ఈ విధంగా మనిషి తన మనసులో ప్రేమనీ, దుఃఖాన్ని, కోపాన్నీ బహిర్గత పర్చటాన్ని 'భావ ప్రకటన (కమ్యూనికేషన్)' అంటారు. భావ ప్రకటన మూడు రకాలు. సంజ్ఞలు, ముఖ కవళికల ద్వారా ప్రదర్శించేది మొదటిది. ఆప్యాయతతో కూడిన స్పర్శ నుంచి- ఆపదలో సాయం వరకూ చేతలకు సంబంధించినది రెండోది. మాటలూ,వ్రాతల ద్వారా చెప్పేది మూడోది ముఖ్యమైనది.

● వికాసం

హృదయాన్ని మసాజ్ చేసే మెసేజ్‌లు



- యండమూరి వీరేంద్రనాథ్



ఫోన్లు లేని కాలంలో ఉత్తరాల ద్వారా ఆప్యాయతలు వెలిబుచ్చేవాళ్ళం. రాతల్లో చెప్పినంత బాగా, ప్రేమని మాటల్లో ప్రకటించటం కష్టం. మరీ గుడ్డి ఆకర్షణ స్టేజిలో ఉంటే తప్ప, 'నిల్చున్నా కూర్చున్నా పడుకున్నా నువ్వే గుర్తొస్తున్నావు' అనో, 'తాళం వేసున్న నా హృదయం తలుపు నీ ఒక్క పేరుకే తెరుచుకుంటుంది' అనో... ఫోన్లో చెప్పలేరు కదా. అదే రాతలో అయితే ఎంత కవిత్వం అన్నా విశృంఖలంగా రాసుకోవచ్చు.

1876లో గ్రహంబెల్ ల్యాండ్ ఫోన్ కనుక్కున్నాక, రాత తక్కువై మనిషి కబుర్ల కాలం పదిరెట్లు పెరిగింది. ఆపై సెల్–ఫోన్ వచ్చాక, పోస్టు కార్డు ఎలా ఉంటుంది? పోస్ట్–బాక్స్ అంటే ఏమిటి? అని అడిగే జెనరేషన్ వచ్చింది. మనిషి ప్రస్తుతం రోజుకి సగటున రెండు గంటలు సెల్–ఫోన్లో గడుపుతున్నాడట. ఈ గడ్డుకాలంలో అదృష్టవశాత్తూ సందేశాలు పంపటానికి 'చాటింగ్' అందుబాటులోకి వచ్చింది.

అభినందించటానికీ, అభిప్రాయాలు చెప్పటానికి, సానుభూతి చూపించటానికీ పెట్టే కామెంట్స్ రెండు రకాలు. ఒకటి–మనసు లోతుల్లోంచి వచ్చినవి, రెండు–తద్దినం పెట్టినట్టు నాలుక చివర నుంచి వచ్చినవి.

మంచి సందేశం రాయడం ఒక కళ. ఆత్మీయమైన మెసేజ్‌లు స్నేహాన్ని మరింత పటిష్టం చేస్తాయి. 'తన ప్రేమని సరిగ్గా వ్యక్తం చెయ్యలేని మనిషి జంతువుతో సమానం' అంటాడు చలం. జంతువులూ, పక్షులూ కూడా తమ ప్రేమనీ, కోపాన్నీ కమ్యూనికేట్ చేస్తాయి కానీ, అది చాలా ప్రిమిటివ్ స్థాయిలో ఉంటుంది.

కొందరు మనుషులు కూడా తమ భావాలని సరీగ్గా వ్యక్తీకరించలేక ఇబ్బంది పడతారు. ఒక అబ్బాయి కౌన్సిలర్ దగ్గరకి వెళ్ళాడు. 'వచ్చే నెల మా పెళ్లి సర్. మాది మూడేళ్ల పరిచయం' అన్నాడు.

'కంగ్రాచ్యులేషన్స్. ఏమిటి మీ సమస్య' ప్రశ్నించాడు సైకాలజిస్ట్.

'నా ఫియాన్సీ మంచి మెసేజ్‌లు పెడుతుంది. ప్రతిరోజూ నేను 'గుడ్ మార్నింగ్, గుడ్ ఈవెనింగ్ చెబుతే, ఎప్పుడూ రొటీన్ మెసేజ్‌లే పెడతావు అని విసుక్కుంటుంది. ఏం చెయ్యాలో తెలియక, చాట్ జిపిటిని ఒక మంచి కవిత్వం చెప్పమని అడిగితే, 'ప్రతి రోజూ ఒకే మెసేజ్ కాదది రిపిటీషన్. ప్రతి క్షణం నీ ఆలోచనే నాకు ఇన్స్పిరేషన్' అని ఇచ్చింది. దాన్ని ఆమెకు పంపితే 'ఏ.ఐ మెసేజ్‌లు పంపడం కాదు. హృదయంతో ఆలోచించు' అని తిట్టింది. నేను రచయితనూ, భావుకుణ్ణీ కాను. కనీస మెసేజ్ పెట్టే భాష కూడా లేదు. ఏం చేయాలో చెప్పండి' అని సలహా అడిగాడు.

ఆ సైకాలజిస్ట్ ఏమి చెప్పాడో తెలియదు కానీ 'సరిగ్గా చెప్పలేను కానీ నువ్వంటే నాకిష్టం' అన్న చిన్న మెసేజ్ కూడా గుండె లోతుల్ని స్పృశిస్తుంది. మీకు తెలుసా? మంచి సందేశం పంపటానికి భావుకత్వము, రచనా సామర్థ్యము అవసరం లేదు. మీ స్టుపిడిటీ కూడా అవతలి వారికి నచ్చుతుంది... దానికి అమాయకత్వం అంచు ఉంటే.

మంచి మెసేజ్‌లో పంచభక్ష్యాలు:

కొరికే పండు భక్ష్యము. నమిలే అన్నం భోజ్యము. జుర్రుకునే పాయసం చోష్యము. నాలుకతోఆస్వాదించే ఐస్–క్రీం లేహ్యము. పళ్లరసములు పానీయములు. ఈ విధమైన పంచభక్ష్యాలు సంతృప్తిగా కడుపు నింపినట్టే తీపి, కారం కలిసిన మెసేజ్‌లు హృదయాన్ని ఆహ్లాదంతో నింపుతాయి.

మంచి మెసేజ్‌కు మొదటి క్వాలిటీ సరళమైన భాష..! ప్రేమ, స్నేహం, క్షమాపణ వంటి భావాలకు అనుగుణంగా వ్యక్తినీ, సందర్భాన్నీ దృష్టిలో పెట్టుకొని సరైన పదాలు ఉపయోగించండి. కఠినమైన, గంభీరమైన పదాలకన్నా, సులభంగా అర్థమయ్యే పదాలు మెసేజ్‌కి సొగసులు అద్దుతాయి.

రెండో క్వాలిటీ క్లారిటీ. చెప్పదలచుకున్న విషయం స్పష్టంగా, గందరగోళం లేకుండా క్రమబద్ధంగా ఉండాలి. 'మీ ఇంటి వంట నాకు చాలా ఇష్టం. రుచే కాదు. పరిమళం కూడా ఉంటుంది' అనటానికీ, 'మీ ఆవిడ వంట నాకు చాలా ఇష్టం. రుచి కూడా బాగుంటుంది' అనటానికి చాలా తేడా ఉంది.

ఒక మంచి సలహా జీవితాన్ని సరిదిద్దుతుంది..! అయితే, ఆ సలహా పాఠం చెప్పినట్టూ కాకుండా, ఎదురుగా నిలబడి మాట్లాడినట్టే ఉండాలి. పాండిత్య ప్రకర్ష వద్దు. వీలైనంత వరకూ చిన్న వాక్యాలతో, అవసరమైన విషయానికే పరిమితమవ్వండి. ఇంగ్లీషులో ప్రావీణ్యత లేకపోతే, తెలుగులో రాయండి. తెలుగుని ఇంగ్లీషులో రాస్తే ఆత్మీయత ధ్వనించదు.

గతంలో మీ ఇద్దరూ గడిపిన ఒక ప్రత్యేక సందర్భం, వారిలో మీకు నచ్చే ఒక గుణం, ప్రేమ, శ్రద్ధ, కృతజ్ఞత మెసేజ్‌కు ప్రత్యేకతను ఇస్తాయి. అందరికీ తెలిసిన సత్యమో, పుస్తకంలోని కొటేషనో వదిలేస్తే, పరస్పర సంబంధిత మెసేజ్‌కి 'వ్యక్తిగత స్పర్శ' ఉండాలి. మీకు వారు ఎంతగా కావలసినవారో, వారి నుంచి మీరు ఎంత స్ఫూర్తి పొందుతారో చెప్తే, అది అవతలి వారిని ఆహ్లాదపరుస్తుంది. అయితే హిపోక్రసీ, మెలోడ్రామా వద్దు. నిజాయితీతో కూడిన ఎమోషన్‌తో ఎదుటి వారి క్వాలిటీస్ మెచ్చుకోండి. ఎంకరేజ్ చెయ్యండి. వారి నుంచి మీరు కూడా స్ఫూర్తి పొందండి.

ప్రారంభవాక్యం ఉత్సుకంగా, కుతూహలం రేపేలా ఉండాలి. 'డియర్' అన్న పలకరింపు ఆత్మీయతను, 'హాయ్' చనువునూ, 'నమస్తే' గౌరవ అభివాదాన్నీ సూచిస్తుంది. 'జాగ్రత్తగా ఉండు', 'శుభాకాంక్షలు' వంటి ముగింపు వాక్యాలు 'కన్సర్న్'ని సూచిస్తాయి. అక్షర దోషాలు నిర్లక్ష్యాలకి సూచికలు. మెసేజ్ పంపే ముందు ఒకటి రెండుసార్లు చూసుకోండి.

చివరగా ఒక మాట. ఆత్మీయత నిండిన పలకరింపు, నమ్మకం – నిజాయితీతో కూడిన ప్రోత్సాహం, ఆశావహమైన మాటలతో నిండిన మీ మెసేజ్ చదవగానే- ఎదుటివారి పెదవులపై చిరునవ్వు, మనసులో సంతోషం నిండాలి..! ఇదే మెసేజ్ మీకు వస్తే మీరు ఎలా ఫీల్ అవుతారు? రొటీన్ గానా? స్పెషల్ గానా? మీ సందేశం కూడా అలాగే ఎదుటివారి మొహంలో ఆనందం, పెదాల పై చిరునవ్వు, మనసులో థ్రిల్ కలగ చెయ్యాలి. మీ నుంచి మరో మెసేజ్ ఎప్పుడొస్తుందా అని ఎదురు చూసేలా ఉండాలి.

రాస్తూ ఉండండి.
రాయడంలో ఆనందం ఉంది.

బులియన్

(బంగారం 10 గ్రా.: వెండి కిలో)
ఫిబ్రవరి 5న ముగింపు రూ.లలో

	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	రాజమండ్రి	ప్రొద్దుటూరు	చెన్నై
బంగారం (24 క్యారెట్లు)	1,63,420	1,57,700	1,54,420	1,57,700	1,60,500	1,56,220
బంగారం (22 క్యారెట్లు)	1,50,346	1,41,550	1,41,550	1,45,800	1,47,660	1,43,200
వెండి	2,77,000	2,66,000	3,00,000	2,66,000	2,65,00	3,00,000

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

భీమవరంలో ప్రజలకు వైఎస్‌ జగన్‌ అభివాదం

భీమవరంలో వైఎస్‌ జగన్‌ను చూసేందుకు తరలివచ్చిన అశేష జనవాహినిలో ఓ భాగం

నూతన వధూవరులకు వైఎస్‌ జగన్‌ ఆశీస్సులు

భీమవరంలో మండలి చైర్మన్‌ మోషేన్‌రాజు కుమారుడి వివాహానికి హాజరు

వైఎస్‌ జగన్‌కు అడుగడుగునా ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు, ప్రజలు

సాక్షి, భీమవరం: పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలోని పెద అమిరంలో గురువారం జరిగిన శాసనమండలి చైర్మన్‌ కొయ్యే మోషేన్‌రాజు కుమారుడు, ఐపీఎస్‌ అధికారి చిట్టిరాజు, తెనాలికి చెందిన తేజ రిషితల వివాహ వేడుకకు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి హాజరై నూతన వధూవరులకు ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా వైఎస్‌ జగన్‌కు పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. హెలీప్యాడ్‌ వద్ద ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు వైఎస్‌ జగన్‌కు పుష్ప గుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. హెలీప్యాడ్‌ నుంచి కల్యాణ వేదిక వరకు పార్టీ శ్రేణులు, యువతతో రోడ్డు కిక్కిరిసిపోయింది. 'సీఎం.. సీఎం.. జై జగన్‌..' అంటూ నినాదాలు చేస్తూ కాన్వాయ్‌ వెంట యువకులు పరుగులు తీశారు. కల్యాణ వేదిక వద్ద వైఎస్‌ జగన్‌ను చూసేందుకు జనం పోటీపడ్డారు.

నూతన వధూవరులకు ఆశీస్సులు అందించిన వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి

నేడు జోగి రమేష్‌ కుటుంబానికి వైఎస్‌ జగన్‌ పరామర్శ

సాక్షి ప్రతినిధి, విజయవాడ: టీడీపీ గూండాల చేతిలో దాడికి గురైన బీసీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్‌ కుటుంబాన్ని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం పరామర్శించనున్నారు. వైఎస్‌ జగన్‌ గుంటూరు జిల్లా తాడేపల్లిలోని నివాసం నుంచి ఉదయం 10 గంటలకు బయలుదేరి ఇబ్రహీంపట్నంలోని జోగి రమేష్‌ నివాసానికి చేరుకుంటారు. టీడీపీ గూండాలు దాడి చేసిన ప్రాంతాన్ని పరిశీలించి, జోగి రమేష్‌ కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. అనంతరం వైఎస్‌ జగన్‌ తాడేపల్లిలోని నివాసానికి చేరుకుంటారు.

ఆరోగ్య సంరక్షణ మార్గదర్శకుడిగా మీ ప్రయాణం ఆదర్శప్రాయమైనది

డాక్టర్‌ ప్రతాప్‌ సి.రెడ్డికి వైఎస్‌ జగన్‌ జన్మదిన శుభాకాంక్షలు

సాక్షి,అమరావతి: ప్రఖ్యాత వైద్యులు, అపోలో హాస్పిటల్స్‌ వ్యవస్థాపకులు డాక్టర్‌ ప్రతాప్‌ సి.రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. 'డాక్టర్‌ ప్రతాప్‌ సి.రెడ్డి కి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు. ప్రొఫెషనల్‌ వైద్యుడి నుండి ప్రపంచ ఆరోగ్య సంరక్షణ మార్గదర్శకుడిగా మీ ప్రయాణం ఆదర్శప్రాయమైనది. మీరు ఎల్లప్పుడూ మంచి ఆరోగ్యంతో ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నాను' అని 'ఎక్స్‌' లో వైఎస్‌ జగన్‌ గురువారం పోస్టు చేశారు.

జనాదరణకు బెంబేలెత్తి.. జగన్‌ పర్యటనపై ఆంక్షల కత్తి

- వైఎస్‌ జగన్‌కు నోటీసులు జారీ చేసిన విజయవాడ సీపీ
- గుంటూరు పర్యటన జయప్రదంతో దుష్ట పన్నాగం పన్నిన ప్రభుత్వం
- కనకదుర్గ వారధి మీదుగా ఇబ్రహీంపట్నం వెళ్లేందుకు రెండురోజుల కిందటే రూట్‌మ్యాప్‌ ఇచ్చిన వైఎస్సార్‌సీపీ

సాక్షి ప్రతినిధి, విజయవాడ: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న జనాదరణ చూసి చంద్రబాబు కూటమి ప్రభుత్వం బెంబేలెత్తుతోంది. జగన్‌ పర్యటనలప్పుడు ఎక్కడికక్కడ పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రజాభిమానాన్ని నియంత్రించాలని చూస్తున్నా, సర్కారు కుయుక్తులు పారడం లేదు. బారికేడ్లు, చెక్‌ పోస్టులు, ఇతరత్రా అడ్డంకులను అధిగమించి ప్రజలు తండోపతండాలుగా తరలి వస్తుండటంతో చంద్రబాబు సర్కారుకు దిక్కు తోచడం లేదు. ఇలాగే వదిలేస్తే ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత అత్యంత తీవ్రంగా ఉందనే సంకేతాలు వెళతాయని ఆందోళన చెందుతోంది. బుధవారం గుంటూరు పర్యటనలో వైఎస్‌ జగన్‌ ప్రజా ప్రభంజనాన్ని చూసి, శుక్రవారం పర్యటనకు మరింత అడ్డంకులు కలిగించేలా కుట్రకు తెరలేపింది.

విజయవాడ నగరం మీదుగా రావద్దంటూ సర్కారు హూంకరింపులు

అకస్మాత్తుగా రూట్‌ మార్చాలంటూ పోలీసుల నోటీసులు

శుక్రవారం కనదుర్గ వారధి, ఆర్టీసీ బస్టాండు, భవానిపురం, గొల్లపూడి మీదుగా ఇబ్రహీంపట్నం వెళ్లి, టీడీపీ మూకల దాడిలో దెబ్బతిన్న మాజీ మంత్రి జోగి రమేశ్‌ నివాసాన్ని వైఎస్‌ జగన్‌ పరిశీలించనున్నారు. జోగి రమేశ్‌ను పరామర్శించనున్నారు. ఈ మేరకు వైఎస్సార్‌ సీపీ రెండు రోజుల క్రితమే రూట్‌ మ్యాప్‌ను విడుదల చేసింది. అయినప్పటికీ గురువారం రాత్రి రూట్‌ మ్యాప్‌ మార్చుకోవాలంటూ విజయవాడ సీపీ రాజశేఖరబాబు ద్వారా నోటీసులు ఇప్పించడం ప్రభుత్వ కుట్రకు అద్దం పడుతోంది.

బెజవాడలో బ్రహ్మరథం పడతారని..

జననేత పర్యటన విజయవాడ మీదుగా సాగనున్న నేపథ్యంలో ఎలాగైనా అడ్డుకోవాలని ప్రభుత్వం పోలీసులను పావులుగా వాడుకుంటోంది. బెజవాడలోనూ జననేత వైఎస్‌ జగన్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టే అవకాశం ఉందని పసి గట్టిన ప్రభుత్వం, రూట్‌ మ్యాప్‌ మార్చడం ద్వారా జనాభిమానాన్ని అడ్డుకోవచ్చుననే ఎత్తుగడకు తెరలేపిందని పరిశీలకులు చెబుతున్నారు. పరామర్శకు వెళ్తున్న వారిని మీరు ఆ రూట్‌లో వెళ్లకండి, ఈ రూట్‌లో వెళ్లండి అని పోలీసులు సూచించడం వెనుక ప్రభుత్వ పెద్దల హస్తం ఉందనే భావన వ్యక్తమవుతోంది. పోలీసులూ పెద్ద బాస్‌ చెప్పిందే తడవుగా, ఆయన వద్ద మార్కులు కొట్టేందుకు నోటీసులు జారీ చేశారనే చర్చ సాగుతోంది. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేశ్‌ ఇళ్లపై టీడీపీ గూండాలు దాడులు చేస్తున్నప్పుడూ పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారు. దాడిలో పాల్గొన్న వారిపై నామమాత్రం కేసులు పెట్టి, తిరిగి బాధితులపైనే తీవ్ర కేసులు నమోదు చేసి స్వామి భక్తి ప్రదర్శించారు. ఈ మొత్తం ఎపిసోడ్‌లో పోలీసులు అభాసుపాలయ్యారు. తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు.

ట్రాఫిక్‌ రద్దీ సాకుతో..

ఇదిలా ఉంటే ట్రాఫిక్‌ రద్దీ దృష్ట్యా కనకదుర్గ వారధి మీదుగా కాకుండా వెస్ట్‌ బైపాస్‌ మీదుగా జోగి రమేశ్‌ ఇంటికి వెళ్లాలని వైఎస్‌ జగన్‌కు నోటీసు అందించినట్లు ఎన్టీఆర్‌ జిల్లా సీపీ రాజశేఖరబాబు ప్రకటన ద్వారా తెలిపారు.

గుంటూరు పర్యటనపై ఐదు అక్రమ కేసులు

సాక్షి ప్రతినిధి, గుంటూరు: వైఎస్‌ జగన్‌ గుంటూరు పర్యటనలో పాల్గొన్న ఆ పార్టీ నేతలపై పోలీసులు ఐదు అక్రమ కేసులు అన్యాయంగా నమోదు చేశారు. తాడేపల్లిలో దొంతిరెడ్డి వేమారెడ్డి, అతని అనుచరులపైనా, పెదకాకానిలో నూనె ఉమామహేశ్వరరెడ్డి, నల్లపాడులో బలసాని కిరణ్‌ కుమార్, నగరంపాలెంలో నూరి ఫాతిమా, పట్టాభిపురంలో అంబటి మురళి తదితరులపై సెక్షన్‌ 30 అతిక్రమణతోపాటు 143, 341 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

వైఎస్సార్‌సీపీ నేతలకు నోటీసులు

అవినాష్‌కు నోటీసు అందజేస్తున్న పోలీసులు

సాక్షి ప్రతినిధి, విజయవాడ: మాజీ మంత్రి జోగి రమేష్‌ను పరామర్శించేందుకు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం ఇబ్రహీంపట్నం రానున్నారు. వైఎస్‌ జగన్‌ పర్యటనలో పాల్గొనవద్దంటూ పార్టీ ముఖ్యనాయకులకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ ఎన్టీఆర్‌ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్‌చార్జులకు, ముఖ్యనేతలకు నోటీసులు అందించారు.

సాక్షి సినిమా

● తెలుగు సినిమా

నాటి నుంచి నేటి దాకా...

తెలుగు సినిమాకు ఇవాళ పండగ రోజు. తొలి పూర్తి నిడివి తెలుగు చలనచిత్రం 'భక్త ప్రహ్లాద' ఇప్పటికి 94 ఏళ్ళ క్రితం సరిగ్గా ఇదే రోజున విడుదలైంది. దానినే కొన్నేళ్ళుగా 'తెలుగు సినిమా దినోత్సవం' (తెలుగు సినిమా డే)గా సినీ పరిశ్రమ, సంస్థలు చేస్తున్నారు. హెచ్‌.ఎం. రెడ్డి దర్శకత్వంలో తయారై, 1932 ఫిబ్రవరి 6న రిలీజైన ఆ సినిమాతో పూర్తి నిడివి తెలుగు టాకీల నిర్మాణం ఆరంభమైంది. అంతకు ముందు మాటలు, పాటలు ఏమీ లేకుండా బొమ్మలు మాత్రం కదిలే మూగ సినిమాలు వచ్చేవి. భాషతో ప్రమేయం లేని సినిమాలు గనక అవి భాషా, ప్రాంతీయ సరిహద్దులు చెరిపేసి, అందరినీ ఆకర్షించేవి. 1931 మార్చి 14న హిందీ, ఉర్దూల సమ్మిశ్రమ భాషలో తొలి భారతీయ టాకీ 'ఆలమ్‌ ఆరా' విడుదలైంది.

అక్కడ నుంచి క్రమంగా వివిధ భారతీయ భాషల్లో మాటలున్న సినిమాలు (టాకీలు) రావడం మన దేశంలో మొదలైంది. 'ఆలమ్‌ ఆరా'కు దర్శకత్వ శాఖలో పని చేసిన హెచ్‌.ఎం. రెడ్డే ఆ తరువాత సరిగ్గా ఏడున్నర నెలలకు తొలి దక్షిణ భారతీయ భాషా టాకీ 'కాళిదాస్‌'ను రూపొందించారు. అదీ బొంబాయిలోనే తీశారు! నిజానికి, తెరపై తొలిసారిగా మన తెలుగు మాటలు, తెలుగు త్యాగరాయ కీర్తనలు వినిపించింది ఆ 'కాళిదాస్‌' సినిమాలోనే! అది 1931 అక్టోబర్‌ 31న మద్రాసులో విడుదలైంది.

ఆ వెనువెంటనే మళ్ళీ హెచ్‌.ఎం. రెడ్డి దర్శకత్వంలోనే ఈసారి ఏకంగా 10 రీళ్ళ పూర్తి నిడివి తెలుగు టాకీగా 'భక్త ప్రహ్లాద' రూపొందింది. ''100% సంపూర్ణ తెలుగు టాకీ''గా ఆ చిత్ర నిర్మాణం, సెన్సారింగ్, తొలి విడుదల కూడా బొంబాయిలోనే జరిగాయి. 'భక్త ప్రహ్లాద' 1932 జనవరి 22న సెన్సార్‌ పూర్తి చేసుకొని, ఫిబ్రవరి 6న జనం ముందుకు వచ్చింది. ఆ తొలి పూర్తి నిడివి తెలుగు టాకీ విడుదలై, నేటితో 94 ఏళ్ళు పూర్తయ్యాయి.



94 వసంతాల 'భక్త ప్రహ్లాద'

● హెచ్‌.ఎం. రెడ్డి

మన 'భక్త ప్రహ్లాద' రూ. 18 వేలతో, 18 రోజుల్లో నిర్మాణమైంది. ధర్మవరం రామకృష్ణమాచార్యుల నాటకం ఆధారంగా, ప్రసిద్ధ సురభి నాటక సంస్థ నటీనటులతోనే ఎక్కువ వేషాలు వేయించి ఆ సినిమా తీశారు. అప్పటికే తెలుగునాట నాటక రచయితగా ప్రసిద్ధుడైన చందాల కేశవదాసు ఆ సినిమాలో పాటలు అందించారు. తొలి తెలుగు సినీ గేయరచయితగా కీర్తి గడించారు. హిరణ్యకశిపుడిగా మునిపల్లె సుబ్బయ్య, అతని భార్య లీలావతిగా 'సురభి' కమలా బాయి, వారి కుమారుడైన ప్రహ్లాదుడిగా మాస్టర్‌ కృష్ణారావు ముఖ్యపాత్రలు పోషించారు. తరువాతి కాలంలో తెలుగు సినీ దిగ్గజంగా ఎదిగిన ఎల్‌.వి. ప్రసాద్‌ మొద్దబ్బాయిగా నటించారు. బొంబాయిలోని కృష్ణా సినిమా హాలులో ఈ 'భక్త ప్రహ్లాద' ముందుగా విడుదలైంది. అటుపైన విజయవాడ (శ్రీమా రుతి హాలు), రాజమండ్రి (శ్రీకృష్ణా హాలు)ల్లో ప్రదర్శితమైంది. తర్వాత మద్రాసులో ఏప్రిల్‌ 2న రిలీజైంది.

అప్పటి దాకా నాటకాలు, మాటా పలుకూ లేని మూగ సినిమాలే అలవాటైన ప్రేక్షకులకు... తెరపై బొమ్మలు మాట్లాడడం, అదీ మన సొంత తెలుగు భాషలోనే ఆడడం, పాడడం పెద్ద విడ్డూరమైంది. దాంతో, 'కాళిదాస్‌', ఆ వెంటనే 'భక్త ప్రహ్లాద' టాకీల విడుదల సంచలనం సృష్టించింది. అలా మొదలైన మన తెలుగు సినిమా ప్రభ ఎందరో మహామహుల జీవితకృషి కారణంగా ఇవాళ దేశాల సరిహద్దుల్ని దాటింది. ఇటీవలి 'ఆర్‌.ఆర్‌.ఆర్‌'తో

అంతర్జాతీయంగా ఆస్కార్‌ అవార్డు అందుకొనే దాకా ఎదిగింది. అలనాటి 'మల్లీశ్వరి', ఆ మధ్య 'శంకరాభరణం' నుంచి నిన్నటి 'బాహుబలి' మీదుగా రానున్న రాజమౌళి – మహేశ్‌బాబుల 'వారణాసి' దాకా మన తెలుగు సినిమా అప్రతిహతంగా ముందుకు సాగుతోంది.

● రష్మికా మందన్నా, విజయ్‌ దేవరకొండ

ఉదయ్‌పూర్‌లో పెళ్లి

● 26న విజయ్‌-రష్మికల వివాహం

గత ఏడాది అక్టోబరులో విజయ్‌ దేవరకొండ – రష్మికా మందన్నాల నిశ్చితార్థం జరిగినప్పట్నుంచి వీరి వివాహ తేదీ ఎప్పుడు? అనే విషయంపై చర్చ మొదలైంది. ఈ నెల 26న ఈ ప్రేమికులు... భార్యాభర్తలు కానున్నారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌ ప్యాలెస్‌ వీరి పెళ్లికి వేదిక కానుంది. ఇంకా 20 రోజులే ఉన్నందున ఇటు విజయ్‌ అటు రష్మిక కుటుంబ సభ్యులు జోరుగా పెళ్లి పనులతో బిజీగా ఉన్నారు. ఇరువైపు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ పెళ్లి జరగనుంది. అలాగే హైదరాబాద్‌లో మార్చి 4న సినీ, రాజకీయ ప్రముఖులు, ఇతర సన్నిహితుల కోసం గ్రాండ్‌ రిసెప్షన్‌ ఏర్పాటు చేయాలనుకుంటున్నారని సమాచారం. ఇక గతంలో 'గీత గోవిందం, డియర్‌ కామ్రేడ్‌' చిత్రాల్లో విజయ్‌–రష్మిక జంటగా నటించిన సంగతి గుర్తుండే ఉంటుంది. తాజాగా వీరి కాంబినేషన్‌లో మూడో సినిమాగా 'రణబాలి' రూపొందుతోంది. ఈ చిత్రం సెప్టెంబరు 11న విడుదల కానుంది.

ప్రేక్షకుల డబ్బుకి విలువ ఇస్తాను

– గుణశేఖర్‌

● విఘ్నేష్‌ గవిరెడ్డి, గుణశేఖర్, భూమిక

''లాఠీ' (1992) చిత్రంతో చిత్ర పరిశ్రమకి వచ్చాను. 'యుఫోరియా' నా 14వ సినిమా. నా మొదటి చిత్రానికి ఎలా ఫీల్‌ అయ్యానో ఇప్పుడు కూడా అదే ఫీల్‌తో ఉన్నాను. నేను ప్రేక్షక దేవుళ్లని నమ్ముతాను. వారి సమయం, డబ్బు, విజ్ఞతకు విలువ ఇస్తాను. ఈ మూడింటిని దృష్టిలో పెట్టుకుని ఒళ్లు దగ్గర పెట్టుకుని 'యుఫోరియా' తీశాను. ఈ మూవీ వల్ల వారి టైమ్, మనీ... ఏదీ వృథా కాదు'' అని డైరెక్టర్‌ గుణశేఖర్‌ తెలిపారు. భూమిక ప్రధాన పాత్రలో సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేష్‌ గవిరెడ్డి, లిఖిత, పృథ్వీరాజ్‌ నటించిన చిత్రం 'యుఫోరియా'. గుణశేఖర్‌ దర్శకత్వంలో రాగిణి గుణ సమర్పణలో నీలిమ గుణ, యుక్తా గుణ నిర్మించారు. ఈ మూవీ నేడు విడుదల అవుతోంది. ఈ సందర్భంగా గురువారం నిర్వహించిన ప్రీ రిలీజ్‌ ప్రెస్‌మీట్‌లో గుణశేఖర్‌ మాట్లాడుతూ– ''ఈ సినిమాకి భూమిక బ్యాక్‌ బోన్‌. వింధ్య వేములపల్లి పాత్రలో తను జీవించింది'' అన్నారు. భూమిక మాట్లాడుతూ– ''యుఫోరియా' సినిమా చూశాను. అర్ధ రాత్రి ఒంటి గంట, రెండు గంటల సమయంలో లేచి నా పాత్ర గురించే ఆలోచించాను (భావోద్వేగంతో)'' అని పేర్కొన్నారు. ''మా సినిమా అందరి మనసుల్ని తాకుతుందని భావిస్తున్నాను'' అని నీలిమ గుణ చెప్పారు.

● వంశీ, కీరవాణి, ఆనంద్, సంధ్య

హీరో అంటే కేవలం హీరోయిజమే కాదు

– ఆనంద్‌ దేవరకొండ

''నటీనటులకు తొలి సినిమా ఎంత ముఖ్యమో నాకు తెలుసు. అలాగే యూనిట్‌ కష్టం కూడా తెలుసు. అందుకే 'శ్రీ చిదంబరంగారు' ఈవెంట్‌కి వచ్చాను. ఈ మూవీ టీజర్‌ ఎంతో నచ్చింది. హీరో అంటే కేవలం హీరోయిజమే కాదు. జనాలకు నమ్మకం కూడా ఇవ్వాలి. ఈ సినిమా ఇంటెన్షన్‌ అదే. ఈ మూవీలో హీరో పాత్ర చేయడం చాలా కష్టం. కానీ, వంశీని చూశాక ఎంతో కన్విన్సింగ్‌గా అనిపించింది. ఇలాంటి సినిమాలను మన ప్రేక్షకులు ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది'' అని హీరో ఆనంద్‌ దేవరకొండ తెలిపారు. వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ఠ జంటగా నటించిన చిత్రం 'శ్రీ చిదంబరంగారు'. వినయ్‌ రత్నం దర్శకత్వం వహించారు. చింతా వరలక్ష్మి సమర్పణలో చింతా వినీషా రెడ్డి, చింతా గోపాలకృష్ణా రెడ్డి నిర్మించిన ఈ మూవీని వంశీ నందిపాటి నేడు విడుదల చేస్తున్నారు. ఈ చిత్రం ప్రీ రిలీజ్‌ వేడుకకి సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి, ఆనంద్‌ దేవరకొండ, నిర్మాత, నటి నిహారిక కొణిదెల అతిథులుగా హాజరై, 'శ్రీ చిదంబరం గారు' సక్సెస్‌ అవ్వాలని ఆకాంక్షించారు. వంశీ నందిపాటి మాట్లాడుతూ– ''ఇన్‌సెక్యూరిటీని దాటి జీవితంలో ఎలా ఎదగాలి అనేది ఈ చిత్ర కథ. అన్నీ కోల్పోయాం అనుకునేవాళ్లకు స్ఫూర్తి, ధైర్యం నింపే సినిమా ఇది'' అని చెప్పారు. ''హీరో కావాలనే నా కల 'శ్రీ చిదంబరంగారు'తో నెరవేరింది'' అన్నారు వంశీ తుమ్మల.

ప్రతి పాత్ర హీరోనే

● శైలి, అమర్‌దీప్‌

అమర్‌దీప్‌ చౌదరి, శైలి చౌదరి జంటగా నటించిన చిత్రం 'సుమతీ శతకం'. ఎం.ఎం. నాయుడు దర్శకత్వంలో సాయి సుధాకర్‌ కొమ్మాలపాటి నిర్మించిన ఈ చిత్రం నేడు విడుదలవుతోంది. ఈ సినిమా ప్రీ రిలీజ్‌ ఈవెంట్‌లో అమర్‌దీప్‌ మాట్లాడుతూ – ''సుమతీ శతకం' సినిమాలోని ప్రతి పాత్రకు ప్రత్యేకత ఉంది. ప్రతి పాత్ర హీరోనే. ఈ సినిమాతో నాకు మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను'' అన్నారు. ''మా సినిమాను ప్రేక్షకులు హిట్‌ చేయాలని కోరుకుంటున్నాను'' అన్నారు ఎం.ఎం. నాయుడు. ''మా సినిమా టికెట్‌ ధర సింగిల్‌ థియేటర్స్‌లో రూ. 100, మల్టీప్లెక్స్‌లో రూ. 150 మాత్రమే ఉంటుంది'' అని పేర్కొన్నారు కొమ్మాలపాటి సాయి సుధాకర్‌.

ఓటీటీ ఇది చూడొచ్చు

ఇదో సూపర్‌ స్పేస్‌ జర్నీ

ఓటీటీలో ఇది చూడొచ్చు అనే ప్రాజెక్ట్స్‌ చాలా ఉంటాయి. ప్రస్తుతం స్ట్రీమ్‌ అవుతున్న వాటిలో స్పేస్‌ జెన్‌: చంద్రయాన్‌ ఒకటి. ఈ సిరీస్‌ గురించి తెలుసుకుందాం.

కొన్నేళ్ళ క్రితం చరిత్రలో నిలిచిపోయిన సంఘటనలను రచనల ద్వారానో మాటల ద్వారానో తెలుసుకునే అవకాశం అప్పటి తరానికి ఉండేది. కానీ నేటి తరానికి అవే ఘటనలను వెండి తెరపై కళ్లారా చూసే అదృష్టం కలుగుతోంది. నేటి తరం దర్శక–నిర్మాతలు నాటి ఘటనలను సినిమా రూపంలోనో, సిరీస్‌ రూపంలోనో ఇప్పటి ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. అందులోనూ వారి అభిరుచికి తోడుగా నాడు జరిగిన ఘటనల సహజత్వాన్ని సజీవంగా చూపడంలో టెక్నాలజీ కూడా ఉపయోగపడుతోంది. ఇందులో ఇంకో అద్భుతమైన విషయం ఏమిటంటే అప్పుడు జరిగిన ఘటనలే కాదు, రహస్యాలు కూడా ఈ సిరీస్‌లు చూపెడుతుండడం విశేషం. ఆ కోవకు చెందిన సిరీసే 'స్పేస్‌ జెన్‌: చంద్రయాన్‌'. 2019లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ అయిన ఇస్రో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చంద్రయాన్‌ 2 విఫలమైన తరుణం నుండి 2023లో చంద్రయాన్‌ 3 విజయం సాధించేంతవరకు పడిన కష్టాన్ని ఈ 'స్పేస్‌ జెన్‌: చంద్రయాన్‌' సిరీస్‌ 5 ఎపిసోడ్లలో చూపిస్తుంది. శుభన్‌ శర్మ, నితిన్‌ తివారి కథను అందించగా అరుణబ్‌ కుమార్‌ ఈ సిరీస్‌ను తెరకెక్కించారు. మామూలుగా ఇంటి నుండి కుటుంబమంతా కలిసి పక్క ఊరికి వెళ్లాలంటేనే నానా యాతనలు పడాల్సి వస్తుంది. అటువంటిది అల్లంత దూరాన ఉన్న అందమైన చందమామను చేరాలంటే మాటలా... అందులోనూ అందనంత ఎత్తులో ఉన్న ఈ జాబిల్లిని చేరడానికి దేశాల మధ్య పోటీ ఎలా ఉంటుందనేది అద్భుతంగా చూపించారు దర్శకుడు. చంద్రుడి పై రాకెట్‌ ప్రయోగంలో మన సైంటిస్టుల కృషి, బాధను కళ్ళకు కట్టినట్టు చూపించిన దర్శకునికి హ్యాట్సాఫ్‌ చెప్పి తీరాలి. నిజానికి ప్రతి భారతీయుడు బాధ్యతగా చూడాల్సిన సిరీస్‌ ఇది. అంతేకాదు... రేపటి తరానికి ఈ సిరీస్‌ ఓ వీడియో లైబ్రరీ అని చెప్పవచ్చు. మామూలుగా ఇస్రో చేసే ప్రయోగాలు సామాన్యులకు అంతగా ఆసక్తి కలిగించవు. కానీ ఈ సిరీస్‌ చూశాక ప్రతి భారతీయుడు భవిష్యత్తులో ఇస్రో చేపట్టే ప్రతి ప్రయోగం పై దృష్టి పెడతాడు. అంత సవివరంగా ఉంది 'స్పేస్‌ జెన్‌: చంద్రయాన్‌'. పైగా దీని తెలుగు డబ్బింగ్‌ వెర్షన్‌ కూడా హాట్‌ స్టార్‌లో లభ్యమవుతోంది. ఇంకెందుకు ఆలస్యం... ఈ వీకెండ్‌లో సకుటుంబ సపరివార సమేతంగా ఈ సూపర్‌ స్పేస్‌ జర్నీని చూడటానికి రెడీ అయిపోండి.

– హరికృష్ణ ఇంటూరు

స్టాక్ మార్కెట్లు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▽	504	83,314
నిఫ్టీ ▽	133	25,643

విదేశీ సూచీలు

నాస్‌డాక్	22,669	▽	223
డోజోన్స్	49,073	▽	428
ఎఫ్‌టీఎస్‌ఈ 100	10,299	▽	104
డాక్స్	24,500	▽	103
షాంఘై	4,076	▽	26
నికాయ్	53,808	▽	475

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

ఫారెక్స్ రేట్లు రూ.లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	90.05	91.07
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	121.88	121.91
€	యూరో	ఎస్‌బీఐ	105.32	108.16
¥	జపాన్ యెన్ (100)	ఎస్‌బీఐ	57.19	58.59
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	62.36	64.71
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	68.82	72.56
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	23.22	24.73
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	23.73	24.99
¥	చైనా యువాన్	థామస్‌కుక్	12.15	13.97

నష్టాల రోడ్‌పై టాటా మోటార్స్ పీవీ

- క్యూ3లో రూ. 3,483 కోట్లు
- దేశీయంగా రికార్డ్ విక్రయాలు

న్యూఢిల్లీ: ఆటో రంగ దేశీ దిగ్గజం టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్(టీఎంపీవీఎల్) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025–26) మూడో త్రైమాసికంలో లాభాలను వీడి నష్టాలలోకి ప్రవేశించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో రూ. 3,843 కోట్ల నికర నష్టం ప్రకటించింది. లగ్జరీ కార్ల బ్రిటిష్ అనుబంధ కంపెనీ జేఎల్‌ఆర్‌పై సైబర్ దాడి ప్రధానంగా ప్రతికూల ప్రభావం చూపింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 5,485 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 94,472 కోట్ల నుంచి రూ. 70,108 కోట్లకు క్షీణించింది. అయితే మొత్తం వ్యయాలు రూ. 89,698 కోట్ల నుంచి రూ. 74,880 కోట్లకు తగ్గాయి.

జేఎల్‌ఆర్ ఎఫెక్ట్

జేఎల్‌ఆర్ సైబర్ దాడి కారణంగా రూ. 800 కోట్లతోపాటు.. కొత్త కార్మిక చట్టాల అమలుతో రూ. 400 కోట్లు, స్టాంప్ డ్యూటీకి రూ. 400 కోట్లు చొప్పున మొత్తం రూ. 1,600 కోట్లమేర అనుకోని నష్టాలు నమోదు చేసినట్లు టీఎంపీవీఎల్ వెల్లడించింది. ఈ కాలంలో జేఎల్‌ఆర్ 29.8 కోట్ల పౌండ్ల నష్టం ప్రకటించింది. ఆదాయం సైతం 39 శాతం బలహీనపడి 4.5 బిలియన్ పౌండ్లకు పరిమితమైంది. సైబర్ దాడి, యూఎస్ టారిఫ్‌లతో హోల్‌సేల్ అమ్మకాలు పడిపోయినట్లు కంపెనీ పేర్కొంది. వీటికితోడు ప్రణాళికలకు అనుగుణంగా జేఎల్‌ఆర్ ఉత్పత్తిని సైతం కొద్ది రోజులు నిలిపివేసినట్లు సీఈవో పీబీ బాలాజీ వెల్లడించారు. కాగా.. టాటా ప్యాసింజర్ వాహనాల ఆదాయం 24 శాతం జంప్‌చేసి రూ. 15,300 కోట్లను తాకింది. పీవీ, ఈవీల టోకు అమ్మకాల పరిమాణం 22 శాతం ఎగసి 1.71 లక్షల యూనిట్లకు చేరాయి. ఒక త్రైమాసికంలో ఇవి కంపెనీ చరిత్రలోనే అత్యధికంకాగా.. జీఎస్‌టీ రేట్ల తగ్గింపు, విభిన్న ప్రొడక్టుల విడుదల ఇందుకు సహకరించాయి. ఈ బాటలో తొలిసారి రిటైల్ అమ్మకాలు 2 లక్షల మార్క్‌ను దాటినట్లు కంపెనీ ఎండీ, సీఈవో శైలేష్ చంద్ర వెల్లడించారు.

ఫలితాల నేపథ్యంలో కంపెనీ షేరు బీఎస్‌ఈలో నామమాత్ర నష్టంతో రూ. 374 వద్ద ముగిసింది.

సిల్వర్ క్రాష్

రూ. 2.68 లక్షలకు డౌన్

న్యూఢిల్లీ: అంతర్జాతీయంగా అమ్మకాలు వెల్లువెత్తడం, డాలరు బలపడటంలాంటి కారణాలతో గురువారం వెండి ధరలు పతనమయ్యాయి. ఆలిండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో కిలో వెండి రేటు 10 శాతం క్షీణించి (రూ. 30,300)రూ. 2.68 లక్షలకు పడిపోయింది. అటు 99.9 శాతం స్వచ్ఛత గల పసిడి ధర 10 గ్రాములకు రూ. 4,500 క్షీణించి (3 శాతం) రూ. 1,60,600కి తగ్గింది. మళ్లీ అమ్మకాల ఒత్తిడి, ఒడిదుడుకులు పెరగడంతో వెండి, పసిడి రేట్ల రెండు రోజుల ర్యాలీకి బ్రేక్ పడిందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ సామిల్ గాంధీ చెప్పారు.

అంతర్జాతీయంగా స్పాట్ మార్కెట్లో ఔన్సు (31.1 గ్రాములు) సిల్వర్ ధర 11.94 డాలర్లు (సుమారు 14 శాతం) తగ్గి 76.26 డాలర్లకు చేరింది. పసిడి సైతం 137.32 డాలర్లు (దాదాపు 3 శాతం) క్షీణించి 4,826.99 డాలర్లకు పరిమితమైంది. చైనా ఫ్యూచర్స్ మార్కెట్లో అమ్మకాలు వెల్లువెత్తడంతో, గ్లోబల్ మార్కెట్లు దానికి తగ్గట్లుగా స్పందించినట్లు మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అనలిస్ట్ మానవ్ మోదీ తెలిపారు.

ఫ్యూచర్స్‌లో: దేశీయంగా ఎంసీఎక్స్ వెండి మార్చి డెలివరీ కాంట్రాక్టు రూ. 26,850 తగ్గి రూ. 2,42,000 వద్ద ట్రేడయ్యింది. అటు ఏప్రిల్ కాంట్రాక్టు బంగారం ధర రూ. 2,310 తగ్గి రూ. 1,50,736కి పడిపోయింది. అంతర్జాతీయంగా కామెక్స్‌లో సిల్వర్ మార్చ్ కాంట్రాక్టు ఔన్సుకి 8.85 డాలర్లు క్షీణించి 75.55 డాలర్లకు దిగి వచ్చింది. పసిడి 80 డాలర్లు పడి 4,870.9 డాలర్ల వద్ద ట్రేడయ్యింది.

ఎయిర్‌టెల్ వీక్ సిగ్నల్

క్యూ3 లాభం రూ. 6,631 కోట్లు • రూ. 259కు ఏఆర్‌పీయూ

న్యూఢిల్లీ: మొబైల్ టెలికం రంగ దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) మూడో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు ప్రకటించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 55 శాతం పడిపోయి రూ. 6,631 కోట్లకు పరిమితమైంది. నెట్‌వర్క్ నిర్వహణ వ్యయాలతోపాటు, ఉద్యోగ వ్యయాల పెరుగుదల, ప్రభుత్వ ఫీజులు ప్రభావం చూపాయి. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 14,781 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం మాత్రం 20 శాతం జంప్‌చేసి రూ. 53,982 కోట్లను తాకింది. గత క్యూ3లో కేవలం రూ. 45,129 కోట్ల టర్నోవర్ సాధించింది. దీనిలో దేశీ ఆదాయం 13 శాతం పుంజుకుని రూ. 39,226 కోట్లయ్యింది. ఈ కాలంలో పెట్టుబడి వ్యయాలు 28 శాతం ఎగసి రూ. 11,787 కోట్లకు చేరగా.. వీటిలో దేశీ వాటా 16 శాతం అధికంగా రూ. 9,250 కోట్లకు చేరింది. లైసెన్స్ ఫీజు, స్పెక్ట్రమ్ చార్జీలు 7 శాతం పెరిగి రూ. 3,846 కోట్లయ్యాయి. ఉద్యోగ వ్యయాలు సైతం 12 శాతం అధికమై రూ. 1,958 కోట్లను తాకాయి.

కస్టమర్ల సంఖ్య అప్

తాజా సమీక్షా కాలంలో ఎయిర్‌టెల్ ఒక్కో వినియోగదారునిపై సగటు ఆదాయం(ఏఆర్‌పీయూ) 5.7 శాతం మెరుగుపడి రూ. 259ను తాకింది. కస్టమర్ల సంఖ్య 12 శాతం వృద్ధితో 57.6 కోట్లకు చేరింది. దేశీయంగా ఇది 13 శాతం పుంజుకుని 41.38 కోట్లకు చేరగా.. ఆఫ్రికాలో 10 శాతం బలపడి 17.93 కోట్లుగా నమోదైంది.

ఫలితాల నేపథ్యంలో ఎయిర్‌టెల్ షేరు బీఎస్‌ఈలో 1.7 శాతం బలహీనపడి రూ. 1,992 వద్ద ముగిసింది.

స్టాండర్డ్ ఇంజినీరింగ్ లాభం 28 శాతం అప్

క్యూ3లో రూ. 20 కోట్లు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఈ ఏడాది మూడో త్రైమాసికంలో స్టాండర్డ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ రూ. 20 కోట్ల లాభం ప్రకటించింది. క్రితం ఆర్థిక సంవత్సరం క్యూ3తో పోలిస్తే ఇది 28 శాతం అధికం. ఆదాయం 37 శాతం వృద్ధి చెంది రూ. 196 కోట్లకు చేరింది. తొమ్మిది నెలల వ్యవధికి గాను ఆదాయం సుమారు 24 శాతం వృద్ధితో రూ. 562 కోట్లకు చేరగా లాభం 19 శాతం పెరిగి రూ. 62 కోట్లుగా నమోదైంది. క్యూ3, తొమ్మిది నెలల వ్యవధి కంపెనీ ప్రస్థానంలో కీలకంగా నిల్చాయని స్టాండర్డ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ ఎండీ నాగేశ్వర రావు కందుల తెలిపారు. ప్రధానమైన గ్లాస్ లైనింగ్ వ్యాపారాన్ని విస్తరిస్తూనే, సమగ్ర ఇంజినీరింగ్ ప్లాట్‌ఫాంగా కంపెనీ రూపాంతరం చెందిందని ఆయన చెప్పారు.

మార్చికల్లా మొదటి అడుగు

యూఎస్ డీల్‌పై పీయూష్ గోయల్

న్యూఢిల్లీ: మొదటి దశ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై మార్చి మధ్య నాటికి భారత్, అమెరికా సంతకాలు చేస్తాయని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రకటించారు. అనంతరం భారత వస్తు దిగుమతులపై అమెరికా సుంకాలు తగ్గిస్తుందని చెప్పారు. అలాగే, అమెరికా నుంచి వచ్చే ఉత్పత్తులపైనా భారత్ సుంకాలు తగ్గిస్తుందన్నారు. తొలి దశ వాణిజ్య ఒప్పందంపై వచ్చే 4–5 రోజుల్లో రెండు దేశాలు ఉమ్మడి ప్రకటనను విడుదల చేస్తాయని చెప్పారు. అనంతరం భారత ఉత్పత్తులపై సుంకాలు 18 శాతానికి దిగొస్తాయని చెప్పారు. ప్రస్తుతం భారత వస్తువులపై 50 శాతం టారిఫ్‌లను అమెరికా అమలు చేస్తోంది. దీన్ని 18 శాతానికి తగ్గించనున్నట్లు ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడం తెలిసిందే. ఇందులో 25 శాతం, రష్యాపై చమురు కొంటున్న కారణంగా విధించినది.

''ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం(బీటీఏ) మొదటి దశ దాదాపు సిద్ధమైంది. వచ్చే నాలుగైదు రోజుల్లో దీన్ని ఖరారు చేసి, సంయుక్త ప్రకటన విడుదల చేస్తాం. దీని ఆధారంగా భాగస్వామ్యం తొలి దశ మొదలవుతుంది''అని గోయల్ వివరించారు. భారత ఉత్పత్తులపై 18 శాతం సుంకాలన్నవి అమెరికా జారీ చేసే అధికారిక ఉత్తర్వు ద్వారా అమల్లోకి వస్తాయన్నారు.

500 బిలియన్ డాలర్ల కొనుగోళ్లు..

500 బిలియన్ డాలర్ల విలువైన కొనుగోళ్లపై గోయల్ స్పందిస్తూ.. భారత్ చాలా వేగంగా వృద్ధి సాధిస్తోందంటూ.. ఇందుకు పెద్ద మొత్తంలో ఇంధనం, డేటా సెంటర్ల ఎక్విప్‌మెంట్, ఐసీటీ ఉత్పత్తులు అవసరం అవుతాయని చెప్పారు. ఈ ప్రకారం రూ.500 బిలియన్ డాలర్లు అన్నది ఒక అంచనా అని.. అమెరికా నుంచి వచ్చే ఐదేళ్లలో ఈ స్థాయిలో కొనుగోళ్లు జరుగుతాయని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

'సాక్షి ప్లస్'	ఈ-పేపర్‌లో ..
ఏసీసీ బ్యాటరీలకు డిమాండ్	లాజిస్టిక్స్ రంగంలో 47 లక్షల ఉద్యోగాలు

స్టార్టప్ టర్నోవరు పరిమితి రూ. 200 కోట్లకు పెంపు

అంకుర సంస్థల నిర్వచనంపై నోటిఫికేషన్

న్యూఢిల్లీ: అంకుర సంస్థల నిర్వచనాన్ని సవరిస్తూ కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. టర్నోవరు పరిధిని రూ. 100 కోట్ల నుంచి రూ. 200 కోట్లకు పెంచింది. డీప్ టెక్ స్టార్టప్‌ల పరిధిని కూడా విస్తరించింది. ఇకపై రిజిస్టరయిన 20 ఏళ్ల వరకు, వాటిని స్టార్టప్‌లుగా పరిగణిస్తారు. ఇప్పటివరకు ఇది పదేళ్లుగా ఉంది. టర్నోవరు పరిమితిని కూడా రూ. 300 కోట్లకు ప్రభుత్వం పెంచింది. డీప్ టెక్ సంస్థలకి భారీ స్థాయిలో పెట్టుబడులు కావాల్సి ఉంటుందని, వ్యాపార కార్యకలాపాలను పూర్తి స్థాయిలో విస్తరించేందుకు సుదీర్ఘ సమయం పట్టేయొచ్చని డీపీఐఐటీ నోటిఫికేషన్‌లో పేర్కొంది. వ్యవసాయం, అనుబంధ రంగాలు తదితరాల్లో ఆవిష్కరణలను ప్రోత్సహించే దిశగా నిర్దిష్ట కోఆపరేటివ్ ఎంటర్‌ప్రైజ్‌లకు కూడా స్టార్టప్ గుర్తింపునివ్వనుంది.

మళ్లీ మార్కెట్ వెనక్కి

504 పాయింట్లు పతనమైన సెన్సెక్స్

ముంబై: ఆర్‌బీఐ ద్రవ్య విధాన నిర్ణయాల ప్రకటనకు ముందు ఇన్వెస్టర్లు అప్రమత్తత వహిస్తూ అమ్మకాలకు పాల్పడ్డారు. ఫలితంగా దేశీయ స్టాక్ మార్కెట్ మూడు రోజుల వరుస లాభాలకు గురువారం బ్రేక్ పడింది. మెటల్, ఐటీ, క్యాపిటల్ గూడ్స్ షేర్లలో పెద్ద ఎత్తున విక్రయాలు చోటు చేసుకున్నాయి. సెన్సెక్స్ 504 పాయింట్లు పతనమై 83,314 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 133 పాయింట్లు నష్టపోయి 25,643 వద్ద నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు అందుకున్న సూచీలు ఉదయమే బలహీనంగా మొదలయ్యాయి. రోజంతా అమ్మకాల ఒత్తిడికి లోనవుతూ నష్టాల్లో ట్రేడయ్యాయి. ఒక దశలో సెన్సెక్స్ 666 పాయింట్లు క్షీణించి 83,152 వద్ద, నిఫ్టీ 197 పాయింట్లు పతనమై 25,579 వద్ద ఇంట్రాడే కనిష్టాలు తాకాయి. అమెరికా–ఇరాన్‌ల మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచ ఈక్విటీ మార్కెట్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఆసియాలో మార్కెట్లో దక్షిణ కొరియా 4%, తైవాన్ 1.54%, జపాన్ 1%, ఇండోనేషియా, చైనాలు అరశాతం నష్టపోయాయి. యూరప్ మార్కెట్లు 0.50%–1% పతనమయ్యాయి.

పోరాడి ఓడిన భారత బ్యాడ్మింటన్ జట్లు

కింగ్డావో (చైనా): ఆసియా టీమ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో భారత పురుషుల, మహిళల జట్లు తమ చివరి లీగ్ మ్యాచ్‌ల్లో ఓడిపోయాయి. అయినప్పటికీ రెండు జట్లూ క్వార్టర్ ఫైనల్‌కు చేరాయి. జపాన్‌తో జరిగిన గ్రూప్ 'సి' మ్యాచ్‌లో భారత పురుషుల జట్టు 2–3తో ఓడిపోయింది. థాయ్‌లాండ్ జట్టుతో జరిగిన గ్రూప్ 'వై' మ్యాచ్‌లో భారత మహిళల జట్టు 2–3తో పరాజయం పాలైంది. నేడు జరిగే క్వార్టర్ ఫైనల్స్‌లో భారత మహిళల జట్టు చైనాతో; భారత పురుషుల జట్టు దక్షిణ కొరియాతో తలపడతాయి.

సూర్యకుమార్

'మేం కొలంబో వెళుతున్నాం'

సూర్యకుమార్ యాదవ్ స్పష్టీకరణ

ముంబై: టి20 ప్రపంచకప్‌లో భాగంగా ఈ నెల 15న మ్యాచ్ ఆడేందుకు తాము కొలంబో వెళుతున్నట్లు భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వెల్లడించాడు. తాము ఈ మ్యాచ్ కోసం అన్ని రకాలుగా సిద్ధంగా ఉన్నామని, ఆట జరిగే విషయంలో తుది నిర్ణయం మాత్రం అంతర్జాతీయ క్రికెట్ మండలిదే అని అతను స్పష్టం చేశాడు. షెడ్యూల్ ప్రకారం గ్రూప్ 'ఎ'లో భాగంగా భారత్, పాకిస్తాన్ మధ్య ఈ మ్యాచ్ జరగాల్సి ఉండగా... టీమిండియాతో తలపడేందుకు పాక్ నిరాకరించింది. ఈ నేపథ్యంలో సూర్య వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. 'కొలంబోలో ఫిబ్రవరి 15న మ్యాచ్ ఆడాల్సి ఉందని మాకు చెప్పారు. ముందుగా ముంబైలో అమెరికాతో, ఆపై ఢిల్లీలో నమీబియాతో తలపడిన తర్వాత అక్కడికి వెళ్లాలనే విషయం మాకు చాలా స్పష్టంగా తెలుసు. ఐసీసీ మ్యాచ్ ఏర్పాటు చేసింది. ప్రభుత్వం, బీసీసీఐ కూడా తటస్థ వేదికపై ఆడేందుకు నిర్ణయించాయి. కొలంబోకు వెళ్లే ఫ్లయిట్ కూడా బుక్ అయిపోయింది. ఇంకా ఏమైనా ఉంటే అక్కడికి వెళ్లాక చూసుకుంటాం. ఆసియా కప్‌లో పాకిస్తాన్‌తో మూడు సార్లు ఆడి గెలిచాం. ఇప్పుడు కూడా అవకాశం వస్తే కచ్చితంగా ఆడతాం. వాళ్లతో ఆడమని మేమేమీ చెప్పలేదు. ఇది వారి నిర్ణయం. దీనిపై ముమ్ముందు ఏం చేయాలనేది మాకు సంబంధం లేని అంశం. ఐసీసీ తగిన చర్యలు తీసుకుంటుంది' అని సూర్యకుమార్ వ్యాఖ్యానించాడు.

బెంగళూరుకే పట్టం

రెండోసారి డబ్ల్యూపీఎల్ టైటిల్ సొంతం • 204 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన ఆర్‌సీబీ
స్మృతి, వోల్ మెరుపులు • వరుసగా నాలుగోసారి ఫైనల్లో ఓడిన ఢిల్లీ క్యాపిటల్స్

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు వరుసగా ఐదు మ్యాచ్‌లు గెలిచి అందరికంటే ముందే 'ప్లేఆఫ్స్' చేరి నేరుగా ఫైనల్‌కూ అర్హత పొందింది. ఫైనల్లో ఢిల్లీని ఓడించి మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో రెండు ట్రోఫీలు సాధించిన ముంబై ఇండియన్స్ సరసన నిలిచింది.

వడోదర: అయ్యో... ఢిల్లీ! నాలుగోసారి ఫైనల్ చేరినా... మళ్లీ రన్నరప్ గానే ముగించింది. ముంబై (2023, 2025), బెంగళూరు (2024, 2026) జట్లకు రెండేసి సార్లు టైటిల్‌ను అప్పగించింది. గురువారం జరిగిన డబ్ల్యూపీఎల్ ఫైనల్లో ఆర్‌సీబీ 6 వికెట్ల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌పై జయభేరి మోగించింది. విజేత ఆర్‌సీబీ జట్టుకు రూ. 6 కోట్లు... రన్నరప్ ఢిల్లీ జట్టుకు రూ. 3 కోట్లు ప్రైజ్‌మనీ లభించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 203 పరుగుల భారీ స్కోరు చేసింది. కెప్టెన్ జెమీమా రోడ్రిగ్స్ (37 బంతుల్లో 57; 8 ఫోర్లు), లౌరా వోల్‌వార్ట్ (25 బంతుల్లో 44; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు రాణించారు. ఆఖర్లో షినెల్ హెన్రీ (15 బంతుల్లో 35; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) చెలరేగింది. తర్వాత బెంగళూరు కఠినమైన లక్ష్యాన్ని సైతం 19.4 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి 204 పరుగులతో ఛేదించింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' కెప్టెన్ స్మృతి మంధాన (41 బంతుల్లో 87; 12 ఫోర్లు, 3 సిక్స్‌లు), జార్జియా (54 బంతుల్లో 79; 14 ఫోర్లు) దంచేశారు.

రెండు ఓవర్లలో 39 పరుగులు...

ఢిల్లీ టాప్–4 బ్యాటర్లు లిజెల్లీ లీ (30 బంతుల్లో 37; 3 ఫోర్లు, 3 సిక్స్‌లు), షఫాలీ వర్మ (13 బంతుల్లో 20; 3 ఫోర్లు), వోల్‌వార్ట్, జెమీమా సమష్టిగా పరుగులు సాధించారు. దీంతో 18 ఓవర్లలో 164/3 స్కోరు చేసింది. డిక్లెర్క్ వేసిన 19వ ఓవర్లో షినెల్ హెన్రీ 4, వైడ్, 4, 4, 4, 6, 1 ఇలా బంతిని పదేపదే బౌండరీ లైన్ దాటించడంతో 24 పరుగులు వచ్చాయి. తర్వాత ఆఖరి ఓవర్ వేసిన సయాలీ 6, 4తో కలిసి 15 పరుగులు సమర్పించుకుంది. ఈ రెండు ఓవర్లలోనే 39 పరుగులతో ఢిల్లీ 200 పైచిలుకు స్కోరు చేసింది.

శుభారంభం దక్కకున్నా...

ఆరంభంలోనే హిట్టర్ గ్రేస్ హారిస్ (9) వికెట్‌ను కోల్పోయినా... స్మృతి, వోల్‌ల ధనాధన్ షో ఢిల్లీ ఆశల సౌధాన్ని కూల్చేసింది. 37 బంతుల్లో వోల్, 23 బంతుల్లో కెప్టెన్ స్మృతి పూర్తి చేసుకున్న ఫిఫ్టీలు బెంగళూరును సాఫీగా లక్ష్యంవైపు నడిపించాయి. ఆఖర్లో వీళ్లిద్దరితో పాటు రిచా (6) అవుటైనా... ఎలాంటి డ్రామా లేకుండా, రాధ యాదవ్ (12 నాటౌట్; 2 ఫోర్లు) బౌండరీలతో ముగించింది. 243 పరుగులు సాధించిన స్మృతి 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ'గా నిలిచింది.

స్కోరు వివరాలు

ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్: లిజెల్లీ (సి) హ్యారిస్ (బి) డిక్లెర్క్ 37; షఫాలీ (సి) రిచా ఘోష్ (బి) అరుంధతి 20; వోల్‌వార్ట్ (రనౌట్) 44; జెమీమా (సి) డిక్లెర్క్ (బి) సయాలీ 57; షినెల్ హెన్రీ (నాటౌట్) 35; ఎక్స్‌ట్రాలు 10; **మొత్తం (20 ఓవర్లలో 4 వికెట్లకు) 203. వికెట్ల పతనం:** 1–49, 2–72, 3–148, 4–203. **బౌలింగ్:** బెల్ 4–0–19–0, సయాలీ 4–0–46–1, అరుంధతి 4–0–40–1, శ్రేయాంక 2–0–32–0, డిక్లెర్క్ 4–0–48–1, రాధ 2–0–18–0.

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఇన్నింగ్స్: హారిస్ (బి) హెన్రీ 9; స్మృతి (బి) హెన్రీ 87; జార్జియా వోల్ (సి) షఫాలీ (బి) మిన్ను మణి 79; రిచా ఘోష్ (సి) మిన్ను మణి (బి) నందిని 6; డిక్లెర్క్ (నాటౌట్) 7; రాధ (నాటౌట్) 12; ఎక్స్‌ట్రాలు 4; **మొత్తం (19.4 ఓవర్లలో 4 వికెట్లకు) 204. వికెట్ల పతనం:** 1–9, 2–174, 3–181, 4–191. **బౌలింగ్:** మరిజాన్ కాప్ 4–0–38–0, షినెల్ హెన్రీ 4–0–34–2, నందిని 4–0–41–1, శ్రీచరణి 3.4–0–46–0, షఫాలీ 1–0–9–0, మిన్ను మణి 2–0–19–1, స్నేహ్ రాణా 1–0–15–0.

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

ఆరో టైటిల్ వేటలో...

నేడు అండర్-19 ప్రపంచకప్ ఫైనల్లో ఇంగ్లండ్‌తో భారత్ 'ఢీ'

మధ్యాహ్నం 1 గంట నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో...

హరారే: యువ భారత్ అండర్–19 ప్రపంచకప్ వేట 'ఫైనల్' మజిలీకి చేరింది. కుర్రాళ్ల 'కప్' కల ఈ ఒక్క విజయంతోనే నెరవేరుతుంది. అన్ని గెలవడం ఒక ఎత్తు అయితే... ఈ ఒక్కదాంతో 'ప్రపంచ' అందలం ఎక్కడం మరో ఎత్తు. ఆయుశ్ మాత్రే నేతృత్వంలోని భారత జట్టుకు ఈ మ్యాచ్ విలువేంటో బాగా తెలుసు. అందుకే 'కప్' చేతికందే తుది పోరును కూడా విజయంతో ముగించాలనే పట్టుదలతో ఉంది. మరోవైపు ఇంగ్లండ్ రెండో ప్రపంచకప్ విజయం కోసం ఆరాటపడుతోంది. భారత్‌లాంటి దుర్భేద్యమైన జట్టును ఓడించి 'ప్రపంచా'న్ని గెలవడం కష్టమైనా... రెండున్నర దశాబ్దాల తర్వాత వచ్చిన ఈ వరల్డ్‌కప్ చాన్స్‌ను ఎంతమాత్రం చేజార్చుకోవద్దని గట్టిగా కోరుకుంటుంది.

పదో సారి ఫైనల్‌కు...

అండర్–19 ప్రపంచకప్ 1988లో మొదలైంది. ఇప్పటివరకు 15 మెగా ఈవెంట్లు జరిగితే ఏ కుర్ర జట్టుకు సాధ్యం కానీ ఐదు టైటిళ్లను భారత జట్టే గెలిచింది. ఓవరాల్‌గా 16 (ప్రస్తుత కప్) ప్రపంచకప్‌ల్లో 10 సార్లు ఫైనల్ చేరిన ఘనచరిత్ర కూడా మనదే! వరుసగా యువ భారత్‌కిది ఆరో ఫైనల్. గత 2024 ఈవెంట్‌లోనూ ఫైనల్ చేరినా... ఆస్ట్రేలియా చేతిలో ఓడి రన్నరప్‌తో సరిపెట్టుకుంది. కానీ ఈ ఈవెంట్‌లో యువ క్రికెటర్ల ఆటతీరు... కనబరిచిన నిలకడ, సమష్టి ప్రదర్శన చూస్తే ఈసారి సరిపెట్టుకోదు... కప్ పట్టుకెళ్లడం ఖాయమని ఎవరైనా అంటారు. అంతలా భారత జైత్రయాత్ర సాగుతోంది.

ఇంగ్లండ్ కథాకమామీషు...

ఇంగ్లండ్ 1998లో జరిగిన రెండో ప్రపంచకప్‌లో తొలిసారి టైటిల్ గెలిచింది. ఐసీసీ అండర్–19 పుటల్లో తప్ప... ఇంగ్లండ్ క్రికెట్‌లో మరుగున పడిపోయిన విజయమది. తాజాగా మళ్లీ ఇన్నాళ్లకు కప్ వేటలో పడిన ఇంగ్లండ్‌కు ఫైనల్లో మింగుడుపడని ప్రత్యర్థి, టైటిల్ ఫేవరెట్ భారత్ ఎదురవడమే ప్రధాన సమస్య. అయితే తొలి సెమీఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియాను ఓడించిన ఇంగ్లండ్... ఆఖరి పోరులో అజేయమైన గత ఫైనలిస్టును ఓడిస్తే ఇంతకుమించిన పండగ మరొకటి ఉండదేమో!

భారత్ ఇలా... ఇంగ్లండ్ అలా...

గ్రూప్ 'బి'లో లీగ్ దశను మొదలుపెట్టిన భారత్ ముందు బ్యాటింగ్ చేసినా... తర్వాత లక్ష్యాన్ని ఛేదించినా అన్ని విజయంతోనే ముగించింది. అమెరికా, బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌లపై గెలిచి 'సూపర్ సిక్స్'కు చేరింది. అక్కడ జింబాబ్వే, పాకిస్తాన్‌లను కంగుతినిపించి రెండో సెమీఫైనల్లో అఫ్గానిస్తాన్‌ను చిత్తు చేసి ఆఖరి పోరుకు అర్హత సాధించింది. సరిగ్గా భారత్‌లాగే గ్రూప్ 'సి'లో పాకిస్తాన్, జింబాబ్వే, స్కాట్లాండ్‌లపై ఇంగ్లండ్ గెలిచి లీగ్ దశను విజయవంతంగా దాటింది. 'సూపర్ సిక్స్'లో బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌లపై గెలిచి... తొలి సెమీఫైనల్లో నిరుటి విజేత ఆస్ట్రేలియాను ఇంటికి పంపి ఫైనల్ బరిలో నిలిచింది.

జట్ల వివరాలు

భారత్: ఆయుశ్ మాత్రే (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, ఆరోన్ జార్జ్, విహాన్ మల్హోత్రా, అభిజ్ఞాన్ కుందు, వేదాంత్ త్రివేది, అంబరీశ్, కనిష్క్ చౌహాన్, దీపేశ్, హెనిల్ పటేల్, ఖిలాన్ పటేల్, మొహమ్మద్ ఇనాన్, ఉధవ్ మోహన్, హర్‌వంశ్ పంగాలియా, కిషన్ సింగ్.

ఇంగ్లండ్: థామస్ ర్యూ (కెప్టెన్), రాల్ఫీ అల్బెర్ట్, అలీ ఫారూఖ్, డెన్ డాకిన్స్, ఫాల్కోనెర్, అలెక్స్ ఫ్రెంచ్, అలెక్స్ గ్రీన్, ల్యూక్ హాండ్స్, ఇసాక్ మొహమ్మద్, మ్యానీ లమ్స్‌డెన్, బెన్ మాయెస్, జేమ్స్ మింటో, జోసెఫ్ మూర్స్, సెబాస్టియన్ మోర్గాన్.

క్లుప్తంగా...

పదో తరగతి విద్యార్థులకు తత్కాల్ అవకాశం

సాక్షి,అమరావతి: పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు విద్యాశాఖ మరో అవకాశం కల్పించింది. ఇప్పటి వరకు పరీక్ష ఫీజు చెల్లించని వారికి రూ.1,000 ఆలస్య రుసుముతో తత్కాల్ అవకాశం కల్పించింది. నేటి నుంచి ఈ నెల 12వ తేదీ వరకు ఈ ఫీజు చెల్లించవచ్చని పరీక్షల విభాగం డైరెక్టర్ ఏవీ శ్రీనివాసులు రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

ప్రైవేటు ఇంటర్ కళాశాలల ఏర్పాటుకు దరఖాస్తులు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని 16 జిల్లాల్లో 32 మండల కేంద్రాల్లో ప్రైవేటు జూనియర్ కళాశాలల ఏర్పాటుకు ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని ఇంటర్ విద్యామండలి గురువారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆసక్తి గల వారు http://bie.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మండలి డైరెక్టర్ రంజిత్ బాషా తెలిపారు.

ఆర్‌టీఈ ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు



సాక్షి, అమరావతి: విద్యాహక్కు చట్టం -2009 ప్రకారం 2026–27 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు, మేనేజ్‌మెంట్ స్కూళ్ల ల్లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని సమ గ్ర శిక్ష ఎస్పీడీ శ్రీనివాసరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఒకటో తరగతిలో ప్రవేశాలకు ఈ నెల 20 నుంచి మార్చి 10వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు గ్రామ, వార్డు సచివాలయం లేదా, http://cse.ap.gov.in వెబ్‌సైట్‌లో చూడాలన్నారు.

మెడికల్ పీజీ సీట్ల కేటాయింపు రద్దు

సాక్షి, అమరావతి: 2025–26 విద్యా సంవత్సరానికి మెడికల్ పీజీ కోర్సుల్లో ఆల్ ఇండియా కోటా మూడో విడత కౌన్సెలింగ్‌లో బుధవారం కేటాయించిన సీట్లను సాంకేతిక కారణాలతో మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ (ఎంసీసీ) రద్దు చేసింది. జాబితాపై అభ్యంతరాలు ఉంటే శుక్రవారం ఉదయం 9 గంటల్లోపు తెలపాలని కోరింది.

శ్రీవారి పేరుతో జగన్‌పై కుట్ర

తాము తప్ప మరెవ్వరూ భక్తులు కారన్నట్లుగా బాబు, పవన్ ప్రవర్తన

ఏళ్ల తరబడి వ్యవస్థలను వాడుకోవడం బాబుకు అలవాటు

- ఇవాళ తన రాజకీయం కోసం దేవుడ్నీ వదలకుండా కుతంత్రం
- సిట్ నివేదికతో అడ్డంగా దొరికిపోయినా ఇంకా నెయ్యిపై దుష్ప్రచారం
- ఆత్మరక్షణలో పడి కూటమి పార్టీలనూ తన తప్పులో భాగస్వామ్యం చేస్తున్న సీఎం
- స్వామివారి విశేష సేవలో వైఎస్సార్, వైఎస్ జగన్
- అయినా వైఎస్సార్ కుటుంబంపై పచ్చి అబద్ధాలు
- చంద్రబాబు, పవన్ తీరుపై టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ఫైర్

సాక్షి ప్రతినిధి, తిరుపతి : కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామినే రాజకీయ ఆయుధంగా మార్చుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు.. దైవ ద్రోహం పేరుతో వైఎస్ జగన్‌పై కుట్రకు తెగబడుతున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ తాము తప్ప మరెవ్వరూ భక్తులు కారన్నట్లుగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. గతంలో తన రాజకీయాల కోసం వ్యవస్థలను వాడుకున్న చంద్రబాబు ఇప్పుడు తిరుమల శ్రీవారినే వాడుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తిరుపతి క్యాంపు కార్యాలయంలో గురువారం భూమన మీడియాతో మాట్లాడుతూ.. తిరుమల లడ్డూ నెయ్యిలో జంతు కొవ్వు లేదని సీబీఐ సిట్ తేల్చిచెప్పినా చంద్రబాబు అబద్ధాలు, దుష్ప్రచారం ఆగడంలేదని మండిపడ్డారు. భూమన ఇంకా ఏమన్నారంటే..

అడ్డంగా దొరికి చంద్రబాబు నంగి మాటలు..

గత పత్రికా సమావేశంలో నోటికొచ్చినట్లు మాట్లాడిన కూటమి నేతలు ఇవాళ ప్రజలకు దొరికిపోయామన్న భావన వారి మాటల్లో స్పష్టంగా కనిపించింది. సీబీఐ సిట్ నివేదికతో పూర్తిగా ఆత్మరక్షణలో పడ్డ చంద్రబాబు ఇప్పుడు కూటమి పార్టీలనూ తన తప్పులో భాగస్వామ్యులను చేస్తున్నాడు. గత పదేళ్లలో పవన్‌కళ్యాణ్ అనేకసార్లు 'నేను బాప్టిజమ్ తీసుకున్నాను. మా నాన్న దేవుడి దీపంతోనే సిగరెట్ ముట్టించేవాడు. మా ఇంట్లో ఏ రకమైన దైవ పూజలు జరగవు.. అవసరమైతే నేను గొడ్డు మాంసం తింటాను'.. అంటూ చెప్పాడు. ఆయన ఇవాళ సనాతన హైందవ ధర్మ పరిరక్షక అవతారిగా మారి చంద్రబాబు ఆలోచనలకు అమ్ముడుపోయాడు.

ఆలయాలపై మీ అరాచకాలు మర్చిపోయావా బాబూ..

తన హయాంలో పదుల సంఖ్యలో దేవుడి ఆలయాలను కూల్చివేసిన చంద్రబాబు ఇప్పుడు జగన్ దేవాలయాలన్నీ నాశనం చేశాడంటున్నారు. నిజానికి.. కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చాకే తిరుమల కొండ మీద మద్యం, మాంసాలు దొరికాయి. బిర్యానీలు తింటూ, తాగి గొడవలు చేస్తూ పట్టుబడ్డారు. కొద్దిరోజుల కిందటే మద్యం బాటిళ్లు విచ్చలవిడిగా పడి ఉంటే.. దాన్ని ప్రశ్నించిన మా పార్టీ కార్యకర్త మీదే కేసు బనాయించారు. బాబు హయాంలోనే వైకుంఠ ఏకాదశి రోజు జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు చనిపోయారు.

అయోధ్య లడ్డూల పైనా అబద్ధాలు..

పవన్‌కళ్యాణ్ అయితే మరింత దారుణంగా.. అయోధ్యకి పంపించిన లడ్డూలు కల్తీ అన్న విషయాన్ని ఆ రోజు ఎవరో చెబితే మాట్లాడానని చెప్పిన వ్యక్తి.. ఇవాళ మళ్లీ అయోధ్యకి పంపిన లడ్డూలు జంతుకొవ్వుతో తయారుచేసినవే అని మాట్లాడుతున్నాడు. ఆ రోజు అయోధ్యకు పంపించిన లక్ష లడ్డూలు.. మీ ప్రభుత్వ హయాంలోనే పాలక మండలి సభ్యుడైన సౌరబ్ బోరా రూ.30 లక్షల విలువైన నెయ్యి డొనేషన్‌తో తయారుచేసి అయోధ్యకి పంపించారు. పవన్‌కళ్యాణ్ అబద్ధాలు చెప్పడం మానుకోవాలి. వైవీ సుబ్బారెడ్డే సీఎఫ్‌టీఆర్‌ఐ రిపోర్టు కోసం పంపిస్తే.. ఆయనే తొక్కి పెట్టారని చెప్పడం అసమంజసం. అసలు విచారణకు పంపించిందే మేమైతే తిరిగి మాపైనే లాజిక్ లేకుండా అపవాదులు వేస్తున్నారు.

అడ్డంగా దొరికిపోవడంతో ఏకసభ్య కమిషన్‌తో కుట్ర..

ఇక సీబీఐ సిట్ మమ్మల్ని దోషులుగా ప్రకటించలేదు. దీంతో వారు అడ్డంగా దొరికిపోవడంతో ఇప్పుడు ఏకసభ్య కమిషన్ అంటున్నారు. ఇది మమ్మల్ని ఎలాగైనా నేరస్తుల్ని చేయాలన్న ప్రయత్నం తప్ప మరొకటి కాదు. ఇవాళ నేరస్తుడిగా ఉన్న ప్రీమియర్ డెయిరీ 2014–19 వరకు 80 శాతం మేర మీ హయాంలోనే నెయ్యి సరఫరా చేసింది.

క్షమాపణ చెప్పాల్సిందే..

మేం తప్పు చేయలేదు కాబట్టే సీబీఐ సిట్ మమ్మల్ని దోషులుగా నివేదికలో పేర్కొనలేదు. అయినా మాపై దారుణంగా దుష్ప్రచారం చేస్తున్న మీరు క్షమాపణ చెప్పాల్సిందే. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రెండు కొండలే చేశాడని చంద్రబాబు మరో పచ్చి అబద్ధం కూడా చెబుతున్నాడు. అయితే, 2007 మే 12న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో చాలా స్పష్టంగా మొత్తం 120 కిలోమీటర్ల పరిధిలో ఉన్న ఏడు కొండలు శ్రీ వేంకటేశ్వరస్వామివే అని జీఓ ఇచ్చారు. ఈ నిజాలన్నింటినీ దాచి చంద్రబాబు మమ్మల్ని దైవ ద్రోహులుగా చిత్రీకరించే అతిపెద్ద కుట్రకు తెగబడుతున్నాడు. మీలాంటి వాళ్లను మాత్రం దేవదేవుడు క్షమించడు.

శ్రీవారి విశేష సేవలో వైఎస్సార్, జగన్..

వాస్తవానికి.. వైఎస్సార్, వైఎస్ జగన్ చేసిన దైవసేవ ఎవ్వరూ చేయలేదు. అలిపిరి వద్ద శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం చేయాలన్న ఆలోచన కూడా ఎప్పుడూ మీకు రాలేదు. శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం చుట్టూ నాలుగు మాడ వీధుల్లో మా హయాంలోనే పాదరక్షలు ధరించకూడదని నిబంధన విధించాం. శ్రీ వేంకటేశ్వరస్వామి అఖండ కీర్తిని విశ్వవ్యాప్తం చేయాలని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానెల్ కూడా మా హయాంలోనే తీసుకొచ్చాం. కొండమీద హరినామ సంకీర్తన ఏర్పాటుచేసింది, నాద నీరాజనాన్ని తీసుకొచ్చింది కూడా మేమే. తిరుమలలో నిరంతరాయంగా భాగవతం, భారతంతో పాటు వేదఘోష నిర్వహించాలని నిర్ణయం కూడా మేమే తీసుకున్నాం. వందకు పైగా పీఠాధిపతులతో సదస్సులు కూడా నిర్వహించాం. అన్యమతాల్లోకి వెళ్లకుండా ఉండడం కోసం స్వామివారి పాదాల చెంత ఉంచి పూజలు చేసిన మంగళసూత్రాలతో దాదాపు 46 వేల పెళ్లిళ్లు కూడా మా హయాంలోనే నిర్వహించాం. ఉమ్మడి రాష్ట్రంలో గ్రామ, గ్రామానికి శ్రీ వేంకటేశ్వరస్వామి వైభవాన్ని కూడా మేమే తీసుకెళ్లాం.

వైఎస్ జగన్ హయంలో దేశవ్యాప్తంగా స్వామివారి ఆలయాలు..

అంతేకాదు.. ఇవాళ మేం కొత్తగా ఐదు వేల ఆలయాలను కట్టబోతున్నామని చంద్రబాబు చెబుతున్నారు. నిజానికి.. వైఎస్ జగన్ హయాంలోనే రాష్ట్రవ్యాప్తంగా 3,500 ఆలయాలు కట్టారు. వాటి నిర్మాణ భాగస్వామ్యం ఆరెస్సెస్‌కు సంబంధించిన సంస్థకు అప్పగించాం. మా హయాంలో శ్రీవాణి పథకంపై విమర్శలు చేసిన మీరు ఇవాళ అదే శ్రీవాణి డబ్బుతో అమరావతిలో గుడి కడుతున్నారు. అదే డబ్బుతో గట్టు ఆంజనేయస్వామికి పవన్‌కళ్యాణ్ డబ్బులిప్పించారు. జమ్మూకశ్మీర్‌లోనూ, నేవీ ముంబై, విశాఖలో శ్రీవారి ఆలయాలను వైఎస్ జగన్ నిర్మించారు. చెన్నైలో పద్మావతి ఆలయాన్ని నిర్మించారు. కానీ, మీరు సాక్షాత్తు శ్రీ వేంకటేశ్వరస్వామికి చెందిన రూ.3 వేల కోట్ల విలువైన స్థలాన్ని ప్రైవేటు హోటల్‌కి కట్టబెట్టారు. వైకుంఠ ఏకాదశికి 10 రోజులు ఎందుకని ప్రశ్నించారు. మీరెన్ని అభాండాలు వేసినా వైఎస్సార్‌సీపీ హయాంలో ఎలాంటి తప్పులూ జరగలేదు.

కల్తీ నెయ్యితో చేసిన లడ్డూలకు నెయ్యి అద్దింది మీరే..

భోలేబాబాను చంద్రబాబు 2018లోనే రప్పించారు. అలాగే, గత ప్రభుత్వ పాలనలో లడ్డూ నాణ్యత బాగోలేదు.. అందుకే భక్తుల సంఖ్య తగ్గిపోయిందని దారుణమైన అబద్ధాలు చెబుతున్నారు. దీనిపై మీరు విచారణకు సిద్ధమా? ఇక 2018 ఫిబ్రవరిలో లడ్డూలకు వాసన రావడానికి మీరు రోజుకు 975 కేజీల నెయ్యిని రూ.3.87 కోట్లకు కొన్నారు. (ఆధారాలు చూపించారు). అంటే.. మీరు ఆ రోజు కల్తీ నెయ్యితో లడ్డూలు తయారుచేయడంవల్ల అవి వాసన రాకుండా వాటిపై మళ్లీ నెయ్యి అద్దడం కోసమే రూ.3.87 కోట్లతో నెయ్యి కొన్నారు. ఇది మీ హయాంలోనే జరిగిన విషయం. కొద్దిమంది అవినీతి అధికారులు, మీ హయాంలో మీరు ఏర్పాటుచేసిన టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్, డెయిరీ సంస్థలు కుమ్మక్కై చేసిన నేరాన్ని సిట్ బయటపెట్టింది.

పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేస్తాం

రూ.పది లక్షలలోపు విలువైన పనులను నామినేషన్‌పై సాగునీటి సంఘాలకు ఇస్తాం : సీఎం చంద్రబాబు

సాక్షి, అమరావతి: గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టు పనులను పూర్తిచేసి, జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబునాయుడు చెప్పారు. వెలగపూడిలోని పరేడ్ గ్రౌండ్స్‌లో గురువారం 'నీరు, ప్రగతి–జల హారతి–సాగునీటి సంఘాల భాగస్వామ్యం' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. వెలిగొండ ప్రాజెక్టుకు తానే శంకుస్థాపన చేశానని.. ఈ ఏడాది జూన్ నాటికి ప్రాజెక్టును పూర్తిచేసి శ్రీశైలం నుంచి కృష్ణా జలాలను నల్లమలసాగర్‌కు తరలించి ఆయకట్టుకు నీళ్లందిస్తామన్నారు. చింతలపూడి ఎత్తిపోతల తొలిదశ పనులనూ ఈ ఏడాదే పూర్తిచేసి ఆయకట్టుకు నీళ్లందిస్తామని స్పష్టంచేశారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా కూడా ఈ ఏడాదే అనకాపల్లికి గోదావరి నీళ్లందిస్తామని, పోలవరం ఎడమ కాలువను వంశధార నదితో అనుసంధానం చేస్తామన్నారు. పోలవరం–బనకచర్ల అనుసంధానం చేసి నల్లమలసాగర్‌కు గోదావరి జలాలను తరలిస్తామని సీఎం చెప్పారు. రాయలసీమకు తెలుగుగంగ, గాలేరు–నగరి, హంద్రీ–నీవా ద్వారా నీళ్లందించామన్నారు. కాంట్రాక్టర్లకు పది రూపాయల పని ఇస్తే ఏడు రూపాయల పనే చేస్తారని.. సాగునీటి వినియోగదారుల సంఘాలకు రూ.పది పని ఇస్తే రూ.15 పనిచేయాలన్నారు. సాగునీటి సంఘాలకు రూ.పది లక్షల అంచనాతో చేపట్టే పనులను నామినేషన్ పద్ధతిలో ఇస్తామని.. వాటికి జీఎస్టీ లేకుండా చేస్తామన్నారు. యాజమాన్య పద్ధతుల ద్వారా రైతులు నీటిని పొదుపుగా వాడుకునేలా సాగునీటి సంఘాలు బాధ్యత తీసుకోవాలన్నారు.

కళ్లార్పకుండా పచ్చి అబద్ధాలు..

సాగునీటి సంఘాల సమావేశంలో సీఎం చంద్రబాబు కళ్లార్పకుండా కమిట్‌మెంట్‌తో అలవోకగా పచ్చి అబద్ధాలు వల్లె వేశారు. గోదావరి నదీ ప్రవాహన్ని మళ్లించేలా ఎగువ, దిగువ కాఫర్ డ్యాంలు, స్పిల్ వే, స్పిల్ ఛానల్‌ను పూర్తిచేయకుండానే.. 2016–18 మధ్య పోలవరం ప్రధాన డ్యాం గ్యాప్–2లో పునాది డయాఫ్రం వాల్ నిర్మించి సీఎం చంద్రబాబు చారిత్రక తప్పిదం చేశారు. వరద ఉధృతికి 2017–18లోనే డయాఫ్రం వాల్ కోతకు గురై దెబ్బతిందని విదేశీ నిపుణుల కమిటీ తేల్చిచెబుతూ నివేదిక ఇచ్చింది. కానీ.. ఆ తప్పిదాన్ని యథా ప్రకారం వైఎస్సార్‌సీపీ సర్కార్‌పై నెట్టేయత్నం మళ్లీ చేశారు. ఇక సాగునీటి సంఘాల సమావేశంలోనూ చంద్రబాబు తిరుమల లడ్డూ మీద వ్యాఖ్యలు చేయడంపై సాగునీటిరంగ నిపుణులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.



The loyalty reward scheme is subject to terms and conditions. For more details visit authorised dealership. The offers are valid only on Grand Vitara (up to ₹30 000) and Invicto (up to ₹50 000).

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP).,
EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

క్లుప్తంగా...

ఎంబీయూను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

సాక్షి,అమరావతి / కృష్ణలంక (విజయవాడ తూర్పు): మోహన్‌బాబు యూనివర్సిటీ(ఎంబీయూ)ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. విజయవాడ బాలోత్సవ భవన్‌లోఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు పి.రామ్మోహన్ అధ్యక్షతన గురువారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా కార్యదర్శి అక్బర్, జిల్లా ఉపాధ్యక్షుడు వినోద్ మాట్లాడుతూ యూనివర్సిటీ ప్రతినిధులు తమను బంధించి భౌతికంగా దాడి చేశారని ఆరోపించారు. ఎంబీయూలోఅక్రమాలకు చెక్‌పెట్టాలని డిమాండ్‌చేస్తూ శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని తీర్మానించారు.

రాష్ట్ర కార్మికులు విదేశాలకు వెళ్లాలి

సాక్షి, అమరావతి: రాష్ట్ర కార్మికులు విదేశాలకు వెళ్లి ఆదాయాలు ఆర్జించేలా చూడాలని కార్మిక శాఖ అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఉండవల్లిలోని క్యాంప్ కార్యాలయంలో గురువారం కార్మిక శాఖపై సీఎం సమీక్షించారు. పరిశ్రమలకు అవసరమైన ఆధునిక నైపుణ్యాలను కార్మికుల్లో పెంచే అంశాలపై చర్చించారు. గిగ్ వర్కర్లు, నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల ఆదాయాలు పెరిగేలా కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు.

సబ్‌ప్లాన్ నిధులు నూరు శాతం ఖర్చు చేయాలి: మంత్రి డోలా

సాక్షి, అమరావతి: ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు నూరు శాతం ఖర్చు చేయాలని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అధికారులను ఆదేశించారు. వెలగపూడి సచివాలయంలో సాంఘిక సంక్షేమశాఖ అధికారులతో గురువారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు, ఎస్సీ అట్రాసిటీ బాధితులకు పరిహారం, నూతన హాస్టళ్ల నిర్మాణం, హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు, అడ్మిషన్లపై మంత్రి సమీక్షించారు.

ఆయిల్ పామ్‌కు ఓఈఆర్ 20.01 శాతం

సాక్షి, అమరావతి: 2025–26 నూనె సంవత్సరానికి (ఆయిల్‌ఇయర్) ఆయిల్ పామ్ తాజా పండ్ల గెలల(ఎఫ్ఎఫ్‌బీ)కు 20.01 శాతం ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేషియో (ఓఈఆర్)గా ఏపీ ఆయిల్ ఫెడ్ ప్రకటించింది. అదే విధంగా కెర్నల్ నెట్స్‌కు 10.08 శాతంగా నిర్ణయించింది. 2025 నవంబర్ నుంచి 2026 అక్టోబర్ వరకు ఈ రేషియో ప్రకారం ఆయిల్ పామ్ రైతులకు తాజా పండ్ల గెలలకు లెక్కగట్టి ధర చెల్లించనున్నారు. ఈ మేరకు గురువారం వ్యవసాయ శాఖ స్పెషల్ సీఎస్ బుడితి రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు.

రాష్ట్రంలో వచ్చే ఏడాది జనాభా లెక్కలు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో 2027 ఫిబ్రవరి 9 నుంచి 28 వరకు జనాభా లెక్కలను సేకరించనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు. దీనిపై గురువారం సచివాలయంలో రాష్ట్ర స్థాయి కోఆర్డినేషన్ కమిటీ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. జనాభా లెక్కల సేకరణ ప్రక్రియపై క్షేత్ర స్థాయిలో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

"హజ్ యాత్ర"కు కార్యాచరణ:

సాక్షి, అమరావతి: పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే భక్తులందరికీ సకల సౌకర్యాలు కల్పించడం కోసం చర్యలు చేపట్టాలని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అధికారులను ఆదేశించారు. హజ్ యాత్ర–2026 విజయవంతం అయ్యేందుకు అవసరమైన కార్యాచరణకు విజయవాడలో గురువారం ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

సాగర తీరాన సమర భేరి

విశాఖ ముంగిట ప్రపంచ నౌకాదళాల కవాతు!

- ఈ నెలలో మిలాన్–2026, ఐఎఫ్ఆర్ సంబరం
- 60కి పైగా దేశాల నుంచి యుద్ధ నౌకల రాక
- 18న రాష్ట్రపతి చేతుల మీదుగా 'ఫ్లీట్ రివ్యూ'
- 19న మిలాన్ ప్రారంభం, అదే రోజు సాయంత్రం సిటీ పరేడ్

విశాఖ సిటీ : భారత నావికాదళ చరిత్రలో మరో కీలక ఘట్టానికి విశాఖ వేదిక అవుతోంది. దశాబ్ద కాలం తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకమైన మూడు మెగా ఈవెంట్లకు ముస్తాబవుతోంది. ఈ నెల 15 నుంచి 25 వరకు తీరం అంతర్జాతీయ నౌకా బలగాలతో కిక్కిరిసిపోనుంది. ఈ నెలలో 18వ తేదీన ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ(ఐఎఫ్ఆర్), 19న మిలాన్–2026 విన్యాసాలతో పాటు 20న ఇండియన్ ఓషన్ నావల్ సింపోజియం(ఐఓఎన్ఎస్) సదస్సుకు అతిథ్యమిస్తోంది. ప్రపంచ దేశాల మధ్య మైత్రిని పెంపొందించడం, సముద్ర భద్రతలో పరస్పర సహకారాన్ని చాటుతూ ఈనెల 21 నుంచి 25 వరకు భారత నౌకాదళం నిర్వహించే ప్రతిష్టాత్మక 'మిలాన్–2026 సీ ఫేజ్' విన్యాసాలకు మెరుగులు దిద్దుకుంటోంది.

దశాబ్ద కాలం తర్వాత ఐఎఫ్ఆర్

సముద్ర భద్రత, సహకారం, స్థిరత్వం, సమన్వయాన్ని పెంపొందించడం ముఖ్య లక్ష్యంగా ఈ ఫ్లీట్ రివ్యూ ఉంటుంది. దేశ చరిత్రలోనే మొదటిసారిగా అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్షను 2016లో ఇక్కడే నిర్వహించారు. దాదాపు పదేళ్ల తర్వాత ప్రతిష్టాత్మకమైన ఐఎఫ్ఆర్–2026కు సాగరతీరం రెండోసారి ఆతిథ్యమిస్తోంది. ఈనెల 15 నుంచి 20వ తేదీల మధ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈసారి ఫ్లీట్ రివ్యూకు 'యునైటెడ్ త్రూ ఓషన్స్' (సముద్రాల ద్వారా ఏకమవుదాం) అనే ప్రత్యేక థీమ్‌తో నిర్వహిస్తున్నారు. తీరప్రాంత భద్రత, బ్లూ ఎకానమీ, కొత్త సాంకేతికత అనే అంశాలపై ఫ్లీట్ రివ్యూలో చర్చించనున్నారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి తీరం వరకు సముద్ర గర్భంలో భారత రక్షణ శక్తి సామర్థ్యాలు ఆవిష్కృతం కానున్నాయి.

రాష్ట్రపతి సమక్షంలో 'ఫ్లీట్ రివ్యూ'

ఈ ఉత్సవాల్లో అత్యంత కీలకమైన ఘట్టం ఈనెల 18న జరగనుంది. భారత రాష్ట్రపతి, త్రివిధ దళాల సర్వసైన్యాధ్యక్షురాలు ద్రౌపదీ ముర్ము విశాఖ తీరంలో జరిగే నౌకల కవాతుకు ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఆమె ప్రెసిడెన్షియల్ యాచ్‌లో నౌకాదళ విన్యాసాలను పరిశీలిస్తారు. భారత నౌకాదళానికి చెందిన సుమారు 90 యుద్ధ నౌకలు, 45 విమానాలతో పాటు సుమారు 20కి పైగా విదేశీ యుద్ధ నౌకలు సముద్రంలో బారులు తీరి రాష్ట్రపతికి వందనం సమర్పిస్తాయి. ఈ కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొంటారు.

ఒళ్లు గగుర్పొడిచేలా విన్యాసాలు

ఐఎఫ్ఆర్, మిలాన్ విన్యాసాలకు భారతదేశం తన స్వదేశీ రక్షణ పరిజ్ఞానాన్ని ఈ వేదికపై ప్రపంచానికి చాటి చెప్పనుంది. సముద్రం పైన యుద్ధ నౌకలు ఉంటే, ఆకాశంలో యుద్ధ విమానాలు గర్జించనున్నాయి. విమానవాహక నౌకలు ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ విక్రమాదిత్య ఈ విన్యాసాల్లో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. వీటితో పాటు ఐఎన్ఎస్ విశాఖపట్నం, ఐఎన్ఎస్ మోర్ముగావ్ వంటి శక్తివంతమైన డిస్ట్రాయర్లు, కల్వరి క్లాస్ సబ్ మెరైన్లు పాల్గొంటాయి. అలాగే అత్యాధునిక డిస్ట్రాయర్లు ఐఎన్ఎస్ విశాఖపట్నం, తారాగిరి సముద్ర గర్భం నుంచి శత్రువుల గుండెల్లో వణుకు పుట్టించే యుద్ధ విన్యాసాలను భారత నేవీ ప్రదర్శించనుంది. గగనతలంలో నౌకాదళానికి చెందిన మిగ్–29కె ఫైటర్ జెట్లు, పి–8ఐ నిఘా విమానాలు, సముద్రపు గద్దలుగా పేరుపొందిన ఎంహెచ్–60ఆర్ రోమియో హెలికాప్టర్లు, సీ కింగ్, ధృవ్ హెలికాప్టర్లు ఆకాశంలో అద్భుతమైన విన్యాసాలను ప్రదర్శించనున్నాయి. విదేశీ వైమానిక దళాలకు చెందిన ఆధునిక విమానాలు కూడా ఈ ప్రదర్శనలో భాగం కానున్నాయి.

60కి పైగా దేశాల భాగస్వామ్యం

ఐఎఫ్ఆర్, మిలాన్ కోసం భారత నౌకాదళం మొత్తం 137 దేశాలకు ఆహ్వానం పంపింది. ఇందులో ఇప్పటి వరకు 60కి పైగా దేశాలు భాగస్వామ్యం అవుతున్నట్లు ధృవీకరణ వచ్చింది. ఇందులో 4 వేల మంది విదేశీ ప్రతినిధులు పాల్గొననున్నారు. అలాగే విదేశీ నౌకాదళాధిపతులు 25 నుంచి 30 మంది వరకు రానున్నారు. ఇందులో అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, శ్రీలంక, ఇరాన్ వంటి దేశాల నుంచి 23కి పైగా యుద్ధ నౌకలు పాల్గొంటున్నాయి. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 15 నుంచే వివిధ దేశాల నౌకలు విశాఖ తీరానికి చేరుకోవడం ప్రారంభమవుతుంది.

- ఈ నెల 15న నావల్ బేస్ వద్ద 'మిలాన్ విలేజ్' ప్రారంభమవుతుంది. 21వ తేదీ వరకు భారతీయ హస్తకళలు, సంస్కృతి, సంప్రదాయాలు అద్దం పట్టే కార్యక్రమాలు, రుచికరమైన వంటకాల స్టాళ్లు ఏర్పాటు చేయనున్నారు.
- 18వ తేదీ ఉదయం అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ ప్రారంభమవుతుంది.
- 19వ తేదీ ఉదయం మిలాన్–2026 రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా ఆరంభమవుతుంది.
- 19వ తేదీ సాయంత్రం ఆర్కే బీచ్ రోడ్డులో అంతర్జాతీయ సిటీ పరేడ్ జరగనుంది. ఇందులో దేశ విదేశీ నౌకాదళాల కవాతు, ఎయిర్ పవర్ డెమో (వైమానిక ప్రదర్శన) ఉంటాయి.

విన్యాసాల షెడ్యూల్ ఇలా..

- 19, 20 తేదీల్లో మిలాన్ విన్యాసాల్లో భాగంగా 'హార్బర్ ఫేజ్'లో అంతర్జాతీయ సెమినార్లు, సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతాయి.
- 20న ఐఓఎన్ఎస్ సదస్సు జరగనుంది. ఇందులో హిందూ మహాసముద్ర దేశాల నౌకాదళాధిపతులు భేటీ అవుతారు. ఇందులో 25 సభ్యదేశాలు, 9 అబ్జర్వర్ దేశాల ప్రతినిధులు పాల్గొంటారు.
- 21 నుంచి 25 వరకు 'మిలాన్' సీ ఫేజ్ విన్యాసాలు జరుగుతాయి.

మిత్ర దేశాల కలయిక.. మిలాన్–2026

ఐఎఫ్ఆర్ కోసం ముస్తాబవుతున్న బీచ్ రోడ్డు

ఈనెల 19న కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ చేతుల మీదుగా 'మిలాన్–2026' విన్యాసాలు అధికారికంగా ప్రారంభమవుతాయి. 'సౌభ్రాతృత్వం, సహకారం, సమన్వయం' అనే నినాదంతో ఈ విన్యాసాలు జరగనున్నాయి. దీనికి సుమారు 137 దేశాలను ఆహ్వానించారు. ఇప్పటివరకు 60కి పైగా దేశాలు తమ భాగస్వామ్యాన్ని ధృవీకరించాయి. మిలాన్ విన్యాసాలు రెండు దశల్లో జరుగుతాయి. ఈ నెల 19, 20 తేదీల్లో 'హార్బర్ ఫేజ్'లో భాగంగా అంతర్జాతీయ సెమినార్లు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తారు. 21 నుంచి 25 వరకు 'సీ ఫేజ్' ప్రారంభమవుతుంది. ఈ దశలో సముద్ర తీరంలో వివిధ దేశాల నౌకలు ఉమ్మడిగా యుద్ధ విన్యాసాలు, కమ్యూనికేషన్ డ్రిల్స్ నిర్వహిస్తాయి.

రక్షణ దళాల సమీకరణ (బలగాల వివరాలు)

మొత్తం యుద్ధ నౌకలు	110కి పైగా (భారత్ + విదేశీ)
భారత నౌకాదళ నౌకలు	90 వరకు
విదేశీ యుద్ధ నౌకలు	23 నుంచి 25 విమానాలు
హెలికాప్టర్లు	60కి పైగా
ప్రధాన యుద్ధ నౌకలు	ఐఎన్ఎస్ విక్రాంత్, విక్రమాదిత్య

పాల్గొనే దేశాలు, ప్రతినిధులు

అంశం	వివరాలు
మొత్తం ఆహ్వానిత దేశాలు	137
భాగస్వామ్యాన్ని ధృవీకరించిన దేశాలు	60+
విదేశీ ప్రతినిధుల సంఖ్య	సుమారు 4వేలు
విదేశీ నౌకాదళాధిపతులు	25 నుంచి 30 మంది

సొంత వైద్యం.. మొదటికే మోసం

పుట్టపర్తికి చెందిన 36 ఏళ్ల వ్యక్తికి వారం క్రితం జలుబు చేసింది. ఈ క్రమంలో గూగుల్‌లో మాత్రల కోసం వెతికి స్థానికంగా ఉండే ఓ మెడికల్ స్టోర్‌లో రెండు, మూడు రకాల మాత్రలు తీసుకుని మింగాడు. జలుబుతో పాటు దగ్గు, జ్వరం ఎక్కువైంది. మాట్లాడేందుకు కూడా కాలేదు. వెంటనే అనంతపురంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నాడు. మోతాదుకు మించి మందులు తీసుకోవడంతోనే సమస్య తలెత్తినట్లు డాక్టర్లు నిర్ధారించారు. సుమారు రూ.10 వేల వరకు ఖర్చు అయినట్లు బాధితుడు తెలిపాడు.

ధర్మవరానికి చెందిన ఓ 55 ఏళ్ల మహిళకు జనవరి రెండో వారంలో జ్వరం సోకింది. వెంటనే తనకు తెలిసిన వ్యక్తికి ఫోన్ చేసి వాట్సాప్ ద్వారా మందుల ఫొటోలు తెప్పించుకుంది. అనంతరం స్థానికంగా ఓ మెడికల్ షాపులో వాటిని తెచ్చుకుని మింగింది. మరుసటి రోజున ఉదయం నుంచి వాంతులు కావడంతో పాటు నీరసం వచ్చి స్పృహ కోల్పోయింది. వెంటనే కుటుంబ సభ్యులు ఓ ప్రైవేటు డాక్టర్ వద్దకు తీసుకెళ్లారు. ఆయన పలు పరీక్షలు చేసిన తర్వాత రోగానికి సంబంధం లేని మాత్రలు మింగడంతో సమస్య తలెత్తిందని తేల్చాడు. అప్పటికే సుమారు రూ.5 వేల వరకు ఖర్చయిందని కుటుంబ సభ్యులు తెలిపారు. వీరే కాదు.. జిల్లాలో చాలామంది ఇటీవల సొంతంగా వైద్యం చేసుకుంటున్నారు. మొదటికే మోసం తెచ్చుకుంటున్నారు.

- డాక్టర్లను సంప్రదించకుండానే మందుల వినియోగం
- మెడికల్ స్టోర్లలోనూ ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందుల విక్రయాలు
- కొత్త రోగాలను 'కొని' తెచ్చుకుంటోన్న బాధితులు

సాక్షి, పుట్టపర్తి: ఏదైనా చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా వెంటనే గూగుల్‌లో పరిశోధించి మందులు కొనుగోలు చేస్తున్న వారి సంఖ్య సత్యసాయి జిల్లాలో రోజురోజుకీ పెరిగిపోతోంది. అందులోనూ ఎక్కువగా పారాసిటమాల్ మాత్రను కొనుగోలు చేస్తున్నారు. ఒళ్లు నొప్పులు, తలనొప్పి, జ్వరం, జలుబు ఏది సోకినా.. డాక్టర్‌ను సంప్రదించకుండానే ఆ మాత్రను మింగేయడం అలవాటుగా మార్చుకున్నారు. డాక్టర్ ఇచ్చిన మందుల గురించి కూడా గూగుల్‌లో వెతికి వాటి ద్వారా వచ్చే దుష్ఫలితాలను తెలుసుకుని వాడకుండా పడేస్తున్నారు. సొంత నిర్ణయాలు తీసుకుని కొత్త రోగాలను కొని తెచ్చుకుంటున్నారు.

అతి తెలివితో ప్రమాదం

పల్లె ప్రాంతాల్లో స్మార్ట్ ఫోన్ అందుబాటులో లేని వారు ఏ చిన్న అనారోగ్యం వచ్చినా డాక్టర్‌ను సంప్రదిస్తున్నారు. అయితే విద్యావంతులు, ఉద్యోగులు ఆస్పత్రులకు వెళ్లలేక స్మార్ట్‌ఫోన్ ద్వారా గూగుల్‌లో పరిశోధించి మెడిసిన్ కొనుగోలు చేస్తున్నారు. అలాంటి మందులు తాత్కాలిక ఉపశమనం ఇచ్చినా దీర్ఘకాలిక రోగాలకు దారి తీసే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. చాలామంది కిడ్నీ బాధితుల్లో అతిగా మాత్రల వినియోగంతోనే సమస్య తలెత్తినట్లు చెబుతున్నారు.

విచ్చలవిడిగా విక్రయాలు

డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకున్నా మెడికల్ షాపుల్లో విచ్చలవిడిగా మందులు విక్రయిస్తున్నారు. మొబైల్‌లో చూపించినా, వాట్సాప్ ద్వారా డాక్టర్‌ను సంప్రదించినట్లు తెలిపినా మందులిస్తున్నారు.డాక్టర్‌ను సంప్రదించకుండా వెళ్లే వారిని మెడికల్ షాపుల నిర్వాహకులు కట్టడి చేసే అవకాశం ఉన్నప్పటికీ వ్యాపారం పోగొట్టుకోలేక విక్రయాలు చేస్తున్నారు.

వైద్యులను సంప్రదించాలి

జబ్బు చేసినప్పుడు వెంటనే వైద్యుడిని సంప్రదించి మందులు వాడాలి. గూగుల్‌లో పరిశోధించి కొనే మాత్రలతో లేనిపోని రోగాలు వచ్చే ప్రమాదం ఉంది. డాక్టర్ వద్దకు వెళ్తే రోగ తీవ్రత ఆధారంగా మాత్రల మోతాదు ఇస్తారు. అతి తెలివి ప్రదర్శించి లేనిపోని రోగాల బారిన పడొద్దు. జబ్బు ముదిరి ప్రాణాలు పోయే ప్రమాదం కూడా లేకపోలేదు. గూగుల్‌లో దొరికే సమాచారమంతా కచ్చితమైనది కాదు.

– డాక్టర్ ఫైరోజబేగం, డీఎంహెచ్ఓ

అక్రమ మద్యం అరికట్టాలి

సాక్షి, అమరావతి: ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్న అక్రమ మద్యాన్ని అరికట్టేలా కఠిన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధికారులను ఆదేశించారు. వెలగపూడిలోని సచివాలయంలో గురువారం ఎక్సైజ్ శాఖ సమీక్ష సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. అక్రమ మద్యాన్ని అరికట్టేందుకు నిరంతర నిఘాను పటిష్టపరచాలన్నారు. మూడో దశ కింద రాష్ట్రంలో 194 బార్లకు గురువారం లైసెన్సులు కేటాయించామన్నారు. మిగిలిన 107 బార్ల లైసెన్సుల కేటాయింపునకు త్వరలో నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. సమావేశంలో ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేశ్‌కుమార్ మీనా, డైరెక్టర్ సీహెచ్. శ్రీధర్ పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలకు ప్రత్యేక చర్యలు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో మార్చి 16 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు రాష్ట్ర విద్యాశాఖ ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. ఒక్కో జిల్లాకు 5 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసుకోవాలని ఉత్తర్వులు జారీ చేసింది. పెద్ద జిల్లాలకు ఎక్కువ, చిన్న జిల్లాలకు తక్కువగా స్క్వాడ్లను నియమించుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం ఫ్లయింగ్ స్క్వాడ్‌ల జాబితా సంఖ్య రాష్ట్రవ్యాప్తంగా 86 ఉండే విధంగా జిల్లాలకు పంపిణీ చేసింది.

కోనపై కాలుష్యం కాటు

అను'మతి' లేకుండా పారిశ్రామిక, రసాయన వ్యర్థాల డంపింగ్

- ఇతర జిల్లాల నుంచి ట్యాంకర్లతో తరలింపు
- కలుషితమవుతున్న పీబీసీ
- 23 గ్రామాల్లో తాగునీరు, పంటలకు ముప్పు!
- ప్రజా క్షేమాన్ని గాలికొదిలేసి, కాసులు దండుకుంటున్న 'తమ్ముళ్లు'

సాక్షి ప్రతినిధి, కాకినాడ: కాకినాడ జిల్లాలోని తీర ప్రాంతంలో ఎంతో సస్యశ్యామలంగా ఉండే తొండంగి మండలం కోన ప్రాంత ప్రజలు కాలుష్యం ముప్పుతో కలవరపడుతున్నారు. అటు పశ్చిమ గోదావరి, ఇటు విశాఖపట్నం జిల్లాల సరిహద్దుల నుంచి కొంత మంది స్వార్థపరులు పారిశ్రామిక, రసాయనిక వ్యర్థాలను ట్యాంకర్లతో తీసుకొచ్చి, ఈ ప్రాంతంలో పెద్ద మొత్తంలో కుమ్మరిస్తున్నారు. ఎటువంటి అనుమతీ లేకుండా ఇలా నెలల తరబడి ఇక్కడ ఆ వ్యర్థాలను పారబోస్తున్నారు. ఈ వ్యర్థాలను కుమ్మరించేందుకు వచ్చిన ఓ ట్యాంకర్ ఇటీవల ఏవీ నగరం వద్ద పిఠాపురం బ్రాంచి కెనాల్(పీబీసీ)కి అనుసంధానంగా ఉన్న పంట కాలువలో బోల్తా పడింది. దీంతో, ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ప్రాంతాన్ని కాలుష్య మయం చేస్తుండటంతో ఇక్కడి పంట భూములు, తాగునీటి వనరులు కలుషితమైపోతున్నాయని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికార పార్టీ నేతలు పైసల కోసం కక్కుర్తి పడి ఈ ట్యాంకర్లను అడ్డుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.

ఏవీ నగరం వద్ద పంట కాలువలో ఇటీవల బోల్తా పడిన రసాయన వ్యర్థాల ట్యాంకర్

50 వేల మందిపై ప్రభావం!

కోన ప్రాంత ప్రజల తాగు, సాగునీటి అవసరాలకు పిఠాపురం బ్రాంచ్ కెనాలే (పీబీసీ) దిక్కు. గొల్లప్రోలు మండలం నుంచి మల్లవరం చెరువుకు అనుసంధానంగా ఉన్న ఈ కెనాల్ నుంచి సముద్ర తీరంలోని ఏవీ నగరం, రావికంపాడు గ్రామాల మీదుగా కోదాడ ఉప్పు చెరువుకు నీటిని మళ్లిస్తున్నారు. అక్కడి నుంచి కోదాడ, శృంగవృక్షంపేట, వాకదారిపేట, గోర్సపాలెం తదితర గ్రామాల్లోని ఏడెనిమిది వేల ఎకరాలకు సాగునీరు సరఫరా చేస్తారు. ఈ ఆయకట్టుపై సుమారు 1,200 మంది రైతులు ఆధారపడి ఉన్నారు. ఏవీ నగరం శివారు కొమ్మనాపల్లిలో 2003లో అప్పటి ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ఈ రెండు గ్రామాలతో పాటు కోన ప్రాంత తాగునీటి అవసరాలను తీర్చేందుకు మంచినీటి పథకం ఏర్పాటు చేశారు. ఇక్కడి తాగునీటి స్టోరేజి ట్యాంకు ద్వారా ఏవీ నగరం, రావికంపాడు, కొమ్మనాపల్లి, కోదాడ, పెరుమాళ్లపురం పంచాయతీల్లోని సుమారు 23 గ్రామాల్లో నివసిస్తున్న దాదాపు 50 వేల మందికి నిత్యం 15 లక్షల లీటర్ల తాగునీటిని పైపులైన్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. ఇన్ని గ్రామాలకు తాగు, సాగు నీరు సరఫరా అవుతున్న ఈ ప్రాంతంలోనే రసాయనిక వ్యర్థాలను కుమ్మరించేస్తున్నారు. ఫలితంగా తమకు తాగేందుకు గుక్కెడు నీరు కూడా గగనమే అవుతుందని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇక్కడి పంట పొలాల్లో గతంలో రెండు పర్యాయాలు స్పిరిట్ పారబోశారు. ఫలితంగా పంట భూములు కలుషితమయ్యాయి. అయితే, ఈ విషయాన్ని అప్పట్లో తాము గుర్తించలేకపోయామని పీబీసీ ఆయకట్టు రైతులు చెబుతున్నారు. తరువాత దీనిపై ఫిర్యాదు చేసినా అధికారులు, పాలకులు ముడుపులు మెక్కి మిన్నకుండిపోయారని ఆరోపిస్తున్నారు.

'లక్ష'ణంగా దండుకుంటున్నారు

కోన ప్రాంతంలో పారిశ్రామిక వ్యర్థాల డంపింగ్ తెలుగు తమ్ముళ్లకు కాసుల వర్షం కురిపిస్తోంది. పంట భూములు కాలుష్య కాసారాలవుతున్నా.. అధికార టీడీపీలో నంబర్–2గా చక్రం తిప్పిన మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు స్వగ్రామం సైతం ఈ కాలుష్యం బారిన పడుతున్నా.. అధికార పార్టీ నేతలు ఏమాత్రం ఖాతరు చేయడం లేదు. దీని నిబట్టి వారు ఏ స్థాయిలో లబ్ధి పొందుతున్నారో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. వ్యర్థాల డంపింగ్‌కు వస్తున్న ఒక్కో ట్యాంకర్‌కు రూ.లక్ష నుంచి రూ.లక్షన్నర వరకూ గుంజుతున్నారనే ఆరోపణలున్నాయి. వ్యర్థాల డంపింగ్‌పై ఎవరైనా ప్రశ్నించే లోపే ఆ ట్యాంకర్లను తప్పించేస్తున్నారు. గతంలో చీకటి పడిందంటే చాలు.. రావికంపాడు రైల్వే గేటు సమీపాన ఉన్న మామిడి తోటల్లో భారీ ట్యాంకర్లతో రసాయన వ్యర్థాలు పారబోసేవారు. దీనిపై అప్పట్లో రైతులు గగ్గోలు పెట్టారు. ఎంతో సస్యశ్యామలమైన కోన ప్రాంతం తమ్ముళ్ల స్వార్థానికి ఈ విధంగా బలైపోతోంది. ఏవీ నగరం వద్ద ఇటీవల ట్యాంకర్ బోల్తా పడిన వెంటనే తెలుగు తమ్ముళ్లు గుట్టు చప్పుడు కాకుండా దానిని బయటకు తీసి, వ్యవహారాన్ని చక్కబెట్టే ప్రయత్నాలు చేశారు. అయితే, సామాజిక మాధ్యమాల్లో ఈ విషయం వైరల్ కావడంతో అధికారులు, పాలకుల తీరును రైతులు ఎండగట్టారు. ఆ సందర్భంగా రైతులను అక్కడి పోలీసులు గెంటేశారు. బాధిత రైతులకు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా మద్దతుగా నిలిచారు. రసాయన వ్యర్థాల పారబోత, బోల్తా పడిన ట్యాంకర్ ఆధారంగా సమగ్ర విచారణ జరిపి నిజాలు నిగ్గు తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు.

ట్యాంకర్ బోల్తా పడటంతో కాలువ నీటిపై తేలిన కాలుష్యం తెట్టు

రెండెకరాల పంట నష్టపోయాను

పీబీసీ పక్కన పంట కాలువలో తరచుగా రసాయన వ్యర్థాలు పారబోస్తూండటంతో సాగునీరు కలుషితమై, పక్కనే ఉన్న నా రెండెకరాల పంట దెబ్బ తింది. రెండోసారి దమ్ము చేసి వరి నాట్లు వేయించుకోవాల్సి వచ్చింది. స్పిరిట్ పంట కాలువలో పారబోస్తూండటంతో నీరు రంగు మారడంతో పాటు చుట్టుపక్కల ఉండలేనంతగా దుర్వాసన ఉంటుంది. ఈ వ్యర్థాల పారబోత పునరావృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

– సిద్దా సత్యనారాయణ, రైతు, రావికంపాడు, తొండంగి మండలం

నీరు కలుషితం కాకుండా చూడాలి



పీబీసీ వద్ద ఆరెకరాల్లో వరి సాగు చేస్తున్నాను. పీబీసీ ద్వారా కొమ్మనాపల్లి వాటర్ స్టోరేజీ ట్యాంకుకు నీటిని పంపి, అక్కడి నుంచి రావికంపాడుతో పాటు ఏవీ నగరం, కోన గ్రామాలకు తాగునీరు సరఫరా చేస్తున్నారు. రసాయన వ్యర్థాలు పారబోయడంతో పంట కాలువలోని నీరు కలుషితమవుతోంది. దీంతో, తాగునీటి సరఫరా నిలిపివేశామని అధికారులు చెబుతున్నారు. ప్రజల ఆరోగ్యం, పంటల సాగును దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రాంతంలో రసాయన వ్యర్థాలు పారబోయడాన్ని పూర్తిగా నియంత్రించాలి. – వెల్నాటి గంగారావు, రైతు, రావికంపాడు, తొండంగి మండలం

స్టోరేజీ ట్యాంకుకు, పంట పొలాలకు వెళ్లే నీరందించే పీబీసీ

సాగుబడి

శతభిష కార్తె: 6 నుంచి

'రెక్కలున్న ధాన్యం' అని పిలువబడే 'రామ్‌గల్లీ' రకం వరి. 000 ఫామ్స్ సంరక్షించే వేలాది రకాల్లో ఇదొకటి.

దేశీయ విత్తనాల సంరక్షణ ఎందుకు

ఆకర్షణీయంగా ప్యాక్ చేసి అమ్మకానికి సిద్ధం చేసిన దేశీయ రకాల బియ్యం

మన దేశం ఒకప్పుడు లక్ష రకాల స్థానిక వరి విత్తనాలకు నిలయంగా ఉండేది. నేడు కొన్ని వేల రకాలు మాత్రమే అక్కడక్కడైనా కనిపిస్తున్నాయి. ఈ నష్టం మన ఆహార రంగంపై చూపే ప్రభావాన్ని అర్థం చేసుకోవటం ఎలా? ఎలాగంటే.. ఈ రకాలను పునరుద్ధరించటమే! దేశీయ విత్తన పరిరక్షణే పనిగా పెట్టుకున్న రైతులు చేస్తున్న పనిని గమనిస్తే అర్థమవుతుంది. వేగంగా వేడెక్కుతున్న ప్రస్తుత ప్రపంచంలో వేలాది దేశీ వరి రకాలను మాత్రమే కాదు టొమాటోలు, మిరప వంటి ఎన్నో కూరగాయలు, పప్పుధాన్యాలు, నూనెగింజల దేశీ వంగడాలను '000 ఫారమ్స్' అనే ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ సంరక్షిస్తోంది. సాగు చేసిన దేశీ వరి రకాలను సొంత మిల్లులో మరపట్టించి విక్రయిస్తోంది. గుజరాత్, మహారాష్ట్ర రాష్ట్రాల్లో రైతులతో, ముఖ్యంగా గిరిజన మహిళా రైతులతో కలసి చేస్తున్న దేశీ విత్తన సంరక్షణోద్యమ వివరాలేమిటో చూద్దాం...

పారిశ్రామిక వ్యవసాయంలో భాగమైన హైబ్రిడైజేషన్ వల్ల కోల్పోయిన పురాతన వారసత్వ పంటల రకాలను మన వ్యవసాయక సమాజం చాలా వరకు కోల్పోయింది. వీటిని వెతికి, తిరిగి పంట పొలాల్లోకి, మన ఆహారంలో తీసుకురావడానికి దేశవ్యాప్తంగా చాలా సంస్థలు కృషి చేస్తున్నాయి. పశ్చిమ కనుమల్లోని గిరిజన కుగ్రామాల్లో 000 ఫామ్స్ అనే ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ(ఎఫ్‌పీసీ) ఆదివాసీ రైతులతో కలిసి విశేష కృషి చేస్తోంది. 2017 నుంచి వారు విత్తన బ్యాంకులను ఏర్పాటు చేయటం ద్వారా కనుమరుగవుతున్న వేలాది రకాలను సంరక్షించారు. ఈ ఎఫ్‌పీసీ సభ్యులైన రైతులు తమ వ్యవసాయ భూమిలో కొంత భాగాన్ని పంటల జీవవైవిధ్య సంరక్షణ కోసం అంకితం చేస్తుండటంతో వేలాది రకాలను పునరుజ్జీవింపజేయటం సాధ్యపడింది.

1960ల నుంచి హరిత విప్లవంతో పాటు ఆధునిక విత్తనాలు రావటం మొదలైంది. దీంతో దేశం అంతటా వ్యవసాయ భూముల్లోని పంటల వైవిధ్యం గణనీయంగా ప్రభావితమైంది. ముఖ్యంగా వరిలో అధిక దిగుబడినిచ్చే ప్రత్యామ్నాయ రకాలను ప్రవేశపెట్టడం వల్ల ధాన్యం ఉత్పత్తి పెరిగినప్పటికీ, అది స్థానిక విత్తనాల సాగును దెబ్బతీసింది. ఫలితంగా, ఈ వాతావరణంలో శతాబ్దాలుగా పరిణామం చెంది, మైక్రో క్లైమేట్‌లకు బాగా సరిపోయే లక్ష రకాల దేశీయ వరి, తదితర పంట రకాల్లో చాలా వరకు కనుమరుగయ్యాయి.

ఈ కాలంలో అమలైన విధానాలు కూడా ప్రతికూల పర్యావరణ, సామాజిక పరిణామాలకు దారితీశాయి. కొద్ది రకాలకే సాగు పరిమితమైంది. నేల ఆరోగ్యం, భూగర్భ జలాల నాణ్యత గణనీయంగా క్షీణించాయి. వ్యవసాయ పర్యావరణ వ్యవస్థలు వాతావరణ కుదుపులకు ఎక్కువగా గురయ్యాయి. కాలక్రమేణా, వ్యవసాయదారులు విత్తనం కోసం మార్కెట్లపై ఎక్కువగా ఆధారపడటం ప్రారంభమైంది. ఈ క్రమంలో పాత పంట విత్తనాలు మరుగున పడి పోయాయి.

ఈ సమస్యను గుర్తించి 'కమ్యూనిటీ సీడ్ బ్యాంకులు ఏర్పాటు చేయటంతో పంటల వైవిధ్యం తిరిగి రైతుల చేతుల్లోకి వచ్చింది. ఇది చాలా స్థానికీకరించిన వ్యవస్థ అని 000 ఫామ్స్ సహ వ్యవస్థాపకుడు శైలేష్ అవతే 'ది లోకావోర్' ప్రతినిధితో అన్నారు. 'కాబట్టి మారుతున్న వాతావరణంలో దేశీయ విత్తన సంరక్షణ మరింత ముఖ్యమైనదిగా మారుతోంది' అన్నారాయన.

4357 దేశీయ వరి రకాలు!

గత తొమ్మిది సంవత్సరాలుగా 000 ఫామ్స్ ఎఫ్‌పీవో ఏర్పాటు చేసిన దేశీయ విత్తన బ్యాంకుల ద్వారా 4,357 కంటే ఎక్కువ అరుదైన, అంతరించే దశలో ఉన్న వారసత్వ వరి రకాల సంరక్షణ జరిగింది. ఈ రకాలు మారుతున్న వాతావరణానికి అనుగుణంగా ఉంటాయి. దిగుబడిని మెరుగుపరుస్తాయి. జీవవైవిధ్యం, పోషకాహార భద్రతను మెరుగుపరుస్తాయి. రైతుల స్వయంప్రతిపత్తిని పెంచుతాయి. మార్కెట్లపై వారు ఆధారపడటాన్ని తగ్గిస్తాయి.

రైతులకు వాటిని పూర్తిగా ఉచితంగా పంపిణీ చేయటం ద్వారా విత్తన సార్వభౌమత్వాన్ని చాటుతున్నారు.

సంరక్షించిన దేశీయ విత్తన రకాలు

- 4,357 వరి రకాలు
- 747 మొక్కజొన్న రకాలు
- 465 గోధుమ రకాలు
- 240 చిక్కుళ్లు రకాలు
- 142 బెండకాయ రకాలు
- 120 తీగజాతి కూరగాయ రకాలు
- 94 పప్పుధాన్యాల రకాలు
- 90 మిరప రకాలు
- 82 టమోటా రకాలు
- 80 పొట్లకాయ, స్క్వాష్ రకాలు
- 80 వంకాయ రకాలు
- 78 పాద చిక్కుడు రకాలు
- 63 బీన్ రకాలు
- 60 జొన్న రకాలు
- 55 నూనె గింజల రకాలు
- 33 శనగ రకాలు
- 32 పొట్టి పింజ దేశీ పత్తి రకాలు
- 28 రాగుల రకాలు
- 22 బఠానీ రకాలు
- 21 చిరుధాన్యాలు (స్మాల్ మిల్లెట్స్)
- 20 దుంప రకాలు
- 16 పెసర రకాలు
- 8 బార్లీ
- 6 పసుపు, అల్లం రకాలు
- 3 జాబ్స్ టియర్స్ చిరుధాన్య రకాలు
- 5 ఓట్స్ రకాలు
- 4 సజ్జ రకాలు
- 3 బక్ వీట్ రకాలు

2017 నుంచి 000 ఫామ్స్ విస్తరిస్తూ మహారాష్ట్ర, గుజరాత్, ఒడిశా, అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, పశ్చిమ బెంగాల్‌లో పనిచేస్తోంది. 4,357 స్థానిక పురాతన వరి వంగడాలను సేకరించింది. వీటిని తమ పొలాల్లో మడుల్లో రైతులు పండిస్తున్నారు. తర్వాత సీజన్‌లో ఇతర రైతులకు ఈ విత్తనాలు పంచుతున్నారు.

గుజరాత్ చోటా ఉదేపూర్‌లో ఎన్నో దేశీయ వరి రకాలను సాగు చేస్తున్న సీడ్ కన్సర్వేషన్ ప్లాట్ ఇది. వరి మెట్ట పంట కూడా అని రుజువు చేయటానికి 000 ఫామ్స్ ఎఫ్‌పీఓ వర్షపాతం తక్కువగా ఉన్న ప్రాంతంలో గిరిజన రైతుల సంప్రదాయ వ్యవసాయ పద్ధతుల ద్వారా సాగు చేయించటం విశేషం.

కురువై రైస్ (1)

రక్తశాలి (2)

రైతులకు ఎఫ్‌పీఓ ఉచితంగా కొద్దిపాటి విత్తనాలను పంపిణీ చేస్తున్నది. వారు ఆ విత్తనాలతో పంట పండించి విత్తనోత్పత్తి చేస్తారు. ఇక్కడ చిత్రంలో రెండు ఎర్ర వరి రకాలు ఉన్నాయి: అరువదహం కురువై రైస్ (1), రక్తశాలి (2).

గుజరాత్‌లోని చోటా ఉదేపూర్‌లోని దేశీ వరి రకాల సంరక్షణ ప్లాట్లలో విత్తనాలు వేస్తున్న స్థానిక మహిళా రైతులు.

మహారాష్ట్రలోని కల్సుబాయి వన్యప్రాణుల అభయారణ్యంలో వరి నాట్లు

గుజరాత్‌లోని చోటా ఉదేపూర్‌లో దేశీయ వరి రకాల సంరక్షణ కోసం చిన్న, చిన్న మడుల్లో సాగు చేస్తున్న దృశ్యం

నాట్లు వేస్తున్న రథ్వా, మహాదేవ్ కోలి గిరిజనులు

'కట్టుయానం' తమిళనాడుకు చెందిన ఎర్ర బియ్యం. 'కట్టుయానం' అంటే తమిళంలో 'అడవి ఏనుగు' అని అర్థం. ఇది 7–8 అడుగుల ఎత్తు వరకు ఆకట్టుకునేలా పెరుగుతుంది. పొలంలో ఏనుగును దాచగలిగేంత ఎత్తు పెరుగుతుంది కాబట్టి ఆ పేరు వచ్చింది.

(1) కృష్ణ సాల్

(2) బోకుల్ బోరా, సుకల్య, రామ్‌గల్లీ, రక్తశాలి, తుల్స్య

గిరిజన రైతులతో 000 ఫామ్స్ సంస్థ సాగు చేయిస్తున్న వరి రకాలు కృష్ణ సాల్ (1), (2) బోకుల్ బోరా, సుకల్య, రామ్‌గల్లీ, రక్తశాలి, తుల్స్య

జన్యు స్వచ్ఛతను కాపాడుకోవడానికి వరి రకాల మార్ఫలాజికల్ రీడింగ్‌లను సేకరిస్తారు. వరదలు, కరువులు, వాతావరణ అస్థిరతలకు తట్టుకునే లక్షణాలను పరపరాగ సంపర్కం కారణంగా దేశీయ రకాలు కోల్పోకుండా చూడటానికి ఈ పరీక్ష ఉపయోగపడుతుంది.

రత్వా గిరిజన మహిళా రైతులు పైరు పెరుగుతున్న దశలో కొలతలు నమోదు చేస్తారు. ప్రతి సంవత్సరం 000 ఫామ్స్ రైతులు సుమారు రెండు లక్షల జన్యు రికార్డులను నమోదు చేస్తారు.

గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో 000 ఫామ్స్ ఎఫ్‌పీఓ సభ్యులైన మహిళా రైతులే రైస్ మిల్లు నడుపుతున్నారు.

– నిర్వహణ:
పంతంగి రాంబాబు
సాక్షి సాగుబడి డెస్క్

సేంద్రియంపై సందేహాలా?

ప్రపంచవ్యాప్తంగా వంద దేశాల్లో విస్తరించిన సేంద్రియ వ్యవసాయ సంస్థలతో కూడిన నెట్‌వర్క్ ఐఫోమ్- ఆర్గానిక్స్ ఇంటర్నేషనల్. జర్మనీలోని బాన్ కేంద్రంగా 1972 నుంచి పనిచేస్తోంది. 700 పైచిలుకు అనుబంధ సంస్థలకు సేంద్రియ సంబంధిత అంశాలపై చోదక శక్తిగా ఉంది. సేంద్రియ వ్యవసాయం, మార్కెటింగ్ తదితర అంశాలపై ఆర్గానిక్స్ ఇంటర్నేషనల్ నిపుణులు ఏమంటున్నారంటే..?

● సేంద్రియ వ్యవసాయం ప్రయోజనాలేంటి?
నేల సారాన్ని పెంపొందించడం, పరిశుభ్రమైన నీటిని అందుబాటులోకి తేవటం, జీవవైవిధ్యం కోసం పెట్టుబడి పెట్టడం, మట్టిలో సేంద్రియ పదార్థాన్ని స్థిరీకరించడం ద్వారా వాతావరణ మార్పును తగ్గించడం. నెదర్లాండ్స్‌లో డెలాయిట్ నిర్వహించిన ఇటీవలి అధ్యయనం ప్రకారం.. రైతులందరినీ 100% సేంద్రియ సాగుకు మళ్లిస్తే పన్ను చెల్లింపుదారులు సంవత్సరానికి 1000 కోట్ల యూరోలు ఆదా చేయవచ్చని లెక్కగట్టింది. మరొక అధ్యయనం ప్రకారం.. వ్యవసాయాన్ని సేంద్రియం వైపు మళ్లిస్తే సరఫరా గొలుసులను ప్రమాదం నుంచి రక్షించవచ్చు. ఆహార భద్రతకు దోహదపడుతుంది.

● సేంద్రియం ప్రపంచాన్ని పోషించలేదనే విషయం నిజమేనా?
రసాయనిక వ్యవసాయంలో ఉత్పాదకత స్తబ్దుగా ఉండటంతో పాటు చాలా సవాళ్లు ఉన్నాయి. పంటల మార్పిడి పాటిస్తూ సేంద్రియ సాగు చేస్తే సాధారణ సాగుకు దీటుగా దిగుబడి వస్తుందని కెన్యాలోని చుకా, కందరాలలో జరిగిన దీర్ఘకాలిక అధ్యయనాలు నిరూపించాయి. బొలీవియాలోని అగ్రోఫారెస్ట్రీ కోకో పొలాల్లోనూ ఇది రుజువైంది.

● సేంద్రియ ఆహారం పర్యావరణానికి మేలేనా?
సేంద్రియ సాగు పద్ధతుల వల్ల కలిగే పర్యావరణ ప్రయోజనాలు శాస్త్రీయ గణాంకాల ద్వారా ధృవీకరించబడ్డాయి. మల్చింగ్ వంటి సేంద్రియ పద్ధతులు భూమిని క్షీణింపజేయకుండా కాపాడుతాయి. మంచి దిగుబడిని ఇస్తాయని తేలింది. ఇంధన వినియోగం తగ్గి, నేల సారం పెరిగి పర్యావరణంపై సానుకూల ప్రభావం ఉంటుందని గణాంకాలు నిర్ధారిస్తున్నాయి.

● సేంద్రియ ఆహారం ఖరీదైనది. అందుబాటులో లేదన్నది నిజమేనా?
అమెరికా వాసుల (జనవరి 2025) అభిప్రాయం ప్రకారం సేంద్రియ ఉత్పత్తులు సాధారణ ఉత్పత్తుల కంటే సగటున 52% ఖరీదైనవి. ఒక ప్రాంతంలో రైతులందరినీ స్థానిక పంటలను, సీజన్‌కు అనువైన పంటలను సేంద్రియంగా పండించటాన్ని ప్రోత్సహిస్తే ప్రజలకు సేంద్రియ ఆహారం అందుబాటులోకి వస్తుంది. సరసమైన ధరకే అందించవచ్చు. స్థానికంగా పండించిన పంటలను స్థానికంగానే ప్రాసెసింగ్ చేసి అమ్మితే.. గ్రామీణ మార్కెట్లలో సేంద్రియ ఆహారం మరింత అందుబాటులోకి వస్తుంది. ఈ దిశగా ప్రయత్నం జరగాలి.

● సేంద్రీయ ఉత్పత్తుల ప్రభావం ఆరోగ్యంపై ఎలా ఉంటుంది?
ఆరోగ్యంపై సానుకూల ప్రభావం ఉంటుందనటానికి బలమైన ఆధారాలున్నాయి. సేంద్రియ ఆహార ఆరోగ్య ప్రయోజనాలను వినియోగదారులు, శాస్త్రవేత్తలు ఇద్దరూ గుర్తించారు. యూరోపియన్ ఫుడ్ సేఫ్టీ ఏజెన్సీ అధ్యయనం ప్రకారం.. సాధారణ ఆపిల్ పండ్ల కంటే సేంద్రియ ఆపిల్‌లు 19% అదనంగా ఆరోగ్యకరమైనవని తేలింది. నేషనల్ పెస్టిసైడ్ అబ్జర్వర్ సమాచారం ప్రకారం సేంద్రియ ఆహారానికి మారటం వల్ల మూత్రంలో గడ్డి మందు గ్లైఫోసేట్ అవశేషాలు గణనీయంగా తగ్గుతాయి.

బిజినెస్ రీల్

అభి ఎగ్స్ రూ. 100 కోట్ల టర్నోవరు లక్ష్యం..

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడం, పోర్ట్‌ఫోలియోను విస్తరించడం తదితర అంశాల దన్నుతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రెట్టింపు స్థాయిలో రూ. 100 కోట్ల ఆదాయాన్ని అంచనా వేస్తున్నట్లు అభి ఎగ్స్ సహ వ్యవస్థాపకుడు ఎస్‌వివి దొర రెడ్డి తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం ఇది దాదాపు రూ. 47 కోట్లుగా ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం రోజువారీ ఉత్పత్తి సామర్థ్యం 18–20 లక్షల గుడ్లుగా ఉంటోందని ఆయన చెప్పారు. వివిధ ఫార్మాట్ల ద్వారా 50 నగరాలవ్యాప్తంగా ఉత్పత్తులను విక్రయిస్తున్నట్లు దొర రెడ్డి తెలిపారు. కొత్తగా దక్షిణాసియా, మధ్య ప్రాచ్య దేశాలకు ఎగుమతుల ప్రారంభించే ప్రణాళికలు ఉన్నట్లు వివరించారు. 2020లో ప్రారంభమైన అభి ఎగ్స్‌కి ఆంధ్రప్రదేశ్‌లోని రావులపాలెంలో 20 ఎకరాల విస్తీర్ణంలో పౌల్ట్రీ ఫారం ఉంది.

జీఆర్‌టీ జ్యువెలర్స్ 'సిల్వర్ కలెక్షన్ ఎగ్జిబిషన్ అండ్ సేల్'

GRT JEWELLERS

హైదరాబాద్: జీఆర్‌టీ జ్యువెలర్స్ 'సిల్వర్ కలెక్షన్ ఎగ్జిబిషన్ అండ్ సేల్' పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తోంది. స్వచ్ఛమైన 92.5 సిల్వర్ కలెక్షన్లను ప్రదర్శిస్తూ, కస్టమర్లకు విభిన్న రకాల వెండి ఆభరణాలను కస్టమర్లకు అందించడమే లక్ష్యంగా ఈవెంట్‌ను ఏర్పాటు చేసింది. స్టైలిష్ సిల్వర్ ఆభరణాలు, సొగసైన డిన్నర్ సెట్లు, హస్తకళా రూపొందించిన పూజా సెట్లతో సహా విస్తృత శ్రేణి వెండి వస్తువులు అందుబాటులో ఉన్నాయి. ఈ ఎగ్జిబిషన్ సేల్‌లో కొన్ని షరతులకు లోబడి, వెండి వస్తువుల తరుగుపై 25% తగ్గింపు, వెండి ఆభరణాల ఎంఆర్‌పీపై 10% డిస్కౌంటు పొందవచ్చు. ఇప్పటికే మొదలైన ఈ ప్రదర్శన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో ఫిబ్రవరి 15 వరకు జరుగుతోంది. ''ఇంటి శుభకార్యాలు, వేడుకుల సందర్భాల్లో వెండి ప్లేట్లు, పాత్రలు, పూజా వస్తువులు కొనడం మన సంప్రదాయంలో భాగం. ఈ విశ్వాసాన్ని గౌరవిస్తూ., కస్టమర్ల సౌలభ్యం కోసం ప్రత్యేక వెండి వస్తువులను షోరూమ్‌లో ప్రదర్శించి అందించడం ఆనందంగా ఉంది'' అని జీఆర్‌టీ జ్యువెలర్స్ మేనేజింగ్ డైరెక్టర్ జీ.ఆర్. 'ఆనంద్' అనంత పద్మనాభన్ తెలిపారు.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

6-2-2026

విశాఖ	490–00
చిత్తూరు	563–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	480–00
విజయవాడ	505–00
రిటైల్ ధర (డజను)	5.50
హైదరాబాద్	490–00
వరంగల్	492–00
రిటైల్ ధర	75.00

నిఫ్టీ 50

టాప్ 5 గెయినర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
TRENT	4,132.00	2.98
MAXHEALTH	1,038.00	1.22
TATASTEEL	197.6	1.13
JSWSTEEL	1,241.00	1.04
GRASIM	2,871.10	0.92

నిఫ్టీ 50

టాప్ 5 లూజర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
HINDALCO	936	-3
ETERNAL	287.05	-2.41
BHARTIARTL	1,992.20	-1.66
BEL	432.5	-1.53
ITC	310.1	-1.19

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	8,582
ఎన్ఎస్ఈ	1,14,316
ఎన్ఎస్ఈ(డెరివేటివ్స్)	1,41,458
ఎఫ్ఐఐ	- 2,151
డీఐఐ	+ 1,130

ముడిచమురు... (బ్యారెల్)

నైమెక్స్ లైట్ స్వీట్	63.70 (రాత్రి 11.30కు)	$ 65.14 (క్రితం ముగింపు)
బ్రెంట్	67.91 (రాత్రి 11.30కు)	$ 69.46 (క్రితం ముగింపు)

ఆఫీస్ మార్కెట్‌కు అడ్డా.. హైదరాబాద్

- ఏటేటా పెరుగుతున్న డిమాండ్
- కొత్తగా 19 మిలియన్ ఎస్‌ఎఫ్‌టీ వసతులు
- ఏడాది కాలంలో అందుబాటులోకి
- వీటిల్లో పావు వంతుకు ఇప్పటికే లీజు
- ఇక్రా నివేదిక వెల్లడి

హైదరాబాద్: ఆఫీస్ మార్కెట్‌కు ఆకర్షణీయ కేంద్రంగా హైదరాబాద్ మారుతోంది. స్థిరమైన డిమాండ్, ఆఫీస్ వసతుల ఖాళీలు తగ్గుతుండడం, అద్దె ధరల్లో స్థిరమైన పెరుగుదులతో హైదరాబాద్ ఆఫీస్ మార్కెట్ తదుపరి వృద్ధి దశలోకి అడుగుపెట్టినట్టు రేటింగ్ సంస్థ ఇక్రా తెలిపింది. 2025–26లో చివరి త్రైమాసికం (2026 జనవరి–మార్చి) నుంచి 2026–27 ఆర్థిక సంవత్సరం చివరికి కొత్తగా 18–19 మిలియన్ చదరపు అడుగుల (ఎస్‌ఎఫ్‌టీ) గ్రేడ్–ఏ ఆఫీస్ వసతులు అందుబాటులోకి వస్తాయని అంచనా వేసింది. ఇందులో పావు వంతు (23 శాతం) వసతులకు లీజింగ్ ఒప్పందాలు ఇప్పటికే కుదిరినట్టు తెలిపింది. అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితుల్లోనూ హైదరాబాద్ ఆఫీస్ వసతుల పట్ల కిరాయిదారుల్లో స్థిరమైన విశ్వాసానికి దీన్ని నిదర్శనంగా పేర్కొంది.

లీజింగ్ భళా..

2025–26లో మొదటి తొమ్మిది నెలల్లో హైదరాబాద్‌తోపాటు దేశవ్యాప్తంగా ఆఫీస్ వసతుల మార్కెట్ బలమైన పనితీరు చూపించింది. ఈ కాలంలో హైదరాబాద్ మార్కెట్లో 8.4 మిలియన్ ఎస్‌ఎఫ్‌టీ గ్రేడ్–ఏ స్పేస్ అదనంగా అందుబాటులోకి వచ్చింది. ఇక ఆఫీస్ వసతుల నికర స్వీకరణ 8.5 మిలియన్ ఎస్‌ఎఫ్‌టీగా ఉందని ఇక్రా తెలిపింది. ముఖ్యంగా ఐటీ–బీపీఎం, బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ) సంస్థల నుంచి డిమాండ్ నెలకొంది. దీంతో 2025 డిసెంబర్ నాటికి ఖాళీ వసతులు 17 శాతానికి తగ్గాయి. 2024 మార్చి నాటికి ఖాళీలు 18.2 శాతంగా ఉండడం గమనార్హం. కొత్త వసతులు అందుబాటులోకి వచ్చినా కానీ ఆఫీస్ స్పేస్ మార్కెట్ మూలాలు బలంగా ఉన్నట్టు, వసతుల భర్తీ రేటు 2027 మార్చి నాటికి 82.5–83 శాతానికి పెరుగుతుందని ఇక్రా అంచనా వేసింది.

ఆఫీస్ మార్కెట్లో కింగ్..

దేశవ్యాప్తంగా టాప్–6 నగరాల్లోని గ్రేడ్–ఏ ఆఫీస్ వసతుల్లో హైదరాబాద్ మార్కెట్ గత ఐదేళ్లలో వేగవంతమైన విస్తరణ చూసినట్టు ఇక్రా నివేదిక ఆధారంగా తెలుస్తోంది. పోటీ మార్కెట్లలో వసతులు ఏటా 7 శాతం మేర పెరిగితే, హైదరాబాద్‌లో 14 శాతం అధికమవుతూ వచ్చాయి. టాప్–6 నగరాల్లోని వసతుల్లో హైదరాబాద్ ఆఫీస్ మార్కెట్ వాటా 2021 మార్చి నాటికి 13 శాతంగా ఉంటే, 2025 డిసెంబర్ నాటికి 16 శాతానికి చేరింది. హైటెక్ సిటీ/మాదాపూర్, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాల్లోని ఆఫీస్ వసతులు నగరంలోని మొత్తం ఆఫీస్ స్పేస్ సరఫరాలో 63 శాతం వాటా కలిగి, సరఫరాకు కీలకంగా ఉన్నాయి. హైటెక్ సిటీలో 2026–27లో పరిమిత సరఫరానే ఉండే పరిస్థితుల్లో ఇక్కడ ఖాళీలు తక్కువగానే ఉండొచ్చని.. అయితే గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఖాళీలు స్థిరంగా ఉండొచ్చని ఇక్రా పేర్కొంది. లీజు ధరలు క్రమంగా పెరుగుతున్నాయంటూ, ఈ మూడు సూక్ష్మ మార్కెట్లలో గత ఐదేళ్లలో ఏటా 3–4 శాతం చొప్పున పెరుగుతూ వచ్చాయని ఇక్రా నివేదిక వెల్లడించింది. 2025–26 క్యూ4 నుంచి 2026–27 వరకు ఇదే స్థాయిలో లీజు ధరలు పెరుగుతాయని అంచనా వేసింది. స్థిరమైన డిమాండ్, బలమైన లీజింగ్ కార్యకలాపాలు మధ్య కాలానికి హైదరాబాద్ ఆఫీస్ మార్కెట్‌కు మద్దతుగా నిలుస్తాయని పేర్కొంది.

లాజిస్టిక్స్ రంగంలో 47 లక్షల ఉద్యోగ అవకాశాలు

- నైపుణ్య కల్పన సంస్కరణలు అవసరం
- లాజిస్టిక్స్ రంగ నైపుణ్య మండలి అంచనా

న్యూఢిల్లీ: దేశ లాజిస్టిక్స్ రంగంలో 2030 నాటికి అదనంగా 47 లక్షల మంది సిబ్బంది అవసరం అవుతారని లాజిస్టిక్స్ రంగ నైపుణ్య మండలి సీఈవో రవికాంత్ యమర్తి అన్నారు. రవాణా, గోదాములు, సరఫరా వ్యవస్థ వ్యాప్తంగా సిబ్బంది అవసరం ఉంటుందన్నారు. ఈ తక్షణ, పెరుగుతున్న డిమాండ్‌ను అధిగమించేందుకు నైపుణ్యాల కల్పనకు సంబంధించి భారీ సంస్కరణలు అవసరమని పేర్కొన్నారు. లాజిస్టిక్స్ రంగంలో నియామకాలు బలంగా ఉన్నాయంటూ, 2025 ద్వితీయ ఆరు నెలల్లో 10.8 శాతం పెరిగినట్టు చెప్పారు. పరిశ్రమ విస్తరిస్తున్న కొద్దీ ఎన్నో ఖాళీలు భర్తీ అవుతుండడాన్ని ఇది తెలియజేస్తోందన్నారు. ముంబైలో జరిగిన లాజిమ్యాట్ ఇండియా 2026 ఆరంభ కార్యక్రమంలో భాగంగా రవికాంత్ మాట్లాడారు. నైపుణ్యాల అంతరాన్ని అధిగమించేందుకు లాజిమ్యాట్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 350 అంతర్జాతీయ బ్రాండ్లు పాల్గొంటున్నాయి. లాజిస్టిక్స్ ఆవిష్కరణలు, సహకారం పరంగా అంతర్జాతీయ కేంద్రంగా భారత్ ప్రాధాన్యం పెరుగుతున్నట్టు ల్యాండెస్ మెస్సే స్టగర్ట్ జీఎంబీహెచ్ అండ్ కేజీ వైస్ ప్రెసిడెంట్ బెర్న్‌హర్డ్ ముల్లర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. లాజిస్టిక్స్ రంగంలో మరింత మంది మహిళలు భాగస్వాములు అయినప్పుడు లాజిస్టిక్స్ రంగ వృద్ధి మరింత వేగాన్ని సంతరించుకుంటుందని డైరెక్టర్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ శ్యామ్ జగన్నాథన్ అభిప్రాయపడ్డారు.

భారత్‌లో 'ఐకియా'కు మరిన్ని నష్టాలు

2024–25లో రూ.1,325 కోట్లు

న్యూఢిల్లీ: స్వీడన్‌కు చెందిన ఫర్నిచర్, గృహ ఫర్నిషింగ్ రిటైల్ కంపెనీ 'ఐకియా' ఇండియా ప్రైవేటు లిమిటెడ్‌కు భారత్‌లో నష్టాలు మరింత అధికమయ్యాయి. 2024–25 సంవత్సరానికి రూ.1,325 కోట్ల నష్టాన్ని ప్రకటించింది. విక్రయాల ద్వారా ఆదాయం 3.33 శాతం తగ్గి రూ.1,749 కోట్లకు పరిమితమైంది. ఈ సంస్థ అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో (2023–24) రూ.1,810 కోట్ల ఆదాయంపై రూ.1,299 కోట్ల నష్టాన్ని నమోదు చేసింది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఒకవైపు భారీ నష్టం ఎదురవుతున్నా కానీ, గత ఆర్థిక సంవత్సరంలో ప్రకటనలపై 14 శాతం అధికంగా రూ.224 కోట్లు ఖర్చు చేసింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో ఈ రూపంలో చేసిన వ్యయం రూ.196 కోట్లు, ఐకియా ఇండియా రుణ భారం రూ.8,335 కోట్లకు పెరిగింది. 2024 మార్చి నాటికి రుణ భారం రూ.7,060 కోట్లుగానే ఉంది.

సాఫీగానే రుణ సమీకరణ

- ప్రైవేటు రంగానికి తగినంత నిధుల లభ్యత
- ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి ఠాకూర్

న్యూఢిల్లీ: వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2026–27) రూ.17.2 లక్షల కోట్ల రుణ సమీకరణను ప్రభుత్వం ఎలాంటి ఇబ్బందుల్లేకుండానే పూర్తి చేస్తుందని.. ప్రైవేటు రంగానికి తగినంత నిధుల లభ్యత ఉండేలా చూస్తుందని కేంద్ర ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి అనురాధా ఠాకూర్ స్పష్టం చేశారు. ''ప్రభుత్వం సమీకరించే రుణాల్లో రూ.5.5 లక్షల కోట్లు గత రుణాల చెల్లింపుల కోసమే. కనుక నికర రుణ సమీకరణ అంతకుముందు ఏడాది స్థాయిలోనే రూ.11.73 లక్షల కోట్లుగానే ఉంటుంది. ఇది పెదమొత్తమే. అదే సమయంలో పెద్ద సంఖ్యలో బాండ్ల గడువు ముగింపునకు వస్తోంది'' అని ఠాకూర్ వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.14.82 లక్షల కోట్ల రుణ సమీకరణ లక్ష్యాన్ని బడ్జెట్‌లో ప్రకటించగా, ఇది రూ.14.61 లక్షల కోట్లకు పరిమితం కావొచ్చన్నది తాజా అంచనా. డేటెడ్ సెక్యూరిటీల ద్వారా మార్కెట్ నుంచి ప్రభుత్వం నిధులు సమీకరించనుంది. దీనివల్ల మార్కెట్లో నిధుల లభ్యత తగ్గి, ఈల్డ్స్ పెరుగుతాయన్న ఆందోళనల నేపథ్యంలో ఠాకూర్ ఈ వివరణ ఇవ్వడం గమనార్హం.

ఐటీ కంటే అర్బన్ కంపెనీలో అధిక ఆదాయం!

- ఒక్కో భాగస్వామికి నెలవారీ రూ.28,322
- కొందరికి రూ.51,673 వరకు ఆదాయం

న్యూఢిల్లీ: ఐటీ రంగంలో ఆరంభ స్థాయి ఉద్యోగుల వేతనాలకు సమానమైన, కొన్ని సందర్భాల్లో అంతకంటే అధిక ఆదాయాన్ని తమ ప్లాట్‌ఫామ్‌పై గిగ్‌వర్కర్లు (తాత్కాలిక కార్మికులు, నిపుణులు) పొందుతున్నారని అర్బన్ కంపెనీ తెలిపింది. అర్బన్ కంపెనీతో భాగస్వాములైన నిపుణులు సగటున ప్రతినెలా రూ.28,322 చొప్పున ఆర్జిస్తున్నారని పేర్కొంది. బహిరంగంగా అందుబాటులో ఉన్న పరిశ్రమ డేటా, గ్లాస్‌డోర్ అంచనాల ఆధారంగా ఈ విషయాలు వెల్లడిస్తున్నట్టు పేర్కొంది. ఈ డేటా ఆధారంగా ఐటీ, ఐటీఈఎస్ రంగంలో ఆరంభ స్థాయి వార్షిక వేతనం రూ.4లక్షలుగా ఉన్నట్టు తెలిపింది. ఈ పోలికలు సూచనాత్మకమేనని, సందర్భానుసారం పేర్కొంటున్నట్టు స్పష్టం చేసింది. తమ ప్లాట్‌ఫామ్‌లపై కొందరు అత్యధికంగా రూ.51,673 వరకు నెలవారీ ఆర్జిస్తున్నట్టు, ఐటీ రంగం ఆరంభ స్థాయి వేతనం కంటే 60 శాతం అధికమని అర్బన్ కంపెనీ తెలిపింది. తన ప్లాట్‌ఫామ్‌పై టాప్–20 సేవల నిపుణులు నెలవారీ సగటున రూ.42,418 చొప్పున.. టాప్–10 శాతం మంది రూ.47,471 చొప్పున, టాప్–5 శాతం మంది రూ.51,673 చొప్పున ఆదాయం పొందుతున్నట్టు వెల్లడించింది. ఒక్కో భాగస్వామి ప్రతి నెలా 91 గంటల సమయాన్ని వెచ్చిస్తున్నట్టు పేర్కొంది. ఈ ప్రకారం ప్రతి గంటకు రూ.313 వరకు ఆదాయం లభిస్తోందంటూ.. చట్టపరంగా కనీస వేతనం కంటే ఎక్కువని పేర్కొంది.

ఒప్పో నుంచి రెనో15సీ స్మార్ట్‌ఫోన్

ధర రూ. 34,999 నుంచి ప్రారంభం

న్యూఢిల్లీ: స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ ఒప్పో ఇండియా తాజాగా రెనో 15సీ ఫోన్‌ని ఆవిష్కరించింది. ట్రావెలర్లు, క్రియేటర్లు, ఫొటోగ్రఫీపై మక్కువ గల వారి కోసం దీన్ని తెచ్చినట్లు తెలిపింది. ఇందులో 7000 ఎంఏహెచ్ బ్యాటరీ, 80వాట్స్ సూపర్‌వూక్ ఫాస్ట్ చార్జింగ్, 6.57 అంగుళాల అమోలెడ్ డిస్‌ప్లే, 50 ఎంపీ అల్ట్రా క్లియర్ మెయిన్ కెమెరా, తదితర ఫీచర్లు ఉన్నాయి. ధర రూ. 34,999 నుంచి ప్రారంభమవుతుంది.

ఏసీసీ బ్యాటరీలకు భారీగా డిమాండ్

- 2040 మధ్య నాటికి 700 జీడబ్ల్యూహెచ్ స్థాయికి వృద్ధి
- ఐఈఎస్ఏ నివేదిక అంచనా

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: దేశీయంగా అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్ (ఏసీసీ) బ్యాటరీలకు డిమాండ్ గణనీయంగా పెరుగుతోంది. 2025లో ఇది 28 జీడబ్ల్యూహెచ్ (గిగావాట్‌అవర్)గా ఉండగా 2040 మధ్య నాటికి 700 జీడబ్ల్యూహెచ్ స్థాయికి చేరనుంది. ఇండియా బ్యాటరీ మాన్యుఫాక్చరింగ్, సప్లై చెయిన్ (ఐబీఎంఎస్‌సీఎస్) సదస్సు సందర్భంగా ఇండియా ఎనర్జీ స్టోరేజ్ అలయన్స్ విడుదల చేసిన నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం 2025లో మొత్తం బ్యాటరీల డిమాండ్‌లో ఎలక్ట్రిక్ వాహనాల వాటా దాదాపు 60 శాతంగా ఉండగా, 2047 నాటికి 74–77 శాతానికి పెరగొచ్చని అంచనా. 2035 నాటికి దేశీయంగా ఈవీల మార్కెట్ వార్షిక ప్రాతిపదికన 30 శాతం మేర వృద్ధి చెందనుంది. ఎలక్ట్రిక్ టూవీలర్లు, త్రీవీలర్లు దీనికి సారథ్యం వహించనుండగా, ప్యాసింజర్ వాహనాలు, కమర్షియల్ వాహనాలు ఆ తర్వాత స్థానాల్లో ఉండనున్నాయి. బ్యాటరీల తయారీదారులు, ఇన్వెస్టర్ల కోసం పటిష్టమైన వ్యవస్థను రూపొందిస్తున్నట్లు తెలంగాణ పరిశ్రమలు, వాణిజ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎస్‌కే శర్మ తెలిపారు. ఎనర్జీ స్టోరేజీ విప్లవం వల్ల వ్యవస్థవ్యాప్తంగా భాగస్వామ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని పునరుత్పాదక శక్తి శాఖ సంయుక్త కార్యదర్శి రాజేశ్ కుల్హారి తెలిపారు. రెండు రోజుల ఈ సదస్సులో చైనా, జపాన్, అమెరికా తదితర దేశాల నుంచి 250పైచిలుకు కంపెనీలు, 600 మందికి పైగా డెలిగేట్లు, పరిశ్రమ దిగ్గజాలు పాల్గొంటున్నారు.

క్యూ3 ఫలితాలు

ఎల్ఐసీ లాభం జూమ్

క్యూ3లో రూ. 12,958 కోట్లు

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్(ఎల్ఐసీ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) మూడో త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో నికర లాభం 17 శాతం జంప్‌చేసి రూ. 12,958 కోట్లను తాకింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 11,056 కోట్లు ఆర్జించింది. ప్రీమియం ఆదాయం రూ. 1,06,891 కోట్ల నుంచి రూ. 1,25,613 కోట్లకు ఎగసింది. మొత్తం ఆదాయం సైతం రూ. 2,01,994 కోట్ల నుంచి రూ. 2,33,984 కోట్లకు బలపడింది. నికర కమిషన్ చెల్లింపులు రూ. 5,966 కోట్ల నుంచి రూ. 6,011 కోట్లకు పెరిగాయి. తొలి ఏడాది ప్రీమియం(కొత్త బిజినెస్) రూ. 7,285 కోట్ల నుంచి రూ. 10,605 కోట్లకు ఎగసింది.

ఫలితాల నేపథ్యంలో ఎల్ఐసీ షేరు బీఎస్ఈలో 0.7 శాతం బలపడి రూ. 840 వద్ద ముగిసింది.

ఐవోసీ లాభం హైజంప్

రూ. 12,126 కోట్లు

న్యూఢిల్లీ: ఇంధన రంగ ప్రభుత్వ దిగ్గజం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్(ఐవోసీ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) మూడో త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో స్టాండెలోన్ నికర లాభం 4 రెట్లు జంప్‌చేసి రూ. 12,126 కోట్లను తాకింది. పెట్రోకెమికల్స్ విభాగం నీరసించినప్పటికీ చమురుశుద్ధి, మార్కెటింగ్ మార్జిన్లు మెరుగుపడటం ఇందుకు దోహదపడింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో కేవలం రూ. 2,874 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ. 2.16 లక్షల కోట్ల నుంచి రూ. 2.31 లక్షల కోట్లకు బలపడింది. చౌక చమురు ధరల నేపథ్యంలో రిఫైనింగ్ మార్జిన్లు 9 నెలల(ఏప్రిల్–డిసెంబర్) కాలంలో 3.69 డాలర్ల నుంచి 8.41 డాలర్లకు ఎగశాయి. ఇంధన అమ్మకాలు 24.78 మిలియన్ టన్నుల నుంచి 26.01 ఎంటీకి పుంజుకున్నాయి.

ఫలితాల నేపథ్యంలో ఐవోసీ షేరు బీఎస్ఈలో 1.7 శాతం బలపడి రూ. 176 వద్ద ముగిసింది.

హిందుస్తాన్ కాపర్ లాభం రెట్టింపు

రూ. 156 కోట్లు

న్యూఢిల్లీ: మైనింగ్ రంగ ప్రభుత్వ దిగ్గజం హిందుస్తాన్ కాపర్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025–26) మూడో త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం రెట్టింపై రూ. 156 కోట్లను అధిగమించింది. ఆదాయం పుంజుకోవడం ఇందుకు సహకరించింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో కేవలం రూ. 63 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 328 కోట్ల నుంచి రూ. 687 కోట్లకు జంప్‌చేసింది. కాపర్ ఓర్ వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని ప్రస్తుత 4 మిలియన్ టన్నుల నుంచి 12.2 ఎంటీకు పెంచే ప్రణాళికల్లో ఉన్నట్లు కంపెనీ వెల్లడించింది. వెరసి 2030–31కల్లా ఉత్పత్తిని మూడు రెట్లు పెంచే ప్రణాళికలు వేసినట్లు తెలియజేసింది. కాగా.. గతేడాది(2024–25) కంపెనీ చరిత్రలోనే అత్యధికంగా రూ. 2,071 కోట్ల ఆదాయం సాధించిన సంగతి తెలిసిందే. ఇది 21 శాతం వృద్ధికాగా.. గతేడాది నికర లాభం సైతం 42 శాతం ఎగసి రూ. 295 కోట్లను అధిగమించింది.

ఫలితాల నేపథ్యంలో కంపెనీ షేరు బీఎస్ఈలో 1 శాతం నీరసించి రూ. 607 వద్ద ముగిసింది.

ఎన్‌సీసీ లాభం రూ. 122 కోట్లు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో ఎన్‌సీసీ సంస్థ కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన రూ. 4,900 కోట్ల ఆదాయం, రూ. 122 కోట్ల లాభాన్ని ప్రకటించింది. గత క్యూ3లో ఆదాయం రూ. 5,383 కోట్లుగా లాభం రూ. 193 కోట్లుగా నమోదైంది. తొమ్మిది నెలల వ్యవధికి గాను ఆదాయం రూ. 14,693 కోట్లకు, లాభం రూ. 469 కోట్లకు చేరింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే వ్యవధిలో ఆదాయం రూ. 16,166 కోట్లు కాగా లాభం రూ. 566 కోట్లు.

మ్యాక్స్ హెల్త్‌కేర్ ఫర్వాలేదు

క్యూ3లో లాభం రూ.344 కోట్లు

న్యూఢిల్లీ: ఆరోగ్య సంరక్షణ సేవల్లోని మ్యాక్స్ హెల్త్‌కేర్ ఇనిస్టిట్యూట్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికానికి (క్యూ3) రూ.344 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో లాభం రూ.316 కోట్లతో పోల్చి చూస్తే 9 శాతం పెరిగింది. ఇదే కాలంలో ఆదాయం రూ.2,381 కోట్ల నుంచి రూ.2,608 కోట్లకు వృద్ధి చెందింది. 40,000 మంది రోగులకు ఉచితంగా చికిత్సలు అందించినట్టు సంస్థ చైర్మన్, ఎండీ అభయ్ సోయ్ తెలిపారు. ''2026–27 క్యూ4లో తమ సామర్థ్యం గణనీయంగా పెరగనుంది. ప్రస్తుతమున్న నెట్‌వర్క్ ఆస్పత్రుల పనితీరు ఆశాజనకంగా ఉంది. కొత్త సామర్థ్యం అదనంగా తోడవడం వృద్ధి అవకాశాల దిశగా మా విశ్వాసాన్ని బలోపేతం చేసింది'' అని చెప్పారు.

బీఎస్ఈలో మ్యాక్స్ హెల్త్‌కేర్ షేరు ఒకటిన్నర శాతం పెరిగి రూ.1,041వద్ద ముగిసింది.

పేజ్ ఇండస్ట్రీస్ లాభం డౌన్

షేరుకి రూ. 125 డివిడెండ్

న్యూఢిల్లీ: జాకీ బ్రాండ్ దుస్తుల రంగ దిగ్గజం పేజ్ ఇండస్ట్రీస్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) మూడో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 7 శాతం క్షీణించి రూ. 189 కోట్లకు పరిమితమైంది. కొత్త కార్మిక చట్టాల అమలుకు రూ. 35 కోట్లు కేటాయించడం ప్రభావం చూపింది. ఈ పద్దును మినహాయిస్తే నికర లాభం 6 శాతం పుంజుకుని రూ. 291 కోట్లను అధిగమించింది. కాగా.. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 205 కోట్లు ఆర్జించింది. వాటాదారులకు కంపెనీ బోర్డు షేరుకి రూ. 125 చొప్పున మూడో మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. ఈ కాలంలో అమ్మకాల పరిమాణం నామమాత్ర వృద్ధితో 58.6 మిలియన్ పీసులకు చేరగా.. మొత్తం ఆదాయం రూ. 1,313 కోట్ల నుంచి రూ. 1,387 కోట్లకు స్వల్పంగా బలపడింది. మొత్తం వ్యయాలు 5 శాతం పెరిగి రూ. 1,108 కోట్లకు చేరాయి. కంపెనీ భారత్‌సహా శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్, ఒమన్, మాల్దీవ్స్, ఖతార్ తదితర పలు దేశాలలో జాకీ ఇంటర్నేషనల్ ఇంక్(యూఎస్ఏ) నుంచి ప్రత్యేక లైసెన్స్‌ను కలిగి ఉన్న సంగతి తెలిసిందే.

ఫలితాల నేపథ్యంలో పేజ్ షేరు బీఎస్ఈలో 3.5 శాతం జంప్‌చేసి రూ. 35,600 వద్ద ముగిసింది.

పీవీఆర్ ఐనాక్స్ లాభం దూకుడు

క్యూ3లో రూ. 95 కోట్లు

న్యూఢిల్లీ: సినిమా ఎగ్జిబిటర్ రంగ దిగ్గజం పీవీఆర్ ఐనాక్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) మూడో త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 2 రెట్లుపైగా జంప్‌చేసి రూ. 95 కోట్లను అధిగమించింది. ఆదాయం పుంజుకోవడం ఇందుకు సహకరించింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో కేవలం రూ. 36 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 1,717 కోట్ల నుంచి రూ. 1,880 కోట్లకు బలపడింది. ఇది 9 శాతం వృద్ధికాగా.. మొత్తం టర్నోవర్ రూ. 1,920 కోట్లకు చేరింది. అయితే మొత్తం వ్యయాలు 3 శాతం పెరిగి రూ. 1,756 కోట్లకు చేరాయి. ఆదాయంలో మూవీ ఎగ్జిబిషన్ నుంచి 11 శాతం అధికంగా రూ. 1,815 కోట్లను అధిగమించింది. అయితే మూవీ ప్రొడక్షన్, పంపిణీ 20 శాతం నీరసించి రూ. 118 కోట్లకు పరిమితమైంది. ఈ కాలంలో 20 స్క్రీన్లను జత కలుపుకోగా.. కీలకంకాని 3 స్క్రీన్లను తొలగించింది. సగటు టికెట్ ధర 4 శాతం మెరుగుపడి రూ. 293కు చేరింది.

ఫలితాల నేపథ్యంలో కంపెనీ షేరు బీఎస్ఈలో 3.4 శాతం క్షీణించి రూ. 981 వద్ద ముగిసింది.

ఆంధ్ర అద్భుతం చేసేనా!

నేటి నుంచి బెంగాల్‌తో రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్

కల్యాణి (బెంగాల్): కొత్త కోచ్ గ్యారీ స్టెడ్ ఆధ్వర్యంలో ఈ రంజీ ట్రోఫీ సీజన్‌లో బరిలోకి దిగిన ఆంధ్ర క్రికెట్ జట్టు లీగ్ దశలో అద్భుత ప్రదర్శన చేసింది. ఆడిన ఏడు మ్యాచ్‌ల్లో నాలుగింటి గెలిచి, మూడింటిని 'డ్రా' చేసుకొని అజేయంగా నిలిచింది. గ్రూప్ 'ఎ'లో 31 పాయింట్లతో జార్ఖండ్‌తో కలిసి ఆంధ్ర సంయుక్తంగా అగ్రస్థానాన్ని సంపాదించింది. అయితే ర్యాంకింగ్ వర్గీకరణ కోసం మెరుగైన రన్‌రేట్‌ను పరిగణనలోకి తీసుకోగా... జార్ఖండ్‌కు టాప్ ర్యాంక్, ఆంధ్రకు రెండో ర్యాంక్ దక్కింది. ఉత్తరప్రదేశ్, బరోడా, నాగాలాండ్ జట్లతో జరిగిన మ్యాచ్‌లను 'డ్రా'గా ముగించిన ఆంధ్ర... ఒడిశా, తమిళనాడు, జార్ఖండ్, డిఫెండింగ్ చాంపియన్ విదర్భ జట్లపై గెలిచింది. లీగ్ దశలో కనబరిచిన జోరును నాకౌట్‌లోనూ కొనసాగించాలనే పట్టుదలతో ఆంధ్ర బృందం పట్టుదలగా ఉంది. **బెంగాల్ జట్టుతో కల్యాణిలో నేటి నుంచి జరిగే క్వార్టర్ ఫైనల్లో ఆంధ్ర** జట్టు తలపడుతుంది. ఎలైట్ గ్రూప్ 'సి'లో 36 పాయింట్లతో టాప్ ర్యాంక్‌లో నిలిచిన బెంగాల్ జట్టు కూడా అజేయంగా నిలిచింది. ఐదు మ్యాచ్‌ల్లో గెలిచిన ఆ జట్టు, రెండింటిని 'డ్రా' చేసుకుంది. ఈ సీజన్‌లో ఆంధ్ర తరఫున బ్యాటింగ్‌లో అభిషేక్ రెడ్డి, షేక్ రషీద్, కోన శ్రీకర్ భరత్, కరణ్ షిండే, సౌరభ్ కుమార్ మెరిపించారు. నాగాలాండ్‌తో చివరి లీగ్ మ్యాచ్‌లో జ్ఞానేశ్వర్ డబుల్ సెంచరీ నమోదు చేశాడు. ఏడు మ్యాచ్‌లు ఆడిన అభిషేక్ రెడ్డి ఒక సెంచరీ, నాలుగు అర్ధ సెంచరీలతో కలిపి 582 పరుగులు చేశాడు. షేక్ రషీద్ మూడు సెంచరీలు, రెండు అర్ధ సెంచరీలతో కలిపి 573 పరుగులు సాధించాడు. బౌలింగ్ విషయానికొస్తే సౌరభ్ కుమార్ 30 **వికెట్లు... త్రిపురాణ విజయ్ 23 వికెట్లు...కావూరి సాయితేజ 21 వికెట్లు పడగొట్టారు. లీగ్ మ్యాచ్‌లు** నాలుగు రోజులపాటు జరగ్గా... క్వార్టర్ ఫైనల్స్, సెమీఫైనల్స్, ఫైనల్ ఐదు రోజులపాటు జరుగుతాయి. శుక్రవారం నుంచే మరో మూడు క్వార్టర్ ఫైనల్స్ కూడా జరుగుతాయి. జంషెడ్‌పూర్‌లో జార్ఖండ్‌తో ఉత్తరాఖండ్; ముంబైలో కర్ణాటకతో ముంబై; ఇండోర్‌లో జమ్మూకశ్మీర్‌తో మధ్యప్రదేశ్ తలపడతాయి.

బెంగాల్‌తో మ్యాచ్‌కు ఆంధ్ర జట్టు: రికీ భుయ్ (కెప్టెన్), జ్ఞానేశ్వర్, అభిషేక్ రెడ్డి, కోన శ్రీకర్ భరత్, షేక్ రషీద్, నితీశ్ కుమార్ రెడ్డి, పీవీఎస్ఎన్ రాజు, కేవీ శశికాంత్, కావూరి సాయితేజ, సౌరభ్ కుమార్, కరణ్ షిండే, త్రిపురాణ విజయ్, కేఎస్ఎన్ రాజు, రేవంత్ రెడ్డి, ఆశిష్, సాకేత్ రామ్.

హర్మన్‌ప్రీత్ సారథ్యంలో...

పురుషుల ప్రొ హాకీ లీగ్ బరిలో భారత్



న్యూఢిల్లీ: స్వదేశంలో జరగనున్న పురుషుల ప్రొ హాకీ లీగ్ తొలి అంచెలో పాల్గొనే భారత హాకీ జట్టును ప్రకటించారు. 24 మంది సభ్యులతో **కూడిన భారత** జట్టుకు హర్మన్‌ప్రీత్ సింగ్ నాయ**కత్వం వహిస్తా**డు. ఫిబ్రవరి 10 నుంచి 15వ తేదీ **వరకు రౌర్కెలా**లోని బిర్సా ముండా అంతర్జాతీయ **హాకీ స్టేడియం**లో ఈ మ్యాచ్‌లు జరుగుతాయి. **అర్జెంటీనా, బెల్జియం** జట్లతో భారత్ రెండేసి **మ్యాచ్‌లు ఆడు**తుంది. ఫిబ్రవరి 11న బెల్జియం**తో... 12న** అర్జెంటీనాతో పోటీపడే భారత్... **ఫిబ్రవరి 14న** అర్జెంటీనాతో... 15న బెల్జియంతో **మళ్లీ ఆడుతుంది**. తొలి అంచె తర్వాత భారత జట్టు **ఆస్ట్రేలియాకు** వెళుతుంది. ఫిబ్రవరి 21న, 24న **స్పెయిన్‌తో** ఆడే భారత్... ఫిబ్రవరి 22, 25న ఆస్ట్రేలియాను 'ఢీ' కొంటుంది. గత సీజన్‌లో భారత్ ఎనిమిదో స్థానంలో నిలిచింది

భారత హాకీ జట్టు: సూరజ్ కర్కేరా, పవన్ (గోల్‌కీపర్లు), హర్మన్‌ప్రీత్ సింగ్ (కెప్టెన్), అమిత్ రోహిదాస్, జర్మన్‌ప్రీత్ సింగ్, జుగ్‌రాజ్ సింగ్, సుమిత్, సంజయ్, నీలం సంజీప్ జెస్, అమన్‌దీప్ లాక్రా (డిఫెండర్లు), రాజిందర్ సింగ్, మన్‌మీత్ సింగ్, వివేక్ సాగర్ ప్రసాద్, హార్దిక్ సింగ్, మొయిరాంగ్తెమ్ రబిచంద్ర సింగ్, నీలకంఠ శర్మ, రోషన్ కుజుర్ (మిడ్ ఫీల్డర్లు), అభిషేక్, సుఖ్‌జీత్, శిలానంద్ లాక్రా, సెల్వం కార్తీ, మన్‌దీప్ సింగ్, అరిజిత్ సింగ్ హుండల్, ఆదిత్య అర్జున్ లలాగే (ఫార్వర్డ్స్).

రష్మిక జోడీ ఓటమి

ముంబై: స్వదేశంలో జరుగుతున్న ముంబై ఓపెన్ డబ్ల్యూటీఏ-125 టెన్నిస్ టోర్నీలో భారత క్రీడాకారిణుల పోరాటం ముగిసింది. సింగిల్స్ విభాగంలో బరిలోకి దిగిన ఆరుగురు ప్లేయర్లు తొలి రౌండ్‌లోనే వెనుదిరగ్గా... డబుల్స్ విభాగంలోనూ నిరాశే మిగిలింది. తొలి రౌండ్‌లో హైదరాబాద్ అమ్మాయి భమిడిపాటి శ్రీవల్లి రష్మిక-అంకిత రైనా... ప్రార్థన తొంబారే (భారత్)-అలెవిత్నా ఇబ్రాగిమోవా (రష్యా)... రుతుజా భోస్లే (భారత్)-పీంగ్‌టార్న్ ప్లిపుయెచ్ (థాయ్‌లాండ్) జోడీలు ఓటమి పాలయ్యాయి. రష్మిక-అంకిత 4-6, 2-6తో లియోలియా జీన్‌జీన్ (ఫ్రాన్స్)-నయీమా కరామోకో (స్విట్జర్లాండ్) చేతిలో... ప్రార్థన-అలెవిత్నా 1-6, 1-6తో పొలీనా ఇటాసెంకో-ఎలీనా ప్రిడాంకినా (రష్యా) చేతిలో... రుతుజా-పీంగ్‌టార్న్ 6-4, 1-6, 9-11తో నికోల్ హ్యార్గో (అర్జెంటీనా)-మనన్‌చాయ (థాయ్‌లాండ్) చేతిలో పరాజయం పాలయ్యారు. తొలి రౌండ్‌లో ఓడిపోయిన జోడీలకు 2,000 డాలర్ల () చొప్పున ప్రైజ్‌మనీ లభించింది. సింగిల్స్ విభాగంలో భారత్ నుంచి అంకిత, సహజ యామలపల్లి, శ్రీవల్లి రష్మిక, మాయ రాజేశ్వరన్, వైదేహి, వైష్ణవి బరిలోకి దిగినా ఒక్కరు కూడా రెండో రౌండ్‌కు చేరుకోలేకపోయారు.

సురుచి-సామ్రాట్ జోడీకి రజతం

న్యూఢిల్లీ: ఆసియా సీనియర్ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో భారత్ ఖాతాలో మరో పతకం చేరింది. గురువారం జరిగిన 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో సురుచి సింగ్-సామ్రాట్ రాణా (భారత్) ద్వయం భారత్‌కు రజత పతకాన్ని అందించింది. 48 షాట్‌లతో కూడిన ఫైనల్లో సురుచి-సామ్రాట్ జోడీ 479.6 పాయింట్లు స్కోరు చేసి రెండో స్థానంలో నిలిచింది. నగీనా సైద్‌కులోవా-ముఖమ్మద్ కమలోవ్ (ఉజ్బెకిస్తాన్) జంట 481.3 పాయింట్లు సాధించి స్వర్ణ పతకాన్ని దక్కించుకుంది. అంతకుముందు 10 జోడీల మధ్య 60 షాట్‌లతో నిర్వహించిన క్వాలిఫయింగ్‌లో సురుచి-సామ్రాట్ 583 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి స్వర్ణ-రజత పతక పోరుకు అర్హత సాధించింది. జూనియర్ మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో భారత షూటర్లు రష్మిక సహగల్ (237.9 పాయింట్లు) స్వర్ణం నెగ్గగా... వన్షిక చౌధరీ (236.7 పాయింట్లు) రజత పతకాన్ని హస్తగతం చేసుకుంది. యూత్ మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో భారత షూటర్లు ప్రియాన్షి పూర్వ (234.8 పాయింట్లు) స్వర్ణం... చహెక్ కోహ్లీ (233 పాయింట్లు) రజతం దక్కించుకున్నారు. టీమ్ విభాగాల్లో రష్మిక, వన్షిక, అగం గ్రేవాల్ జట్టు... ప్రియాన్షి, చహెక్, శిక్షా శరణ్ జట్టు పసిడి పతకాలు సొంతం చేసుకున్నాయి. ప్రస్తుతం భారత్ ఖాతాలో పది స్వర్ణాలున్నాయి.

సుజీత్ పసిడి పట్టు

జాగ్రెబ్ (క్రొయేషియా): యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ (యూడబ్ల్యూడబ్ల్యూ) ర్యాంకింగ్ సిరీస్ టోర్నమెంట్‌లో భారత స్టార్ రెజ్లర్ సుజీత్ కల్కాల్ పసిడి పతకంతో మెరిశాడు. పురుషుల ఫ్రీస్టయిల్ 65 కేజీల విభాగంలో సుజీత్ విజేతగా నిలిచాడు. ఫైనల్లో సుజీత్ 3-0 పాయింట్ల తేడాతో పేమన్ నెమాటి (ఇరాన్)పై విజయం సాధించాడు. సెమీఫైనల్లో సుజీత్ 11-0తో 'టెక్నికల్ సుపీరియారిటీ' పద్ధతిలో జోసెఫ్ మెకన్నా (అమెరికా)పై, క్వార్టర్ ఫైనల్లో 10-0తో 'టెక్నికల్ సుపీరియారిటీ' పద్ధతిలో ఖామ్‌జాట్ అర్సెమర్‌జుయెవ్ (ఫ్రాన్స్)పై గెలుపొందాడు. స్వర్ణ పతకం గెలిచే క్రమంలో సుజీత్ తన ప్రత్యర్థులకు ఒక్క పాయింట్ కూడా ఇవ్వకపోవడం విశేషం. మరోవైపు పురుషుల ఫ్రీస్టయిల్ 61 కేజీల విభాగంలో అమన్ సెహ్రావత్ రజత పతకం సొంతం చేసుకున్నాడు. పారిస్ ఒలింపిక్స్‌లో 57 కేజీల విభాగంలో కాంస్యం పతకం నెగ్గిన అమన్... ఈ టోర్నీలో 61 కేజీల విభాగంలో పోటీపడ్డాడు. ఈ కేటగిరీలో ఐదుగురు రెజ్లర్లు బరిలోకి దిగారు. అమన్ మూడు బౌట్‌లలో గెలిచి రెండో స్థానంలో నిలిచి రజత పతకాన్ని సాధించాడు. 70 కేజీల విభాగంలో భారత్‌కే చెందిన అభిమన్యు...97 కేజీల విభాగంలో విక్కీ కాంస్య పతకాలు గెలిచారు. కాంస్య పతక బౌట్‌లలో అభిమన్యు 6-3తో మాక్స్‌వెల్ పార్కర్ (అమెరికా)పై, విక్కీ 8-2తో అద్లాన్ (ఫ్రాన్స్)పై విజయం సాధించారు.

లవ్లీనా శుభారంభం

అలికాంటె (స్పెయిన్): బాక్సమ్ ఎలైట్ అంతర్జాతీయ బాక్సింగ్ టోర్నమెంట్‌లో టోక్యో ఒలింపిక్స్ కాంస్య పతక విజేత, భారత స్టార్ లవ్లీనా బొర్గోహైన్ శుభారంభం చేసింది. 75 కేజీల విభాగంలో బరిలోకి దిగిన ఈ అస్సాం బాక్సర్ తొలి రౌండ్‌లో 5:0తో ఒల్హా పిల్చిచుక్ (ఉక్రెయిన్)పై ఘనవిజయం సాధించింది. పురుషుల 70 కేజీల విభాగంలో హితేశ్ ముందంజ వేశాడు. హితేశ్ 5:0తో విన్సెంట్ సాంటోరీలో (కెనడా)పై గెలిచాడు. భారత్‌కే చెందిన మహిళా బాక్సర్లు మంజు రాణి (48 కేజీలు), నీతూ (51 కేజీలు) కూడా తమ ప్రత్యర్థులపై నెగ్గారు. మంజు రాణి 5:0తో గ్లోరియా (ఫ్రాన్స్)పై గెలుపొందగా... నీతూ పంచ్‌ల ధాటికి ఆమె ప్రత్యర్థి లౌరా కాల్డెరాన్ (స్పెయిన్) తొలి రౌండ్‌లోనే చేతులెత్తేసింది. కుసుమ్ (51 కేజీలు), అరుంధతి చౌధరీ (70 కేజీలు) కూడా గెలుపు రుచి చూశారు. కుసుమ్ 4:1తో క్లౌడియా అల్‌కానిజ్ (స్పెయిన్)పై, అరుంధతి 5:0తో అజీజా ఇసీనా (కజకిస్తాన)పై విజయం సాధించారు. విక్టోరియా పెన్నీ (కెనడా)తో జరిగిన 75 కేజీల విభాగం బౌట్‌లో సనమచ చాను (భారత్) 4:1తో నెగ్గింది. పురుషుల 55 కేజీల విభాగం బౌట్‌లో పవన్ బర్త్వాల్ పంచ్‌లకు తాళలేక అతని ప్రత్యర్థి థనారత్ (థాయ్‌లాండ్) రెండో రౌండ్‌లోనే ఓటమిని అంగీకరించాడు. జాదుమణి సింగ్ (51 కేజీలు) 4:1తో సియోవుష్ (ఉక్రెయిన్)పై, దీపక్ (70 కేజీలు) 5:0తో డేవిడ్ రొసాలెన్ (స్పెయిన్)పై, అంకుశ్ (80 కేజీలు) 3:2తో జఖ్‌పెకోవ్ (కజకిస్తాన్)పై నెగ్గారు. హర్ష్ (90 కేజీలు) 5:0తో బ్రయాన్ కాల్‌వెల్ (కెనడా)ను ఓడించి ముందంజ వేశాడు.

కోలుకుంటున్నాను: సుమిత్

బెంగళూరు: తుంటి గాయం నుంచి కోలుకుంటున్నానని... రెండు రోజుల్లో మొదలయ్యే డేవిస్‌కప్ టీమ్ టెన్నిస్ క్వాలిఫయర్స్ మ్యాచ్‌కు సిద్ధంగా ఉన్నానని భారత నంబర్‌వన్ సుమిత్ నగాల్ తెలిపాడు. ఈనెల 7, 8 తేదీల్లో బెంగళూరు వేదికగా నెదర్లాండ్స్ జట్టుతో భారత్ వరల్డ్ గ్రూప్ క్వాలిఫయర్స్ మ్యాచ్ ఆడనుంది. ముఖాముఖి రికార్డులో రెండు జట్లు 2-2తో సమంగా ఉన్నాయి. గత ఏడాది తనకు అంతగా కలిసి రాలేదని, కొత్త ఏడాదిలో అంతా మంచే జరుగుతుందని ఆశిస్తున్నట్లు ప్రపంచ 281వ ర్యాంకర్ సుమిత్ తెలిపాడు. గత సంవత్సరం సుమిత్ రెండు ఏటీపీ టూర్ టోర్నీల్లో ఆడగా... ఏడు చాలెంజర్ సిరీస్ టోర్నీల్లో తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాడు.

భారత్ వేదికగా బిల్లీ జీన్ కింగ్ కప్

న్యూఢిల్లీ: ఈ ఏడాది బిల్లీ జీన్ కింగ్ కప్‌కు భారత్ ఆతిథ్యమివ్వనుంది. ఈ మేరకు అఖిల భారత టెన్నిస్ సంఘం (ఐటా) వెల్లడించింది. మహిళల టెన్నిస్‌లో ప్రపంచకప్‌లాంటి ఈ టీమ్ ఈవెంట్‌లో ఆసియా ఓసియానియా గ్రూప్-1 పోటీలు ఈ ఏప్రిల్‌లో భారత్‌లో జరుగుతాయని 'ఐటా' కార్యదర్శి అనిల్ ధూపర్ తెలిపారు. కొత్తగా నవీకరించిన ఢిల్లీ లాన్ టెన్నిస్ అసోసియేషన్ కాంప్లెక్స్‌ల్లో ఏప్రిల్ 7 నుంచి 11 వరకు బిల్లీ జీన్ కింగ్ కప్ పోటీలు జరుగుతాయి. ఆతిథ్య భారత్‌తో పాటు ఇండోనేసియా, దక్షిణ కొరియా, మంగోలియా, న్యూజిలాండ్, థాయ్‌లాండ్ జట్లు తలపడతాయి.

ఫైనల్లో కీర్తన

దోహా: ఆసియా స్నూకర్ చాంపియన్‌షిప్ మహిళల విభాగంలో భారత ప్లేయర్ కీర్తన పాండ్యన్ టైటిల్ పోరుకు దూసుకెళ్లింది. గురువారం జరిగిన సెమీఫైనల్లో కీర్తన 3-0 (55-17, 47-15, 47-13) ఫ్రేమ్‌ల తేడాతో ప్రపంచ చాంపియన్, భారత్‌కే చెందిన అనుపమ రామచంద్రన్‌పై సంచలన విజయం సాధించింది. నేడు జరిగే ఫైనల్లో నరంతుయ బయార్‌సైఖాన్ (మంగోలియా)తో కీర్తన తలపడుతుంది. రెండో సెమీఫైనల్లో నరంతుయ 3-0 (53-19, 68-8, 52-39)తో హో యి కీ (హాంకాంగ్)ను ఓడించింది.

పృథ్వీకి రజతం

మోదీ నగర్ (ఉత్తరప్రదేశ్): జాతీయ యూత్ వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్‌కు రజత పతకం లభించింది. గురువారం జరిగిన పురుషుల యూత్ 56 కేజీల విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అప్పినేని పృథ్వీ రెండో స్థానంలో నిలిచాడు. పృథ్వీ మొత్తం 215 కేజీలు బరువెత్తి రజత పతకాన్ని సొంతం చేసుకున్నాడు. సర్వీసెస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు (ఎస్ఎస్‌సీబీ) వెయిట్‌లిఫ్టర్ ధర్మజ్యోతి దేవ్‌ఘరియా 230 కేజీలు బరువెత్తి స్వర్ణ పతకాన్ని గెల్చుకున్నాడు. అర్ష్‌లాన్ (ఉత్తరాఖండ్; 212 కేజీలు) కాంస్య పతకాన్ని సాధించాడు.

విజేత ఉస్మానియా యూనివర్సిటీ

సాక్షి, హైదరాబాద్: సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పురుషుల క్రికెట్ టోర్నమెంట్‌లో హైదరాబాద్‌కు చెందిన ఉస్మానియా యూనివర్సిటీ జట్టు చాంపియన్‌గా అవతరించింది. మైసూర్‌లో జరిగిన ఫైనల్లో ఉస్మానియా 10 పరుగుల ఆధిక్యంతో విశ్వేశరయ్య టెక్నొలజికల్ యూనివర్సిటీ (బెలగావి) జట్టుపై గెలుపొందింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన ఉస్మానియా జట్టు నిర్ణీత 25 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 214 పరుగులు సాధించింది. కునాల్ దాస్వాని (41 బంతుల్లో 65 నాటౌట్; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), వైభవ్ సజానా (27 బంతుల్లో 45 నాటౌట్; 2 ఫోర్లు, 4 సిక్స్‌లు) మెరిపించగా... అన్విత్ రెడ్డి (38; 6 ఫోర్లు), పారస్ రాజ్ (37; 5 ఫోర్లు) రాణించారు. అనంతరం 215 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన విశ్వేశరయ్య జట్టు 204 పరుగులకు ఆలౌటై ఓడిపోయింది. సమర్థ్ హెగ్డే (46), విష్ణు గౌడర్ (39) ఆకట్టుకున్నారు. ఉస్మానియా జట్టు బౌలర్లలో కెప్టెన్ వంశీ కుమార్ 48 పరుగులిచ్చి 3 వికెట్లు... ధర్మపురి సాత్విక్ 40 పరుగులిచ్చి 3 వికెట్లు... వీఎం ధనుష్ 39 పరుగులిచ్చి 2 వికెట్లు తీసుకున్నారు. యశ్వీర్‌కు ఒక వికెట్ లభించింది.

4 దశాబ్దాల నిరీక్షణ ఫలించిన వేళ

ఎట్టకేలకు నిర్దోషిగా తేలిన వందేళ్ల వృద్ధుడు

- తీర్పు చెప్పిన అలహాబాద్ హైకోర్టు

ప్రయాగ్‌రాజ్: చేయని నేరానికి నాలుగు దశాబ్దాలకుపైగా కేసులో నిందితునిగా ఉంటూ సమాజంలో హంతకుడు అనే ముద్రతో బతుకీడుస్తున్న 100 ఏళ్ల వృద్ధునికి ఎట్టకేలకు కేసు నుంచి మోక్షం లభించింది. 1982నాటి హత్యకేసులో ధనీరామ్‌ను నిర్దోషిగా పేర్కొంటూ అలహాబాద్ హైకోర్టు డిజిజన్ బెంచ్ తాజాగా తీర్పును వెలువర్చింది. దీంతో దాదాపు 42 సంవత్సరాల తర్వాత కేసు నుంచి ధనీరామ్ విముక్తుడయ్యాడు. నత్తనడకన సాగే కేసుల విచారణ, కోట్ల కొలదిగా పేరుకుపోయిన కేసుల కొండల మధ్య సరిగ్గా వందేళ్ల వయసులో ధనీరామ్ నిర్దోషిగా బయటపడడం విశేషం. దేశ న్యాయవ్యవస్థలో న్యాయం కోసం కొన్ని సందర్భాల్లో దశాబ్దాల తరబడి వేచి ఉండక తప్పదన్న చేదునిజాన్ని ధనీరామ్ కేసు మరోసారి స్మరణకు తెచ్చిందని పలువురు న్యాయనిపుణులు వ్యాఖ్యానించారు.

అసలేంటీ కేసు?

ఉత్తరప్రదేశ్‌లో 1982 ఆగస్ట్ 9వ తేదీన ఒక భూవివాదం చివరకు గున్వా అనే వ్యక్తి హత్యకు దారితీసింది. ఈ వివాదంపై 1984లో కేసు నమోదైంది. ఈ కేసులో హమీర్‌పూర్‌కు చెందిన ధనీరామ్‌తోపాటు మైకూ, సత్తిదిన్‌లను నిందితులుగా పేర్కొంటూ పోలీసులు నేరాభియోగాలు మోపారు. విషయం తెల్సి ప్రధాన నిందితుడు మైకూ పారిపోగా సత్తిదిన్, ధనీరామ్‌లను పోలీసులు అరెస్ట్‌చేశారు. ఇద్దరినీ దోషులుగా తేలుస్తూ హమీర్‌పూర్ సెషన్స్‌కోర్టు యావజ్జీవకారాగార శిక్ష విధిస్తూ 1984లోనే తీర్పు చెప్పింది. వెంటనే ధనీరామ్, సత్తిదిన్ హైకోర్టును ఆశ్రయించి అదే ఏడాది బెయిల్‌మీద బయటికొచ్చారుగానీ శిక్షరద్దు పిటిషన్ అలాగే పెండింగ్‌లోనే ఉండిపోయింది. ఈలోపే సత్తిదిన్ మరణించారు. 42 సంవత్సరాల తర్వాత గత నెల జస్టిస్ చంద్రధారీ సింగ్, జస్టిస్ సంజీవ్ కుమార్‌ల అలహాబాద్ హైకోర్టు డివిజన్ బెంచ్ ఈ శిక్షరద్దు పిటిషన్‌ను విచారించింది. ''ఇన్ని సంవత్సరాలుగా ఈ కేసు ఇలాగే పెండింగ్‌లో పడిపోవడం అత్యంత నిర్లక్ష్యానికి నిదర్శనం. ఆనాడు ప్రత్యక్షసాక్షులుగా చెబుతున్న వాళ్ల వివరాలు, వాంగ్మూలాలు ఎఫ్‌ఐఆర్‌లో లేవు. కేవలం అనుమానంతోనే ధనీరామ్‌కు యావజ్జీవ కారాగార శిక్ష వేశారు. బాధితుడిని ఇతను తుపాకీతో కాల్చిచంపినట్లుగా బలమైన సాక్ష్యాధారాలే లేవు. దశాబ్దాలపాటు విచారణలో ఆలస్యం, అలసత్వంతో న్యాయ వితరణ అనేది సవ్యంగా జరగదు. సంశయలాభం కింద ఇతనికి కేసు నుంచి విముక్తి కల్పిస్తున్నాం. సెషన్స్ కోర్టు విధించిన శిక్షను రద్దుచేస్తున్నాం''అని 23 పేజీల తీర్పులో ధర్మాసనం పేర్కొంది. వందేళ్ల వయోభారం, న్యాయ వితరణలో అసాధారణ ఆలస్యం కారణంగానూ ఈయనకు శిక్షను రద్దుచేస్తున్నామని ధర్మాసనం వివరించింది. ఆనాడు బెయిల్ కోసం సమర్పించిన బెయిల్‌బాండ్ నగదు పూచీకత్తులనూ తిరిగి ఇచ్చేయాలని కోర్టు ఆదేశించింది.

విద్యా వెలుగులు పంచిన టీచరమ్మకు గ్లోబల్ ప్రైజ్

9 కోట్ల రూపాయల నగదు బహుమతి సైతం..

- ప్రతిష్టాత్మక అవార్డ్‌ను గెల్చుకున్న రూబల్ నాగీ

దుబాయ్: పాఠశాల ముఖం చూడని పేద చిన్నారులకు విద్యనందిస్తూ దేశవ్యాప్తంగా లక్షలాది మంది చిన్నారులకు విద్యాభాగ్యం కల్పిస్తున్న ఉపాధ్యాయురాలు, ముంబైకి చెందిన రూబల్ నాగీని ప్రతిష్టాత్మక జెమ్స్ ఎడ్యుకేషన్ 'గ్లోబల్ టీచర్ ప్రైజ్'వరించింది. అవార్డ్‌తోపాటు 10లక్షల డాలర్లు(దాదాపు రూ.9 కోట్లు)నగదు బహుమతినీ ఆమె గెల్చుకున్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్‌లో గురువారం జరిగిన వరల్డ్ గవర్నమెంట్ సదస్సులో ఈమెకు అవార్డ్‌ను ప్రదానంచేశారు. దేశవ్యాప్తంగా రూబల్ నాగీ ఆర్ట్ ఫౌండేషన్(ఆర్ఎన్ఏఎఫ్) ద్వారా బోధనాకేంద్రాలను ఏర్పాటు విద్యార్థులకు చదువు చెబుతున్నారు. ముఖ్యంగా మురికివాడల్లో గోడలపై చిత్రాలను గీసి వాటి ద్వారా చిన్నారులకు సాహిత్యం, సామాన్య శాస్త్రం, గణితం, చరిత్ర, పర్యావరణ అవగాహన, సామాజిక బాధ్యత తదితర సబ్జెక్టులను బోధిస్తున్నారు. విద్యావేత్త అయిన నాగీ దాదాపు 20 సంవత్సరాల క్రితం దేశవ్యాప్తంగా 100కుపైగా మురికివాడల్లో తన ఆర్ఎన్ఏఎఫ్ సంస్థ ద్వారా 800కుపైగా లెర్నింగ్ సెంటర్లను నెలకొల్పి విద్యాదానం మొదలెట్టారు.

అద్భుత ప్రతిభాశాలి..

''లెర్నింగ్ సెంటర్లలో గోడలపై కొలువుతీరింది సజీవ కుడ్య పాండిత్యం. వీటి ద్వారా చిన్నారులు ఎంతో సులభంగా సబ్జెక్టులు, పలు విద్యాంశాలను నేర్చుకుంటున్నారు. అర్థంచేసుకుంటున్నారు. పేద పిల్లలే కాదు వాళ్ల తల్లిదండ్రులుసైతం పేదరికం, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహం, బడి మాన్పించే సంస్కృతి, మౌలిక వసతుల లేమి వంటి అంశాలపై అవగాహన పెంచుకున్నారు. పునర్వినియోగ వస్తువులను సద్వినియోగం చేసుకుంటూ ఈ లెర్నింగ్ సెంటర్‌లలో బోధన కొనసాగుతోంది. ఈమె కృషితో ఆయా ప్రాంతాల్లో పేద పిల్లలు బడిమానేసే సంస్కృతి 50 శాతం తగ్గిపోయింది. ఈమె600 మంది వలంటీర్లకు శిక్షణ ఇచ్చారు. చదువు చెప్పడంతోపాటు చక్కగా చిత్రలేఖనం చేస్తారు. 850కి పైగా కుడ్యచిత్రాలు వేశారు. ప్రతిమలు సృష్టించారు. ఈమె చేతుల్లో రూపుదిద్దుకున్న కళాఖండాలు ప్రపంచవ్యాప్తంగా 200 ఎగ్జిబిషన్లలో ప్రదర్శితమయ్యాయి''అని టీచరమ్మను జెమ్స్ ఫౌండేషన్ పొగిడింది. అవార్డ్‌తోపాటు తాను అందుకున్న కోట్ల రూపాయల నగదుతో కొత్త విద్యా కేంద్రాన్ని నెలకొల్పి ఉచితంగా వృత్తివిద్యా శిక్షణ ఇప్పిస్తానని నాగీ ప్రకటించారు. లాభాపేక్షలేని జెమ్స్ ఎడ్యుకేషన్ కంపెనీని ఏర్పాటుచేసి ఈజిప్ట్, ఖతార్, యూఏఈల్లో డజన్లకొద్దీ పాఠశాలలను నడుపుతున్న వర్కీ ఫౌండేషన్ 11 సంవత్సరాల క్రితం ఈ 'గ్లోబల్ టీచర్ ప్రైజ్'అవార్డ్‌ను ఇవ్వడం మొదలెట్టింది. ఇప్పటిదాకా 9 మంది ప్రతిభావంతులైన టీచర్‌లకు ఈ అవార్డ్ దక్కింది. తన జీతభత్యాల్లో అగ్రభాగాన్ని పేదల కోసం కేటాయిస్తూ ఉచితంగా పాఠాలు చెప్పే కెన్యా టీచర్‌కు గతంలో ఈ అవార్డ్ దక్కింది. అహింసా సంబంధ పాఠాలు బోధిస్తూ పిల్లల్లో హింసా ప్రవృత్తిని తరిమికొట్టేందుకు కృషిచేస్తున్న పాలస్తీనియన్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలిని సైతం గతంలో ఈ అవార్డ్ వరించింది. సౌదీ అరేబియాలో పేదల కోసం పాటుపడుతున్న మన్సూర్-అల్-మన్సూర్ అనే టీచర్‌కు గత ఏడాది ఇదే అవార్డ్‌ను అందజేశారు.

పురస్కారంతో రూబల్ నాగీ

బిహార్‌లో మళ్లీ ఎన్నికలు పెట్టాలి

సుప్రీంకోర్టులో జన్‌సురాజ్ పిటిషన్

న్యూఢిల్లీ: బిహార్ అసెంబ్లీకి 2025లో జరిగిన ఎన్నికలను సవాల్ చేస్తూ మాజీ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ చీఫ్ ప్రశాంత్ కిశోర్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. రాష్ట్రంలో తాజాగా మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని అందులో కోరారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత బిహార్ ప్రభుత్వం 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన పథకం'కింద మహిళల ఖాతాల్లో రూ.10 వేలు జమ చేస్తామంటూ ప్రకటించిందని, ఇది ఎన్నికల నియమావళి ఉల్లంఘన కిందికే వస్తుందని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324, ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 123 కింద తగు చర్యలు తీసుకునేలా ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని కోరారు. ఈ పిటిషన్ శుక్రవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సారథ్యంలోని ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చే అవకాశముంది. అప్పటి ఎన్నికల్లో బిహార్ అసెంబ్లీలోని 243 సీట్లకుగాను బీజేపీ సారథ్యంలోని ఎన్డీయేకి 202 సీట్లు రాగా, ప్రతిపక్ష ఇండియా కూటమి కేవలం 35 స్థానాలనే దక్కించుకుంది. ఆ ఎన్నికల్లో జన్ సురాజ్ పార్టీకి మొండిచేయి మిగిలింది. ఎన్డీయే తిరిగి అధికారంలోకి రావడానికి దోహదపడిన అంశాల్లో రూ.10 వేల హామీయే ప్రధానంగా ఉందని జన్ సురాజ్ అంటోంది.

పార్టీల ఉచిత హామీలపై సుప్రీంలో పిల్

న్యూఢిల్లీ: ఎన్నికల సమయంలో ఎడాపెడా ఉచిత హామీలిచ్చే రాజకీయ పార్టీలపై చర్యలు కోరుతూ దాఖలైన పిల్‌పై విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. అసంబద్ధమైన హామీలను ఇచ్చే పార్టీల గుర్తింపు లేదా పార్టీ చిహ్నాన్ని రద్దు చేయాలని ఆయన అందులో కోరారు. సూర్యచంద్రులు తప్ప రాజకీయ పార్టీలు ఓటర్లను బుట్టలో వేసుకునేందుకు అన్ని రకాలైన హామీలను ఇచ్చేస్తున్నాయని, ఇది అంతిమంగా అవినీతికి దారి తీస్తోందని పేర్కొన్నారు. 2022లో వేసిన తన పిటిషన్‌పై సుప్రీంకోర్టు కేంద్రం, ఎన్నికల కమిషన్‌లకు నోటీసులు జారీ చేసినందున, విచారణకు తగు చర్యలు తీసుకోవాలని న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ కోరారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చిల ధర్మాసనం గురువారం ఈ పిల్‌ను పరిశీలించింది. ఎంతో ముఖ్యమైన ఈ అంశంపై మార్చిలో విచారణ చేపడతామంది.

ప్రాజెక్టులకు అమలు అనంతర పర్యావరణ అనుమతులపై ప్రత్యేక ధర్మాసనం

న్యూఢిల్లీ: ప్రాజెక్టులు పూర్తయిన తర్వాత పర్యావరణ అనుమతులను మంజూరు చేయడం పర్యావరణ నిబంధనల ఉల్లంఘనగా పరిగణించాలంటూ దాఖలైన పిటిషన్లపై విచారణకు ప్రత్యేక ధర్మాసనం ఏర్పాటు చేయాలంటూ సుప్రీంకోర్టులో గురువారం ఓ పిటిషన్ దాఖలైంది. నిబంధనలను ఉల్లంఘించిన సంస్థలకు భారీగా జరిమానాలు విధిస్తూ, వాటికి పర్యావరణ అనుమతులు ఇవ్వచ్చంటూ గతేడాది నవంబర్‌లో సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. లేనిపక్షంలో, ఆ ప్రాజెక్టు కోసం వెచ్చించిన వేల కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అవుతుందని పేర్కొంది. అంతకుముందు ఇచ్చిన ఆదేశాలకు ఇవి పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నాయి. ఈ పరిణామాలను ప్రస్తావించిన పిటిషనర్ త్రిసభ్య ధర్మాసనం ఏర్పాటు చేయాలని తాజా పిటిషన్‌లో కోరారు. దీనిని గురువారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చిల ధర్మాసనం పరిశీలించి, సానుకూలంగా స్పందించింది.

డీఏ బకాయిలు చెల్లించాల్సిందే

బెంగాల్ సర్కారుకు సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ: కరువు భత్యం(డీఏ) బకాయిలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలను వెలువరించింది. డీఏను చట్టబద్ధమైన హక్కుగా పేర్కొంటూ 2008-2019 సంవత్సరాల డీఏ బకాయిలను ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదారులకు మార్చి 6వ తేదీలోగా చెల్లించాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. చట్టబద్ధమైన నిబంధనల ప్రకారం డీఏను ఆల్-ఇండియా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (ఏఐసీపీఐ)తో ముడిపెట్టి నిర్వచించిన తర్వాత.. ఆ విధానాన్ని మార్చే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని గురువారం జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ప్రశాంత్ కుమార్‌ల ధర్మాసనం స్పష్టం చేసింది. పెరుగుతున్న ధరల ప్రభావం ఉద్యోగులపై పడరాదనే ఉద్దేశంతోనే దీనిని తీసుకువచ్చారని తెలిపారు. కనీస జీవన ప్రమాణాలను కొనసాగించేందుకే తప్ప, డీఏ అంటే ఉద్యోగులకు ఇచ్చే ఒక అదనపు ప్రయోజనం మాత్రం కాదని పేర్కొంది. అంతేకాకుండా, ఎంత మొత్తం చెల్లించాలి, ఎన్ని విడతలుగ విడుదల చేయాలనే అంశాలను ఖరారు చేసేందుకు ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. మొదటి విడత చెల్లింపుల తర్వాత నివేదికను అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ తదుపరి విచారణను ఏప్రిల్ 15వ తేదీకి వాయిదా వేసింది.

వంద బాక్సుల్లో పేలుడు పదార్థాలు

పాలక్కడ్: కేరళలోని పాలక్కడ్‌లో ఓ పికప్ వ్యాన్‌లో తరలిస్తున్న 100కు పైగా బాక్సుల్లో ఉన్న పేలుడు పదార్థాలను పట్టుకున్నారు. రాష్ట్రం వెలుపలి నుంచి పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలను తరలిస్తున్నారంటూ అందిన నిఘా సమాచారం మేరకు బుధవారం రాత్రి వాహనాల తనిఖీ చేపట్టారు. అయితే, ఓ పికప్ వాహనం ఆగకుండా వెళ్లడంతో పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. పుచ్చకాయల వాహనంలో వందకు పైగా బాక్సుల్లో జెలాటిన్ స్టిక్స్, 20కి పైగా బాక్సుల్లో డిటోనేటర్లు ఉన్నాయని పాలక్కడ్ సౌత్ టౌన్ పోలీసులు తెలిపారు. కోయంబత్తూర్ నుంచి వీటిని త్రిస్సూర్‌లోని క్వారీ వద్దకు తీసుకెళ్తున్నట్లు డ్రైవర్ విచారణలో వెల్లడించాడన్నారు. పేలుడు పదార్థాల చట్టం కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టామన్నారు.

200 భారత వెబ్‌సైట్లను సీజ్ చేసిన అమెరికా

న్యూయార్క్: అనుమతి లేని, ప్రమాదకరమైన ఔషధాలను ఆన్‌లైన్‌లో విక్రయిస్తున్న భారత్‌కు చెందిన 200కు పైగా వెబ్‌సైట్‌లను స్తంభింప జేసినట్లు అమెరికా ఫెడరల్ అధికారులు తెలిపారు. ఇవన్నీ భారత్ కేంద్రంగా పనిచేసే ఓ నేర సంస్థకు చెందినవని చెప్పారు. ఈ సంస్థ సరఫరా చేసిన ఔషధాలను వినియోగించి ఆరుగురు చనిపోగా, నలుగురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారన్నారు. ఆన్‌లైన్‌లో అదేవిధంగా, యూఎస్ డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్(డీఈఏ) బృందాలు 'ఆపరేషన్ మెల్ట్‌డౌన్'లో భాగంగా దేశవ్యాప్తంగా సోదాలు జరిపి నలుగురిని అరెస్ట్ చేశాయని పేర్కొన్నారు. డ్రగ్స్ ముఠాలతో చేతులు కలిపిన ఆన్‌లైన్ ఫార్మసీ వెబ్‌సైట్లు సరైన ప్రిస్క్రిప్షన్లు లేకుండానే ప్రమాదకరమైన ఫెంటానిల్ వంటి వాటితో కూడిన కల్తీ మందులను అంటగడుతున్నాయన్నారు. ఈ వెబ్‌సైట్లు అమెరికాకు చెందినవిగా కనిపించేందుకు తప్పుడు చిరునామాలను ఇస్తున్నాయన్నారు.

ఐదు తేజస్ జెట్లు సిద్ధం: హెచ్‌ఏఎల్

న్యూఢిల్లీ: భారత వైమానిక దళానికి అందజేసేందుకు ఐదు తేజస్ తేలికపాటి యుద్ధ విమానాలను సిద్ధం చేసినట్లు ప్రభుత్వ రంగ హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హెచ్‌ఏఎల్) గురువారం ప్రకటించింది. మరో 9 విమానాల నిర్మాణం పూర్తయిందని తెలిపింది. త్వరలోనే వీటిని కూడా అందజేస్తామని తెలిపింది. దీనిపై ఐఏఎఫ్‌తో చురుగ్గా చర్చలు జరుపుతున్నట్లు వివరించింది. మొత్తం 83 తేజస్ ఎంకే-1ఏ జెట్ విమానాలను కొనుగోలు చేసేందుకు హాల్, ఐఏఎఫ్ మధ్య 2021లో రూ.48 వేల కోట్ల ఒప్పందం కుదిరింది. అయితే, విమానాలకు అవసరమైన పవర్ ఇంజిన్ల సరఫరాను అమెరికాకు చెందిన జనరల్ ఎలక్ట్రికల్ ఏరోస్పేస్ సంస్థ తీవ్ర జాప్యం చేయడంతో ఒప్పందం అమలు ఆలస్యమైంది. మొత్తం 42 యుద్ధ విమానాలకు గాను ప్రస్తుతం ఐఏఎఫ్ వద్ద 30 మాత్రమే ఉన్నాయి.

ఉక్రెయిన్-రష్యా శాంతి చర్చల్లో పురోగతి

కీవ్: ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగింపే లక్ష్యంగా అబూధాబి వేదికగా జరుగుతున్న అమెరికా, రష్యా శాంతి చర్చల్లో పురోగతి కన్పించింది. యుద్ధం ప్రారంభానికి కొద్ది నెలల ముందు స్తంభింపజేసిన రష్యా-అమెరికా అత్యున్నత స్థాయి సైన్యాధికారుల మధ్య కమ్యూనికేషన్ సంబంధాలను పునరుద్ధరించాలని రెండు దేశాలు గురువారం నిర్ణయించాయి. తొలి రౌండ్ చర్చలు గత నెలలో అబూధాబిలో జరగ్గా రెండో దఫా చర్చలు బుధవారం మొదలై గురువారం సైతం కొనసాగాయి. అమెరికా తరఫున యూఎస్ యూరోపియన్ కమాండ్ కమాండర్ అలెక్సస్ గ్రిన్‌కెన్‌విచ్, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్, పశ్చిమాసియాలో అమెరికా రాయబారి స్టీవ్ విట్కాఫ్, రష్యా, ఉక్రెయిన్ తరఫున సైన్యాధికారులు చర్చల్లో పాల్గొన్నారు.

216 మంది ఉగ్రవాదులు హతం

పాక్ ఆర్మీ వెల్లడి

ఇస్లామాబాద్: కల్లోలిత బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో గత కొద్ది రోజులుగా కొనసాగుతున్న ఆపరేషన్‌లో కనీసం 216 మంది ఉగ్రవాదులు హతమయ్యారని పాకిస్తాన్ ఆర్మీ గురువారం తెలిపింది. మరో 22 మంది భద్రతా సిబ్బంది, మహిళలు, చిన్నారులు కలిపి 36 మంది పౌరులు కూడా ప్రాణాలు కోల్పోయారంది. రాద్ ఉల్ ఫిత్నా-1 పేరుతో జనవరి 26వ తేదీన చేపట్టిన ఈ ఆపరేషన్ విజయవంతంగా ముగిసిందని తెలిపింది. ఉగ్రవాద బృందాల నాయకత్వాన్ని, పోరాట పటిమను తీవ్రంగా దెబ్బకొట్టామని, కమాండ్ కంట్రోల్ వ్యవస్థలను ధ్వంసం చేశామని పేర్కొంది. గత ఐదు రోజులుగా నిలిపివేసిన రైళ్ల రాకపోకలను గురువారం నుంచి తిరిగి అధికారులు మొదలుపెట్టారని వెల్లడించింది. ఇరాన్, అఫ్గానిస్తాన్, పాకిస్తాన్ సరిహద్దులను కలిపే ఈ ప్రావిన్స్‌లో బలూచ్ వేర్పాటువాద గ్రూపులు చురుగ్గా పనిచేస్తున్నాయి.

ముగ్గురు ఎమ్మెల్యేలపై కుకీల సామాజిక బహిష్కరణ

ఇంఫాల్: మణిపూర్‌లోని ప్రభుత్వంలో చేరిన ముగ్గురు కుకీ శాసనసభ్యుల సామాజిక బహిష్కరణకు కుకీ-జో కౌన్సిల్(కేజెడ్‌సీ) పిలుపునిచ్చింది. ఆ ముగ్గురూ శత్రువర్గమైన మైతేయిలతో చేతులు కలపడంతోపాటు సొంత వర్గాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించింది. ఇందుకు నిరసనగా ప్రధానంగా కుకీ-జోలుండే చురాచాంద్‌పూర్ జిల్లాలో శుక్రవారం పూర్తిబంద్‌కు పిలుపునిచ్చింది. మణిపూర్‌లోని ప్రధానమైన కుకీ-జో, మైతేయి వర్గాల మధ్య 2023 మే నుంచి హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటుండటం తెల్సిందే. దీంతో, గతేడాది ఫిబ్రవరిలో సీఎం బీరేన్ సింగ్ రాజీనామా చేయగా కేంద్రం రాష్ట్రపతి పాలన విధించింది. బుధవారం కుకీ వర్గానికి చెందిన బీజేపీ ఎమ్మెల్యే యుమ్నామ్ ఖేమ్‌చంద్ సింగ్ సీఎంగా ప్రమాణం చేయడం తెల్సిందే. కుకీ వర్గానికే చెందిన మరో బీజేపీ ఎమ్మెల్యే నెమ్చా కిప్‌జెన్, నాగా పీపుల్స్ ఫ్రంట్ ఎమ్మెల్యే డిఖోలు డిప్యూటీ సీఎంలుగా ప్రమాణం చేశారు. మణిపూర్ అసెంబ్లీలోని మొత్తం 10 మంది కుకీ ఎమ్మెల్యేల్లో ఏడుగురు బీజేపీకి చెందిన వారే. హమార్ గిరిజన తెగకు చెందిన ఎమ్మెల్యే సనటే, కుకీ-జో ఎమ్మెల్యే ఖౌటెలు ప్రభుత్వంలో తమను కూడా భాగస్వాములుగా గుర్తించాలంటూ గవర్నర్ ఏకే భల్లాకు వినతిపత్రం అందజేశారు. హమార్ తెగ కూడా కుకీ-జో వర్గం కిందికే వస్తుంది. ఈ నేపథ్యంలోనే కేజెడ్‌సీ వీరి సామాజిక బహిష్కరణకు పిలుపునివ్వడం గమనార్హం.

బెంగాల్‌లో ఒంటరిగానే: కాంగ్రెస్

న్యూఢిల్లీ: పశ్చిమబెంగాల్ అసెంబ్లీకి త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఒంటరిగానే బరిలోకి దిగుతామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అసెంబ్లీలోని మొత్తం 294 సీట్లలోనూ పోటీ చేస్తామని తెలిపింది. పశ్చిమబెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, రాష్ట్ర పార్టీ సీనియర్ నేతల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఢిల్లీలో కాంగ్రెస్ చీఫ్ ఖర్గే నివాసంలో గురువారం జరిగిన ఈ భేటీలో అగ్ర నేత రాహుల్ గాం. దీతోపాటు కేసీ వేణుగోపాల్, అహ్మద్ మిర్, అధిర్ రంజన్ తదితరులు పాల్గొని ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాన్ని చర్చించినట్లు పేర్కొంది. పొత్తుల కారణంగా పార్టీ దిగువ స్థాయి కేడర్‌లో స్థైర్యం దెబ్బతింటుందనే అభిప్రాయం వ్యక్తమైందని తెలిపింది. 2021 ఎన్నికల్లో వామపక్షాలతో జట్టు కట్టిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటూ దక్కలేదు.

ఏనుగుల దాడిలో ముగ్గురు మృతి

బొకారో: జార్ఖండ్‌లోని బొకారోలో ఏనుగుల గుంపు ఓ ఇంటిని ధ్వంసం చేసి, అందులో ఉన్న ముగ్గురినీ తొక్కి చంపేశాయి. మహువాతండ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బర్కిపున్ను గ్రామంలో గురువారం వేకువజామున 3 గంటల సమయంలో ఘటన చోటుచేసుకుంది. ఆహారం కోసం దాడి చేసిన ఐదు ఏనుగుల గుంపు ఓ ఇంటిలోని సగం భాగాన్ని నేలమట్టం చేశాయి. ఇంట్లో దాక్కున్న వారు వాటి బారి నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించారు. అయితే, ఏనుగులు ముగ్గురిని తొండాలతో కొట్టి, తొక్కి చంపాయి. ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో దంపతులు, వారి బంధువు ఉన్నారు. వారం రోజులుగా ఈ గుంపు ఆ ప్రాంతంలో సంచరిస్తోందని అటవీ అధికారులు తెలిపారు. రాష్ట్రంలో ఒక్క జనవరిలోనే ఏనుగుల దాడుల్లో కనీసం 25 మంది ప్రాణాలు కోల్పోయారని అధికారులు చెప్పారు. ఇందులో 20 మందిని ఒకే ఒక్క ఏనుగు బలి తీసుకుందన్నారు.

అనురాగ్ ఠాకూర్‌కు ఊరట

- బీసీసీఐ వ్యవహారాల్లో మళ్లీ పాల్గొనవచ్చు
- 2017నాటి ఉత్తర్వులను సవరిస్తూ సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ: బీసీసీఐ (బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా) మాజీ అధ్యక్షుడు, కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. భారత క్రికెట్ బోర్డు వ్యవహారాల్లో జోక్యం చేసుకోవచ్చంటూ 2017లో ఇచ్చిన ఆదేశాలను సవరించింది. అప్పటి ఆదేశాలను సవరించాలంటూ ఠాకూర్ వేసిన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చిల ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది.

కేసు నేపథ్యమిదీ..

ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్న భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుకు ఒక రాజ్యాంగాన్ని రూపొందించడం సహా బోర్డు పనితీరులో పారదర్శకత తెచ్చేందుకు అవసరమైన సంస్కరణలను చేపట్టాలంటూ అప్పట్లో బీసీసీఐ చైర్మన్‌గా ఉన్న అనురాగ్ ఠాకూర్‌కు సుప్రీంకోర్టు సూచించింది. ఇందుకోసం నియమించిన లోథా కమిటీ కొన్ని సూచనలతో బోర్డుకు నివేదిక అందించింది. వీటిని బోర్డు అమలు చేయలేదు. పైపెచ్చు, తమది స్వతంత్ర సంస్థగా ప్రకటించాలంటూ అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) చైర్‌పర్సన్ శశాంక్ మనోహర్‌కు బీసీసీఐ చైర్మన్‌గా ఉన్న ఠాకూర్ ఓ లేఖ రాయడం తీవ్ర వివాదాస్పదమైంది. అనంతరం దీనిపై, సుప్రీంకోర్టుకు బీసీసీఐ చైర్మన్ ఠాకూర్ తప్పుడు అఫిడవిట్ సమర్పించారు. ఈ అంశాన్ని అత్యున్నత న్యాయస్థానం సీరియస్‌గా తీసుకుంది. తమ ఆదేశాల నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించారంటూ, ధిక్కార చర్యలకు ఉపక్రమించింది. అయితే, ఠాకూర్ స్వయంగా న్యాయస్థానానికి హాజరై, బేషరతు క్షమాపణలు చెప్పడంతో శాంతించింది. అయితే, బోర్డు కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, పదవి నుంచి తక్షణమే వైదొలగాలంటూ ఠాకూర్‌కు 2017 జనవరిలో ఆదేశాలిచ్చింది.

ఠాకూర్ వాదన ఇదే..

కోర్టు ఆదేశాల మేరకు బోర్డు పదవికి, కార్యకలాపాలకు దూరంగా ఉండబట్టి 9 ఏళ్లు గడిచాయని గుర్తుచేశారు. తనపై విధించిన నిషేధాన్ని ఇకనైనా ఎత్తివేయాలని కోరారు. జీవితకాలం నిషేధంగా అప్పటి ఆదేశాల్లో సుప్రీంకోర్టు స్పష్టంగా పేర్కొనలేదని తెలిపారు. బోర్డు చైర్మన్ హోదాలో అప్పట్లో చోటుచేసుకున్న అన్ని పరిణామాలకు తానే బాధ్యత వహించాల్సి వచ్చిందని పేర్కొన్నారు.

నేరానికి తగిన శిక్ష..

వాదనలు విన్న ధర్మాసనం ఈ కేసులో ప్రపోర్షనాలిటీ సిద్ధాంతాన్ని వర్తింపజేయడం సరైందని భావిస్తున్నామంది. 'వాస్తవానికి న్యాయస్థానం ఠాకూర్‌పై జీవితకాల నిషేధాన్ని విధించాలని అనుకోలేదు. కేసులోని వాస్తవాలు, పరిస్థితులను బట్టి కఠినమైన నిషేధం విధించాల్సిన అవసరం లేదని భావిస్తున్నాం. పరిపాలనాపరమైన లోపానికి జీవితకాలం పాటు పదవులకు దూరం చేయడం అతి అవుతుంది'అని ధర్మాసనం పేర్కొంది. 2017లో ఇచ్చిన ఆదేశాలు ఆ సమయానికి అవసరమైనవే తప్ప, శాశ్వతం కాదన్న ధర్మాసనం.. ఠాకూర్ తిరిగి బీసీసీఐ వ్యవహారాల్లో పాల్గొనవచ్చని తెలిపింది.

ఢిల్లీ, గుజరాత్‌లలో 'భారత్ ట్యాక్సీ'

- ప్రారంభించిన హోం మంత్రి అమిత్ షా
- మూడేళ్లలో దేశవ్యాప్తంగా సేవలు

న్యూఢిల్లీ: సహకార రంగంలో దేశంలోని మొట్టమొదటిసారి యాప్‌తో పనిచేసే రైడ్ ఆధారిత 'భారత్ ట్యాక్సీ' రవాణా సేవలు గురువారం దేశ రాజధాని ఢిల్లీ-ఎన్‌సీఆర్(దేశ రాజధాని ప్రాంతం)లో ప్రారంభమయ్యాయి. ఈ సేవలను హోం మంత్రి అమిత్ షా ప్రారంభించారు. వచ్చే మూడేళ్లలో ఈ సేవలను దేశవ్యాప్తంగా విస్తరించనున్నట్లు ఆయన వివరించారు. అమూల్ వంటి దేశంలోని టాప్-8 సహకార సంస్థలు కలిసి ఈ వేదికను ఏర్పాటు చేశాయి. ఈ వేదిక సహకార్ ట్యాక్సీ కోఆపరేటివ్ లిమిటెడ్ నిర్వహణలో ఉంటుందని, దీనిని ఇఫ్కో, నాబార్డ్, అమూల్, క్రిభ్‌కో వంటి ప్రముఖ సంస్థలు ప్రమోట్ చేస్తున్నాయని మంత్రి వివరించారు. ఎస్‌బీఐ, ఢిల్లీ ట్రాఫిక్ పోలీస్, ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్, ఎయిర్‌పోర్ట్ అథారిటీ, ఇఫ్కో టోకియో ఇన్సూరెన్స్ వంటి సంస్థలతో భారత్ ట్యాక్సీ ఎంవోయూలను కుదుర్చుకుందన్నారు. భారత్ ట్యాక్సీ ద్వారా డ్రైవర్ల ఆదాయం మరింతగా పెరగడంతోపాటు యజమానులుగా మారే అవకాశం కూడా వారికి రానుందన్నారు. యాప్ ఆధారిత ఇతర రైడింగ్ ఆధారిత రవాణా వేదికలు డ్రైవర్లకు తక్కువ ప్రతిఫలం అందిస్తున్నాయని చెప్పారు. లాభాలను భారత్ ట్యాక్సీతో సంబంధమున్న డ్రైవర్లందరికీ నేరుగా పంచుతామన్నారు. భారత్ ట్యాక్సీ వేదికలో మహిళల భద్రతకు ప్రాధాన్యమిస్తామన్నారు. ఈ యాప్‌లోనే సారథి దీదీ అనే ప్రత్యేక విండో అందుబాటులోకి రానుందన్నారు. ఈ విండోలో బుక్ చేసుకున్న మహిళలను సారథి దీదీలే వచ్చి పికప్ చేసుకుంటారని అమిత్ షా వివరించారు. ప్రస్తుతం ఉబర్, ఓలా, రాపిడోల ప్రాబల్యమున్న ఈ రంగంలో మూడేళ్లలోనే భారత్ ట్యాక్సీ అగ్రస్థానానికి ఎదుగుతుందని, కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, ద్వారక నుంచి కామాఖ్య వరకు డ్రైవర్ల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతుందన్నారు. డిసెంబర్ 2 నుంచి ప్రయోగాత్మకంగా మొదలైన భారత్ ట్యాక్సీలో ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో 2.5 లక్షల మంది డ్రైవర్లు చేరారని, మరో 8.5 లక్షల మంది ప్రయాణికులు ఇందులో ఉన్నారని అమిత్ షా చెప్పారు.

కర్ణాటక వాసికి రూ.49 కోట్ల జాక్‌పాట్

ఉడుపి: కర్ణాటక రాష్ట్రం ఉడుపి జిల్లా వాసి ఒకటీరెండూ కాదు ..ఏకంగా రూ.49 కోట్ల జాక్‌పాట్ కొట్టేశారు. యూఏఈ రాజధాని అబుదాబిలో నిర్వహించే ప్రముఖ బిగ్ టికెట్ రాఫిల్ డ్రాలో ఆయన 2 కోట్ల దిర్హమ్‌ల లాటరీ గెల్చుకున్నారు. ఉడుపి జిల్లా ఉద్యావర్‌కు చెందిన శంతను షెట్టిగార్(33) మరో స్నేహితుడితో కలిసి ఈ టికెట్ కొనుగోలు చేశారు. వీరు కొనుగోలు చేసిన 305810 నంబర్ టికెట్‌కు మంగళవారం నిర్వహించిన నెలవారీ డ్రాలో ఈ అదృష్టం వరించింది. ప్రస్తుతం షెట్టిగార్ ఒమన్ రాజధాని మస్కట్‌లో రిటైల్ రంగంలో ఉద్యోగ బాధ్యతల్లో ఉన్నారు. రాఫిల్ డ్రా లాటరీకి గల్ఫ్‌తోపాటు ఇతర ప్రాంతాల్లోనూ మంచి పేరుంది. విజేతల్లో భారతీయులు కూడా ఎక్కువమందే ఉంటున్నారు. లాటరీ తనకే దక్కుతుందని అస్సలు అనుకోలేదని శంతను షెట్టిగార్ చెప్పారు. ముందు కుదిరిన ఒప్పందం ప్రకారం తనతోపాటు కలిసి టికెట్ కొనుగోలు చేసిన స్నేహితుడికి లాటరీలో వాటా ఇస్తానన్నారు. శంతను షెట్టిగార్ లాటరీ గెలుచుకున్నారన్న వార్త తెలిసిన ఆయన స్నేహితులు, బంధువులు సంతోషం వ్యక్తం చేశారు.

గతంలో ఇచ్చిన భూములను అభివృద్ధి చేయండి

మోదీ సర్కార్‌కు మమతా బెనర్జీ చురక

కోల్‌కతా: తాము సరిహద్దు భూములు ఇవ్వకపోవడంతోనే మయన్మార్ నుంచి బంగ్లాదేశ్ నుంచి అక్రమచొరబాట్లు జరుగుతున్నాయన్న ఆరోపణలను బెంగాల్ సీఎం మమత ఖండించారు. గవర్నర్ ప్రసంగంపై చర్చ సందర్భంగా మమత గురువారం రాష్ట్ర అసెంబ్లీలో మాట్లాడారు. 'బంగ్లాదేశ్‌తో సరిహద్దు వెంట ఇంకొంత రాష్ట్ర భూములను కేంద్రప్రభుత్వానికి అప్పగించడానికి మాకు ఎలాంటి అభ్యంతరాలు లేవు. ఇప్పటికే ఇచ్చిన భూముల్లో సరిహద్దు కంచె వంటి అభివృద్ధి పనులు పూర్తిచేసి చూపించండి. అదనపు భూములు ధారాదత్తం చేసేముందు మా డిమాండ్ నెరవేర్చండి. సరిహద్దు వెంట బీఎస్‌ఎఫ్ అధికార పరిధిని 50 కి.మీ.లకు బదులుగా పాత 15 కి.మీ.లకే పరిమితం చేయండి. గతంలో మేం ఇచ్చిన భూముల వివరాలను హోం మంత్రి ఎందుకు ఎక్కడా ప్రస్తావించట్లేదు?' అని మమత నిలదీశారు. 'చొరబాట్లు అంటున్నారేగానీ చొరబాట్ల సమాచారాన్ని కేంద్ర విభాగాలు రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోవట్లేదు' అని మమత అన్నారు.

కశ్మీరీలకు మద్దతుగా పాక్‌లో ర్యాలీలు

ఇస్లామాబాద్: కశ్మీరీ ప్రజలకు సంఘీభావంగా గురువారం పాకిస్తాన్ వ్యాప్తంగా ర్యాలీలు జరిగాయి. జమ్మూకశ్మీర్ సమస్యకు పరిష్కారం కశ్మీర్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం, ఐరాస భద్రతా మండలి తీర్మానాలను అమలు చేయడమేనని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అన్నారు. కశ్మీర్ సాలిడారిటీ డేను పురస్కరించుకుని ముజఫరాబాద్‌లోని పీవోకే అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. కశ్మీర్ పాకిస్తాన్‌లో భాగంగా మారనుందన్నారు. పాకిస్తాన్ వ్యవస్థాపకుడు జిన్నా ప్రకటించిన విధంగానే దేశ విదేశాంగ విధానానికి కశ్మీరే ప్రాతిపదికగా ఉంటుందని తెలిపారు. కశ్మీర్ అంశాన్ని పాలస్తీనాతో ముడిపెట్టిన షెహబాజ్ షరీఫ్ ఈ సందర్భంగా హతులైన ఉగ్రవాదులు బుర్హాన్ వనీ, సయ్యద్ అలీ జిలానీ వంటి వారి పేర్లను ప్రస్తావించారు. అనంతరం సరిహద్దుల్లోని ఫార్వర్డ్ పోస్ట్‌ను సందర్శించి, సైనికులతో మాట్లాడారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ ఆసిమ్ మునీర్, అధ్యక్షుడు జర్దారీ కూడా కశ్మీర్ ప్రజలకు సంఘీభావం తెలిపారని ప్రభుత్వం వెల్లడించింది. సదస్సులు, సమావేశాలతోపాటు ఉదయం 10 గంటల సమయంలో దేశవ్యాప్తంగా ఒక నిమిషం మౌనం పాటించినట్లు ప్రభుత్వ రేడియో వెల్లడించింది.

రాజ్యాంగ రచనకు అనుసరించిన పద్ధతి?

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

పాలిటీ

భారత రాజ్యాంగ రచన - రాజ్యాంగ పరిషత్తు

రాజ్యాంగ అమలు తేది

జనవరి 26ను రాజ్యాంగ అమలు తేదీగా నిర్ణయించడానికి చారిత్రక నేపథ్యం ఉంది. నెహ్రూ అధ్యక్షతన జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ 'లాహోర్ సమావేశం'(1929 డిసెంబర్ 31) జనవరి 26ను పూర్ణ స్వరాజ్య దినోత్సవంగా ప్రకటించింది. ఆ సంఘటనకు గుర్తుగా జనవరి 26ను అమలు తేదీగా నిర్ణయించారు.

రాజ్యాంగ పరిషత్తు ఇతర విధులు

భారత రాజ్యాంగ పరిషత్తు రాజ్యాంగ రచనతోపాటు కొన్ని సాధారణ చట్టాలను కూడా రూపొందించి ఆమోదించింది.
అందులోని ముఖ్యాంశాలు.

- 1947 జూలై 22న జాతీయ జెండాను ఆమోదించింది.
- రాజ్యాంగ పరిషత్తు కేంద్ర శాసనసభగా కూడా పనిచేసింది. స్వతంత్ర శాసనసభగా 1947 నవంబర్ 17న సమావేశమై మొదటి స్పీకర్‌గా జి.వి.మౌలాంకర్‌ను ఎన్నుకుంది.
- భారత రాజ్యాంగ పరిషత్తు చిహ్నంగా ఏనుగును గుర్తించింది.
- దేవనాగరి లిపిలో ఉన్న హిందీని కేంద్ర ప్రభుత్వ భాషగా 1949 సెప్టెంబర్ 14న ఆమోదించింది.
- కామన్‌వెల్త్‌లో భారత సభ్యత్వాన్ని 1949 మే నెలలో ధ్రువీకరించింది.
- తొలి రాష్ట్రపతిగా రాజేంద్రప్రసాద్‌ను 1950 జనవరి 24న ఎన్నుకుంది (అప్పటి వరకు ఎన్నికైన పార్లమెంటు ఏర్పడలేదు కాబట్టి).
- 1950 జనవరి 24న జాతీయ గీతాన్ని, జాతీయ గేయాన్ని ఆమోదించింది.

సబ్ కమిటీలు

కమిటీ పేరు	చైర్మన్
ప్రాథమిక హక్కుల ఉప కమిటీ	జె.బి. కృపలాని
మైనారిటీల సబ్ కమిటీ	హెచ్.సి.ముఖర్జీ
ఈశాన్య రాష్ట్రాల హక్కుల కమిటీ	గోపినాథ్ బోర్డోలాయ్
ప్రత్యేక ప్రాంతాల కమిటీ	ఎ.వి.టక్కర్

రాజ్యాంగ రచనకు అనుసరించిన పద్ధతి

రాజ్యాంగ రచనలో పరిషత్తు ఏ అంశాన్నీ ఓటింగ్ ద్వారా ఆమోదించలేదు. ప్రతి ప్రతిపాదనను, సమస్యను సుదీర్ఘంగా చర్చించి సర్దుబాటు, సమన్వయం లేదా ఏకాభిప్రాయ సాధన ద్వారా పరిష్కరించిందని ప్రఖ్యాత రాజ్యాంగ నిపుణులు 'గ్రాన్‌విలె ఆస్టిన్' పేర్కొన్నారు.

సమ్మతి పద్ధతి (Consensus)

ఒక సమస్య లేదా ప్రతిపాదన వచ్చినప్పుడు భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, చర్చల ద్వారా దాదాపు అందరు సభ్యులు ఒప్పుకునేలా చేసే పద్ధతి. ఈ పద్ధతి ద్వారా సమాఖ్య వ్యవస్థ, ప్రాంతాల ప్రత్యేకత, భాషకు సంబంధించిన అంశాలను పరిష్కరించారు.

సమన్వయ పద్ధతి (Accommodation)

ఒక సమస్యపై మధ్యే మార్గాన్ని సాధించడం. పరస్పర వ్యతిరేక వాదనలు ఉన్నప్పుడు సుదీర్ఘంగా చర్చించి గుణ దోషాలపై వివేచనతో, తర్కబద్ధంగా ఒక అభిప్రాయానికి రావడం. భారత రాజ్యాంగంలోని చాలా అంశాలను ఈ పద్ధతి ద్వారానే అంగీకరించారు.

రాజ్యాంగం - ముఖ్య ఆధారాలు

భారత రాజ్యాంగ రచనపై ఆనాటి ప్రపంచ రాజ్యాంగాల ప్రభావం గణనీయంగా ఉంది. వివిధ దేశాల్లోని రాజ్యాంగాల్లో ఉన్న ఉత్తమ లక్షణాలను స్వల్ప మార్పులతో రాజ్యాంగంలో పొందుపరిచారు. అందుకే భారత రాజ్యాంగాన్ని 'అతుకుల బొంత' అంటారు. మన రాజ్యాంగానికి అత్యంత ముఖ్యమైన ఆధారం భారత ప్రభుత్వ చట్టం -1935. అందుకే రాజ్యాంగాన్ని '1935 చట్టానికి నకలు'గా అభివర్ణిస్తారు.

భారత రాజ్యాంగంలో మౌలికాంశాలు

భారత రాజ్యాంగంలో కింది లక్షణాలను స్వతహాగా ఏర్పాటు చేసుకున్నాం.

- రాష్ట్రపతిని ఎన్నుకునే నియోజక గణం
- పంచాయతీరాజ్ వ్యవస్థ
- అల్పసంఖ్యాక వర్గాలకు ప్రత్యేక హక్కులు.
- రక్షిత వివక్షత
- ఆర్థిక సంఘం, కేంద్ర, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్, భాషా సంఘాలకు సంబంధించిన ప్రత్యేకాంశాలు.
- ఏకీకృత సమగ్ర న్యాయ వ్యవస్థ
- అఖిల భారత సర్వీసులు
- ఏక పౌరసత్వం

రాజ్యాంగ పరిషత్తు-అదనపు, విశిష్ట సమాచారం

- రాజ్యాంగ పరిషత్తు రచనకు అయిన ఖర్చు - రూ. 64 లక్షలు.
- భారత రాజ్యాంగానికి ఆధార రాజ్యాంగాల సంఖ్య - 60
- రాజ్యాంగ పరిషత్తులో నామినేటెడ్ సభ్యుల సంఖ్య - 15. ముఖ్య నామినేటెడ్ సభ్యులు.. సర్వేపల్లి రాధాకృష్ణన్, కె.టి.షా
- రాజ్యాంగ పరిషత్తులో సభ్యులు కానివారు - బి.యస్.రావు, ఎస్.వరదాచారియర్, హెచ్.వి.కామత్.
- డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత అని అభివర్ణించింది- అనంత శయనం అయ్యంగార్
- బి.ఆర్.అంబేద్కర్‌ను 'నైపుణ్యం ఉన్న పైలెట్'గా పేర్కొంది- డాక్టర్ రాజేంద్రప్రసాద్
- డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, గోపాలస్వామి అయ్యంగార్, అల్లాడి క్రిష్ణస్వామి అయ్యర్, బి.ఎన్.రావును 'పెట్టీ ఫోరం' అంటారు.
- డాక్టర్ బి.ఎన్.రావును 'రాజ్యాంగ పరిషత్తుకు స్నేహితుడు, మార్గదర్శి, తత్వవేత్త'గా పేర్కొంటారు.
- రాజ్యాంగ పరిషత్తులో ఎక్కువ సవరణలు ప్రతిపాదించింది -హెచ్.వి.కామత్.



- రాజ్యాంగ పరిషత్తుకు కార్యదర్శిగా వ్యవహరించింది - హెచ్.బి.అయ్యంగార్
- రాజ్యాంగ పరిషత్తులో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా తరపున ప్రాతినిధ్యం వహించినవారు - సోమనాథ్ లహరి
- రాజ్యాంగ విధులను నిర్వర్తించే సమయంలో మాత్రమే డాక్టర్ రాజేంద్రప్రసాద్ అధ్యక్షులుగా వ్యవహరించారు.
- రాజ్యాంగ పరిషత్తు తాత్కాలిక పార్లమెంటుగా శాసన విధులు నిర్వహించినప్పుడు జి.వి.మౌలాంకర్ స్పీకర్‌గా వ్యవహరించారు. అనంత శయనం అయ్యంగార్ ఉపాధ్యక్షుడిగా వ్యవహరించారు.
- రాజ్యాంగ పరిషత్తును ఉద్దేశించి చివరిగా బ్రిటిష్ గవర్నర్ జనరల్ మౌంట్‌బాటన్ మాట్లాడారు.
- రాజ్యాంగ రచన కాలీగ్రాఫర్ - ప్రేమ్ బెహారి నారాయిణ్ రైజ్దా. రాజ్యాంగానికి, ప్రవేశికకు ఆర్ట్ వర్క్ చేసింది - నందన్ లాల్ బోస్.
- హన్సా మెహతా భారత జాతీయ పతాకాన్ని రాజ్యాంగ పరిషత్తులో సమర్పించారు.
- మౌలిక రాజ్యాంగ ప్రతిని పార్లమెంట్ గ్రంథాలయంలో భద్రపరిచారు. మౌలిక రాజ్యాంగంలో 230 పేజీలు ఉన్నాయి.

రాజ్యాంగ పరిషత్తు నిర్మాణం పనితీరుపై విమర్శ

- రాజ్యాంగ పరిషత్తు సార్వభౌమ సంస్థ కాదు. ప్రజలకు నేరుగా ప్రాతినిధ్యం వహించలేదు. కేవలం 28 శాతం జనాభాకు మాత్రమే ప్రాతినిధ్యం లభించింది.
- ప్రజలు తమను తాము వ్యక్తీకరించుకోవడానికి అవసరమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు అవరోధం కల్పించింది.
- స్వదేశీ సంస్థానాల ప్రతినిధులు నామినేషన్ పద్ధతి ద్వారా సభ్యత్వం పొందడం ప్రాతినిధ్య ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం.
- రాజ్యాంగ పద్ధతిలో ఒక వర్గం (హిందువులు) ఆధిపత్యం ఉండేదని పాశ్చాత్య రచయితల అభిప్రాయం.

ఆధారం	గ్రహించిన అంశాలు
1935 చట్టం	కేంద్ర, రాష్ట్రాలతో సమాఖ్య వ్యవస్థ, ఫెడరల్ కోర్టు, రాష్ట్రపతి పాలన (ఆర్టికల్ 356), గవర్నర్ పదవి, విచక్షణాధికారాలు, పబ్లిక్ సర్వీస్ కమిషన్లు, ఇతర పరిపాలన అంశాలు.
బ్రిటిష్ రాజ్యాంగం	పార్లమెంటు/కేబినెట్ తరహా పాలనా పద్ధతి, ద్విసభా పద్ధతి, సమన్యాయ పాలన, శాసన నిర్మాణ ప్రక్రియ, శాసన సభ్యుల స్వాధికారాలు, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్, అటార్నీ జనరల్ మొదలైన పదవులు, రిట్లు జారీచేసే విధానం.
అమెరికా రాజ్యాంగం	ప్రాథమిక హక్కులు, న్యాయసమీక్ష, స్వతంత్ర ప్రతిపత్తి ఉన్న న్యాయశాఖ, ఉప రాష్ట్రపతి రాజ్యసభకు చైర్మన్‌గా వ్యవహరించడం, రాష్ట్రపతిని తొలగించే మహాభియోగ తీర్మానం, ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు, రాజ్యాంగ సవరణ బిల్లుకు రాష్ట్రాలు ఆమోదం తెలపడం.
కెనడా	బలమైన కేంద్ర ప్రభుత్వం, గవర్నర్ నియామక పద్ధతి. రాజ్యాంగం అవశిష్ట అధికారాలను కేంద్రానికి ఇవ్వడం, ఆర్టికల్ 143 ప్రకారం రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహా కోరడం.
ఐర్లాండ్ రాజ్యాంగం	ఆదేశిక సుత్రాలు, రాష్ట్రపతిని ఎన్నుకునే నైష్పత్తిక ప్రాతినిధ్యం, ఓటు బదిలీ పద్ధతి, రాజ్యసభకు విశిష్ట సభ్యుల నియామకం.
వైమార్ రిపబ్లిక్(జర్మనీ)	జాతీయ అత్యవసర పరిస్థితి, ప్రాథమిక హక్కులను రద్దుచేసే అధికారం మొదలైనవి. (వైమార్ అనేది జర్మనీ దేశ రాజ్యాంగ పరిషత్తు సమావేశమైన నగరం).
ఆస్ట్రేలియా	ఉమ్మడి జాబితా, పార్లమెంటు ఉభయసభల సంయుక్త సమావేశం (బిల్లు ఆమోదం విషయంలో వివాదం తలెత్తితే), వాణిజ్య, వ్యాపార లావాదేవీలు, అంతర్రాష్ట్ర వ్యాపారం.
దక్షిణాఫ్రికా	రాజ్యాంగ సవరణ విధానం, రాజ్యసభ సభ్యుల ఎన్నిక పద్ధతి.
ఫ్రాన్స్	గణతంత్ర విధానం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, తాత్కాలిక సభాధ్యక్షుల నియామకం.
రష్యా	ప్రాథమిక విధులు, దీర్ఘకాలిక ప్రణాళిక, సామ్యవాద సూత్రాలు.
జపాన్	నిబంధన 21లో పేర్కొన్న చట్టం నిర్దేశించిన పద్ధతి.
స్విట్జర్లాండ్	ప్రధాని, మంత్రిమండలి మధ్య సమష్టి బాధ్యత.

రాజ్యాంగ పరిషత్ సమావేశాలు

సమావేశాలు	కాలం	పని విధానం - దశలు
మొదటి సమావేశం	1946 డిసెంబర్ 09-23	I. ఈ దశలో రాజ్యాంగ రచన విధుల్ని నిర్వర్తించింది.
రెండో సమావేశం	1947 జనవరి 20-25	
మూడో సమావేశం	1947 ఏప్రిల్ 28-మే 02	
నాలుగో సమావేశం	1947 జూలై 14-31	
అయిదో సమావేశం	1947 ఆగస్టు 14-30	
ఆరో సమావేశం	1948 జనవరి 27	
ఏడో సమావేశం	1948 నవంబర్ 4 నుంచి 1949 జనవరి 08	II. రాజ్యాంగ రచన విధులతో పాటు తాత్కాలిక పార్లమెంటు విధులను కూడా నిర్వర్తించింది.
ఎనిమిదో సమావేశం	1949 మే 16 - జూన్ 16	
తొమ్మిదో సమావేశం	1949 జూలై 30 - సెప్టెంబర్ 18	
పదో సమావేశం	1949 అక్టోబర్ 6-17	
పదకొండో సమావేశం	1949 నవంబర్ 14-26	III. 1949 నుంచి 1952 వరకు కేవలం తాత్కాలిక పార్లమెంటు విధులను మాత్రమే నిర్వర్తించింది.

ముఖ్య ప్రపంచ రాజ్యాంగాల రచనా కాలం- తులనాత్మక పరిశీలన

దేశం	ప్రకరణల సంఖ్య	రచనకు పట్టిన కాల వ్యవధి
అమెరికా	7	నాలుగు నెలల కంటే తక్కువ కాలం
కెనడా	147	2 సంవత్సరాల 6 నెలలు
ఆస్ట్రేలియా	126	9 సంవత్సరాలు
దక్షిణాఫ్రికా	153	1 సంవత్సరం
భారతదేశం	395	2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు

ఉప్పు కలిపితే ఉత్తమ విద్యుత్ వాహకంగా మారే నీరు!

టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

భౌతిక శాస్త్రం

విద్యుత్

విద్యుత్ అనేది ఆవేశాల వల్ల జనించే శక్తి స్వరూపం. దీని గురించి మొదటిసారిగా క్రీ.పూ. 600 ఏళ్ల కిందట 'ఏథెన్స్' (గ్రీస్ రాజధాని) పట్టణంలో ఏడుగురు మేధావులు పరిశోధన చేశారు. పరిశోధనల్లో భాగంగా వీరు 'అంబర్' అనే ఒక రాయిని జంతు చర్మంతో కొంతసేపు రాపిడి చేసినప్పుడు (రుద్దడం) వాటి ఉపరితలాలపై వ్యతిరేక ఆవేశాలు ఏర్పడతాయని, అవి పరస్పరం ఆకర్షించుకుంటాయని తెలుసుకున్నారు.

విద్యుత్ గురించి తొలిసారిగా 16వ శతాబ్దంలో విలియం గిల్‌బర్ట్ శాస్త్రీయ పరిశోధన చేశాడు. ఆ తర్వాత అనేక మంది శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారు.

విద్యుత్ ఆవేశం: విద్యుత్ ఆవేశాన్ని Q అనే అక్షరంతో సూచిస్తారు. దీన్ని 'కూలుంబ్' ప్రమాణాల్లో కొలుస్తారు.

$Q = ne$

n = ఎలక్ట్రాన్ల సంఖ్య

e = ఎలక్ట్రాన్ ఆవేశం

$= -1.602 \times 10^{-19}$ కూలుంబ్స్

- ధనావేశాలు, రుణావేశాలు సమానంగా ఉన్న ఏ వస్తువునైనా విద్యుత్ దృష్ట్యా 'తటస్థ ఆవేశ పదార్థం' అంటారు. ఇలాంటి పదార్థాలను తాకినప్పుడు ఎలాంటి 'షాక్' కలుగదు.
- బెంజిమన్ ఫ్రాంక్లిన్ అనే శాస్త్రవేత్త మొదటిసారిగా విద్యుత్ ఆవేశాలను ధనావేశాలు, రుణావేశాలుగా విభజించారు. వీటిలో సజాతి ఆవేశాలు వికర్షించుకుంటాయి, విజాతి ఆవేశాలు ఆకర్షించుకుంటాయి.

అనువర్తనాలు

- ఒక సబ్బు బుడగ ఉపరితలంపై సజాతి ఆవేశాలను ఇచ్చినప్పుడు అవి పరస్పరం వికర్షించుకొని, ఒకదాని నుంచి మరొకటి దూరం వెళ్లడం వల్ల ఆ బుడగ పరిమాణం పెరుగుతుంది.
- ఒక వస్తువు ఉపరితలంపై కొంత ఆవేశాన్ని ఇచ్చినప్పుడు అది ఆ వస్తువు మూలలు లేదా శీర్ష భాగాల వద్ద కేంద్రీకృతమవుతుంది. ఈ ధర్మం ఆధారంగా బెంజిమన్ ఫ్రాంక్లిన్ పిడుగు బారి నుంచి ఇళ్లు, కట్టడాలను రక్షించడానికి కావాల్సిన 'లైటెనింగ్ కండక్టర్స్' కనుగొన్నాడు.
- ఒక బోలు వస్తువు లోపల ఇచ్చిన ఆవేశం ఆ వస్తువు ఉపరితలం పైకిచేరి స్థిరత్వం పొందుతుంది. కాబట్టి పిడుగు పడే సమయంలో కారులో ప్రయాణిస్తున్న వ్యక్తి తనను తాను రక్షించుకోవడానికి ఆ కారు లోపలే ఉండాలి. కారు అనేది లోపల ఖాళీగా ఉన్న ఒక బోలు వస్తువు లాంటిది. దానిపై పతనమైన ఆవేశం ఆ కారు ఉపరితలంపై మాత్రమే స్థిరత్వం పొందుతుంది. కారు లోపలికి చొచ్చుకువెళ్లదు.

గమనిక: భూమిలో అనంత సంఖ్యలో ధన, రుణ ఆవేశాలు ఉంటాయి. కాబట్టి భూమి ఎన్ని ఆవేశాలనైనా ఇవ్వగలుగుతుంది లేదా తీసుకోగలుగుతుంది. అందువల్ల విద్యుత్ దృష్ట్యా భూమిని 'ఎలక్ట్రికల్ సింక్' అంటారు.

విద్యుత్‌లో రకాలు

సాధారణంగా విద్యుత్‌ను రెండు రకాలుగా విభజించవచ్చు.

1. **స్థిర (స్థావర) విద్యుత్:** ఒక వస్తువు ఉపరితలంపై స్థిరంగా ఉన్న ఆవేశాల వల్ల కలిగే విద్యుత్‌ను 'స్థిర లేదా స్థావర విద్యుత్' అంటారు. ఇలాంటి విద్యుత్‌ను జిరాక్స్ చేసే సాధనాల్లో ఉపయోగిస్తారు.
2. **ప్రవాహ విద్యుత్:** ఒక తీగ ద్వారా ప్రవహిస్తున్న ఆవేశాల ప్రవాహ రేటును 'ప్రవాహ విద్యుత్' అంటారు.
   ప్రవాహ విద్యుత్ [I] =
   ఆవేశాల సంఖ్య [Q] ÷ పట్టిన కాలం [T]
   ప్రమాణం: ఆంపియర్.
   ప్రవాహ విద్యుత్‌ను తిరిగి రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.

ఎ) **ఏకాంతర విద్యుత్ (ఆల్టర్‌నేట్ కరెంట్):** ఒక తీగ ద్వారా విద్యుత్ ప్రవహిస్తున్నప్పుడు.. ఆ ప్రవాహ దిశ ధనాత్మకం నుంచి రుణాత్మకం, రుణాత్మకం నుంచి ధనాత్మకానికి ఏకాంతరంగా మారుతూ ఉంటే దాన్ని 'ఏకాంతర విద్యుత్' అంటారు. ఇలాంటి విద్యుత్‌ను గృహావసరాలకు, వ్యవసాయ, పరిశ్రమల రంగాల్లో ఉపయోగిస్తారు.

బి) **ఏకముఖ విద్యుత్ (డైరెక్ట్ కరెంట్):** ఒక తీగ ద్వారా ప్రవహిస్తున్న విద్యుత్ ప్రవాహం ఎల్లప్పుడూ ఒకే దిశలో ఉంటే దాన్ని 'ఏకముఖ విద్యుత్' అంటారు. ఇలాంటి విద్యుత్‌ను మనం ఘటాల నుంచి పొందుతున్నాం.

ఏకాంతర విద్యుత్‌ను ఏకముఖ విద్యుత్‌గా మార్చడాన్ని ధిక్కారం అంటారు. దీని కోసం ఉపయోగించే పరికరాన్ని 'ధిక్కారి' అంటారు.

ఉదా: మొబైల్ ఫోన్ చార్జర్.

పదార్థాలు - రకాలు

ఆవేశాలను (విద్యుత్‌ను) తమ ద్వారా ప్రసారం చేసే ధర్మం ఆధారంగా మనకు లభిస్తున్న పదార్థాలను మూడు రకాలుగా వర్గీకరించవచ్చు.

1. **విద్యుత్ వాహకాలు:** ఈ పదార్థంలో స్వేచ్ఛగా చలించగలిగే ఎలక్ట్రాన్లు ఎక్కువ సంఖ్యలో ఉంటాయి. అందువల్ల ఇవి తమ ద్వారా విద్యుత్ ప్రవాహానికి అనుమతి ఇస్తాయి. మనకు లభిస్తున్న పదార్థాలన్నింటిలో.. ముఖ్యంగా లోహాలతో పోల్చినప్పుడు అత్యుత్తమ విద్యుత్ వాహక పదార్థం 'వెండి' (అత్యుత్తమ ఉష్ణ వాహక పదార్థం కూడా ఇదే). ఆ తర్వాత రాగి, అల్యూమినియం, ఇనుము, ఉప్పు మొదలైనవి ఉంటాయి.

- ద్రవ పదార్థాల్లో పాదరసం, సాధారణ నీరు మంచి విద్యుత్ వాహకాలుగా పని చేస్తాయి. సాధారణ నీరు విద్యుత్ విశ్లేషణం చెంది H^+, OH^- అయానులుగా మారడం వల్ల అది విద్యుత్ వాహకంగా పనిచేస్తుంది. ఈ నీటికి కొంత పరిమాణంలో ఉప్పు కలిపితే అది మరింత ఉత్తమమైన విద్యుత్ వాహక పదార్థంగా మారుతుంది.
- మంచు, మానవ శరీరం కూడా విద్యుత్ వాహకాలుగా పనిచేస్తాయి.

2. **విద్యుత్ బంధకాలు:** ఈ పదార్థాల్లో స్వేచ్ఛగా చలించే ఎలక్ట్రాన్ల సంఖ్య దాదాపు శూన్యం. కాబట్టి ఈ పదార్థాల ద్వారా విద్యుత్ ప్రవాహం జరగదు.

ఉదా: మనకు లభిస్తున్న పదార్థాల్లో అత్యుత్తమ విద్యుత్ బంధకం వజ్రం (అత్యుత్తమ ఉష్ణ బంధకం కూడా ఇదే). ఆ తర్వాత

- PVC (పాలీ వినైల్ క్లోరైడ్), ప్లాస్టిక్, రబ్బరు, పొడిగా ఉన్న చెక్కదిమ్మ, శుద్ధమైన నీరు, సాధారణ పీడనం వద్ద మన చుట్టూ ఉన్న గాలి విద్యుత్ బంధకాలుగా పని చేస్తాయి.
- స్వచ్ఛమైన నీటిలో ఉండే H_2O అణువులు విద్యుత్ విశ్లేషణం చెందవు. కాబట్టి ఈ నీటి విద్యుత్ నిరోధం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల స్వచ్ఛమైన నీటికి బంధక ధర్మం ఉంటుంది.

3. **అర్ధ వాహకాలు:** ఈ పదార్థాల్లో స్వేచ్ఛగా చలించే ఎలక్ట్రాన్ల సంఖ్య తక్కువగా ఉంటుంది. అందువల్ల అర్ధ వాహకాల విద్యుత్ వాహకత్వం విద్యుత్ వాహకాల కంటే తక్కువగా, బంధకాల కంటే ఎక్కువగా ఉంటుంది. అంటే ఈ విద్యుత్ వాహకాల వాహకత్వం వాహకాలకు, బంధకాలకు మధ్యస్థంగా ఉంటుంది.

ఉదా: మనకు లభిస్తున్న పదార్థాలన్నింటిలో సిలికాన్ అత్యుత్తమ అర్ధ వాహక పదార్థం. జెర్మేనియం, సెలీనియం కూడా అర్ధవాహకాలుగా పనిచేస్తాయి.

- **సిలికాన్:** భూమి ఉపరితలంపై సిలికాన్ (Si) అనేది ఇసుక, రాళ్లలో 'సిలికాన్ డై ఆక్సైడ్' (SiO_2) రూపంలో ఎక్కువగా లభిస్తుంది.
- కంప్యూటర్లలో ఉపయోగించే ఇంటిగ్రేటెడ్ చిప్ (IC)లను 'సిలికాన్'తో తయారు చేస్తారు. అందువల్ల దీన్ని 'సిలికాన్ చిప్' అని కూడా అంటారు. ఈ చిప్‌ను అమెరికాలోని 'బెల్ లేబొరేటరీ' అభివృద్ధి చేసింది.
- మనదేశంలో కంప్యూటర్లను ఎక్కువగా ఉపయోగిస్తున్న బెంగళూరు నగరాన్ని 'సిలికాన్ సిటీ' (లేదా) 'సిలికాన్ వ్యాలీ'గా పేర్కొంటారు.
- సౌరశక్తిని విద్యుత్ శక్తిగా మార్చే 'ఫొటో వోల్టాయిక్' (సౌర ఘటాలను) సిలికాన్‌తో తయారు చేస్తారు. ఈ పద్ధతిని 1954లో అమెరికాకు చెందిన బెక్వెరల్ అనే శాస్త్రవేత్త కనుగొన్నారు.
- అంతరిక్షంలో పరిభ్రమిస్తున్న కృత్రిమ ఉపగ్రహాలు, అంతరిక్ష నౌకల్లో సిలికాన్ పలకలను అమర్చుతారు. ఈ పలకలు వాటికి కావాల్సిన విద్యుత్‌ను ఉత్పత్తి చేసి అందిస్తాయి.

గమనిక: ప్రస్తుతం రాజస్థాన్‌లోని జైపూర్‌కు 75 కి.మీ. దూరంలో ఉన్న సాంబార్ సరస్సు వద్ద ప్రపంచంలో అతిపెద్ద 'సోలార్ ప్లాంట్'ను నిర్మిస్తున్నారు. దీని విద్యుత్ సామర్థ్యం 4000 MW.

- 1000 MW సామర్థ్యం ఉన్న సౌరవిద్యుత్ ప్లాంట్‌ను తెలంగాణలోనూ ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఎలక్ట్రిక్ పొటెన్షియల్

విద్యుత్ వలయంలో ఏదైనా ఒక బిందువు వద్ద ఉన్న ఆవేశాల సంఖ్య, వాటి స్థితి గురించి ఎలక్ట్రిక్ పొటెన్షియల్ తెలియజేస్తుంది. ఆవేశాల సంఖ్య తక్కువగా ఉంటే ఎలక్ట్రిక్ పొటెన్షియల్ తక్కువగా ఉంటుంది.

ప్రమాణం: ఎలక్ట్రిక్ పొటెన్షియల్‌లోని తేడాను కొలవడానికి ఉపయోగించే ప్రమాణం - వోల్ట్ (V).

- ధనావేశాలు ఎల్లప్పుడూ అధిక పొటెన్షియల్ నుంచి అల్ప పొటెన్షియల్ వైపు ప్రవహిస్తాయి. ఇవి ప్రవహించే దిశను విద్యుత్ ప్రవాహ దిశగా తీసుకుంటారు.
- రుణావేశితాలైన ఎలక్ట్రాన్లు అల్ప పొటెన్షియల్ నుంచి అధిక పొటెన్షియల్ వైపు ప్రవహిస్తాయి.
- మన దేశంలో గృహావసరాల కోసం వినియోగిస్తున్న విద్యుత్‌ను 220V వద్ద సరఫరా చేస్తున్నారు. ఈ వోల్టేజీ వద్ద గృహంలోని పరికరాలన్నీ (ట్యూబ్‌లైట్, ఫ్యాన్, రిఫ్రిజిరేటర్ మొదలైనవి) పని చేస్తున్నాయి. 220V కంటే ఎక్కువ వోల్టేజ్ ఉంటే దాన్ని 'హై వోల్టేజ్'గా, తక్కువగా ఉంటే 'లో వోల్టేజ్'గా పేర్కొంటారు.
- ఈ వోల్టేజ్‌ను ఎల్లప్పుడూ ఒక స్థిర బిందువు వద్ద స్థిరీకరించడానికి 'స్టెబిలైజర్' అనే సాధనాన్ని ఉపయోగిస్తారు.
- ఈ వోల్టేజ్ వద్ద ఏకాంతర విద్యుత్ పౌనఃపున్యం 50 Hz గా ఉంటుంది.
- భూమిలో అనంతమైన సంఖ్యలో ధన, రుణావేశాలు ఉంటాయి. కాబట్టి భూమికి అదనంగా ఆవేశాన్ని అందించినా లేదా భూమి నుంచి ఆవేశాలను సంగ్రహించినా దాని పొటెన్షియల్‌లో ఎలాంటి మార్పు ఉండదు. ఈ కారణం వల్ల భూమి నికర పొటెన్షియల్ లేదా ఫలిత పొటెన్షియల్‌ను '0'గా పరిగణిస్తారు.

$$V = 0$$

ఓమ్ నియమం

స్థిర ఉష్ణోగ్రత వద్ద ఒక లోహపు తీగ ద్వారా ప్రవహిస్తున్న విద్యుత్ ప్రవాహం దానికి అనువర్తింపజేసిన విద్యుత్ పొటెన్షియల్‌కు అనులోమానుపాతంలో ఉంటుంది.

$$i \propto V$$

$$\Rightarrow i = \frac{1}{R} V$$

$$\Rightarrow V = iR \text{ లేదా } R = \frac{V}{i}$$

పై సమీకరణంలో Rను విద్యుత్ నిరోధం అంటారు.

విద్యుత్ నిరోధం: ఒక తీగ ద్వారా విద్యుత్ ప్రవాహాన్ని వ్యతిరేకించే పదార్థ స్వభావాన్నే 'విద్యుత్ నిరోధం' అంటారు.

ప్రమాణం: ఓమ్ Ω

నిరోధాల సంధానం

శ్రేణి సంధానం (Series Combination): ఒక తీగ రెండో చివరను దాని తర్వాతి తీగ మొదటి చివరకు కలిపే పద్ధతిని 'శ్రేణి సంధానం' అంటారు. ఈ సంధానంలో ఫలిత విద్యుత్ నిరోధం

$$R_s = R_1 + R_2 + ...$$

ఈ సంధానంలో ఫలిత విద్యుత్ నిరోధం పెరగటం వల్ల ఆ తీగల్లో ప్రవహిస్తున్న విద్యుత్ ప్రవాహం తగ్గుతుంది.

సమాంతర సంధానం: ఇచ్చిన తీగల మొదటి చివరలను ఒక బిందువుకు, రెండో చివరలను మరో బిందువుకు కలిపే పద్ధతిని 'సమాంతర సంధానం' అంటారు. ఈ సంధానంలో ఫలిత విద్యుత్ నిరోధం

$$\frac{1}{R_s} = \frac{1}{R_1} + \frac{1}{R_2} + \frac{1}{R_3} ....$$

ఈ సంధానంలో ఫలిత విద్యుత్ నిరోధం తగ్గటం వల్ల ఆ తీగల ద్వారా ప్రవహించే విద్యుత్ ప్రవాహం పెరుగుతుంది.

విద్యుత్ నిరోధాన్ని ప్రభావితం చేసే అంశాలు:

1. పదార్థాల స్వభావం
2. తీగ మితులు
3. ఉష్ణోగ్రత ప్రభావం
4. పదార్థంలో కలిపిన మలిన పదార్థం స్వభావం

దేశంలో అతి పెద్ద ఇనుము-ఉక్కు కర్మాగారం?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

జాగ్రఫీ

భారతదేశం ఖనిజాధార పరిశ్రమలు

ఖనిజాలు, లోహాలను ముడి సరుకులుగా ఉపయోగించే పరిశ్రమలను ఖనిజాధార పరిశ్రమలు అంటారు.

ఇనుము-ఉక్కు పరిశ్రమ, అల్యూమినియం, సిమెంట్, ఎరువులు, భారీ ఇంజనీరింగ్ పరిశ్రమలు, రాగి పరిశ్రమ మొదలైనవి కొన్ని ముఖ్యమైన ఖనిజాధార పరిశ్రమలు.

ఇనుము - ఉక్కు పరిశ్రమ

ఏ దేశ ఆర్థికాభివృద్ధికైనా ఇనుము-ఉక్కు పరిశ్రమల అభివృద్ధి అతి ముఖ్యమైంది. అందువల్లే ఈ పరిశ్రమను 'మూల పరిశ్రమ' అంటారు. ఖనిజాధార పరిశ్రమల్లో ఇనుము-ఉక్కు పరిశ్రమ అత్యంత ప్రధాన, అతి పెద్ద పరిశ్రమ.

- భారతదేశంలో మొదటి ఇనుము-ఉక్కు కర్మాగారాన్ని 1830లో తమిళనాడులోని పోర్టోనోవో వద్ద స్థాపించారు. 1866లో దీన్ని మూసేశారు.
- 1870లో పశ్చిమ బెంగాల్‌లోని కుల్టీ వద్ద 'బెంగాల్ ఐరన్ వర్క్స్' ఇనుము-ఉక్కు పరిశ్రమను నెలకొల్పారు. ఇది దేశంలో మొట్టమొదటి ఇనుము-ఉక్కు పరిశ్రమ. దీన్ని బర్నాపూర్‌లోని ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ(ఐఐఎస్‌సీవో)లో విలీనం చేశారు.

టాటా ఇనుము - ఉక్కు కర్మాగారం(టిస్కో): ఇది దేశంలోని మొదటి భారీ ఆధునిక ఇనుము-ఉక్కు కర్మాగారం. దీన్ని జార్ఖండ్‌లోని సక్చీ వద్ద 1907లో జంషెడ్‌జీ టాటా స్థాపించారు. ప్రైవేట్ రంగంలో ఏర్పాటైన మొదటి కర్మాగారం ఇది. ప్రస్తుతం పనిచేస్తున్న అతి పురాతన ఇనుము-ఉక్కు కర్మాగారం. జంషెడ్‌జీ టాటా గౌరవార్థం సక్చీని 'జంషెడ్‌పూర్'గా వ్యవహరిస్తున్నారు.

- 1919లో పశ్చిమ బెంగాల్‌లోని 'బర్నాపూర్' వద్ద 'ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ'(ఐఐఎస్‌సీవో)ని స్థాపించారు. దీన్ని 1972లో కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది.
- 1923లో కర్ణాటకలో షిమోగా జిల్లాలోని భద్రావతి వద్ద 'మైసూర్ స్టీల్ వర్క్స్' (మిస్కో) అనే ఇనుము-ఉక్కు కర్మాగారాన్నినిర్మించారు. అనంతరం విశ్వేశ్వరయ్య గౌరవార్థం ఈ పరిశ్రమకు 'విశ్వేశ్వరయ్య ఐరన్ అండ్ స్టీల్ లిమిటెడ్'(వీఐఎస్ఎల్) గా పేరు మార్చారు.

భిలాయ్ ఇనుము - ఉక్కు కర్మాగారం: దీన్ని రెండో పంచవర్ష ప్రణాళిక కాలంలో ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్ జిల్లాలోని 'భిలాయ్' వద్ద రష్యా సహకారంతో నిర్మించారు. కోర్బా ప్రాంతంలోని బొగ్గు నిక్షేపాలను ఇది వినియోగించుకుంటోంది. దీని ఉత్పత్తి 1959లో ప్రారంభమైంది.

రూర్కెలా ఇనుము - ఉక్కు కర్మాగారం: దీన్ని ఒడిశాలో సుందర్‌గఢ్ జిల్లాలోని 'రూర్కెలా' వద్ద బ్రాహ్మణీ నది ఒడ్డున నిర్మించారు. దీనికి 'పశ్చిమ జర్మనీ' సహకారం చేసింది. ఇది 1959 నుంచి ఉత్పత్తిని ప్రారంభించింది.

దుర్గాపూర్ ఇనుము - ఉక్కు కర్మాగారం: దీన్ని పశ్చిమ బెంగాల్‌లోని బురద్వాన్ జిల్లాలో దామోదర్ నదీ ప్రాంతంలో దుర్గాపూర్ వద్ద నిర్మించారు. దీనికి బ్రిటన్ సహకారం చేసింది. ఇది 1962 నుంచి ఉత్పత్తిని ప్రారంభించింది.

భిలాయ్, రూర్కెలా, దుర్గాపూర్ ఇనుము-ఉక్కు కర్మాగారాలు ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేశారు.

బొకారో ఇనుము - ఉక్కు కర్మాగారం: ఇది మూడో పంచవర్ష ప్రణాళిక కాలం (1964)లో ఏర్పాటైంది. దీన్ని జార్ఖండ్‌లో హజారీబాగ్ జిల్లాలోని బొకారో, దామోదర్ నదుల సంగమ ప్రాంత సమీపంలో నిర్మించారు. అత్యధికంగా స్వదేశీ పరిజ్ఞానంతో, కొంత రష్యా సహకారంతో స్థాపించిన నాలుగో ప్రభుత్వరంగ ఇనుము-ఉక్కు కర్మాగారం.

- ప్రస్తుతం ఇది భారతదేశంలో అతిపెద్ద ఇనుము-ఉక్కు కర్మాగారం. 1972 నుంచి ఉత్పత్తిని ప్రారంభించింది.

విశాఖ స్టీల్ ప్లాంట్: ఇది ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో ఉంది. దీన్ని రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్.. రష్యా సహాయంతో నిర్మించింది. 1992 ఆగస్టు 1న నాటి ప్రధాని పీవీ నరసింహారావు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను జాతికి అంకితం చేశారు. ఈ కర్మాగారం భారతదేశంలో అత్యాధునిక, తీరప్రాంతంలో ఉన్న ఏకైక ఇనుము-ఉక్కు కర్మాగారం.

- 1982లో తమిళనాడులోని 'సేలం' వద్ద ఇనుము-ఉక్కు కర్మాగారాన్ని స్థాపించారు. ఈ కర్మాగారం నాణేల తయారీకి, స్టెయిన్‌లెస్ స్టీల్ ఉత్పత్తికి ప్రసిద్ధి. మరో కర్మాగారాన్ని కర్ణాటకలోని హాస్పేట్ సమీపంలోని విజయనగర్ వద్ద నిర్మించారు.

స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్): దీన్ని 1973లో న్యూఢిల్లీలో స్థాపించారు. ఇది పూర్తిగా ప్రభుత్వాధీన సంస్థ. దీనికి మహారత్న హోదా ఉంది. భిలాయ్, దుర్గాపూర్, రూర్కెలా, బొకారో, బర్నాపూర్, సమీకృత ఉక్కు కర్మాగారాలు మొదలైన వాటి నిర్వహణ బాధ్యత దీనిదే.

- భారతదేశంలో ఏర్పాటైన తొలి స్పాంజ్ ఐరన్ కర్మాగారం తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాలోని పాల్వంచ (కొత్తగూడెం)లో ఉంది.

అల్యూమినియం పరిశ్రమ

భారతదేశంలో ఇనుము తర్వాత ఇది రెండో పెద్ద ఖనిజరంగ పరిశ్రమ. దీన్ని మన దేశంలో వార్‌బోర్న్ పరిశ్రమ అంటారు. 'అల్యూమినియం'ను విశ్వలోహం అంటారు. భారతదేశంలో 1937లో పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో అసన్‌సోల్ సమీపంలో 'జాయక్‌నగర్' ప్రాంతంలో 'అల్యూమినియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా'ను స్థాపించారు.

- భారతదేశంలో 8 అల్యూమినియం శుద్ధి కర్మాగారాలు ఉన్నాయి. అవి..

1. **ఇందాల్కో (ఇండియన్ అల్యూమినియం కంపెనీ):** దీనికి అలువాపురం(కేరళ), హీరాకుడ్ (ఒడిశా), బెల్గాం (కర్ణాటక)లో యూనిట్లు ఉన్నాయి.
2. **హిందాల్కో(హిందుస్తాన్ అల్యూమినియం కంపెనీ):** ఇది రేణుకూట్ (ఉత్తరప్రదేశ్)లో ఉంది.
3. **బాల్కో(భారత్ అల్యూమినియం కంపెనీ):** దీనికి కోర్బా(ఛత్తీస్‌గఢ్), రత్నగిరి(మహారాష్ట్ర)లో యూనిట్లు ఉన్నాయి. బాల్కో మొదటిసారి లక్ష టన్నుల కెపాసిటీ సాధించింది.
4. **నాల్కో(నేషనల్ అల్యూమినియం కంపెనీ):** ఇది దామన్‌జోడి(ఒడిశా)లో ఉంది.
5. **మాల్కో(మద్రాస్ అల్యూమినియం కంపెనీ):** ఇది మెట్టూరు (తమిళనాడు)లో ఉంది.

సిమెంటు పరిశ్రమ

భారతదేశంలో మొదటి సిమెంటు పరిశ్రమ 1904లో చెన్నైలో ప్రారంభమైంది. ప్రస్తుతం దీన్ని మూసివేశారు. పూర్తి స్థాయిలో 1912లో గుజరాత్‌లోని పోర్‌బందర్‌లో సిమెంట్ పరిశ్రమను ఏర్పాటు చేశారు.

- సిమెంటు ఉత్పత్తిలో భారత్‌ది రెండో స్థానం కాగా మొదటి స్థానంలో చైనా ఉంది.
- భారతదేశంలో తమిళనాడు, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సిమెంటు ఉత్పత్తిలో మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. సిమెంటు పరిశ్రమకు ప్రధాన ముడి సరుకు సున్నపురాయి.
- ప్రస్తుతం మనదేశంలో 128 భారీ, 322 చిన్న సిమెంటు కర్మాగారాలున్నాయి.
- ప్రభుత్వ రంగంతోపాటు ప్రైవేటు రంగంలోనూ సిమెంటు కర్మాగారాలు ఉన్నాయి. ప్రైవేట్ కంపెనీలు దాదాపు 65 శాతం సిమెంటును ఉత్పత్తి చేస్తున్నాయి. అసోసియేట్ సిమెంటు కంపెనీ(ఏసీసీ) లిమిటెడ్ అతి పెద్ద సిమెంట్ తయారీ సంస్థ కాగా దాల్మియా గ్రూపు రెండోది.

ఎరువుల పరిశ్రమ

దేశంలో మొదటి ఎరువుల పరిశ్రమను 1906లో తమిళనాడులోని రాణిపేటలో ప్రారంభించారు. స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ రంగంలో మొదట 1951లో బిహార్‌లోని సింద్రీ (ప్రస్తుతం ఈ ప్రాంతం జార్ఖండ్‌లో ఉంది) వద్ద ఆధునిక ఎరువుల కర్మాగారాన్ని నిర్మించారు. చైనా, అమెరికా తర్వాత ప్రపంచంలో ఎరువుల ఉత్పత్తిలో భారతదేశం మూడో స్థానంలో ఉంది.

- 1961లో ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, 1974లో నేషనల్ ఫెర్టిలైజర్ లిమిటెడ్‌ను స్థాపించడం ద్వారా ఎరువుల పరిశ్రమ అభివృద్ధి చెందింది.

గాజు పరిశ్రమ

భారతదేశంలో మొదటి గాజు పరిశ్రమను 1941లో ఉత్తరప్రదేశ్‌లోని ఫిరోజాబాద్‌లో స్థాపించారు. ఈ పరిశ్రమకు కావాల్సిన ముడి పదార్థాలు.. ఇసుక, సున్నపురాయి, సిలికా, సోడా యాష్. ఫిరోజాబాద్ పరిశ్రమ గాజులు, పూసలకు ప్రసిద్ధి.

ఇంజనీరింగ్ పరిశ్రమలు

మనదేశంలో 1958లో హెవీ ఇంజనీరింగ్ కార్పొరేషన్‌ను రాంచీ(జార్ఖండ్)లో స్థాపించారు. దీని స్థాపనతో ఇంజనీరింగ్ పరిశ్రమ అభివృద్ధి ప్రారంభమైంది. ప్రస్తుతం దేశ అవసరాలకు కావాల్సిన అన్ని రకాల సామగ్రిని మన దేశం తయారు చేస్తోంది.

దేశంలోని ప్రధాన ఇంజనీరింగ్ పరిశ్రమలు

హెవీ ఇంజనీరింగ్ కార్పొరేషన్ లిమిటెడ్: జార్ఖండ్‌లోని రాంచీలో ఉంది. ఇది ఉక్కు పరిశ్రమ. యంత్ర సామగ్రి, హెవీ క్రషింగ్, గ్రైండింగ్ యంత్రాలు, క్రేన్లు, రోలింగ్ యంత్రాలు, నూనె బావుల డ్రిల్లింగ్ రిగ్స్‌ను ఉత్పత్తి చేస్తోంది.

మైనింగ్ అండ్ అల్లైడ్ మిషనరీ కార్పొరేషన్ లిమిటెడ్: ఇది దుర్గాపూర్ (పశ్చిమ బెంగాల్) ఉంది. రకరకాల ఖనిజ యంత్రాలను తయారు చేస్తోంది.

భారత్ హెవీ ప్లేట్స్ అండ్ వెసల్స్: ఇది విశాఖపట్నం(ఆంధ్రప్రదేశ్)లో ఉంది. పెట్రో రసాయనాలు, ఎరువుల యంత్రాలను తయారు చేస్తోంది. దీన్ని 2009లో బీహెచ్ఈఎల్‌లో విలీనం చేశారు.

తుంగభద్ర స్టీల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్: ఇది కర్ణాటకలో ఉంది. గేట్స్, ట్రాన్స్‌మిషన్ టవర్స్, పెన్‌స్టాక్ పైప్స్ తయారు చేస్తుంది.

ఇతర పరిశ్రమలు

1. **హిందుస్తాన్ మెషీన్ టూల్స్(హెచ్ఎంటీ):** దీన్ని 1953లో కర్ణాటకలోని బెంగళూరులో స్థాపించారు. దీనికి అయిదు యూనిట్లు ఉన్నాయి. శ్రీనగర్ (జమ్మూకశ్మీర్), బెంగళూరు (కర్ణాటక), హైదరాబాద్, కాలమస్సేరి (కేరళ) యూనిట్లలో హెచ్ఎంటీవాచ్‌లు, పింజోర్ (హర్యానా) యూనిట్‌లో ట్రాక్టర్లను తయారు చేస్తారు.
2. **భారత్ హెవీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీహెచ్ఈఎల్):** దీన్ని 1956లో మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో స్థాపించారు. దీనికి జగదీశ్‌పూర్, హరిద్వారా (ఉత్తరప్రదేశ్) తిరుచిరాపల్లి (తమిళనాడు), హైదరాబాద్‌లో యూనిట్లు ఉన్నాయి.
3. **ప్రాగా టూల్స్:** ఇది సికింద్రాబాద్ లో ఉంది. ఇక్కడ రక్షణ సామగ్రిని తయారు చేస్తారు.
4. **హిందుస్తాన్ కేబుల్స్ లిమిటెడ్ (హెచ్‌సీఎల్):** దీనికి హైదరాబాద్, రూప్ నారాయణపూర్ (పశ్చిమబెంగాల్)లో యూనిట్లు ఉన్నాయి.
5. **హిందుస్తాన్ ఎయిర్ క్రాఫ్ట్ ఫ్యాక్టరీ:** ఇది బెంగళూరు (కర్ణాటక)లో ఉంది.
6. **హెవీ వెహికల్ ఫ్యాక్టరీ:** ఇది ఆవడి (చెన్నై) లో ఉంది.
7. **హిందుస్తాన్ హౌజింగ్ ఫ్యాక్టరీ లిమిటెడ్:** ఇది న్యూఢిల్లీ ఉంది.
8. **భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్):** ఇది బెంగళూరు (కర్ణాటక)లో ఉంది.
9. **హిందుస్తాన్ యాంటీబయాటిక్స్ లిమిటెడ్:** ఇది పింప్రీ(మహారాష్ట్ర)లో ఉంది.
10. **హిందుస్తాన్ ఫొటో ఫిల్మ్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్:** దీన్ని 1960లో భారత ప్రభుత్వం తమిళనాడులోని ఊటీ వద్ద ఏర్పాటు చేసింది.
11. **ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ (ఐడీపీఎల్):** దీని కేంద్ర కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది.

గతంలో వచ్చిన ప్రశ్నలు

1. మనదేశంలో మొదటి స్పాంజ్ ఐరన్ ప్లాంట్‌ను ఎక్కడ ఏర్పాటు చేశారు? (కానిస్టేబుల్ -2012)
   1) కొత్తగూడెం
   2) విశాఖపట్నం
   3) భోపాల్
   4) కోల్‌కతా
2. దేశంలోని అతిపెద్ద ఉక్కు కర్మాగారం ఎక్కడ ఉంది? (కానిస్టేబుల్ - 2009)
   1) భిలాయ్ 2) బొకారో
   3) రూర్కెలా 4) దుర్గాపూర్
3. భారత్ హెవీ ఎలక్ట్రికల్ కర్మాగారం ఎక్కడ ఉంది? (కానిస్టేబుల్ - 2009)
   1) విశాఖపట్నం
   2) భువనేశ్వర్
   3) హైదరాబాద్
   4) ముంబై
4. దేశంలోని మొదటి ఉక్కు కర్మాగారమైన టాటా ఇనుము-ఉక్కు కంపెనీ ఎక్కడ ఉంది? (కానిస్టేబుల్ - 2009)
   1) దుర్గాపూర్ 2) నాగపూర్
   3) బీజాపూర్ 4) జంషెడ్‌పూర్
5. బొకారో ఉక్కు కర్మాగారాన్ని ఏ దేశ సహాయంతో నిర్మించారు? (జైల్ వార్డెన్ - 2012)
   1) అమెరికా సంయుక్త రాష్ట్రాలు
   2) ఇంగ్లండ్
   3) జర్మనీ
   4) సోవియెట్ యూనియన్
6. కిందివాటిలో సరికాని జతను గుర్తించండి. (జైల్ వార్డెన్ - 2012)
   1) విశాఖపట్నం – నౌకా నిర్మాణం
   2) టిటాఘర్ – రైల్వే సామగ్రి
   3) భద్రావతి – ఇనుము, ఉక్కు
   4) పింజోర్ – యంత్ర పరికరాలు

సమాధానాలు:

1) 1; 2) 2; 3) 3; 4) 4; 5) 4; 6) 2.

The mountain tops were hidden..

BANK EXAMS

GENERAL ENGLISH

Model Questions

Directions (Q. No. 1-5): Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in **bold** to help you locate them while answering some of the questions.

Internet giant Google could be on the side of forces working towards thwarting net neutrality in India. The company has allegedly been trying to prevent the Internet and Mobile Association of India, a body that represents internet firms in India, from opposing Zero Rating, the practice of letting users access select applications/websites free of data charges by striking deals with telecom operators. It's worth pointing out that so far, Google has chosen to remain silent on the matter of net neutrality in India.

As pointed out by MediaNama, Google has not participated in the consultation process for net neutrality and has not submitted any comments to the TRAI. It opted out of **deposing** before the Parliamentary Standing Committee on IT looking into Net Neutrality, despite receiving a specific invite from the committee. In its report, the DoT had opposed Zero Rating plans from content providers like Facebook and had said that "content and application providers cannot be permitted to act as gatekeepers and use network operations to extract value in violation of core principles of Net Neutrality, even if it is for an **ostensible** public purpose." It had said that partnerships between telecom operators and content providers that enable gatekeeping should be actively discouraged, opposing Facebook's Internet.org.

It's worth mentioning that Google had put on hold plans to provide free data to end users in India by zero rating certain apps in May, following public backlash against Facebook's and Airtel's Zero rated offerings.

The internet giant, which was in early discussions with telecom operators and applications developers to launch a zero rating platform, had decided to take a wait and watch approach, as per sources close to the company.

1. The central theme of the passage is about
   1) Net neutrality in India
   2) Rating plans from content providers
   3) Partnerships between telecom operators and content providers
   4) To launch a zero rating platform
   5) Proposing Zero Rating plans
2. DoT's report states that
   1) content and application providers can be permitted
   2) content and application providers cannot be opposed
   3) use network operations to enable gatekeeping
   4) content and application providers cannot be permitted
   5) gatekeeping should be actively encouraged
3. Google had put on hold plans to provide free data to end users because
   1) Public's hostile response against Facebook's and Airtel's Zero rated offerings
   2) public appreciation against Facebook's and Airtel's Zero rated offerings
   3) rise of Facebook's and Airtel's Zero rated offerings
   4) had decided to take a wait and watch approach
   5) has chosen to remain silent
4. The synonym of ostensible is
   1) professed 2) real
   3) genuine 4) valid
   5) authentic
5. The antonym of depose is
   1) overthrow 2) topple
   3) pressure 4) install
   5) conquer

Directions (Q. No. 6-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

6. His resignation has created a ___ which cannot be easily filled.
   1) gap 2) space 3) room
   4) vacuum 5) ridge
7. The bank provides valuable information on recent ______.
   1) trends 2) method
   3) policy 4) bond 5) loan
8. Politics is _____ often concerned only with the personal _______ of politicians.
   1) to – attitude
   2) very – characters
   3) much – appearance
   4) many – approach
   5) too – vanities
9. New techniques ____ introduced with _____ degrees of success.
   1) are – many 2) is – shaded
   3) were – varying
   4) was – different
   5) have – various
10. The mountain tops were hidden _______ a veil of mist.
    1) Beside 2) under 3) because
    4) beneath 5) below
11. A ______ business venture ____ him thousands of dollars.
    1) prosperous – puts
    2) lucrative – loss
    3) good – bet
    4) disastrous – lost
    5) bad – debt
12. He's a ______ genius but he has ______ verbalizing his ideas.
    1) good – differences
    2) matured – symptoms
    3) true – similarities
    4) real – difficulty
    5) great – trouble
13. The English ____ of the novel is ____ for publication next year.
    1) part – suppose
    2) model – to be
    3) module – probably
    4) section – definite
    5) version – due
14. The conference spent days discussing the ____ question ____border controls.
    1) same – about 2) different – off
    3) vexed – of 4) vested – along
    5) similar – also
15. This evidence supports the ____ that there is too ____ violence on television.
    1) ideas – many
    2) principle – most
    3) rule – often 4) view – much
    5) statement – regular

Directions: (Q.No. 16 - 20): Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

16. The debate <u>veered side</u> from the main topic of discussion.
    1) Veer aside 2) Veered away
    3) Veered to 4) Veered along
    5) No correction required
17. Be there by six at the <u>many</u> latest.
    1) much 2) more 3) most
    4) very 5) No correction required
18. Thailand is at its <u>very bright</u> during the New Year celebrations.
    1) Many good 2) much light
    3) mostly brighter
    4) most vibrant
    5) No correction required
19. For years the family <u>was been</u> victimized by racist neighbours.
    1) were 2) was be
    3) had been 4) have being
    5) No correction required
20. Anti-nuclear protestors <u>regarding</u> the Chernobyl accident as a clear vindication of their campaign.
    1) is regards 2) are regarded
    3) were regards 4) regarded
    5) No correction required

Directions (Q. No. 21-25): Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error, if any, will be in one part of the sentence. Mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

21. She accused (1)/ the press photographers (2)/ of violence (3)/ her privacy. (4)/ No error. (5)
22. They could see (1)/ no virtue (2)/ in discussing it (3)/ farther. (4)/ No error. (5)
23. He was feeling virtuous (1)/ because (2)/ he had finished (3)/ and they haven't. (4)/ No error. (5)
24. The advertisements intention (1)/ to increase (2)/ the company's visibility (3)/ in the market. (4)/ No error. (5)
25. It is vital (1)/ that you keeping (2)/ accurate records (3)/ when you are self employed. (4)/ No error. (5)

Directions (Q.No. 26-30): Read each sentence which has four parts to find out whether there is any grammatical mistake or spelling mistake in it. Certain words are given in bold in each part to identify the error. Mark the number of that part with error as your answer.

26. He **gave** (1) a **vived** (2) account of **his life** (3) as **a fighter** (4) pilot.
27. **The** (1) protestors **is** (2) a small **but** (3) **vocal** (4) minority.
28. The **void** (1) **leaved** (2) by his mother's death **was** (3) never **filled**. (4)
29. She **is** (1) a doctor **with** (2) a strong **sense** (3) of **vaccination**. (4)
30. New roads **are being** (1) built to **cope up with** (2) the **increased** (3) volume **of** (4) traffic.

Directions (Q.No. 31-35): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) In our modern world, many of the constellations have been redefined so now every star in the sky is in exactly one constellation.
B) On a really dark night, you can see about 1000 to 1500 stars. Trying to tell which is which is hard.
C) The constellations are totally imaginary things that poets, farmers and astronomers have made up over the past 6,000 years.
D) The real purpose for the constellations is to help us tell which stars are which, nothing more.
E) The constellations help by breaking up the sky into more managable bits. They are used as mnemonics, or memory aids.
F) The constellations have changed over time.

31. What is the LAST sentence after rearrangement?
    1) A 2) B 3) D 4) E 5) F
32. What is the THIRD sentence after rearrangement?
    1) A 2) B 3) D 4) F 5) E
33. What is the FOURTH sentence after rearrangement?
    1) A 2) C 3) D 4) E 5) F
34. What is the FIRST sentence after rearrangement?
    1) B 2) A 3) C 4) E 5) F
35. What is the SECOND sentence after rearrangement?
    1) A 2) B 3) D 4) E 5) F

Answers

1) 1	2) 2	3) 1	4) 1	5) 4
6) 4	7) 1	8) 5	9) 3	10) 4
11) 4	12) 4	13) 5	14) 4	15) 4
16) 2	17) 3	18) 4	19) 3	20) 4
21) 3	22) 4	23) 4	24) 2	25) 2
26) 2	27) 2	28) 2	29) 4	30) 2
31) 1	32) 2	33) 4	34) 3	35) 3